సాహితి ఆ వారం విశేషాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
9-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 250, పేజీలు : 10+6 వెల : 6.50

ఇంటర్ మార్కుల సర్టిఫికెట్ కోసం 'డిజిలాకర్' 2లో

అమెరికా నిధులతోనే ఇజ్రాయెల్‌పై దాడి! 5లో



ఆదివారం ఇజ్రాయెల్ వైమానికదాడిలో గాజాలో ధ్వంసమైన ఒక మసీదు 5లో

## ఇజ్రాయెల్ సరిహద్దుల్లో హోరాహోరీ

# వక్ఫ్ భూముల సమగ్ర సర్వే

## రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు అత్యంత ప్రాధాన్యం

### రూ. 75 కోట్లతో 5 గురుకుల పాఠశాలలు, 2 వసతి గృహాలు: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు 8, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల ప్రయోజనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. మైనార్టీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.రాష్ట్రం వక్ఫ్ ఆస్తులను కాపాడే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు.వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశలో వ్యవహరించిందన్నారు.మైనార్టీలను ఎంత మాత్రం పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం ఈ మూడేళ్లకాలంలో మైనార్టీలకు అండగా నిలిచిందన్నారు. అధికారులు వక్ఫ్ భూములపై పూర్తి స్ధాయిలో అధ్యయనం చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణలో భాగంగా ఆయా భూముల చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు.ఉపాధి హామీ పథకంద్వారా వీటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు కార్యచరణను చేపట్టాలన్నారు.భూముల చుట్టూ ప్రహరీ నిర్మించిన తరువాత ఆయా చోట్ల హోంగార్డులను వాటి రక్షణ కోసం ఏర్పాటు చేయాలన్నారు.ఆయా భూములను ఏ మేరకు వాడుకోగలమనే విషయంపై అధ్యయనం చేయాలన్నారు.నిపుణుల సలహాలు తీసుకోవాలన్నారు.ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు.
అకాడమీలు ఎలా అభివృద్ధి చేయాలన్న దానిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.షాదీఖానాల నిర్వాహణను మైనార్టీ శాఖకు బదిలీ చేయాలన్నారు. మైనార్టీ శాఖలో ఖాళీ పోస్టుల వివరాలను గురించి అధికారుల నుంచి సీఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ ఆయా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు.ఉద్యోగాల నియమాకానికి సంబంధించి ఆర్థిక శాఖ అధికారులతో సమావేశమై, అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం కోసం కొత్త దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు సమాచారం అందిస్తున్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీ విద్యార్థుల వసతి గృహాలు అద్దె భవనాలులో కొనసాగుతున్నట్లు ≫2

# ప్రకాశం బ్యారేజికి ప్రపంచ గుర్తింపు



**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగువారు ఘనంగా చెప్పుకునే విజయవాడ ప్రకాశం బ్యారేజీకి ప్రపంచ వారసత్వసాగునీటి కట్టడంగా ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రెయినేజీ (ఐసీఐడీ) సంస్థ గుర్తించింది. దేశంలో ఎంపికైన నాలుగు నిర్మాణాల్లో ఈ బ్యారేజీ ఒకటిగా నిలిచింది. ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రెయినేజీ(ఐసిఐడి) సంస్ద ప్రపంచ వారసత్వ సాగునీటి కట్టడంగా ప్రకాశం బ్యారేజీని గుర్తించింది. వ్యవసాయ రంగంలో సమర్ధవంతంగా నీటిని వినియోగించే వారసత్వ కట్టడాలను గుర్తించడానికి,వాటిపై చేసే పరిశోధనలను ప్రోత్సహించడానికి ఈ అవార్డును ఐసీఐడీ సంస్థ ప్రధానం చేస్తోంది. నవంబరు 2నుంచి 8వ తేది వరకు విశాఖలో ఐసీఐడీ 25వ కాంగ్రెస్‌ను నిర్వహిస్తారు. ఆ సందర్భంగా ప్రకాశం బ్యారేజీకి సంబంధించిన అవార్డును రాష్ట్ర జలవనరుల శాఖకు ప్రధానం చేస్తారు. జలవనరుల శాఖకు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ≫2

## చీప్‌లిక్కర్ కుంభకోణంలో రూ. 41వేల కోట్ల దోపిడి


నాసిరకం మద్యం విక్రయాలు 12లో

మీడియాతో మాజీ మంత్రి సోమిరెడ్డి ఫైర్


## చంద్రబాబు కేసులపై
# నేడు కీలక తీర్పులు



**అమరావతి, అక్టోబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబుకు సంబంధించిన కేసుల్లో సోమవారం కీలకం కానుంది. కాగా దిగువ కోర్టు నుంచి దేశ అత్యున్నత న్యాయస్థానం వరకు బాబు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణలు, తీర్పులు వెలువడనున్నాయి. ఇదిలా ఉండగా స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించి సిఐడి తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని చంద్రబాబు సుప్రీం కోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరగనుంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై తదుపరి విచారణను సుప్రీం కోర్టు ఈనెల 9వ తేదీకి వాయిదా వేసిన ≫2




625L వరకు బూట్ స్పేస్

20.32 cm టచ్ స్క్రీన్ mediaNAV ఇవాల్యుయేషన్

ఫ్రంట్ మరియు సైడ్ ఎయిర్‌బ్యాగ్స్- డ్రైవర్ మరియు పాసెంజర్

హిల్ స్టార్ట్ అసిస్ట్ (HSA)

for a test drive, call on 1800 315 4444. select variants available in CSD. special offers for defence personnel, government, PSU and corporate employees. for bulk enquiries, contact corpsales@renault.com
for further details, connect on renault.co.in

terms and conditions apply. *₹7 999 EMI based on a loan amount of ₹4.74 lakh for a tenure of 84 months. EMI may vary based on actual loan amount and tenure. not valid for any added loan amount and tenure. finance at the sole discretion of Renault Finance. #advantages up to ₹50 000/- for Triber includes cash benefits up to ₹20 000/- on select variants, exchange benefits up to ₹20 000/- on select variants & loyalty cash benefits up to ₹10 000/- on select versions. *Triber has scored 4-star safety rating for adult occupant safety and 3-star child occupant safety in crash test conducted by Global NCAP. the same has been published by NCAP on their website. the evaluation of the tests by Global NCAP has resulted in Triber being the safest in the 7-seater mass segment in India.corporate/PSU/defense personnel/government employee/professionals benefits applicable on each model is basis eligibility of the customer and based on submission of required proof by the customer. price valid on the date of purchase. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to terminate this scheme or vary, delete or add to any of these terms and conditions from time to time without notice including without limitation. offers may vary across variants and cities. model/accessories shown may not be a part of the standard fitment. the color in the image may vary slightly from the actual color of the product. the above mentioned offers & benefits are valid till 31st October 2023 and are through Renault dealership. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India and court at Gurugram shall have the exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

SHOWROOMS: ANDHRA PRADESH: SRIKAKULAM: RENAULT Srikakulam Mob: +91 8448481380. VISAKHAPATNAM: RENAULT Visakhapatnam Mob: +91 8527240397.



ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ ఆదివారం హర్యానా హిస్సార్‌లోని వ్యవసాయ వర్సిటీ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న దృశ్యం

# ఎరువుల రాయితీకి బ్రేక్

## తగ్గింపు ధరలు నిలిపేసిన విదేశీ సంస్థలు

## డిఎపిపై టన్నుకు రూ.6,658 భారం

## యూరియాకు రూ.8, 321 రాయితీకి కోత

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:**ప్రపంచ సరఫరాలు కఠినతరం కావడంతో రష్యా కంపెనీలు భారత్‌కు రాయితీపై ఇప్పటి వరకూ అందించిన ఎరువులను నిలిపివేశాయి. భారత్‌కు రష్యా అతిపెద్ద సరఫరా దారుగా ఉండగా, డ్రై అమోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) వంటి ఎరువులను తగ్గింపు ధరలకు రాయితీపై అంది స్తోంది. అయితే తాజాగా చోటు చేసుకున్న పరిణామాలతో రష్యన్ కంపెనీలు తగ్గింపు ధరలకు కాకుండా మార్కెట్ ధరలకే ఎరువులను అందించడంతో దాని ప్రభావం ప్రత్యక్షంగా పడబోతోందని కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ అధికారులు భావిస్తున్నారు. డీఏపీ, యూరియా, నైట్రేట్, పొటాష్, ఫాస్ఫరస్ (ఎన్‌పికె) ఎరువుల సరఫరాదారులు ప్రపంచ మార్కెట్ ధరలకు కాకుండా తగ్గింపుతో భరత్‌కు అందిస్తు న్నాయి. ఇందులో భాగంగా డీఏపీ టన్నుకు 6,658.02 రూపాయల మేర రాయితో సరఫరా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 31వ తేదీతో ముగిసిన 2022-23 ఆర్థిక సంవత్సరంలో రష్యా నుండి భారత్‌కు ఎరువుల దిగుమతులు 246 శాతం పెరిగి రికార్డు స్థాయిలో 4.35 మిలియన్ టన్నులకు చేరుకున్నాయి. అయితే ప్రస్తుతం గ్లోబల్ ఎరువులధరలు గత రెండునెలలుగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం డీఏపీని భారత్ లోని ఎరువుల కంపెనీలకు విదేశీ వ్యాపార సంబంధాల నిబంధనలకు అనుగుణంగా ఖర్చు మరియు సరుకు (సిఎఫ్ఆర్) ప్రాతిపదికన 47,446.52 రూపాయలకు అందిస్తున్నాయి. భారత్‌తో పాటు, ఇతర దేశాలకు సైతం ఇదే ధరకు రష్యన్ ఎరువుల కంపెనీలు సరఫరా చేస్తున్నాయి. అలాగే ఇప్పటి వరకూ టన్నుకు సుమారు 24,968.55 రూపాయల చొప్పున యూరియాను సరఫరా చేస్తుండగా, ఇప్పుడు ఖర్చు మరియు సరుకు ఆధారంగా ఈ ఎరువును టన్నుకు 33,289.96 రూపాయలకు పెంచి కోడ్ చేస్తున్నాయని కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో దేశంలోని ఎరువుల కంపెనీలపై భారీగా భారం పడుతోంది. అయితే ఈ మేరకు అదనంగా పడే భారాన్ని భరించాలని ఎరువులు కంపెనీలు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నట్లు తెలియవచ్చింది. కాగా ఎరువుల సబ్సిడీ కోసం ఇప్పటికే 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో 1.75 లక్షల కోట్ల రూపాయలను కేటాయించింది. ఇది 2022-23 వార్షిక బడ్జెట్ కేటాయింపుల కన్నాతక్కువ. ఈ విధంగా గత ఆర్థిక సంవత్సరంలో ఎరువుల సబ్సిడీ 2.3 లక్షలకోట్ల రూపా యలు కేటాయించగా, ప్రస్తుత ఎరువుల సబ్సిడీ కోసం 1.75 లక్షలకోట్ల రూపాయలను కేటాయిం చింది. ఇది 2022-23 వార్షిక బడ్జెట్ కేటాయింపులకన్నా 25 శాతం మేర తక్కువగా కేటాయించడం విశేషం.

# వక్ఫ్ భూముల సమగ్ర సర్వే

అధికారులు నివేదికలకు అనుగుణంగా శాశ్వత భవనాలు ఏర్పాటు చేస్తామని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఆ దిశలో జరుగుతున్న కార్యచరణ నివేదికను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. రూ.75కోట్లుతో అయిదు గురుకుల పాఠశాలలు, రెండు వసతి గృహాలను ఏర్పాటు చేస్తామన్న వాగ్దానాని న్ కచ్చితంగా అమలు చేయాలన్నారు..ఇప్పటికే ప్రారంభమైన అన్ని ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను ప్రాధా న్యతా క్రమంలో పూర్తి చేయాలన్నారు.మైనార్టీ శాఖలో పెండింగ్ సమస్యలపై పూర్తి స్థాయిలో నివేదికను ఇవ్వాలన్నారు.మైనార్టీ యువకుల్లో,విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.వారిలోని నిపుణతను గుర్తించడం జరుగుతుందన్నారు.,ఆ రంగంలో వారు మరింతగా రాణించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు.వైద్యం.సంక్షేమంలో మైనార్టీలకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.మైనార్టీలకు స్థానిక సంస్థల్లోను,నామినేటెడ్ పదవుల్లో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.విజయవాడ,గుంటూరు పరిసర ప్రాంతాల్లో హజ్‌హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సిఎం జగన్మోహనరెడ్డి ఎదుట ప్రవేశపెట్టారు. ఈ ప్రతిపాదనపై సిఎం జగన్మోహనరెడ్డి సానుకూలరీతిలో స్పందిస్తూ కచ్చితంగా హౌస్ నిర్మిస్తామని తెలిపారు.ఈ దిశలో అన్ని చర్యలు చేపట్టాలన్నారు.హజ్ కమిటీలు,వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ విషయంలో జాప్యం ఉండకూడదన్నారు.కమిటీల ఏర్పాటు దిశలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మైనార్టీ సంక్షేమానికి ఉద్దేశించిన రుణ,రాయితీ పథకాలను వారికే అందజేయాలన్నారు.ఆయా పథకాలకు సంబంధించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు.గత ప్రభుత్వం గుంటూరులో నిర్మాణం చేపట్టి,అర్థాంతరంగా నిలిపివేసిన క్రిస్టియన్ భవన నిర్మాణ పనులను చేపట్టాలన్నారు.అసంపూర్ణంగా వున్న ఈ భవన నిర్మాణాన్ని చేపట్టి,పూర్తి చేయాలన్నారు.విజయవాడలో ఇటీవలనే క్రిస్టియన్ పాస్టర్లుకు గౌరవ వేతనాలను అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరి సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంకితభావంతో ప్రత్యేకచర్యలు తీసుకు ఒటున్నట్లు వివరించారు.వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, మజీదులు,ఇమామ్,మౌజమ్‌లకు గౌరవ వేతనం,ఇతరంశాలపై మైనార్టీలకు సిఎం జగన్మోహనరెడ్డి కీలక ఆదేశాలు జారీ చేసారు.ఆ మేరకు మైనార్టీ సంక్షేమానికి సంబంధించి సంబంధిత అధికారులకు సిఎం జగన్ ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీచేస్తున్నారు.ఈ సందర్భాల్లో అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వక్ఫ్ భూములు,ఇతర ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వక్ఫ్ ట్రిబ్యునల్ ద్వారా సమస్యలను తక్షణం పరిష్కరించుకోవాలన్నారు.మైనార్టీలకు ఇబ్బందికరంగా మారిన అంశం తగిన స్మశాన వాటికలు లేకపోవడమన్నారు.మైనార్టీలకు కొత్త స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు.ఇందుకు ఈ ఏడాది ప్రాధాన్యతాంశంగా తీసుకుని మైనార్టీలకు కొత్త శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు.ప్రత్యేకంగా అమలులోకి తీసుకుని వస్తున్న సబ్‌ప్లాన్ ద్వారా మైనార్టీ సంక్షేమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఎపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఉప ప్రణాళిక ద్వారా నిధుల కేటాయింపు,నిర్దేశిత సంక్షేమ కార్యక్రమాల కార్యచరణ సత్వరం జరగాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.

# ఇంటర్ మార్కుల సర్టిఫికెట్ కోసం 'డిజిలాకర్'

**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇంటర్‌పాసైన విద్యార్థుల తమ మార్కుల ధృవీకరణ పత్రాలను పొందేందుకు నూతన సదుపాయం అందుబాటులోకి వచ్చింది.ఇంటర్మీడియట్ బోర్డు "డిజిలాకర్"నుఅందుబాటులోకి తెచ్చింది. విద్యార్థుల పాస్‌సర్టిఫికెట్, మైగ్రెషన్, ఈక్వలెన్సీ,జెన్యూన్‌నెస్ సర్టిఫికేట్లు ఎప్పుడు,ఎక్కడ కావాలన్నా తీసుకునే విధంగా "డిజిలాకర్‌లో ఉంచింది.రాష్ట్ర విద్యాసంబంధ ఆన్‌లైన్ ప్లాట్‌పామైన జ్ఞానభూమిని డిజిలాకర్‌కు అనుసంధానం చేస్తారు. ఇప్పటికే విద్యాశాఖ ఈ లాకరులో 1,14 కోట్లు మంది టెన్త్ సర్టిఫికెట్లును ప్రభుత్వం డిజిలాకర్‌లో ఉంచింది.ఇప్పుడు 2014 నుంచి 2023వరకు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన455.53 లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లు అందుబాటులో ఉంచింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాసైన అంటే 2014కు ముందు ఏపీ విద్యార్థులకు సైతం ఇందులో సర్టిఫికెట్లును అందుబాటులో ఉంచుతారు.ప్రస్తుతానికి ఈ సదుపాయం ఇంకా అందుబాటులోకి రాలేదు.త్వరలో వస్తుంది.దేశ చరిత్రలో ఇటువంటి సదుపాయం మన రాష్ట్రంలో అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు.డిజి లాకరులో సర్టిఫికెట్లులో తప్పుదు పడిన పేరును సరిద్దిద్దుకునే అవకాశం ఉంటుంది.తల్లిదండ్రులు పేర్లు,పుట్టిర తేదీలను సవరించడం వంటి సేవలను కూడా దీని ద్వారా విద్యార్థులు పొందే అవకాశం ఉంది.ఇప్పటి వరకు ఏ కారణం చేతనైనా సర్టిఫికెట్లు పోగొట్టుకుని డూప్లికేట్ పొందడమంటే చాలా కష్టంగా ఉండేది.పోలీసులకు రిపోర్టు చేయడం,వారు ఎఫ్ఐఆర నమోదు చేసిన అఫిడవిట్:తో సంబంధిత కళాశాలలో దరఖాస్తు చేసుకుంటే సుమారు రెండు,మూడు నెలలు ఎదురు చూస్తే తప్ప డూప్లికేట్ సర్టిపికేట్ వచ్చేది.ఇప్పుడు విద్యార్థులకు ఆ బాధ ఉండదు,.ఇంత సుదీర్ఘ ప్రక్రియకు స్వస్తి పలుకుతూ డీజీ లాకర్‌తో జ్ఞానభూమిని అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థు సర్టిఫికేట్‌ను పొందవచ్చు.



ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదివారం బద్రీనాథ్ ఆలయాన్ని సందర్శించిన దృశ్యం

# ప్రకాశం బ్యారేజికి ప్రపంచ గుర్తింపు

లేఖ రాసింది.ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డు దక్కడంపై కృష్ణా డెల్టా ఆయకట్టు రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి పరిధిలోని సీతానగరం విజయవాడలోని ఇంద్రకీలాద్రి మధ్య కృష్ణానదిపై ఆనకట్ట నిర్మించాలని 1798లో ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగి అయిన కెప్టెన్ బకల్ ప్రతిపాదించారు. 1832-33లో తీవ్ర వర్షాభావం వల్ల డొక్కల కరువు వచ్చింది. ఈ కరువు ప్రభావంతో కృష్ణా, ప్రకాశం జిల్లాల పరిధిలో 40శాతం ప్రజలు ఆకలిలో మరణించారు.ఈ కరువు వల్ల ఆ సంవత్సరంలో ఈస్ట్ ఇండియా కంపెనీకి పన్నుల రూపంలో రూ.2,27 కోట్ల ఆదాయం తగ్గింది.ఇంత తీవ్ర కరువులోను కృష్ణానది జీవజలంతో ప్రవహిస్తునే ఉంది. కృష్ణా జలాలను సాగునీటి అవసరాలకు వాడుకుంటే కరువు పరిస్థితులను ఎదుర్కోవచ్చని కెప్టెన్ బెస్ట్‌లేక్‌గా భావించారు. సీతానగరం, ఇంద్రకీలాద్రి మధ్య ఆనకట్ట నిర్మించడం ద్వారా కృష్ణా నదీ జలాలను సాగునీటి అవసరాలకు మళ్లించడం ద్వారా దుర్భిక్షాన్ని ఎదుర్కోవచ్చని 1839-41 మధ్య వారు బ్రిటిష్ పాలకులకు నివేదించారు. కృష్ణానదిపై ఆనకట్ట నిర్మించాలని సర్ ఆర్థర్ కాటన్ ప్రతిపాదించడంతో 1850 జనవరి ఐదో తేదిన ఈస్ట్ ఇండియా కంపెనీ బోర్డు ఆమోదించింది. 1852లో ఈ ఆనకట్టు నిర్మాణాన్ని ప్రారంభించి 1855 నాటికి రూ.1.75 కోట్లుతో పూర్తి చేస్తోంది. అప్పట్లో ఈ ఆనకట్ట ద్వారా 5.8 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించేవారు. కృష్ణా నదికి 1952లో వచ్చిన భారీవరదలకు ఆనకట్ట కొట్టుకు పోయింది. ఆనకట్ట స్దానంలో 1954 ఫిబ్రవరి13వ తేదిన బ్యారేజీ నిర్మాణాన్ని అప్పటి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు ప్రారంభించారు.ఈ బ్యారేజీ నిర్మాణం 1957 డిసెంబర్ 24వతేదికి పూర్తయింది.2.97 టీఎంసీల నీటి నిల్వ సామర్దంతో నిర్మించిన ఈ బ్యారేజీ కోసం రూ.2.78 కోట్లు ఖర్చుచేసారు. బ్యారేజీ ఆయకట్టును 13.08లక్షల ఎకరాలకు పెంచారు. నీటి నిల్వతోపాటు వాహనాల ప్రయాణించేలా రోడ్డు మార్గంతో బ్యారేజీని ఖర్చు చేసారు.బ్యారేజీ ఆయకట్టును 13.08 లక్షల ఎకరాలకు పెంచారు. నీటి నిల్వతో పాటు, వాహనాలు ప్రయాణించే విధంగా రోడ్డు మార్గంతో బ్యారేజీని నిర్మించారు. ప్రకాశంపంతులు పేరు వచ్చే విధంగా ఆయన పేరిట ప్రకాశం బ్యారేజి అని పేరుపెట్టారు. 2005లో డెల్టా ఆధునీకరణలో భాగంగా వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ప్రాజెక్టును ఆధునీకరించింది. కాల్వలకు మరమ్మత్తులు జరిపి విస్తరించింది. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో విస్తరించి కృష్ణా తూర్పు, పశ్చిమ డెల్టాలను ప్రకాశం బ్యారేజీ కీలక జలవనరుగా నిలిచింది.ఈ ప్రాజెక్టు ఇప్పుడు ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రెయినేజీ(ఐసీఐడీ) సంస్థ గుర్తింపు లబించింది.ఇది మన విజయవాడకు దక్కిన గౌరవం!

| SINGAM KUIL BLUE SUNDAY DrawDate on:08/10/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:207 | DAY - KUIL SERIES Dr No:207 |
| 1st Prize Rs.100000/- 196308 | 1st Prize Rs.100000/- 866239 |
| 2nd Prize Rs.7000/- 54675 | 2nd Prize Rs.7000/- 21232 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09223 22354 30859 37414 53228 | 00348 00741 10209 15561 19817 |
| 54259 68991 73859 82903 97977 | 21686 45753 85636 86041 95331 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0584 1465 4425 5286 5373 7450 7936 | 0952 1294 2467 2597 3891 4028 4144 |
| 9616 9731 9991 | 6916 8243 8962 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0167 0623 2200 3136 4188 5744 6675 | 0096 2869 2874 3445 6326 6605 7025 |
| 6703 7973 8186 | 7317 8324 9476 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0132 1200 2680 4332 6613 7771 9246 | 0019 1642 4018 5504 6497 7600 8988 |
| 0261 1323 2900 4452 6781 7784 9286 | 0085 2105 4067 5551 6515 7672 9026 |
| 0432 1330 2984 4589 6851 7923 9435 | 0098 2318 4099 5612 6585 7790 9134 |
| 0501 1338 3079 4606 6970 8013 9450 | 0373 2386 4183 5870 6594 7839 9136 |
| 0549 1359 3114 4735 7096 8100 9560 | 0739 2470 4669 5979 6684 7868 9359 |
| 0671 1882 3508 4770 7266 8269 9744 | 0788 2498 4859 6076 6785 7889 9616 |
| 0693 1917 3509 4825 7287 8424 9766 | 0792 2792 5045 6089 6822 7897 9913 |
| 0734 1948 3605 5031 7375 8679 9774 | 0868 3266 5046 6092 6839 8078 9941 |
| 0753 2134 3621 5205 7419 8717 9780 | 1045 3275 5055 6160 6854 8128 9959 |
| 0825 2212 3798 5305 7570 8846 9795 | 1101 3425 5162 6240 6927 8564 9965 |
| 0860 2279 3968 5436 7579 8920 | 1351 3567 5238 6334 6947 8575 |
| 0867 2349 4143 5619 7626 8972 | 1358 3589 5256 6412 7223 8579 |
| 0970 2458 4146 5745 7655 8987 | 1429 3709 5313 6419 7246 8790 |
| 1088 2483 4289 5992 7725 9041 | 1431 3877 5426 6421 7534 8887 |
| 1143 2658 4300 6170 7769 9155 | 1599 3975 5463 6495 7576 8925 |

| ROSA DEAR SILVER SUNDAY DrawDate on:08/10/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:207 | DAY - DEAR SERIES Dr No:207 |
| 1st Prize Rs.100000/- 696993 | 1st Prize Rs.100000/- 288312 |
| 2nd Prize Rs.7000/- 03137 | 2nd Prize Rs.7000/- 53917 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05034 08758 16180 23624 31628 | 11663 31031 48837 71196 77505 |
| 40693 48374 50462 60474 77222 | 82346 86357 90624 93851 95775 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0497 0997 1588 2140 4939 5403 5954 | 0022 1199 2579 3295 5398 5541 5945 |
| 6053 6495 9739 | 7381 7639 8206 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0166 0523 3451 3944 4558 4920 6042 | 0762 0905 1314 3169 3181 3827 6122 |
| 7090 7910 8053 | 6801 7943 9135 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0091 1276 2925 4595 5771 8217 9299 | 0033 0901 2025 3822 5658 6817 8615 |
| 0198 1358 3066 4609 5841 8315 9419 | 0063 1012 2328 3920 5712 7152 8692 |
| 0213 1408 3327 4619 5875 8322 9450 | 0184 1078 2372 4191 5882 7156 8827 |
| 0361 1435 3443 4727 6110 8425 9470 | 0205 1231 2554 4308 5895 7219 8898 |
| 0400 1439 3845 4750 6340 8443 9562 | 0227 1276 2663 4455 5935 7377 9179 |
| 0602 1493 3852 4794 6356 8513 9578 | 0453 1425 2776 4546 6296 7606 9501 |
| 0660 1683 3992 4856 6657 8580 9580 | 0535 1482 2808 4598 6303 7619 9531 |
| 0678 1871 3998 5064 6793 8744 9694 | 0551 1498 3043 4717 6320 7723 9642 |
| 0877 2059 4119 5074 6838 8803 9730 | 0600 1631 3124 5078 6372 7791 9696 |
| 0905 2212 4120 5185 6868 8807 9802 | 0670 1721 3269 5119 6395 7904 9863 |
| 0995 2310 4122 5274 7058 8911 | 0679 1726 3313 5272 6442 8015 |
| 1089 2395 4208 5349 7066 9124 | 0707 1875 3378 5280 6537 8162 |
| 1106 2604 4238 5367 7128 9131 | 0750 1913 3401 5477 6614 8270 |
| 1160 2752 4274 5618 7646 9219 | 0756 1948 3501 5571 6724 8313 |
| 1230 2846 4592 5690 7928 9222 | 0785 2010 3692 5588 6769 8575 |

| THANGAM VAIRAM EFFORT SUNDAY DrawDate on:08/10/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:207 | DAY - VAIRAM SERIES Dr No:66 |
| 1st Prize Rs.100000/- 521690 | 1st Prize Rs.50000/- 863787 |
| 2nd Prize Rs.7000/- 96747 | 2nd Prize Rs.7000/- 51604 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16587 18368 21826 49448 53079 | 00108 09404 25121 44673 52896 |
| 59495 63715 69125 91998 99319 | 63584 70533 85143 94939 99128 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3307 4068 4266 4489 5116 5412 5655 | 0604 3301 3905 4309 5021 5898 6784 |
| 7155 7311 8904 | 7207 8783 8834 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0000 0752 1325 1763 3206 5240 6339 | 0306 0875 1958 3313 4464 4738 6063 |
| 7720 8608 9865 | 8184 8845 9235 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1505 2618 3535 5540 7159 8631 | 0007 1645 3683 5002 6683 7653 9188 |
| 0094 1597 2689 3940 5684 7400 8789 | 0051 1854 3797 5184 6870 7756 9245 |
| 0157 1624 2814 3962 5849 7435 8809 | 0056 1991 3803 5222 6892 7845 9432 |
| 0430 1625 2837 4303 5865 7543 9187 | 0084 2027 3854 5269 6909 7885 9610 |
| 0438 1658 2899 4364 5951 7753 9456 | 0128 2039 3863 5423 6954 7887 9679 |
| 0612 1733 2900 4440 6195 7770 9606 | 0293 2551 3963 5453 7011 7893 9715 |
| 0639 1829 2904 4485 6370 7789 9663 | 0743 2648 4086 5495 7317 7913 9820 |
| 0709 2026 2934 4505 6419 7871 9712 | 0815 2754 4216 5515 7326 8009 9944 |
| 0773 2035 3052 4609 6439 8017 9824 | 0954 2756 4297 5522 7366 8471 9981 |
| 0841 2122 3155 4625 6571 8148 9974 | 1308 3023 4470 5775 7396 8608 9995 |
| 0913 2372 3160 4977 6668 8242 | 1335 3114 4476 5863 7504 8789 |
| 0941 2382 3318 5059 6831 8295 | 1408 3359 4713 5864 7510 8790 |
| 1138 2526 3342 5086 7025 8380 | 1471 3362 4777 5952 7520 8997 |
| 1163 2559 3406 5182 7055 8550 | 1481 3479 4855 6322 7629 9073 |
| 1462 2585 3466 5379 7143 8626 | 1503 3664 4883 6640 7630 9116 |

| NALLANERAM MANI EFFORT SUNDAY DrawDate on:08/10/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:207 | DAY - MANI SERIES Dr No:66 |
| 1st Prize Rs.50000/- 771745 | 1st Prize Rs.50000/- 685466 |
| 2nd Prize Rs.7000/- 94088 | 2nd Prize Rs.7000/- 16335 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10036 14287 25446 43668 52059 | 04856 07988 29000 36191 53597 |
| 55658 62549 66769 82329 99861 | 66223 73577 84296 91165 91663 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0118 1347 3025 3879 5755 6082 7102 | 1510 2048 2097 3809 5182 5992 6221 |
| 7863 7939 9728 | 8540 9547 9887 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0653 4177 5307 6314 6448 7707 7843 | 0847 1469 2975 3147 3532 4867 6799 |
| 7859 8241 9350 | 7569 7670 9770 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0063 2166 3400 4891 6789 7763 9108 | 0106 2312 3471 4495 5721 6749 8739 |
| 0126 2335 3419 4959 6812 7813 9142 | 0140 2316 3472 4535 5793 6818 8952 |
| 0130 2362 3502 5215 6818 7901 9340 | 0304 2347 3473 4545 5814 6861 8998 |
| 0381 2529 3573 5401 6910 8072 9347 | 0911 2721 3498 4600 5839 7023 9059 |
| 0486 2550 3584 5728 7031 8098 9452 | 0922 2897 3614 4641 5930 7068 9260 |
| 0611 2645 3833 5866 7045 8379 9545 | 1026 2946 3642 4654 5989 7099 9459 |
| 0690 2687 3878 5985 7090 8407 9581 | 1044 3089 3682 4887 6101 7174 9592 |
| 0727 2723 3980 6032 7107 8509 9675 | 1110 3105 3687 5028 6118 7447 9633 |
| 0819 2750 4120 6096 7141 8554 9678 | 1359 3133 3853 5074 6172 7459 9773 |
| 0922 2754 4137 6099 7245 8593 9946 | 1441 3259 4040 5104 6173 7582 9783 |
| 0948 2861 4451 6126 7260 8615 | 1473 3313 4066 5143 6226 7640 |
| 1535 3129 4463 6218 7286 8682 | 1538 3409 4152 5153 6253 7735 |
| 1835 3151 4644 6321 7354 8797 | 1824 3432 4206 5470 6465 7911 |
| 1843 3167 4647 6490 7526 8861 | 2141 3437 4248 5594 6564 8381 |
| 1885 3354 4668 6667 7594 8949 | 2268 3441 4382 5719 6664 8616 |

| KUMARAN VISHNU THUNDER SUNDAY DrawDate on:08/10/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:207 | DAY - VISHNU SERIES Dr No:207 |
| 1st Prize Rs.50000/- 132316 | 1st Prize Rs.50000/- 738432 |
| 2nd Prize Rs.7000/- 64843 | 2nd Prize Rs.7000/- 54110 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02334 05828 11648 38715 45625 | 00864 08047 27608 28379 36499 |
| 49708 64780 68296 94563 98676 | 53164 73652 74960 80990 85561 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0681 0935 1597 2993 3578 3691 4011 | 0197 0652 2802 3186 3678 6119 6160 |
| 6338 8361 8368 | 7244 8015 8674 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 4522 5726 6969 7275 7309 7534 7920 | 0185 1694 2205 3007 3596 4974 5655 |
| 8677 8867 9820 | 6836 9379 9641 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0168 1654 2678 4035 5821 6937 8820 | 0063 0969 2057 4102 6122 8092 9157 |
| 0316 1674 2701 4207 5822 7178 9148 | 0092 0973 2074 4205 6306 8198 9293 |
| 0342 1828 2902 4332 5841 7192 9427 | 0095 0998 2079 4484 6333 8285 9412 |
| 0387 1843 3056 4394 5846 7341 9489 | 0267 1080 2264 4520 6511 8310 9457 |
| 0573 2023 3165 4556 5938 7397 9496 | 0305 1203 2326 4784 6544 8396 9593 |
| 0748 2167 3327 4603 6042 7527 9539 | 0366 1206 2546 4796 6910 8494 9648 |
| 0882 2330 3440 4912 6274 7554 9553 | 0403 1223 2559 4805 7059 8518 9866 |
| 1168 2365 3496 4921 6416 8022 9784 | 0471 1249 2585 4869 7280 8669 9871 |
| 1191 2366 3515 5258 6451 8132 9890 | 0640 1288 2658 4956 7443 8767 9914 |
| 1277 2409 3532 5524 6472 8403 9992 | 0671 1330 2674 5000 7604 8788 9938 |
| 1395 2420 3706 5555 6525 8426 | 0686 1390 3567 5292 7711 8941 |
| 1444 2443 3718 5572 6730 8554 | 0746 1790 3659 5459 7714 8969 |
| 1445 2464 3786 5681 6766 8557 | 0845 1834 3823 5504 7875 8973 |
| 1468 2532 3970 5785 6810 8623 | 0883 1913 3859 5597 7991 9009 |
| 1512 2548 4021 5813 6838 8675 | 0902 1947 3932 5983 7997 9029 |

| SWARNALAXMI LION RUBY SUNDAY DrawDate on:08/10/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:207 | DAY - LION SERIES Dr No:66 |
| 1st Prize Rs.50000/- 697521 | 1st Prize Rs.50000/- 449387 |
| 2nd Prize Rs.7000/- 86716 | 2nd Prize Rs.7000/- 73635 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18379 18474 29547 31232 31748 | 16665 27341 38550 49914 51255 |
| 42541 42927 53808 64819 75624 | 62293 62810 73819 84195 95229 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0357 0677 2807 2985 5897 7255 7516 | 3011 3203 3333 4474 5721 5791 6637 |
| 8185 8668 8909 | 7381 8450 9210 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1162 3165 6309 6917 6967 7078 7762 | 0514 2086 3194 6445 6446 7478 7884 |
| 7862 9649 9857 | 8634 8884 9038 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0111 1862 3263 4520 6176 7566 8648 | 0163 1277 2314 3377 5076 6695 8820 |
| 0151 2066 3298 4842 6361 7620 8661 | 0170 1299 2390 3616 5157 7132 8882 |
| 0206 2251 3387 5159 6425 7805 8715 | 0266 1450 2393 3628 5227 7143 9045 |
| 0443 2288 3435 5364 6444 7858 8903 | 0481 1558 2624 3664 5415 7152 9367 |
| 0590 2311 3527 5383 6594 7869 9139 | 0553 1590 2656 3806 5460 7256 9371 |
| 0855 2438 3532 5405 6805 7921 9195 | 0567 1635 2818 3810 5462 7302 9490 |
| 0931 2623 3912 5466 6858 8037 9472 | 0629 1638 2862 3916 5510 7347 9510 |
| 0936 2728 3925 5616 6868 8105 9570 | 0673 1761 2982 3988 5720 7405 9655 |
| 1083 2745 3998 5703 6927 8106 9849 | 0781 1787 3013 4014 5804 7417 9801 |
| 1183 2786 4022 5748 7122 8199 9963 | 0808 1880 3048 4036 5971 7945 9825 |
| 1398 2875 4044 5962 7263 8257 | 0859 2001 3049 4073 6119 8108 |
| 1450 2923 4127 5978 7315 8360 | 0865 2030 3175 4121 6272 8594 |
| 1572 2996 4133 5986 7387 8525 | 0889 2042 3238 4273 6341 8723 |
| 1635 3192 4351 6050 7400 8549 | 0945 2059 3340 4861 6416 8759 |
| 1855 3226 4482 6104 7512 8624 | 1197 2186 3342 4897 6439 8816 |

## డిపిఆర్‌కే పరిమితం

# అన్నమయ్య కాలిబాట మార్గం!

## నేడు టిటిడి బోర్డు రెండవ సమావేశం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రియభక్తుడైన వాగ్గేయకారుడు "అన్నమయ్య" శేషాచలం అటవీమార్గంలో కాలినడకన వచ్చిన బాటను అభివృద్ధిచేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం మూడేళ్లక్రిందట తీసుకున్న నిర్ణయం డిపిఆర్‌కే పరిమితమైంది.ఇప్పుడు ఈ అంశం కాగితాల్లోనే మిగిలింది. అన్నమయ్యబాలిబాట అభివృద్ధికిడీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డిపిఆర్)కూడా తయారు చేయాలని అటవీశాఖ, టిటిడి ఇంజనీరింగ్ అధికారులకు 2021లో అప్పటి పాలకమండలి ఆదేశించింది. అప్పట్లోనే వేగంగా ఇంజనీరింగ్ అధికారులు, అటవీ అధికారులు అటవీప్రాంతంలోని కాలిబాటను కూడా సంయుక్తంగా పరిశీలించారు. అటవీప్రాంతంలో వన్యప్రాణులకు ముప్పువాటిల్లకుండా కాలిబాటను తీర్చిదిద్దాలని ప్రతిపాదనలు చేశారు. తిరుమలకొండపై పార్వేటమండపం వద్ద నుంచి మామండూరు మీదుగా పూర్తిగా దట్టమైన అటవీప్రాంతంలోనే ఈ కాలిబాట ఉండటంతో తిరుమలకు మూడవఘాట్‌రోడ్డుగా ప్రత్యామ్నాయంగా తీర్చిదిద్దాలనే ఆలోచన చేశారు. అన్నమయ్యకాలిబాట మార్గాన్ని పూర్తిగా నడకదారి భక్తులకు వీలుగా నిర్మించాలనే యోచన దాదాపు తొమ్మిదేళ్లుగా ఉంది. మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత కడప జిల్లా జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి "అన్నమయ్య కాలిబాట"మార్గం అభివృద్ధిచేయాలని అకుంఠిత దీక్షతో ప్రతి ఏడాది రాజంపేట పరిసరాల్లోని గ్రామస్థులతో, వెంకన్న భక్తులతో కలసి తిరుమలకు నడచివస్తున్నారు. ఈ కాలిబాట అభివృద్ధిపై రెండేళ్ల క్రిందట టిటిడి పాలకమండలి సమావేశంలోనూ చర్చించి నిర్ణయించారు. అయితే మూడేళ్లుగా డిపిఆర్‌తోనే కాలం వెల్లబుచ్చుతున్నారు. ప్రస్తుతం టిటిడి పాలకమండలి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన నడుస్తోంది. ఆయన ఛైర్మన్‌గా సోమవారం రెండవసారి పాలకమండలి సమావేశమవుతోంది. 15వతేదీ నుండి జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తుల సౌకర్యాలు, కల్పించాల్సిన ఏర్పాట్లు, గరుడసేవ రోజు తీసుకునే చర్యలు, భక్తుల సంఖ్యకు తగ్గట్లు సదుపాయాలు, మార్కెటింగ్ కొనుగోళ్లకు సంబంధించి నిర్ణయాలు తీసుకోనున్నారు. ఉద్యోగులకు బ్రహ్మోత్సవాల బహుమానంపై నిర్ణయం తీసుకునే వీలుంది. తిరుమలకు ప్రస్తుతం తిరుపతి అలిపిరి నడకదారి,శ్రీవారిమెట్లమార్గం నడకదారులుగా ఉన్నాయి. కొన్ని వందల సంవత్సరాల క్రిందట నుండి ఈ మార్గాలే భక్తులకు నడకదారులుగా ఖ్యాతి.

2021వ సంవత్సరంలో సంభవించిన బలమైన వరదల సమయంలో తిరుమల ఘాట్‌రోడ్డులో రోడ్లు కోతకు గురవడం, రక్షణగోడలు ధ్వంసమవడం జరిగిపోయింది. కాలినడక మార్గాల్లో బండరాళ్లు జారిపడ్డాయి. దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అవాంతరాలు కలగడమేగాక టిటిడికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఏకంగా పదిరోజులు తిరుమల రెండోఘాట్‌ను మూసివేసి మొదటిఘాట్‌పైనే రాకపోకలు సాగించేలా చూశారు. ఈ సమయంలో తిరుమలకు ప్రత్యామ్నాయంగా మూడోఘాట్‌రోడ్డు (కాలిబాట)అవసరాన్ని టిటిడి గుర్తించింది. ఇందుకు అన్నమయ్యకాలిబాటను తీర్చిదిద్దే యోచనతో ప్రతిపాదనలు రూపొందించింది. కడపవైపు నుంచి తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులు అన్నమయ్యకాలిబాట మార్గం ఉపయోగపడేలా చూడాలని భక్తుల విశ్వాసం. రానున్న నాలుగైదునెలలు కీలకం కావడం, 2024లో ఎన్నికలు జరగనుండటంతో డిపిఆర్‌తోనే సరిపెట్టేస్తారా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# చంద్రబాబు కేసులపై నేడు కీలక తీర్పులు

సంగతి తెలిసిందే. చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌కు సంబంధించి, ఎపి హైకోర్టుకు సిఐడి సమర్పించిన డాక్యుమెంట్లను తమముందు ఉంచాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో ఈ కేసులో సోమవారం విచారణ జరగనుంది.. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణ వాయిదా వేసిన సుప్రీం కోర్టు ఇక ఇదే కేసులో తనకు బెయిలు మంజూరు చేయాలని చంద్రబాబు వేసిన బెయిల్ పిటిషన్‌పై విజయవాడలోని ఎసిబి కోర్టు సోమవారం నిర్ణయాన్ని వెల్లడించనుంది. అంతేకాదు దీంతోపాటు మరోసారి పోలీసు కస్టడీకి కోరుతూ సిఐడి వేసిన పిటిషన్‌పై సైతం సోమవారం ఎసిబి కోర్టు తన నిర్ణయాన్నివెల్లడించ నుంది. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్లపై విజయవాడ ఎసిబి కోర్టులో వాదనలు ముగియగా, న్యాయమూర్తి తీర్పును సోమవారానికి వాయిదావేసి వైనం విదితమే. సిఐడి తరపున వాదనలు, ఎఎజి పొన్నవోలు విన్పిస్తూ.. చంద్రబాబును కస్టడీకి ఇవ్వాలన్నారు. అదేవిధంగా దీనిపై చంద్ర బాబు తరపు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే.. చంద్రబాబును ఇప్పటికే పోలీసు కస్టడీకిఇచ్చారని వాదించారు.. చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వుచేసిన హైకోర్టులోనూ సోమవారం చంద్రబాబుకు సంబంధించిన మూడు బెయిల్ పిటిషన్లపై తీర్పులు వెల్లడికాను న్నాయి.. రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్, అంగళ్లు, ఫైబర్ నెట్‌కేసుల్లో బెయిల్ కోసం చంద్రబాబు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ఇటీవల వాదనలు ముగియటంతో హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కె.సురేష్‌రెడ్డి తీర్పులను రిజర్వు చేసిన సంగతి తెలిసిందే.

## వారం - వర్జ్యం

తేది : 9-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
దశమి మ.12.37, ఆశ్లేష పూర్తి.
వ.సా.5.08-6.56
దు.మ.12.18-1.05, 2)
మ.2.40-3.27
శుభసమయం లేదు, హస్త కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** వ్యాపారస్తుకు లాభాలు రొటేషన్ల రూపంలో ఉంటాయి. కోర్టు కేసులు వాయిదాలలో ఉంటాయి.

**వృషభం :** నిష్కారణమైన ఆంతరంగిక భయం నుండి బయటపడతారు. వాహనయోగం.

**మిథునం :** మీకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పరచుకోవడానికి అధికంగా శ్రమిస్తారు. ప్రయాణాలు లాభించవు.

**కర్కాటకం :** చాలా కాలం నుండి పెండింగ్‌లో ఉన్న వ్యవహారాలను సమస్యలను పరిష్కరించుకుంటారు.

**సింహం :** ప్రజా సంబంధాలు అధికంగా కలిగిన వ్యాపారస్తులకు అనుకూలం.

**కన్య :** కీలక వ్యవహారాలలో సొంత నిర్ణయాలు శ్రేయస్కరం. ఆర్థికస్థితిగతులు మెరుగ్గా ఉంటాయి.

**తుల :** విదేశాలలోని మీ వారికి గ్రీన్ కార్డ్ లభిస్తుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**వృశ్చికం :** సరికొత్త వ్యాపారాలు చేసే వారు సన్నిహితమవుతారు. ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు :** ప్రభుత్వ పరంగా లాభించవలసిన అంశాలు ఓ కొలిక్కి వస్తాయి.

**మకరం :** జీవితభాగస్వామితో విభేదాలు సమసి పోతాయి. క్రమశిక్షణకు ప్రాముఖ్యతనిస్తారు.

**కుంభం :** సలహాలు సూచనలతో ఇతరులను మార్చలేమని తెలుసుకుంటారు.

**మీనం :** లాభించదు అనుకున్న ప్రతి విషయాన్ని నిర్మొహమాటంగా త్రోసి

- శ్రీమతుమ్మలూరుశివజ్యోతి, కోఠి, హైదరాబాద్

09-10Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:37 AM Page 1



# భక్తుల మధ్య మలివిడత నవరాత్రి బ్రహ్మోత్సవాలు!

## 15నుండి 23వరకు మాడవీధుల్లో వాహనసేవలు



**తిరుమల,అక్టోబరు 8 ప్రభాతవార్తప్రతినిధి:** అధికామాసం కారణంగా ఈ ఏడాది ఏడుకొండల వేంకటేశ్వరునికి ఇప్పటికే ముగిసిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల స్ఫూర్తితో మలివిడత నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. ఇందుకోసం ముఖ్యమైన వాహన సేవలఘట్టాలను నిర్ణయించారు. నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 15వతేదీ నుంచి 23వతేదీ వరకు కన్నుల పండువగా జరిపించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నారు. 14వతేదీ రాత్రి వసంతోత్సవ మండపంలో అంకురార్పణ ఘట్టంతో శ్రీకారం చుడుతున్న తొమ్మిదిరోజుల ఉత్సవాలకు చివరగా చక్రస్నానంతో ముగింపు ఉంటుంది. ఈ ఏడాది సాలకట్ల బ్రహ్మోత్సవాల (సెప్టెంబర్ 18నుంచి 26వరకు)ను, వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించి, లక్షలాదిమంది భక్తులు వీక్షించేలా చూశారు. మరోసారి దేవదేవుడు ఏడుకొండలవాడి నవరాత్రి బ్రహ్మోత్సవాల వాహనసేవలను ఆలయ మాఢవీధుల్లో జరిపించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. దసరా సెలవులు వస్తుండటంతో తిరుమలకు అశేష సంఖ్యలో భక్తులు చేరుకుని వాహనసేవలు వీక్షించే అవకాశం ఉందని భావిస్తున్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా వాహన సేవలవీక్షణకు సౌకర్యాల కల్పనపై దృష్టి పెడుతున్నారు. తిరుమలలోనవరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వైభవంగా విజయవంతంగా నిర్వహించేలా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి కసరత్తు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేశారు. బ్రహ్మోత్సవాల్లో అత్యంత ముఖ్యమైన ఐదవరోజురాత్రి గరుడసేవ 19వతేదీ గురువారం జరుగుతుంది. సామాన్య భక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్‌దర్శనాలు రద్దుచేశారు. ప్రోటోకాల్ విఐపిలకు మాత్రమే స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు కల్పిస్తారు. అన్ని ఆర్జితసేవలు 14వతేదీ నుండి రద్దయ్యాయి. గతనెలలో జరిగిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదిరోజులు 5.47 లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. రానున్న నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని టిటిడి వర్గాలు భావిస్తున్నాయి. వాహనసేవల వీక్షణకు భక్తులు భారీగా తరలివచ్చే సూచనలు ఉన్నాయి.



పట్టువస్త్రాలను తీసుకువస్తున్న దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం అధికారులు

## ఘనంగా ముగిసిన కాణిపాకం బ్రహ్మోత్సవాలు

**కాణిపాకం, అక్టోబరు 8 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానంలో 21 రోజులు పాటు జరిగిన స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి జరిగిన తెప్పోత్సవంతో ఘనంగా ముగిశాయి. ఆలయంలో గత నెల 18 నుండి ప్రారంభమైన ఉత్సవాలు ఆదివారం నాటితో ముగిశాయి. ఈమేరకు ఈనెల 19న ధ్వజారోహణం, హంసవాహనసేవతో ప్రారంభమైన నవరాత్రి బ్రహ్మోత్సవాలు 27న జరిగిన ధ్వజావరోహణం, వడాయత్తుఉత్సవం, ఏకాంతసేవతో ముగిశాయి. అదేవిధంగా 28న అధికార నందివాహనసేవతో ప్రారంభమైన ప్రత్యేక ఉత్సవాలు ఆదివారం రాత్రి జరిగిన తెప్పోత్సవంతో ఘనంగా ముగిశాయి. ఈఉత్సవాలను 21 రోజులుపాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహించడంలో ఆలయ అధికారులు సఫలీకృతులయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉభయదారులు పోటీలుపడి ఉత్సవాలను నిర్వహించడంతో వైవిధ్యభరితంగా ఉత్సవాలు సాగాయి. అలాగే ఉత్సవాల సందర్భంగా స్థానిక ఆస్థాన మండపంలో సంప్రదాయమైన రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆహుతులను రంజింపజేశారు. రాష్ట్రంలోని ప్రముఖ కళాకారులచే వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ కాణిపాకం సందర్శనార్థం వచ్చే భక్తులకు 21 రోజులుపాటు దేవస్థానం ఆధ్వర్యంలోని నితాన్నదాన పథకం ఉచితభోజన వసతి కల్పించారు. ఈకార్యక్రమానికి భక్తులనుండి అనూహ్య స్పందన లభించింది. ఇదిలావుండగా ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడంలో పోలీసులు కీలకపాత్ర పోషించారు.

చితూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ రవి శంకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు భారీబందో బస్తు ఏర్పాటు చేశారు. ముందస్తు ప్రణాళికలతో చిన్న చిన్న అవాంచనీయ సంఘటనలు సైతం కూడా జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవడంతో ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి.

## నేడు విజయవాడలో సిఎం జగన్ పర్యటన

**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ నేడు విజయవాడలో పర్యటిస్తారు. రాష్ట్రంలో ఆయన ఇటీవల కాలంలో పార్టీ సంస్థాగత అంశాలపై పూర్తి దృష్టిని పెట్టారు. ఈ క్రమంలో ఆయన "వై ఆంధ్రానీడ్స్ జగన్' పేరిట విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే అధికార పార్టీ క్షేత్రస్థాయి ప్రజాప్రతినిధుల నుంచి శాసనసభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేతో, పార్టీ కో-ఆర్డినేటర్, ఇతర పార్టీ బాధ్యులు, నగర, పురపాలక సంఘాల చైర్మన్లు, ఎఎంసీచైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు ఇతరులు 8,222 మంది పాల్గొంటారు. సిఎం జగన్ ఉదయం 10.30గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి ఈ కార్యక్రమానికి చేరుకుంటారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ ఎన్నికలకు క్యాడర్‌ను సమాయత్తం చేయనున్నారు. రానున్న రోజుల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారు.

# న్యాయం జైలులో ఉంది

## అన్యాయం యధేచ్ఛగా బయట తిరుగుతోంది: మాజీ ఎమ్మెల్యే వనమాడి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అక్టోబరు 8, ప్రభాతవార్త :** జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో న్యాయం అంధకారంలోకి కూరుకుపోయిందని నిజాయతీ పరుడు జైల్లో మగ్గుతున్నాడని అవినీతిపరుడు యదేచ్ఛగా బయట తిరుగుతున్నాడని అధికారాన్ని అడ్డుపెట్టుకుని వ్యవస్థలను మేనేజ్ చేస్తూ న్యాయాన్ని కనుచూపు మేరలో లేకుండా జగన్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కాకినాడ సిటీ నియోజకవర్గంలో వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో 26వ రోజు బాబుకు తోడుగా మేము సైతం అంటూ స్వర్ణకారుల సంఘం కార్మికులు, మెరైన్ లేత వర్క్స్ అసోసియేషన్, శ్రీ భగీరథ సగర సంఘం, షీట్‌మెటల్ వర్క్స్ అసోసియేషన్ సభ్యులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస్‌రావు, గ్రంధి నారాయణరావు పాల్గొని దీక్ష పరులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప జేశారు. స్వర్ణకారుల, వడ్రంగి, సగర, షీట్‌మెటల్, లేత్ వర్క్స్ కార్మికుల పనిముట్లను దీక్షా శిబిరం నందు ప్రదర్శించి వినూత్న నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు నేడు అగమ్యగోచరంగా తయారైందని, జగన్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గాలను అరాచకాలను ప్రశ్నిస్తే వారిపై తప్పుడు కేసులు పెట్టి వ్యవస్థలను మేనేజ్ చేస్తూ నియంత పాలన సాగిస్తున్నాడని, తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి పథంలో నడిపించి అభివృద్ధి చేసిన చంద్రబాబుపై ఎటువంటి ఆధారాలు లేకుండా, ఏ తప్పు చేయకపోయినా అక్రమ కేసులు బనాయించి జైలులో పెట్టారని, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ముందుగా 3వేల కోట్ల అవినీతి జరిగిందని, తర్వాత 370 కోట్లు అని, ఇప్పుడు 27కోట్లు అంటున్నారని, ఓటమి భయంతో వైఎస్సార్సీ ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి తాడేపల్లి ప్యాలస్‌లో పైశాచిక ఆనందం పొందుతున్నాడని, ప్రభుత్వ హాయాంలో కులవృత్తులపై ఆధారపడిన వర్గాలకు సబ్సిడా ద్వారా పనిముట్లను అందజేసి ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందని, నేడు అన్ని వర్గాల్ని మోసం చేసి అరాచక పాలన చేస్తున్న జగన్మోహనరెడ్డిని ప్రజలు ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరవ శ్రీనివాసరావు, చేబ్రోలు వీరబాబు, పుట్టాభాస్కర్‌రావు, ప్రసాద్, అప్పారావు, సంగాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లు దేవుళ్లతో సమానం

### ఆశా వర్కర్ కృపమ్మ కుటుంబానికి లోకేష్ రూ.2లక్షల ఆర్థికసాయం



కృపమ్మ కుటుంబానికి ఆదివారం ఆర్థికసాయం అందజేస్తున్న పంచుమర్తి అనురాధ, పీతల సుజాత, నన్నపనేని రాజకుమారి తదితరులు

**అమరావతి, అక్టోబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** తాడేపల్లి ఆశావర్కర్ రేపూడి కృపమ్మ కుటుంబానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ మంజూరుచేసిన రూ. 2లక్షల ఆర్థికసాయాన్ని టిడిపి మహిళా నేతలు అందజేశారు..ఆదివారం ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రి పీతల సుజాత, రాష్ట్ర మహిళ కార్పొరేషన్‌మాజీ చైర్ పర్సన్ నన్నపనేనిరాజకుమారి కృపమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఈ ఆర్థికసాయం అందించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అనురాధ మాట్లాడుతూ,ఆశా వర్కర్లు దేవుళ్లతో సమానమని పేర్కొన్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకపోయినా అధిక పనిఒత్తిడి కారణంగానే కృపమ్మ మృతి చెందిందని పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు సరైన ట్రైనింగ్ ఇవ్వకుండా ఈ ప్రభుత్వం ఒత్తిడికి గురిచేస్తోందని విమర్శించారు. అరకొర జీతాలు ఇస్తూ ఆశా వర్కర్లకు నవరత్నాలు ఆపేశారని అన్నారు.. ఆరోగ్య సురక్ష పేరుతో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా బిపి,షుగరు ముందలే ఇస్తున్నారని అనురాధ విమర్శించారు. టిడిపి, సిఐటియు రెండు రోజుల నిరసనతో ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. తమ పార్టీ నేత లోకేష్ బాధలో ఉన్నప్పటికీ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్నారని అనురాధ పేర్కొన్నారు.



## బండారు వ్యాఖ్యలపై సుప్రీం కోర్టుకు వెళ్తా

### - మంత్రి ఆర్కే రోజా

**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండారు సత్యనారాయణ మూర్తి వ్యాఖ్యలపై సుప్రీం కోర్టును ఆశ్రయిస్తానని,న్యాయపరంగా పోరాడాతనని మంత్రి ఆర్కే రోజా తెలిపారు. తనపై అత్యంత లజ్జకరంగా, సిగ్గులేకుండా కువిమర్శలు చేసిన బండారు వంటి చీడపురుగులను ఏరిపారేయలంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. తనపై బండారు చేసి వ్యాఖ్యలను రాజకీయాలకతీతంగా ఖండించిన మహిళలకు, వివిధ పార్టీ మహిళా నేతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మహిళలను కించపరిస్తే చరిత్రహీనులుగా మిగిలిపోతారన్నారు. చంద్రబాబు జైలుకెళ్లడంతో టిడిపినేతలకు పిచ్చెక్కిం దన్నారు. చంద్రబాబు తప్పు చేయకుంటే ఎందుకు బయటకు రాలేకపోతున్నారన్నారు. టిడపిపి ఫెయిల్యూర్‌ను డైవర్ట్ చేయడానికి నన్ను టార్గెట్ చేసారన్నారు. టిడిపి, జనసేనకు దిగజారుడు రాజకీయాలే తెలుసునన్నారు. అడ్డగోలు వాగుళ్లతో టిడిపి నేతలు ప్రజాదరణ పొందలేరన్నారు. చంద్రబాబుపై సిఐడి పక్కా ఆధారాలతో కేసు నమోదుచేసిందన్నారు. చంద్రబాబుపై నేరాభియో గానికి సంబంధించి ఆధారాలను గమనించిన తరువాత కోర్టు న్యాయపరిధిలో వ్యవహరించింద న్నారు. ఇందుకు ప్రభుత్వం ఎలా బాధ్యత వహిస్తుందన్నారు. తాను చేసే విమర్శలు రాజకీయ కోణంలోనే ఉంటాయన్నారు. తనపై అనుచిత ఆరోపణలు చేసిన బండారును సనా ్మనించిన వారు ఏ స్థాయికి దిగజారారో ఆలోచించా లన్నారు.

## గణనాధునికి దుర్గగుడి తరపున పట్టువస్త్రాల సమర్పణ

**కాణిపాకం, అక్టోబరు 8 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం సిద్ధి, బుద్ధి సమేత గణనాధులకు విజయవాడ శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం తరపున నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పలు ప్రముఖ ఆలయాల నుండి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలనుసమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం తరపున ఆలయ ఛైర్మన్ రాంబాబు, ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్, అర్చకులు, పాలకమండలి సభ్యులు,ఆదివారం ఉదయం కాణిపాకం చేరుకుని పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. వీరికి ఆలయ ఈఓ వెంకటేశు, మాజీ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామివారి ఎదుట వుంచి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో దుర్గగుడి ఆలయ ఏఈఓ రమేష్, కాణిపాకం ఆలయ ఎఇఒ ఎస్వీ,కృష్ణారెడ్డి, సూపరెండెంట్ కోదండపాణి, దుర్గమ్మ దేవస్థానం, సిబ్బంది, అర్చకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛను కాపాడాలి: ఎపియుడబ్ల్యుజె

### విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కంచల జయరాజ్

### ఎపియుడబ్ల్యుజె అర్బన్ కమిటీ అధ్యక్షుడిగా చావా రవి



విజయవాడ ఎపియుడబ్ల్యుజె అర్భన్ కమిటీ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు

**విజయవాడ, అక్టోబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి :** దేశంలో, రాష్ట్రంలో పాత్రికేయులు,ప్రచురణ,ప్రసార మాధ్యమాల నియంత్రించాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబులో జరిగిన "ఎపియుడబ్ల్యుజె" విజయవాడ యూనిట్ సర్వసభ్య సమావేశం విజ్ఞప్తి చేసింది. మీడియాపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామిక విలువలను కాలరాస్తున్నాయని,అటువంటి చర్యలను అడ్డుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించింది. వైఎస్సార్సీపి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలకోరింది. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, ప్రెస్ అకాడమీ పాలకవర్గం ఏర్పాటుతో పాటు వృత్తిపరమైన కమిటీలు అన్నింటిని నియమించాలని రైల్వే పాసులు పునరుద్ధరించాలని ఈ సమావేశం డిమాండ్ చేసింది. "ఎపియుడబ్ల్యుజె" అర్భన్ అధ్యక్షులు చావా రవి అధ్యక్షతన ఆదివారం ఉదయం విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లోని జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిధులుగా "ఎపియుడబ్ల్యుజె" రాష్ట్ర అధ్యక్షులు ఐవిసుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్‌లు హాజర య్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి, మీడియా స్వేచ్ఛకు తూట్లు పొడిచే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. పాత్రికేయులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. మీడియా, పాత్రికేయులను పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం మీడియా కమీషన్‌ను, పత్రిక చట్టాన్ని తీసుకురావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో "ఎపియు డబ్ల్యుజె" విజయవాడ కమిటీ, విజయవాడ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

"ఎపియుడబ్ల్యుజె" విజయవాడ కమిటీ అధ్యక్షులుగా చావా రవి, ఉపాధ్యక్షులుగా ఎంవి సుబ్బారావు, సురేంద్ర కుమార్, కార్యదర్శిగా ఆర్‌ఎస్ కిరణ్ (వసంత్), కోశాధికారిగా పివి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా జిబి బాబు, జి.శ్రీనివాస్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా యం.బురయ్యతో పాటు మరో ఆరుగురిని నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా కంచల జయరాజ్, ఉపాధ్యక్షులుగా ఎం.మురళీకృష్ణ, టి శివరామకృష్ణ, కార్యదర్శిగా దాసరి నాగరాజు, సహాయ కార్యదర్శిగా ఇవి కోటిరెడ్డి, పి రత్నాకర్‌రావు, ట్రెజరర్‌గా సయ్యద్ అహ్మద్ హుస్సేన్‌తో పాటు మరో ఆరుగురిని ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు.

## బిసిల జనగణనపై నోరెత్తని జగన్‌రెడ్డి

### టిడిపి అధికారంలోకి రాగానే రాష్ట్రంలో బిసిల జనగణన

### పొలిట్ బ్యూరో సభ్యుడు 'యనమల' వెల్లడి



**అమరావతి, అక్టోబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బిసిల సామాజిక, రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి దోహదపడే బిసిల జనగణనపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరు బిసిలకు తీరని ద్రోహం చేస్తోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. దేశంలో అనిన రాష్ట్రాలకంటే ముందే టిడిపి హయాంలో శాసనసభలో బిసి జనగణనపై తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని అన్నారు. ఇప్పటి వరకు ఆమోదంపై సిఎం ఎందుకు శ్రద్ధ పెట్టలేదని ప్రశ్నించారు.. ఢిల్లీ పర్యటనల్లో బిసి జనగణన గురించి ఎందుకు మాట్లాడటం లేదన్నారు. జగన్‌కు బిసిల అభివృద్ధి ఇష్టంలేకే బిసిల జనగణనపై నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.. బీహార్‌లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వం జనగణన మొదలుపెట్టి పూర్తి చేస్తే, ఆంధ్రప్రదేశ్‌లోమాత్రం అక్రమ కేసులు, వేధింపులతో జగన్‌రెడ్డి మునిగి తేలుతున్నారని అన్నారు. టిడిపి మహానాడులో కూడ బిసి జనగణనపై తీర్మానం చేయటం జరిగిందని అన్నారు. బిసి జనగణనకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుంటే,, పెత్తందార్ల కోసమే వైఎస్సార్సీ పనిచేస్తోందని అన్నారు.. బిసి సబ్‌ప్లాన్‌ను తీసుకొచ్చి 139 కులాలకు టిడిపి సమన్యాయం చేస్తే జగన్‌రెడ్డి బడ్జెట్‌లో కేటాయించిన నిధులను దారి మళ్లిస్తూ పెత్తందారులకు కాపలాదారుడిగా మారారని అన్నారు.. బిసిల అభ్యున్నతి కోసం మురళీధర్‌రావు కమిషన్‌ను ఏర్పాటు చేయటంతోపాటు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, చేతి వృత్తిదారులకు ప్రోత్సాహం, బిసిలకు సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, బిసి స్టడీ సర్కిళ్లు, బిసిలకు విదేశీ విద్య, ఆదరణ వంటి పథకాలకు శ్రీకారం చుట్టింది తెదేపానే అన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే బిసి జనగణన చేపట్టి బిసిల అభివృద్ధికి బాటలు వేస్తామని యనమల పేర్కొన్నారు.

## ఆయుర్వేద మందుల దుకాణాల నిర్వహణకు సేల్ లైసెన్స్ అవసరంలేదు

**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆయర్వేద మందుల దుకాణాల నిర్వహణకు 'డిపార్టుమెంట్ ఆఫ్ ఆయుష్".ఆంధ్రా బోర్డ్ ఆఫ్ ఆయుర్వేద నుంచి సేల్ లైసెన్స్ పొందాల్సిన అవసరం లేదని ది మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోషియేషన్ (ఆయుర్వేద) అధ్యక్షుడు డాక్టర్ వేముల భాను ప్రకాష్ తెలిపారు. డ్రగ్ కాస్మోటిక్ యాక్ట్-1940లో రిటైల్ ఆయుర్వేదం మందుల దుకాణాల గురించి పేర్కొనలేదన్నారు. ఈ చట్టానికి అనుగుణంగానే ప్రస్తుతం దేశవ్యాప్తంగా మందుల దుకాణాల నిర్వహణ జరుగుతుందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ఇదే విషయం స్పష్టమైంది. దీనికి అనుగుణంగానే చర్యలు ఉండాలన్నారు. రాష్ట్రంలో ఆయుష్,ఆంధ్రాబోర్డు ఫర్ ఆయుర్వేద నుంచి సేల్ లైసెన్స్ పొందాలని తాజాగా ప్రభుత్వం చెబుతుంది. ఆంధ్రాబోర్డు ఫర్ ఆయుర్వేదకు గవర్నింగ్ బాడీ లేదు. అది నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ 2020 ప్రకారం పనిచేస్తోంది. దానికి ఉనికి ప్రశ్నార్థకంగా మారింది.

## చిత్తూరు, తిరుపతి జిల్లాల సిట్టింగ్ ఎమ్మెల్యే టిక్కెట్లపై అంచనాలు

**తిరుపతి, అక్టోబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల రాజకీయం మొదలైంది. నిర్ణీత సమయంలోనే 2024లో ప్రభుత్వం ఎన్నికలకు సమాయత్తమవుతున్నా....అందుకు వైఎస్సార్సీ శ్రేణుల్ని, మంత్రులు, సిట్టింగ్ ఎమ్మెల్యేలను సిద్ధం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ కార్యాచరణ రూపొందించారు. ఆ దిశగా వేస్తున్న అడుగుల్లో విజయవాడలో సోమవారం(నేడు)ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సొంతజిల్లా అయిన చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 14నియోజకవర్గాలకు గాను 13స్థానాల్లో అధికారపార్టీ ఎమ్మెల్యేలు కొనసాగుతున్నారు.

నవరత్నాలతో...పేదప్రజల ఆకాంక్షలే పార్టీ సిద్ధాంతం నినాదంతో 2019లో వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్ర సునామితో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో దాదాను అన్ని నియోజకవర్గాలు ఆపార్టీ దక్కించుకుంది. గత నాలుగుసంవత్సరాలుగా 13మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉండగా వారిలో ఒకరు ఉపముఖ్యమంత్రి, మరో ఇద్దరు మంత్రి పదవుల్లో కొనసాగుతున్నారు. ఇదే సమయంలో రెండేళ్ల క్రిందట జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలతో సహా మున్సిపల్, తిరుపతి,చిత్తూరు నగరపాలక సంస్థ ఎన్నికల్లోనూ పార్టీ సత్తాచాటి జిల్లాలో ఎదురులేని నేతలుగా అధికార పార్టీ ఎమ్మెల్యేలు విజయ బావుటా ఎగరవేస్తూ వచ్చారు. అయితే ఈ ఏడాది జరిగిన చిత్తూరు,ప్రకాశం,నెల్లూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్ష తెలుగుదేశం అభ్యర్థులు గెలుపొందారు. అప్పటి నుంచి తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో వైఎస్సార్సీ అంచనాలు వేస్తున్నా ప్రతిపక్ష టిడిపిని ఎక్కడకక్కడ అణచివేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో 2024ఎన్నికలకు సమాయత్తమయ్యే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పక్కా వ్యూహం రచించారు. ఓ సర్వే సంస్థ ప్రతినిధులు జరిపిన సర్వేల ఆధారంగానేగాక పార్టీకి క్షేత్రస్థాయిలో ఉన్న బలాన్ని బేరీజువేసుకుని సిట్టింగ్ ఎమ్మెల్యేల పనితీరు,వారి భవిష్యత్తుపై నివేదికలు సిద్ధంచేసుకున్నారనేది పార్టీలో చర్చ. ఇప్పుడు సోమవారం విజయవాడలో ఎమ్మెల్యేలు, మంత్రులతో, ప్రతినిధులతో సమావేశమవుతుండటంతో ఉభయ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేల్లో టిక్కెట్ భవితవ్యం ఏమిటనే సందిగ్ధత నెలకొంది. ఎమ్మెల్యేల పనితీరు, ప్రజల్లో ఉన్న విశ్వాసం బట్టి భవిష్యత్తు నిర్ణయిస్తారనే వ్యాఖ్యలు సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో కొంత టెన్షన్‌కు కారణంగా మారింది. పనితీరు బాగాలేని ఎమ్మెల్యేలు ఎవరనేది ఇప్పటికే సమాచారం ఉన్నా సత్యవేడు, గూడూరు, సూళ్ళూరుపేట నియోజకవర్గాల్లో అభ్యర్థులుగా కొత్తవారిని తెరపైకి తీసుకువచ్చే అవకాశం లేకపోలేదనేది పార్టీవర్గాల్లో చర్చ మొదలైంది. ఉభయజిల్లాలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో బాటు మరో నలుగురు సిట్టింగ్‌లకు మినహా మిగిలిన వారికి టిక్కెట్ వచ్చే అవకాశం లేదనేది గుప్పుమంటోంది.

ఇప్పటికే చంద్రగిరి టిక్కెట్ ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే, తుడ ఛైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడికే కేటాయిస్తున్నట్లు సిఎం జగన్ స్పష్టత ఇచ్చారనే విషయం తెలిసిందే. తిరుపతి నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి కుమారుడు నగరపాలక ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి పేరు ఖరారైందనేది పార్టీవర్గాల సమాచారం.

## నేటి నుంచి పుణె ఎక్స్‌ప్రెస్ ఖాజీపేట వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 8 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం పుణె హడాప్సర్-హైదరాబాద్-పుణె హడాప్సర్‌ల మధ్య నడుపుతున్న నెంబర్ 17014/13 ట్రై వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 09 సోమవారం నుంచి సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ఖాజీపేట వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి సోమ, గురు, శనివారాల్లో ఖాజీ పేట నుంచి పుణె హడాప్సర్‌కు బయల్దేరే నెం.17014 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఖాజీపేట నుంచి సాయంత్రం 6:15 గంటలకు బయల్దేరి, జనగాం 06:59/07:00, భువనగిరి 07:29/30, సికింద్రాబాద్‌కు రాత్రి 8:25/35, బేగంపేట 08:46/47, లాతూర్ రోడ్ తెల్లవారు జామున 03:00/05, పుణె హడాప్సర్‌కు ప్రతి మంగళ, శుక్ర, ఆదివారాలలో ఉదయం 10:50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో పూణె హడాప్సర్ నుంచి ఖాజీ పేటకు బయల్దేరే నెంబర్ 17013 ట్రై వీక్లీ ఎక్స్ ప్రెస్ ప్రతి మంగళ, శుక్ర, ఆదివారాలలో మధ్యాహ్నం 03:30-గంటలకు పుణె హడాప్సర్ నుంచి బయల్దేరి, లాతూర్‌రోడ్డు రాత్రి 9:30/35, బేగంపేట 02:09/10, సికింద్రాబాద్‌కు తెల్లవారుజామున 02:35/45, భువనగిరి 03:19/20, జనగాం 03:49/50, ఖాజీపేటకు ప్రతి బుధ,శని, సోమవారాల్లో ఉదయం 6:45గంటలకు చేరుకుంటుంది.

9-10Pg4 :Layout 1 1/1/02 6:38 AM Page 1



వార్త

చక్కగా మాట్లాడదలుచుకున్నవారు ముందు చక్కగా వినడం నేర్చుకోవాలి.

-ఆర్.ఫోకాల్డ్

# మరుగుతున్న పశ్చిమాసియా!

ఒకపక్క రష్యా ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధం మారణహోమం సృష్టిస్తుంటే ఇప్పుడు తాజాగా అకస్మికంగా ఎలాంటి సంకేతాలు లేకుండా ఇజ్రాయెల్, పాలస్తీనాలోని హమాస్ మధ్య శనివారం ప్రారంభమైన భీకరపోరు ఒక్కసారిగా యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపరిచింది. పశ్చిమాసియాలో ఈ యుద్ధం ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాధినేతలు ఈ ఉగ్రదాడులను ముక్తకంఠంతో ఖండిస్తు న్నారు. ఇప్పటికే ఈ పోరులో వందలాదిమంది మృతి చెందగా వెలాదిమంది క్షతగాత్రులయ్యారు. శనివారం 'ఆపరేషన్ అక్సా స్ట్రామ్' పేరుతో ఇజ్రాయెల్‌పై దాదాపు ఏడువేల రాకెట్లతో అటు జల, వాయు ముప్పేటగా పాల స్తీనా మిలిటెంట్ల మెరుపు దాడులకు దిగగా ఇజ్రాయెల్ కూడా అందుకు దీటుగా 'ఆపరేషన్ స్టార్స్ ఆఫ్ ఐరన్' పేరుకు దిగడంతో రక్తపు టేరులు పారుతున్నాయి. ఇజ్రాయెల్ పౌరుల యూదుల పర్వదినాలైన సిమాన్స్ టోరా, యామ్‌కిప్పు రా హిబ్రూ షబ్బత్ వేడుకల్లో మునిగి ఉండగా హమాస్ ఉగ్రవాదులు ఒక్కసారిగా రాకెట్లతో విరుకుపడ్డారు. సముద్రమార్గం, గగనతలంతోపాటు సరిహద్దుల్లోని ఫెన్సింగ్‌ను ఎక్స్‌కలేటర్లతో కూల్చివేసి ఇజ్రాయెల్‌లోకి చొచ్చుకువచ్చారు. ఈదాడులు ఆదివారం కూడా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు దాదాపు ఆరు వందల మందిపైగా మృతిచెందగా వేలాదిమంది క్షతగాత్రులయ్యారు. గాయపడ్డవారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండడంతో మరణాల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయి. పాలస్తీనా మిలిటెంట్లు ఎంతో పకడ్బందీగా తమ దాడులు గూర్చి ముందుగా ఏమాత్రం సమాచారం బయటకు పొక్కకుండా గట్టి పటిష్టమైన వ్యూహాన్ని పన్నడం అందరినీ ఆశ్చర్య పరుస్తున్నది. బి5 వంటి అధునాతమైన యుద్ధవిమానాలు, విధ్వంసకర క్షిపణులు, సుశిక్షిత బలగాలు, శక్తివంతమైన దేశంగా గుర్తింపు పొందిన ఇజ్రాయెల్ ఈ దాడిని పసిగట్టక పోవడం ఆశ్చర్యపరుస్తున్నది. అన్నిటికంటే ముఖ్యంగా ప్రపంచంలోనే గుర్తింపుగల సాంకేతిక పరికరాలతో ఇంతో పటిష్టమైన గూఢచారి వ్యవస్థ ఆ దేశానికి ఉంది. అలాంటి దేశంపై చిన్న మిలిటెంట్ ముఠా ఇలా మెరుపుదాడి చేసి భీభత్సం సృష్టించడం కలవర పరుస్తున్నది. ఇజ్రాయెల్ సరిహద్దు మొత్తాన్ని అనుక్షణం వీక్షించేలా ఏర్పాటు చేసిన సిసి కెమెరాల కళ్లు కప్పి ఉగ్రవాదులు ఇజ్రాయెల్ చరిత్రలోనే అతిపెద్ద చొరబాటుకు పాల్పడ్డారు. హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించినా, సరిహద్దుల్లోని ఫెన్సింగ్ తొలిగించినా నిఘావర్గాలు పసిగట్టకపోవడం అనేక విమర్శలకు గురిచేస్తున్నాయి. హమాస్ చేసిన మొదటి దాడి కాదిది. గతంలో ఎన్నోసార్లు దాడులకు పాల్పడింది. హమాస్‌కు దాదాపు మూడు దశాబ్దాలకు పైగా చరిత్ర ఉంది. లోపాయకారీగా ఎన్నో దేశాలు సహకరిస్తున్నాయి. హమాస్ (హర్కత్ అల్ ముఖావామా అల్ ఇస్లామియా) పాలస్తీనాలోని రెండు రాజకీయ పక్షాల్లో ఇది ఒకటిగా చెప్పవచ్చు. 1987లో వెస్ట్‌బ్యాంక్, గాజా తూర్పు జెరూసలేంలో ఇజ్రాయెల్ ఆక్రమణకు వ్యతిరేకంగా పాలస్తీన ప్రాంతంలో జరిగిన మొదటి తిరుగుబాటు సమయంలో షేక్ అహ్మద్ యాసిన్ నేతృత్వంలో హమాస్ ఏర్పాటయింది. అప్పట్లో అది ముస్లిం బ్రదర్‌హుడ్ సంస్థకు అనుబంధ విభాగంగా ఉండేది. ఇజ్రాయెల్‌ను ధ్వంసం చేయాలని ఒకప్పటి పాలస్తీనాను పునరుద్ధరించి ఇస్లామిక్ సమాజాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు 1988 హమాస్ తన చార్టర్‌లో ప్రచురించింది. 1993లో పాలస్తీనా నేత యాసర్ ఆరాఫత్, అప్పటి ఇజ్రాయెల్ ప్రధాని ఇజ్జాక్ రాబిన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. ఓస్లా ఒప్పందం ప్రకారం వెస్ట్‌బ్యాంక్ గాజాల్లో పాలస్తీనా ఆధ్వర్యంలో పరిమిత స్వయంపాలన ప్రభుత్వం ఏర్పాటుకు నాంది పలికారు. కాని ఈ ఒప్పందాన్ని, స్వయంపాలనను హమాస్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆ ఒప్పందాన్ని అంగీకరించమని ఆందోళనలు, నిరసనలతో హింసా మార్గంవైపు అడుగులు వేసింది. అదే యేడాది మొట్టమొదటిసారిగా ఏప్రిల్‌లో ఆత్మాహుతి దాడికి పాల్పడింది. అప్పటినుంచి ఎక్కడ వీలైతే అక్కడ అవకాశం దొరికినప్పుడల్లా దాడులకు పాల్పడుతూనే ఉంది. దీంతో అమెరికా, బ్రిటన్ లాంటి దేశాలు విదేశీ ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించాయి. రెండువేల సంవత్సరంలో మరో తిరుగుబాటుకు హమాస్ నాయకత్వం వహించి ఉగ్ర దాడులకు పాల్పడింది. వందలాది ఇజ్రాయెల్ వాసులను బలితీసుకున్నది. 2006లో ఇజ్రాయెల్ సైనికుడు షాలిత్‌ను హమాస్ కిడ్నాప్ చేసి, ఐదేళ్ల తరువాత వెయ్యిమంది పాలస్తీనా ఖైదీలను వదిలిపెట్టిన తరువాతకానీ విడిచిపెట్టలేదు. నిఘా విభాగాల కళ్లుగప్పి దేశంలోకి ప్రవేశించి దాడు లకు పాల్పడడం బహుశా ఇజ్రాయెల్ చరిత్రలో ఇదే మొదటి సారి కావచ్చు. దాడులనుంచి తేరుకుని తిరిగిఎదురుదాడులు చేసేసరికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఎంతో ఆస్తినష్టం జరిగింది. ఎన్నోప్రాణాలు పోయాయి. ఈ పరిస్థితుల్లో ఆదేశానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించారు. 'తీవ్రవాదం ఎప్పటికీ సమర్థనీయం కాదని, తమ పౌరులను రక్షించుకొనే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని, ఈ పరిస్థితిని ఎవరైనా అవకా శంగా తీసుకుంటే ఊరుకునేది లేదని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఉగ్రవాదం ఏరూపంలో ఎక్కడున్నా పజాస్వామ్యవాదులందరూ ముక్తకంఠంతో ఖండించాల్సిందే.

మంచి పనిని మించిన పూజ లేదు. మానవతను మించిన మతం లేదు.



అంబేద్కర్

మనకున్న దురాభిప్రాయాన్ని పట్టుకొని వేళ్లాడేకంటే దాన్ని మార్చుకోవడమే మంచిది.



సోక్రటీస్

# ప్రజావాక్కు



## బకాయిలకు మోక్షం ఎప్పుడు?

**దాదాపు** సంవత్సరకాలం నుండి ఉపాధ్యాయులకు చెల్లించవలసిన సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చేటటువంటి 90 శాతం నగదు డిఏ మూడు విడతలుగా ఇచ్చే బకాయిలు, సంవత్సరకాలమైన ఇంకా మంజూరుకాలేదు. పిఆర్‌సి బకాయిలు కేవలం నాలుగు విడతలుగానే ఇచ్చారు. దాదాపు అవి కూడా పెండింగ్ ఉద్యోగులకు ఇచ్చే మెడికల్ బిల్లులు, సరెండర్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. వీటి చెల్లింపులు ఎప్పుడు? అర్థంకాని పరిస్థితి ఉంది. ట్రెజరరి అధికారులు కూడా సమాచారం ఇవ్వడం లేదు. ఆర్థికశాఖ నుండి క్లియరెన్స్ వచ్చినా కూడా బిల్లులు చెల్లించడం లేదు. ఎన్నికలు తరముకొస్తున్న వేళ, ఇకనైనా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా అధికారులు స్పందిస్తే బాగుంటుంది.

-యాడవరం చంద్రకాంత్ గౌడ్, హైదరాబాద్

## వృద్ధులను కాపాడండి

**కంటికి** రెప్పలా కాపాడాల్సిన జననీ జనకులను వృద్ధాశ్రమాల పాలు చేస్తున్నారు కొంతమంది సుపుత్రులు. తమ కష్టార్జితంతో రెక్కలు ముక్కలుచేసుకొని తమ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించిన తల్లిదండ్రుల పట్ల అత్యంత బాధ్యతారాహిత్యంగా కర్కశంగా వ్యవహరిస్తున్నారు. మాతృదేవోభవ, పితృదేవోభవ అనే పవిత్రపదానికి తూట్లు పొడుస్తున్నారు నేటితరం యువకులు. ముఖ్యంగా నవమోసాలు మోసి కనీ పెంచిన తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏమాత్రం జాలి, దయ లేకుండా వారివురిని వృద్ధాశ్రమాల పాలు చేస్తున్న కొంతంది సుపుత్రుల తీరు తెన్నులు ఏమాత్రం క్షమార్హం కానివి. నేటితరంయువత కళ్లుతెరచి జరుగుతున్న దారుణాలను చూసి చూడనట్లుగావ్యవహరించకుండా వారికష్టసుఖాలలో పాలు పంచుకుంటూ వారికిఉన్నంతలోఎలాంటి లోటు లేకుండా చూడాల్సిన కనీస ధర్మం బాధ్యత యువత భుజస్కంధాలపై ఉంది.

-బి.మధుపాళి, నంద్యాలజిల్లా

## నిప్పుతో చెలగాటం

**భారతదేశ** సరిహద్దుల్లో చైనా,పాకిస్థాన్, తదితర దేశ ఉగ్రవాదులు, సైనికులు, పదేపదే మన భూభాగంలోకి చొచ్చుకు రావడం కవ్వింపు చర్యలు చేపట్టడం క్షమించరానిది. డ్రోన్ల ద్వారా అప్పుడప్పుడు కలకలం సృష్టించి,ప్రాణనష్టం, ఆస్తినష్టం చేయడం పరిపాటి. శాంతికి మారు పేరయిన మన సహనాన్ని పరీక్షించడంజవాన్‌లపై, భూభాగంపైకానీ కయ్యానికి కాలు దువ్వుతుండడం ఎంతమాత్రం సహించేది లేదు.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

## రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

**రోడ్డు** ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడకూడదని అందరికీ తెలుసు. అయితే దానిని పాటించడంలో మాత్రం తీవ్రనిర్లక్ష్యం చూపుతున్నారు. డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్‌లు ఉపయోగించడం వల్ల సంభవించే రోడ్డు ప్రమాదాలురోజురోజుకు అధికమవుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా నాణ్యమైన హెల్మెట్లు ధరించాలి. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలి. హెల్మెట్ ధారణపై నిర్లక్ష్యం వహించరాదు. అనేక కారణాల వల్ల యేటా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతుండడం బాధాకరం.

-పి.మహమ్మద్ రఫి, హైదరాబాద్

## ఆధ్యాత్మిక విలువ ఆధారిత విద్య

**ఒక వ్యక్తి** జీవితంలో విద్యార్థి దశ అతి ముఖ్యమైనది. అతని భవిష్యత్తును నిర్దేశం చేస్తూ అతని వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసి రూపుదిద్దేది ఈ దశే. ఆధ్యాత్మిక ఆదర్శమే ఎల్లప్పుడూ భారత్ స్వభావం,ఆకాంక్ష. ఆత్మశక్తితో జీవితాన్ని జయించడం మన ఆదర్శం.దైవఅభివృద్ధికి జరిగేప్రయత్నంగా ప్రపంచాన్ని అంగీకరించాలి.ఇంతవరకు సాధించని అభివృద్ధికై జరిగే ప్రయత్నంగా ఆధ్యాత్మిక విద్యాకృషిని అంగీకరించాలి.సత్యం, వెలుగు, ధర్మ, ఆత్మశక్తితో మన విద్యావిధానం పోతపోయాలి. ఆధునిక పోకడలను ఆకలింపు చేసుకుంటూనే మానవతా విలువలు పెంపొందించే పాఠ్యప్రణాళికలను సిద్ధం చేయాలి. ఆత్మనిర్భర్ భారత్ శక్తితో యువత ముందుకు సాగాలి. ఈ విషయాన్ని సదా మననం చేసుకోవాలి. ఈ గొప్ప పరివర్తన దిశగా పనిచేయడం భారత్‌కే సాధ్యం. వ్యక్తికొరకు అతని వికాసం కోసం అంతర ఆధ్యాత్మిక జీవనాన్ని భారత్ ఆవిష్కరణ చేసింది.

-డా. ఎం. ఉపేంద్రశర్మ, శ్రీకాకుళంజిల్లా

## ప్రతినిధులకు విద్యార్హతలు అవసరం

**పంచాయతీ** నుండి పార్లమెంటు వరకు గల్లీ నుండి ఢిల్లీ వరకు 2024వ సంవత్సరంలో జరగబోయే ప్రతి ఎన్నికలలో గ్రామ మండల జిల్లా రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధుల నియోజకవర్గాలు స్థాయిలనుబట్టి ప్రజాప్రతినిధులకు విద్యార్హతలు నిర్ణయించాలి. నిరక్షర్యాసులు ప్రజాప్రతినిధులుగా ఉన్నచోట సంక్షేమ పథకాలు అభివృద్ధి కుంటుపడుతుంది. కనుక తప్పనిసరిగా విద్యావంతులైన నిరుద్యోగులు ప్రజాసేవ ప్రజాప్రతినిధిగా ఎన్నిక కావడానికి సేవచేయడానికి అవకాశం ఉంటుంది.అవినీతి నిర్మూలన జరుగుతుంది. సకాలంలో పనులు జరుగుతాయి.

-ఆర్. రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సంక్షేమాభివృద్ధి రాజకీయలబ్ధికి కాకూడదు!

**అటు ప్రజలు కానీ ఇటు ప్రభుత్వాలు కానీ బాధ్యతాయుతంగా ఈ 'ఉచితాల' ప్రణాళికలను అమలుపరుస్తేనే నిజమైన అభివృద్ధి, సంక్షేమం ఈ పథకాల ద్వారా లభ్యపడుతుంది. విద్య, ఆరోగ్యం, ఉచితంగా అందించే బాధ్యత ప్రభుత్వాలదే అన్న విధానం తు.చ తప్పకుండా ఆచరిస్తే ఎన్నికల ప్రలోభాల కోసం ఆ పేరుతో రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయన్న విమర్శగా వినిపిస్తున్న వాస్తవం, తక్షణం తొలగిపోతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలకు అది శుభసూచికగా మారుతుంది. ఏ విధంగా అభివృద్ధి సాధించాలన్నది ప్రస్తుతం రాష్ట్రాలకూ, కేంద్రానికి సవాలుగా మారిన ఈ తరుణంలో అభివృద్ధి,సంక్షేమం, జనామోదంతో రాజకీయాలబ్ధికోసం, ఓట్లను ప్రభావితం చేయడం కోసం కాకుండా నిజమైన ప్రగతికోసం తలపెట్టినప్పుడే జాతి పురోభివృద్ధిని సాధిస్తుంది. రాజకీయ పార్టీలు ఆ వాస్తవాన్ని గుర్తిస్తే బాగు. అందరికీ మేలు చేసినవారవుతారు.**



రావులపాటి సీతారాంరావు

ఎన్నికల హడావిడి మొదలైందని కాదు కానీ అభివృద్ధి సంక్షేమం అన్న ఎజెండాలతో అన్ని పార్టీలూ ఓటర్లను ఆకట్టుకోవడానికి మేనిఫెస్టోలు రూపొందించుకొని ఎన్నికలతో సంబంధం ఉన్న ప్రతివారిని ప్రభావితం చేయడానికి ప్రయత్నాలు యిహ మళ్లీ మొదలుపెట్టారు. కాంగ్రెస్‌పార్టీ స్వాతంత్ర్యం తర్వాత ప్రభుత్వ పగ్గాలు చేపట్టి పంచవర్ష ప్రణాళికలతోపాటు రాజకీయ స్వాతంత్రం, ఆర్థిక స్వాతంత్రం కూడా దేశ ప్రజలకు సమకూర్చాలని ఆరాటపడ్డ మాటను ఎవరూ కాదనలేరు! నాగార్జున సాగర్‌లాంటి బృహత్తర కార్యక్రమాలూ,మౌలిక వసతులు కల్పించే ప్రాజెక్టులు, రోడ్లు, బ్రిడ్జిలు, రైల్వేలు, విమానాశ్రయాలు, మారిన్ ప్రాజెక్టులు (పోర్టులు, హార్బర్లు, డాక్స్ లాంటివి) బిల్డింగ్ ప్రాజెక్టులు (పేద, మధ్య తరగతి గృహసముదాయాలు) ఇండస్ట్రియల్ ప్రాజెక్టులు (పవర్ ప్లాంట్స్, స్టీల్ ప్లాంట్స్, ఫర్టిలైజర్ ప్లాంట్స్ లాంటివి) పెద్దఎత్తున తలపెట్టి నిజమైన అభివృద్ధికి రాజబాటలను వేసింది. ఇతర రాజకీయ పార్టీలు కూడా కాంగ్రెస్ పార్టీ దేశాధికారాన్ని కోల్పోయిన తర్వాత అభివృద్ధితోపాటు సంక్షేమం మీద దృష్టిపెట్టి అవసరాలు తీర్చడానికి అట్టడుగు మైనార్టీ వర్గాల వారికి ఉచితంగా సంక్షేమ చర్యలు తలపెట్టాయి. దేశానికి కావల్సింది ప్రజలు సుఖసంతోషాలతో ఉండటం సామాజికాభివృద్ధితోపాటు, రాజకీయ ఎదుగుదల, ఆర్థికాభివృద్ధిని ప్రతి ఒక్కరూ సాధించడం, రాజ్యాంగం వెల్ఫేర్ స్టేట్ స్థాపించాలన్న మార్గదర్శక సూత్రాన్ని ఎంపిక చేసుకోవడానికి ముఖ్య కారణం కూడా అభివృద్ధి సంక్షేమం ప్రజలకు సాధించుకోవాలనే! ప్రధానమంత్రి సెప్టెంబరు 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలో 50,700 కోట్ల రూపాయలు వెచ్చించే ప్రాజెక్టులకు నిర్మాణాలకు పునాదిరాళ్ల కార్యక్రమం పెట్టుకున్నది ఎన్నికల సందర్భంగానే. ఆ విధంగానైనా రాష్ట్రానికి మంచి జరిగితే ఎవరు కాదనగలరు? అయితే పునాదిరాళ్లను ఎన్నికల తర్వాత మర్చిపోతే ప్రజలు ఇలాంటి వాగ్దానాలను ఎన్నికల వాగ్దానాలుగానే గుర్తుపెట్టుకుంటారు. పదికొత్త పారిశ్రామిక ప్రాజెక్టులతోపాటు, కెమికల్ కాంప్లెక్స్ కూడా ఈ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభంలో ఒక భాగం. సెప్టెంబర్ 18న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లకు 'గ్యారంటీ కార్డు' ఎన్నికల హామీగా ప్రసాదించింది. మహిళలకు 2,500 రూపాయలు నెలసరి ఆర్థిక సహాయం,500 రూపాయలు చేసే గ్యాస్ సిలిండర్లు, ఐదు లక్షలు పేదలకు ఇళ్లు కట్టుకోవడానికి, ఉచితంగా రాష్ట్రంలో మహిళలకు బస్సు ప్రయాణం, రూ.15వేలు యేడాదికి ప్రతిరైతుకు ఉచిత ఆర్థిక సహాయం, 200 యూనిట్ల కరెంట్ సహాయం, ప్రతిపేద గృహస్థుకూ, 10 లక్షల ఉచిత ఇన్సూరెన్స్ కవర్, ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రతి పేద విద్యార్థికీ (పెద్ద చదువుల నిమిత్తం)



ఉచితాలుగా ఎన్నికల సందర్భంగా ప్రకటించింది. ఇలాంటివి కర్ణాటక రాష్ట్ర ఎన్నికల సందర్భంగా ప్రకటించి కాంగ్రెస్ ఎన్నికలు గెలిచింది కూడా. తెలంగాణలో నిన్నగాక మొన్న ప్రధానమంత్రి ఉచితాలు తన పర్యటనలో ప్రకటించడం కూడా ఈ సందర్భంగా జ్ఞాపకం చేసుకోవాలి. అభివృద్ధి అనేది నెమ్మదిగా కాలక్రమేణా సాధించుకొనే ప్రగతిని సూచిస్తే, ఉచితాలు ఎన్నికల సందర్భంలో ఓట్లను ఆకర్షించే ఆయుధంగా గుర్తించడానికి ప్రజలు మన దేశంలో అలవాటుపడ్డారు. అయితే ఈ మధ్య కాలంలో అభివృద్ధి పథకాలు, సంపద సృష్టి అన్ని రాష్ట్రాల్లోనూ కుంటుపడుతున్నది. జనాకర్షక పథకాలు లెక్కకు మించి లెక్కల్లోకి వస్తున్నాయి. అప్పు చేసి పప్పుకూడు రాజకీయ పార్టీలు తినిపిస్తున్నాయి. అని అందరూ అనుకుంటున్నారు. అయితే ఆ అప్పు తమ తలల మీదనే భవిష్యత్తులో పెనుభారంగా పడబోతున్నదన్న సంగతి తక్షణ సహాయం లభించిందనే సంతోషంతో లాభం పొందినవారు లెక్క చేయడం లేదు. అది వేరే సంగతి. ఆర్థికాభివృద్ధి సాధించాలనే విషయాన్ని తప్పుపట్టడానికి ఎవరూ సాహసించరు కానీ జనాకర్షక పథకాలు కాలగమనంలో ఎలాంటి ప్రగతిని సాధిస్తాయన్నది ఇంకా జవాబు దొరకని ప్రశ్నగానే మిగిలిపోయింది. సంపద సృష్టికి అప్పులు చేసి ఆ సృష్టించిన సంపద ద్వారా అప్పుల బెడదను అధిగమించి, ప్రగతిని రాష్ట్రాభివృద్ధికి సాధించడం అందరూ హర్షిస్తారు. జనాకర్షక పథకాలు అంటే ఎక్కువగా 'ఉచితాలు'గా గుర్తింపబడుతున్న ఆర్థిక సహాయాలు, ఒక విధంగా దళారీ వ్యవస్థకు స్వస్తి పలికినమాట నిజం. నేరుగా ఉచితాలు పొందు వారి బ్యాంకుల్లోనే చాలావరకు డబ్బు చేరుతుండడం వలన కొన్ని లొసుగులు వున్నా వారి చేతికి ఆ సహాయం అందుతున్నదనే తృప్తి ప్రభుత్వాలకు కలగొచ్చు. అయితే ఆ సహాయాన్ని పొందిన వారు వారి అభివృద్ధికి వినియోగించుకుంటున్నారా- లేదా అనేది ఇంకా లోతుగా అధ్యయనం చేస్తేనే గాని తేలదు. చదువుకుంటున్న పిల్లల తల్లులకు విద్యకోసం నేరుగా చేసే సహాయం ఎంత వరకు సద్వినియోగపడుతున్నది? ఆవిధంగా కాకుండా పిల్లలు చదివే విద్యాసంస్థలకే నేరుగా ఆ డబ్బు అందచేస్తే కచ్చితంగా ఆ విద్యార్థులు విద్యకే ఉపయోగపడుతుంది కదా! తల్లులు తమకు పిల్లల విద్యకోసం అందే సహాయం అనేక కారణాలవల్ల వినియోగించుకోవడం లేదనేది ఈ మధ్య వినపడుతున్న విమర్శ. కేవలం ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం ఇలాంటి ప్రణాళికలను ఉపయోగించుకోవడం సరిగాదు. ఈ ఉచితాల కోసం ప్రభుత్వాలు అప్పు చేయక తప్పదు. ఆ అప్పు ఏవిధంగా తీర్చుకోవాలన్నది ఆ అప్పు చేసిన ప్రభుత్వాల బాధ్యతే అన్న నిబంధన విధించే అవకాశం రాజ్యాంగంలో లేదు. అటు ప్రజలు కానీ ఇటు ప్రభుత్వాలు కానీ బాధ్యతాయుతంగా ఈ 'ఉచితాల' ప్రణాళికలను అమలుపరుస్తేనే నిజమైన అభివృద్ధి, సంక్షేమం ఈ పథకాల ద్వారా లభ్యపడుతుంది. విద్య, ఆరోగ్యం, ఉచితంగా అందించే బాధ్యత ప్రభుత్వాలదే అన్న విధానం తు.చ తప్పకుండా ఆచరిస్తే ఎన్నికల ప్రలోభాల కోసం ఆ పేరుతో రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయన్న విమర్శగా వినిపిస్తున్న వాస్తవం, తక్షణం తొలగిపోతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలకు అది శుభసూచికగా మారుతుంది. ఏ విధంగా అభివృద్ధి సాధించాలన్నది ప్రస్తుతం రాష్ట్రాలకూ, కేంద్రానికి సవాలుగా మారిన ఈ తరుణంలో అభివృద్ధి,సంక్షేమం, జనామోదంతో రాజకీయాలబ్ధికోసం, ఓట్లను ప్రభావితం చేయడం కోసం కాకుండా నిజమైన ప్రగతికోసం తలపెట్టినప్పుడే జాతి పురోభివృద్ధిని సాధిస్తుంది. రాజకీయ పార్టీలు ఆ వాస్తవాన్ని గుర్తిస్తే బాగు. అందరికీ మేలు చేసినవారవుతారు. ●

# గ్రామాల స్వయం సమృద్ధి ద్వారానే దేశాభివృద్ధి

గడీల సుధాకర్‌రెడ్డి

ఒక ఆలోచన దాని ఆచరణ జీవితాలను అత్యున్నత స్థాయికి చేరుస్తుంది. సమిష్టి కృషి అభివృద్ధికి పునాదులు వేస్తుంది. రాచబాటలై రారాజులను చేస్తుంది. ఎవరో వచ్చి ఏదో చేసి మన బతుకులు బాగు చేస్తారనే బానిస మనస్తత్వాన్ని వదులుకోవడం నేటి రైతులకు నిరుద్యోగులకు అత్యావశ్యకం.అదీ దేశానికే వెన్నెముకలైన రైతులకు మరీ అవసరం. రైతులుస్వయం ఆలోచనలతో తమ వ్యవసాయం ద్వారా స్వయం సమృద్ధిసాధిస్తే దేశాభివృద్ధికి ఢోకా ఉండదు. మానవ సమాజం పురోగమిస్తోంది. ప్రతి అపజయం విజయానికి మెట్టుకావాలి. అనుభవం జీవితాలకు గుణపాఠంకావాలి. అప్పుడే సరైన వ్యవసాయం ద్వారా ప్రతి పల్లె ప్రగతి బాటలో పయనిస్తుంది. పట్టణ నగర జీవన వసతులతోపాటు ప్రకృతి సౌందర్య సొగసులు పల్లె ప్రజల జీవితాలను ఆనందమయం చేస్తాయి. అత్యద్భుతమైన మానవ సమాజ నిర్మాణానికి నాంది పలుకుతాయి. ఐకమత్యమే మహాబలం అనే సామెత ఊరకనే పుట్టలేదు. ఇప్పటి మూడున్నర దశాబ్దాలరైతుల ఆత్మహత్యలపరంపర విషాదానికి ప్రధాన కారణం గ్రామాలలోని రైతుల్లో ఐక్యతాభావన కొరవడడం, సమిష్టి కృషికి స్వస్తి పలకడం, తాము కంపెనీల వలలో చిక్కుకుని నిరంతరంగా చేస్తున్న స్వయం తప్పిదాల నుండి ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోకపోవడమే కాకుండా పూర్తిస్థాయిలో పరాయీకరించబడిన బానిస మనస్తత్వాన్ని వదలకపోవడం, ప్రగతిశీల ఆలోచనారాహిత్యం మొదలగు అవలక్షణాలు గ్రామీణ వ్యవసాయ సంక్షోభానికి అతిపెద్ద కారణంగా చెప్పొచ్చు.బహుళజాతి కంపెనీల కుట్రలు కుతంత్రాలకు వ్యవసాయం బలిపీటమెక్కి ప్రజాజీవితం విషపూరిత ఆహారంతో రకరకాల కేన్సర్‌లాంటి అతిభయంకర రోగాలతో పటాపంచలవుతుంది. మానవ జీవనానికి మూలాధారమైన భూమిలో విచక్షణారహితంగా ఇంకా ఇతరత్రా అవాంఛనీయ రసాయన పదార్థాలను వాడి నిర్జీవం చేసి రైతులు అధిక పెట్టుబడి భారంతో ఆత్మహత్యల పాలవుతూ ఆరోగ్యకరమైన ఆహార సంక్షోభానికి కారణమవుతున్నారు.సరైన ఆలోచన చేస్తే అభివృద్ధికి సవాలక్ష మార్గాలు.ఆచరిస్తే అభివృద్ధి సుగమవుతుంది. పర్యావరణ, ప్రకృతిహిత వ్యవసాయానికి దారులు పడతాయి. నేటి, రాబోయే తరాల ఆరోగ్య జీవనాలకు మార్గ నిర్దేశనం చేసిన



వారవుతారు. గతం నుండి నేర్చుకొని, వర్తమానంలో ఆచరిస్తూ, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి.స్వయం తప్పిదాలకు స్వస్తి పలకాలి. అంకితభావంతో కూడిన నిరంతర సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమనే నగ్నసత్యాన్ని ఆధునిక రైతులు గ్రహించాలి. గ్రామగ్రామాన రైతులు వ్యవసాయాన్ని సమూల మార్పులతో రసాయనరహితంగా, స్థానిక విత్తనాలతో, పంటల వైవిధ్యంతో మోనోకల్చర్‌కు స్వస్తి పలకడం ద్వారా గ్రామాలు వ్యవసాయం ద్వారానే స్వయం సమృద్ధి సాధిస్తూ దేశాభివృద్ధికి పెద్ద పీట వేయవచ్చు. స్వయం సమృద్ధి సాధించిన గ్రామాల్లో అంకాపూర్ దేశంలోనే ప్రముఖమైనది. ఒకప్పుడు అన్ని గ్రామాల లాగే విత్తనాల పెట్టుబడులతో అప్పుల బాధలతో ఆత్మహత్యలు వెళ్లదీసిన చరిత్ర అంకాపూర్‌కూ ఉన్నది. కానీ ఆ రైతులు తాము చేస్తున్న స్వయం తప్పిదాలను గ్రహించారు. ఆత్మావలోకనంతో స్థానిక విత్తనాలతోనే సంక్షోభం గట్టెక్కొచ్చు అనే అభిప్రాయానికి వచ్చి ఎర్రజొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పసుపును విరివిగా మేలు రకంగా పండించడం మొదలు పెట్టారు. ఆ విత్తనాలకు స్థానికంగా, జిల్లావ్యాప్తంగా, రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో డిమాండ్ పెరిగింది. కోట్ల రూపాయలు గడించింది. రైతులు ధనికులయార్యరు. 35 సంవత్సరాల క్రితమే గ్రామాభివృద్ధి కమిటీతోపాటు ఇతర కమిటీలు వేసుకొని సమిష్టిగా ఐక్యతతో రాజకీయాలను పక్కన పెట్టి వ్యవసాయాభివృద్ధికి పునాదులు వేశారు. గ్రామాభివృద్ధి కమిటీ చర్యల ద్వారా లాభదాయక వ్యవసాయ విధానాలను అవలంబిస్తూ నాటుకోళ్లనుపెంచడం మొదలు పెట్టారు. 32 విత్తనశుద్ధి కర్మాగారాలు అక్కడ నెలకొన్నాయి. ఏ రైతు బంధు పథకాలు, బీమాలు తమను వ్యవసాయ సంక్షోభం నుండి గట్టెక్కించలేవని, తమ పురోగమన ఆలోచనలే, గ్రామ రైతుల స్ఫూర్తిదాయక విధానాలే తమ అసలైన బంధులని గ్రహించాలి. ఇప్పుడున్న రాజకీయాల వలన ఇంకో వంద సంవత్సరాలైనా తాము అప్పుల బాధల నుండి గట్టెక్కలేమనిగ్రహించి తమ విత్తనాలకు తామే ధరలు నిర్ణయించుకునేలా, తాము ఏ పంటలు పండించాలో తామే నిర్ణయించుకుంటే గ్రామ స్వయం సమృద్ధిని సాధించడం ఖాయం. దేశం అభివృద్ధి చెందడం సులభం.పాలకులకు ఇసుమంత చిత్తశుద్ధిఉన్నా గ్రామ రైతుల స్ఫూర్తిని వాళ్ల వ్యవసాయ విధానాలను,వాళ్ల సమిష్టితత్వాన్ని, మహిళా రైతుల శ్రమతత్వాన్ని ముందుకు తీసుకెళ్తే యావద్దేశాన్నే స్వయం సమృద్ధిని సాధించేలా చేసి విదేశీ అప్పులనుండి బంధ విముక్తి గావించొచ్చు. మనమే ఇతర దేశాలకు రుణలివ్వొచ్చు. రాజకీయం వ్యాపారంకాదు. రాజకీయాలు ప్రజాసేవార్ధమనే భావన ప్రతి ఆధునిక రాజకీయ నాయకుడిలో కలగాలి. ఆచరించాలి. ●

# ఆర్థిక స్థిరీకరణ కోసం ఉగ్రవాదాన్ని అరికట్టవలసిందే!

డాక్టర్ పి.ఎస్.చారి

భారతదేశం తన అంతర్గత భద్రత నిర్వహణలో అనేక రకాల సవాళ్లను ఎదుర్కొంటోంది. వాటిలో ఉగ్రవాదం ఒకటి. ఆధునిక కాలంలో "ఉగ్రవాదం" అనగా ఒక ప్రైవేట్ సమూహం మీడియా దృశ్యాన్ని సృష్టించే విధంగా అమాయక ప్రజలను చంపడం.నవంబర్ 2004లో, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నివేదిక ఉగ్రవాదాన్ని "పౌరులు లేదా పోరాటేతరులకు మరణం లేదా తీవ్రమైన శారీరక హానికలిగించే ఉద్దేశం,జనాభాను భయపెట్టడం లేదా ప్రభుత్వం లేదా అంతర్జాతీయ సంస్థను ఏదైనా చర్య చేయమని లేదా చేయకుండా ఉండమని బలవంతం చేసే చర్యగా అభివర్ణించింది. ఉగ్రవాదం దాని అన్ని రూపాలు దేశాల పౌరుల భద్రతకు, అంతర్జాతీయ స్థిరత్వం, శ్రేయస్సుకు ప్రత్యక్ష ముప్పును కలిగిస్తుంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో తీవ్రవాద కార్యకలాపాలు, సరిహద్దు ఉగ్రవాద కార్యకలాపాలు, తిరుగుబాటు గ్రూపులు తీవ్రమవుతున్నాయి.ఉగ్రవాదం ఇప్పుడు ప్రపంచ స్థాయిలను సంతరించుకుంది. కమ్యూనికేషన్ వ్యవస్థ, రవాణా, అధునాతన ఆయుధాలు,అనేక ఇతర మార్గాల రూపంలో అందుబాటులో ఉన్న హైటెక్ సౌకర్యాలను ఉపయోగించి టెర్రరిస్టు గ్రూపులు, సంస్థలు అనుసరించే పద్ధతులు ఆధునిక కమ్యూనికేషన్, టెక్నాలజీని ఉపయోగించుకుంటాయి. దీంతో వారు ఇష్టానుసారంగా దాడులు చేసి ప్రజల మధ్య భయాందోళనలు సృష్టించగలిగారు. భారతదేశంలో మతపరమైన రూపంలో ఉగ్రవాద కార్యకలాపాలు ఉన్నాయి. మతపరమైన ఉగ్రవాదం అనేది సమూహాలు లేదా వ్యక్తులు చేసే ఉగ్రవాదం, సిద్ధాంతాలు, విశ్వాసం, అభిప్రాయ వ్యవస్థను వ్యాప్తి చేయడం లేదా అమలు చేయాలనే ఆశతో శతాబ్దాలుగా తీవ్రవాద కార్యకలాపాలు ఉద్యమాలకు కారణమని చెప్పవచ్చు. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌లో దేశీయ, తీవ్రవాద కార్యకలాపాలు పెరుగుతున్నాయి. ఇది కాకుండా మతతత్వ, రాజకీయాలు, మత ఉద్యమాలు, రాజకీయ, మత నాయకుల బాధ్యతారహిత ప్రకటనలు, మానవ హక్కులు అతిక్రమించడం మొదలైనవి ఉగ్రవాదానికి కారణాలు. 1947 నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలోని 608 జిల్లాల్లో కనీసం 232 జిల్లాలు వివిధ తిరుగుబాటు, తీవ్రవాద ఉద్యమాల ద్వారా విభిన్న తీవ్రతలతో బాధపడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో దాదాపు 800 ఉగ్రవాద సంస్థలు పనిచేస్తున్నాయి. కొన్ని ప్రధాన తీవ్రవాద దాడులు గమనిస్తే మార్చి 12, 1993 వరుస 13 బాంబులు 257 మందిని చంపాయి. మార్చి 14, 2003 ములుండ్‌లో రైలులోబాంబు పేలడంతో 10 మంది మరణించారు. అక్టోబరు 29,2005 ఢిల్లీ బాంబు దాడులు, 2005 అయోధ్యలో రామజన్మభూమి దాడి, 2006 వారణాసి బాంబు దాడులు, జులై 11,2006 రైళ్లలో ఏడు బాంబుల శ్రేణి పేలింది. నవంబరు 26, 2008 నుంచి నవంబరు 29, 2008 వరకు సమన్వయంతో జరిగిన దాడుల్లో కనీసం 170 మంది మరణించారు. ఫిబ్రవరి 15, 2010 సిల్దా క్యాంప్ దాడిలో 28మంది మరణించారు. 13 జులై, 2011 ముంబై బాంబు పేలుళ్లలో 26 మంది మరణించారు. మార్చి 11, 2014 ఛత్తీస్‌గఢ్ దాడిలో 16 మంది మరణించారు.జూన్ 18, మార్చి 25 2019 జమ్మూ బస్టాండ్ గ్రెనేడ్ పేలుడులో ముగ్గురు మృతి, ఏప్రిల్ 20, 2023 పూంచ్-రాజౌరీ దాడిలో అయిదుగురు మృతి, 8 ఏప్రిల్ 2023 ఎలత్తూరు రైలు దహనంలో ముగ్గురు మృతి చెందారు. భారతదేశంలో ఉగ్రవాద సూచి 2002 నుంచి 2021 వరకు సగటున 7.65 పాయింట్లు, 2011లో ఆల్ టైమ్ గరిష్టస్థాయి 8.12 పాయింట్లు, 2004లో రికార్డు కనిష్టస్థాయి 7.22పాయింట్లకు చేరుకుంది. భారత తీవ్రవాద సూచిక-విలువలు, చారిత్రక డేటా చార్టులు-మే 2023న చివరిగా నవీకరించబడింది.హింసకు సంబంధించిన ఆర్థిక వ్యయంలో ప్రపంచంలోని 163 దేశాలలో భారత దేశం 102వ స్థానంలో ఉంది. ఈ వ్యయం భారతదేశ జిడిపిలో 5శాతం. తీవ్రవాదం ఆస్తి, జీవితాలను నేరుగా ఆర్థికంగా నాశనం చేయడం, మార్కెట్ అనిశ్చితి, జెనోఫోబియా, పర్యాటక నష్టం ద్వారా ఆర్థిక వ్యవస్థను పరోక్షంగా ప్రభావితం చేస్తుంది. ఆర్థిక తీవ్రవాదం అనేదిదేశ ఆర్థిక వ్యవస్థను తారుమారు చేస్తుంది. అయితే ఆర్థిక తీవ్రవాదం కూడా అస్పష్టంగా ఉండవచ్చు. ఆర్థిక ఆంక్షల పేరుతో మనం ఇప్పటికే ఎంతో మంది పౌరులను కోల్పోయాం. మన సాయుధ బలగాలపై ఖర్చుకాకుండా, కేవలం తిరుగుబాటును ఎదుర్కోవడానికి, సీమాంతర ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి మొత్తం ఏర్పాటును నిర్వహించడానికి, ఆర్థిక వ్యయం రూ.45,000 కోట్లు. తీవ్రవాదం లేదా తిరుగుబాటు వ్యతిరేక కార్యకలాపాల కారణంగా గత 15 యేళ్లలో బడ్జెట్ పెరుగుదల 26 రెట్లు పెరిగింది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని మానవాళికి శత్రుత్వం కలిగించే థీసిస్‌కు కఠిన శిక్షలు విధించేందుకు ప్రత్యేక ఉగ్రవాద వ్యతిరేక చట్టాలను రూపొందించడం అవసరమని భావించారు. అందువల్ల చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం (యుఎపిఎ) 1967,టెర్రరిస్ట్ అండ్ డిస్ట్రప్టివ్ యాక్టివిటీస్ నివారణ చట్టం(టిఎడిఎ) 1987,మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్,1999 (ఎంసిఒసిఎ), ఉగ్రవాద నిరోధక చట్టం (పిఒటిఎ),2002,చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ సవరణచట్టం (యుఎపిఎ),2004 మొదలైన చట్టాలు తీసుకువచ్చారు. ఉదాహరణకు పంజాబ్‌లో ఉగ్రవాదులతో పోరాడడం ద్వారా దేశ భద్రత,సమగ్రతను రక్షించడానికి టాడా అమలు చేయబడినప్పటికీ, జాతీయ భద్రతకు ఎటువంటి ముప్పులేని ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లకు కూడా ఇది వర్తింపజేయబడింది.అనుమానాస్పద లావాదేవీలను నివేదించాలని కోరేచట్టాలు ఉగ్రవాదాన్ని నిరోధించడంలో సహాయపడతాయి.ఉగ్రవాదం ప్రపంచరూపాన్ని సంతరించుకున్నందున,ఉగ్రవాదదాడులను నిరోధించడంలో లేదా తగ్గించడంలో దేశాల మధ్య గూఢచార భాగస్వామ్యంకీలకం.తీవ్రవాద కంటెంట్‌పై ప్రపంచసహకారం అవసరం ఈ ప్రణాళికపై భారతదేశం సంతకం చేసింది. ఉగ్రవాద నిరోధక అధిపతులపై యుఎన్‌ఒ అత్యున్నత స్థాయి సమావేశంలో ప్రసంగిస్తూ,భారతదేశం ఐదుపాయింట్లఫార్ములాను విస్తరించింది. సమయానుకూలమైన చర్య తీసుకోగల తెలివితేటల మార్పిడి, ప్రైవేట్‌రంగం సహకారంతో ఆధునిక కమ్యూనికేషన్ దుర్వియోగాన్ని నిరోధించడం,మెరుగైన సరిహద్దునియంత్రణల కోసం సామర్థ్యాలను పెంపొందించడం, సమాచారాన్ని పంచుకోవడం. ప్రయాణికుల కదలికకు సంబంధించి, గ్లోబల్ టెర్రర్‌తో పోరాడటానికి కౌంటర్-టెర్రర్ ఫోకల్‌పాయింట్ల హోదా అవసరం మొదలైన వాటిని సూచించింది.ప్రపంచ ఉగ్రవాదంపై పోరాడేందుకు ఐక్యరాజ్యసమితి ప్రపంచకేంద్రంగా మారాలి. ఉగ్రవాద ముప్పును తటస్తం చేయడానికి భారతదేశం చురుకైన పాత్రపోషించాలి. ఉగ్రవాద గ్రూపులను కఠినంగా ఎదుర్కొనేందుకు ప్రపంచం చేతులు కలపాలి.భారత్ ప్రతిపాదించిన అంతర్జాతీయ ఉగ్రవాదంపై సమగ్ర సదస్సు (సిసిఐటి)ని ఆమోదించడం మంచి మొదటి అడుగు. ●

# ఇజ్రాయెల్ సరిహద్దుల్లో హోరాహోరీ





ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ధ్వంసమైన భవనం, హమాస్ దాడుల్లో ఇజ్రాయెల్‌లో ధ్వంసమైన ఇళ్లు

## 400 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం: ఇజ్రాయెల్ సైన్యం

## రాకెట్ల దాడిని కొనసాగించిన హమాస్ మిలిటెంట్లు

## హమాస్‌కు హిజ్బుల్లా మద్దతు, 600 దాటిన మృతులు

## ఎయిరిండియా విమానాల రద్దు

**టెల్‌అవీవ్, అక్టోబరు 8:** గాజాలో తలదాచుకున్న సుమారు400మంది హమాస్ ఉగ్రవాదులను మట్టు బెట్టామని, పదులసంఖ్యలో వారిని బందీలుగా పట్టుకున్నామని ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడిఎఫ్) ప్రకటిచింది. ఈ విషయమై ఐడిఎఫ్ అధికార ప్రతినిధి డానియేల్ హాగరి మాట్లాడుతూ హమాస్ ఉగ్రవాదుల కోసం పలు పట్టణాల్లో వేట కొనసాగుతోందని చెప్పారు. ‘ఇప్పటి దాకా కిఫర్‌అజాలో దళాలు పోరాడుతున్నాయి. వేర్వేరు నగరాల్లో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అన్ని నగరాల్లో ఐడిఎఫ్ బలగాలు మోహరించాయి. ఐడిఎఫ్ లేని ఊరే లేదని’ ఓ ఇజ్రాయెల్ పత్రికలో ఆయన వ్యాఖ్యానించారు.

రేర్ అడ్మిరల్ హాగరి చెప్పిన వివరాల ప్రకారం దళాలు తొలుత గాజా సరిహద్దు వెంబడి నివసిస్తున్న ప్రజలను ఖాళీ చేయిస్తున్నాయి. అక్కడ దాడులను తగ్గించి, భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. అలాగే ఉగ్రవాదులను లక్ష్యంగా చేసుకొని దాడులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ దళాలకు, హమాస్ ఉగ్రవాదులకు మధ్య కిఫర్ అజాలో భకరపోరు కొనసాగుతోంది. ఈ ప్రాంతం గాజా సరిహద్దులో ఉంటుంది. దాంతో కనిపించిన ఉగ్రవాదులందరినీ మట్టుబెట్టేందుకు ఐడిఎఫ్ ప్రయత్నిస్తోంది. ఆదివారం ఉదయం ఇజ్రాయెల్ ఫైటర్ జెట్లు హమాస్ ఉగ్రవాద సంస్థ ఇంటెలిజెన్స్ చీఫ్ నివాసం సమీపంలోని సైనిక కేంద్రాలను ఢీకొట్టాయని ఐడిఎఫ్ పేర్కొంది. అందుకు సంబంధించిన ఓ విడియోను ట్విట్టర్‌లో పోస్టు చేసింది. గాజా సరిహద్దు వెంట దాడులను కొనసాగిస్తామని వెల్లడించింది.

హమాస్ శనివారం నుంచి చేస్తున్న దాడుల్లో మరణించిన వారి సంఖ్య ఆదివారం నాటికి 300 దాటింది. మరో 1864 మంది గాయపడినట్లు తెలిసింది. గాజాలో అనేకమంది ఇజ్రాయెల్ పౌరులను బందీలుగా పట్టుకున్నారని ఓ ఇజ్రాయెల్ పత్రిక పేర్కొన్నది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇప్పటికే హమాస్‌ను గట్టిగా హెచ్చరించారు. ఐడిఎఫ్ మొత్తం శక్తి సామర్థ్యాలను వినియోగించి దాడులను అణచివేస్తామని ఆయన తాజాగా ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ‘హమాస్ దళాలు ఈ ఉదయం ఇజ్రాయెల్ భూభాగాన్ని ఆక్రమించాయి. సెలవుదినం, షబ్బత్ రోజున అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్నారు. మృతుల్లో పిల్లలు, వృద్ధులు ఉన్నారు. హమాస్ క్రూరమైన, దుష్ట యుద్ధాన్ని మొదలుపెట్టింది. ఈ యుద్ధంలో విజయం మాదే. ఇది మనందరికీ చాలా కష్టమైన రోజు’ అని పోస్టు పెట్టారు. ఇజ్రాయెల్ పౌరులందరినీ హమాస్ హత్య చేయాలని చూస్తోందని నెతన్యాహు ధ్వజమెత్తారు. అది పిల్లలు, తల్లులు మంచాలపై నిద్రిస్తుండగానే వారిని హత మార్చిన శత్రువని అన్నారు. అంతేకాకుండా చిన్నారులు, యువతులు, బాలికలను హమాస్ అపహరిస్తోందని ఆరోపించారు. సరదాగా సెలవుల్ని గడిపేందుకు వెళ్లిన పిల్లలను,పౌరులను కొట్టి మరీ చంపుతున్నారని చెప్పారు. శనివారం ఇజ్రాయెల్‌లో జరిగిన ఘటనలు మరోసారిజరగకుండా చూసుకుంటానని ఆయన చెప్పారు.



**హమాస్‌కు హిజ్బుల్లా మద్దతు.. ఇజ్రాయెల్‌లోన 600 పెరిగిన మృతుల సంఖ్య:** ఇజ్రాయెల్–పాలస్తీనా సంక్షోభం నేటికి రెండో రోజుకు చేరింది. శనివారం హమాస్ ఇస్లామిక్ గ్రూప్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ భూభాగంపై భారీగా రాకెట్ దాడులు చేపట్టడం తెలిసిందే. హమాస్ ప్రయోగించిన చాలా రాకెట్లు ఐరన్ డోమ్ వ్యవస్థను ఛేదించుకుని ఇజ్రాయెల్ భూభాగంపై విధ్వంసం సృష్టించాయి. దానికితోడు హమాస్ ఉగ్రవాదులు పారా గ్లైడర్ల సాయంతో ఇజ్రాయెల్ గడ్డపై దిగి విచక్షణ రహితంగా కాల్పులు జరిపి నరమేధం సృష్టించారు. చాలామంది ఇజ్రాయెల్ పౌరులను హమాస్ ఉగ్రవాదులు బందీలుగా పట్టుకున్నారు. హమాస్ మారణకాండలో మృతి చెందిన వారిసంఖ్య 600కి పెరిగినట్లు ఇజ్రాయెల్ మీడియా సంస్థలను ఉటంకిస్తూ అంతర్జాతీయ న్యూస్ ఏజెన్సీ రాయిటర్స్ పేర్కొంది. తాజాగా, ఈ సంక్షోభంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హమాస్‌కు లెబనాన్ మిలిటెంట్ గ్రూప్ హిజ్బుల్లా బహిరంగంగా మద్దతు ప్రకిటించింది. ‘మా చరిత్ర, మా తుపాకులు, మా రాకెట్లు.. మాకు సంబంధించిన ప్రతిదీ ఇక మీతోనే’ అంటూ హిజ్బులా సీనియర్ ప్రముఖుడు హాషీమ్ సఫిద్దీన్ పేర్కొన్నారు. పాలస్తీనా యోధులకు సంఘీభావం ప్రకటిస్తున్నట్టు తెలిపారు.

**వారంరోజులపాటు ఎయిర్ ఇండియా విమానాలు రద్దు**


ఇజ్రాయెల్‌లో యుద్ధ పరిస్థితుల నెలకొన్న నేపథ్యంలో.. భారత్ నుంచి అక్కడికి రాకపోకలు సాగించే విమానాలను వారంపాటు రద్దు చేసినట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. ‘ప్రయాణికులు, సిబ్బంది భద్రత దృష్ట్యా టెల్ అవీవ్‌కు రాకపోకలు సాగించే ఎయిర్ ఇండియా విమానాలను ఈ నెల 14 వరకు నిలిపే స్తున్నాం’ అని సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ తేదీల్లో టికెట్ కన్ఫర్మ్అయిన ప్రయాణికులకు అన్ని విధాలా తోడ్పాటు నందిస్తామని పేర్కొంది. శనివారం సైతం టెల్‌అవీవ్‌కు రాకపోకలు సాగించే విమానాలను ఎయిర్ ఇండియా రద్దుచేసింది. ఇదిలాఉండగా హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్‌పై మెరుపుదాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడులనుంచి తిరిగి తేరుకుని ఇజ్రాయెల్.. పాలస్తీనాలోని గాజాపై వైమానిక దాడులకు దిగింది.

**ఈజిప్టులో ఇజ్రాయెల్ యాత్రికులపై కాల్పులు..ముగ్గురు మృతి:** ఇజ్రాయెల్ దళాలకు హమాస్ ఉగ్రవాదులకు భీకరపోరు కొనసాగుతోంది. రెండువైపులా వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఈజిప్టులోని ఇజ్రాయెల్ యాత్రికులపై కాల్పులు జరిగాయి. మధ్యధరా సమీపంలోని అలెగ్జాండ్రియా నగరంలో ఆదివారం జరిగిన ఈ ఘటనలో ముగ్గురు అసువులు బాసారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం అలెగ్జాండ్రియా నగరంలో ఉన్న ఓ పర్యాటక కేంద్రంలో స్థానిక పోలీసు ఒకరు టూరిస్టులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఇజ్రాయెల్‌కు చెందిన ఇద్దరు పౌరులు, ఈజిప్టు వ్యక్తి ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఈజిప్టు మీడియాకు వెల్లడించింది. అంతేకాకుండా, పాంపీస్ పిల్లర్‌సైట్ వద్ద జరిగిన మరొక దాడిలో ఓవ్యక్తి గాయపడినట్లు తెలుస్తోంది. దాడి జరిగిన ప్రాంతాన్ని వెంటనే భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. ఈ ఘటనలో ఓ అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి.

# బిజెపి పాలిత రాష్ట్రాల్లో కులగణన ఎందుకు చేపట్టడం లేదు

### కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** కులగణనపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ మౌనం వహిస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. అంతేకాకుండా బిజెపి పాలిత రాష్ట్రాల్లో కులగణనను ఎందుకు చేపట్టడంలేదని ప్రశ్నించింది. కుల గణనను నిర్వహించేందుకు కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఆ పార్టీ ఈ విధంగా స్పందించింది. భారత్ జోడో యాత్ర సమయంలో రాజస్థాన్‌లో అనేక వర్గాల ప్రజలతో రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. ఆసందర్భంగా కుల గణనను అక్కడి బిసి సంఘాలు ప్రధానంగా ప్రస్తావించాయి. వారి మాటలను రాహుల్ గాంధీ పరిగణనలోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే స్థానిక ప్రజల మనోభావాలకు అనుగుణంగా కులగణనను చేపట్టాలని రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది స్వాగతించాల్సిన విషయం అని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జైరాంరమేశ్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలతోపాటు ఒబిసిలకోసం విధానాలను రూపొందించేందుకు ఇది దోహదపడుతుందన్న జైరాంరమేష్ సామాజిక న్యాయం,జనాభా ప్రాతిపదికన వారికి హక్కులు కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. అయితే ఇటువంటి చర్యలను బిజెపి పాలిత ప్రభుత్వాలు ఎందుకు తీసుకోవడం లేదన్నారు. ప్రధానమంత్రి కూడా కులగణనపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని జైరాం రమేష్ ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. విపక్షాల కూటమి ఇండియా కూడా దీన్నే ప్రధాన ఎజెండాగా తీసుకుని ముందుకు వెళుతోంది. కులగణన చేపట్టి వాటి వివరాలను వెల్లడించడంలో బీహార్ ముందు వరుసలో నిలిచింది. తాజాగా ఆ వైపు అడుగులు వేస్తోన్న రాజస్థాన్ కులగణన చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేసింది.



# మణిపూర్‌లో మంత్రి ఇంటిపై బాంబుదాడి, ఇద్దరు జవాన్లకు తీవ్రగాయాలు

**ఇంఫాల్, అక్టోబర్ 8:** బిజెపి పాలిత మణిపూర్‌లో హింసాత్మక సంఘటనలు ఇంకా కొనసాగుతున్నాయి.తాజాగా ఆ రాష్ట్రమంత్రి ఇంటిబయట బాంబు పేలింది. ఈ సంఘటనలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ జవాన్, ఒక మహిళ గాయపడ్డారు. రాజధాని ఇంఫాల్‌లో ఈ సంఘటన జరిగింది. గుర్తుతెలియని వ్యక్తి బైక్‌పై వచ్చాడు.బిజెపి ఎమ్మెల్యే, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి యు మ్నం ఖేమ్‌చంద్ నివాసం వెలుపల గేటు వద్ద గ్రెనేడ్ వంటి బాంబు విసిరాడు. అది పేలడంతో అక్కడ సెక్యూరిటీగా ఉన్న సిఆర్పిఎఫ్‌జవాన్, స్థానిక మహిళ గాయపడ్డారు.కాగా, ఈ పేలుడు గురించి తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్ సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడి పరిస్థితిని సమీ క్షిం చారు. మంత్రి ఇంటిబయట పేలుడు నేపథ్యంలో భద్రతను మరింత పెంచారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేసి నిందితుడిని పట్టుకుంటామని పోలీస్ అధికారి తెలిపారు.



రాకెట్ నమూనాలతో షార్ వారి ప్రదర్శన

# రాకెట్ నమూనాలతో ఆకట్టుకున్న ఇస్రో ప్రదర్శనలు

### ముగిసిన అంతరిక్ష వారోత్సవాలు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 8 ప్రభాతవార్త:** ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు 2023 ఆదివారం పలుచోట్ల కన్నులపండువగా కొనసాగాయి. సెలవు రోజు కావడంతో షార్ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమాలను భారీఎత్తున రూపొందించారు. ఈ నెల 4నుంచి జరుగుతున్న కార్యక్రమాలు ఆదివారం సాయంత్రానికి పలు చోట్ల ముగింపు దశకు చేరుకున్నాయి. ఏపీలోని విశాఖపట్నం, రాజమండ్రి, కర్నూలుతో పాటు తమిళనాడులోని తిరుచ్చిరాపల్లిలో ఆదివారం ముగింపు కార్యక్రమాల సందర్భంగా ఇస్రో ఇప్పటిదాకా ప్రయోగించిన రాకెట్ల నమూనాలతో ప్రదర్శనలు నిర్వహించారు. ఆయా చోట్ల ఇస్రోపై నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు పంచిపెట్టారు. దూరప్రాంతాల్లో జరిగిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో పాల్గొన్న శాస్త్రవేత్తలు మళ్లీ తిరిగి షార్‌ను చేరుకుంటున్నారు. శ్రీహరికోటకు సమీపంలోని సూళ్లూరుపేట పట్టణంలో షార్ ఉద్యోగులు నివాసం ఉండే కాలనీల వారు పెద్దసంఖ్యలో పాల్గొని ఆదివారం ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ట్రాక్టర్లలో, వివిధ భారీ వాహనాలలో రాకెట్ నమూనాలు స్థానికులను కూడా ఆకట్టుకున్నాయి. సోమవారం శ్రీహరికోటలో మరోసారి అంతరిక్ష పరిశోధనశాలలను తిలకించే అవకాశం కల్పించారు. మంగళవారం ముగింపురోజు ఆర్‌హెచ్ 200 రాకెట్ ప్రయోగంతో పాటు ముగింపు ఉత్సవాలు షార్‌లో ఘనంగా ఏర్పాటు చేశారు.

# హైదరాబాద్‌లో నకిలీ ‘ఐఫోన్’ల జోరు!

## సెల్‌ఫోన్ దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు, పెద్ద సంఖ్యలో ఐ ఫోన్లు, ఇతర సామాగ్రి జప్తు



టాస్క్‌ఫోర్స్ దాడుల్లో పట్టుబడ్డ నకిలీ ఐ ఫోన్లు, ఇతర సామాగ్రి

**హైదరాబాద్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో నకిలీ వస్తువుల అమ్మకాలు ఆగడం లేదు. ఇప్పటికే ఆహార వస్తువులు మొదలుకుని సిగరెట్ల వరకు నకిలీ ఉత్పత్తులు పట్టుబడగా తాజాగా ఈ జాబితాలో ఏకంగా సెల్‌ఫోన్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన ఐ ఫోన్ కంపెని పేరిట నకిలీ ఫోన్లు కూడా చేరిపోయాయి. నగరంలోని అబిడ్స్, హిమాయత్‌నగర్‌లో గల నాలుగు సెల్‌ఫోన్ దుకాణాలలో నకిలీ ఐ ఫోన్లు అమ్ముతున్న వైనంపై రంగంలో దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు దీని బండారం రట్టు చేశారు. ఈ సందర్భంగా నలుగురు వ్యక్తులను అరెస్టు చేయడంతో పాటు పెద్ద సంఖ్యలో నకిలీ ఐ ఫోన్లు, ఇంకొన్ని ఉపకరణాలను జప్తుచేశారు. దీనికి సం బంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు ఆదివారం మీడియాకు వెల్లడించారు. అబిడ్స్‌లోని జగదీష్ మార్కెట్‌లో గల జై రాజేశ్వర్ మొబైల్ దుకాణం, న్యూ కలెక్షన్ టార్గెట్ మొబైల్ దుకాణం, టెలికం మొబైల్ దుకాణం, హిమాయత్ నగర్‌లోని ట్రినిటి మొబైల్ దుకాణంలో నకిలీ ఐ ఫోన్లతో పాటు వాటికి సంబంధించి న ఉపకరణాలను నకిలీవి అమ్ముతున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. ఈ ఫిర్యాదు ఆధారంగా శనివారం సాయంత్రం ఈ నాలుగు దుకాణాలపై సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ నేతృత్వంలోని పోలీసు బృందంతో పాటు అబిడ్స్, దోమల్‌గూడ పోలీసులు దాడులు చేశారు. ఈ సందర్భంగా జై రా జేశ్వర్ మొబైల్ దుకాణం యజమాని భరత్ రాం (40) (ఇతనుండేది గౌలిగూడ కాగా స్వస్థలం రాజస్తాన్), న్యూ కలెక్షన్ టార్గెట్ మొబైల్ దుకాణం యజమాని పదం సి ంగ్ (25) (ఇతనుండేది ఆగాపురా కాగా ఇతని స్వస్థలం రాజస్తాన్), టెలికం మొబైల్ దుకాణం యజమాని విసారాం పురోహిత్ అలియాస్ విశాల్ (28) (ఇతనుండేది సుల్తాన్‌బజార్, స్వస్థలం రాజస్తాన్), ట్రినిటి మొబైల్ దుకాణంలో సేల్స్‌మెన్‌గా వున్న శివ వరప్రసాద్ (21) (ఇతనుండేది మోండా మార్కెట్)లను అరెస్టు చేశారు. ఈ స ందర్భంగా నాలుగు మొబైల్ దుకాణాలలో 63 నకిలీ ఐ ఫోన్లతో పాటు పెద్ద సంఖ్యలో ఇతర ఉపకరణాలను జప్తు చేశారు. ఈ ఉపకరణాలన్నీ నకిలీవి కాగా ఇవన్నీ ఐ ఫోన్ కంపెనీకి చెందినవిగా తెలిపే విధంగా వాటి పై స్టిక్కర్లు అంటించారు. నకిలీ ఐ ఫోన్లు అమ్ముతూ దొరికిపోయిన వారిలో అబిడ్స్ పరిధిలో పట్టుబడ్డ భరత్ రాం, పదం సింగ్, విసారం పురోహిత్‌లతో పాటు ఇక్కడ లభించిన నకిలీ వస్తువులను అబిడ్స్ పోలీసులకు తదుపరి విచారణ నిమిత్తం అప్పగించగా శివ వరప్రసాద్‌ను అతని దుకాణంలో లభించిన నకిలీ వస్తువులను తదుపరి విచారణ నిమిత్తం దోమల్‌గూడ పోలీసులకు అప్పగించారు.



# అఫ్ఘానిస్థాన్ భూకంపంలో 2000కు పెరిగిన మృతుల సంఖ్య

**కాబూల్, అక్టోబర్8:** అఫ్ఘానిస్థాన్ వరస భూకంపాల్లో మృతుల సంఖ్య గణనీయంగా పెరిగింది. భూకంపధాటికి ఇప్పటివరకు రెండువేల మందికిపైగా మరణించారు. 400 మందికి పైగా గాయపడ్డారు. హేరాట్ నగరంలో కేవలం గంట వ్యవధిలోనే వరుసగా ఏడు భూకంపాలు సంభవించాయి. పశ్చిమ అఫ్ఘాన్‌లో 6.3 తీవ్రతతో వచ్చిన ఈ భూకంపం కారణంగా పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి.వందలాది భవనాలు నేలమట్టమయ్యాయి. భవనాలు కూలిపోవడంతో శిథిలాల కిందనలిగిపోయి ఇప్పటివరకు రెండువేల మందికి పైగా దుర్మరణం చెందారు. 402 మంది గాయపడ్డారు. కాగా, హేరాట్ నగరానికి వాయవ్య మూల 40కిలోమీటర్ల దూరంలో భూకంపకేంద్రం ఉన్నట్లు అమెరికా జియాలాజికల్ సర్వే వెల్లడించింది.కాగా,అఫ్ఘాన్‌లో తరచూ ఏర్పడే భూకంపాల కారణంగా తీవ్ర ప్రాణ,ఆస్తి నష్టం ఏర్పడుతుంది. గత ఏడాది జనవరిలో ఏర్పడిన భారీ భూకంపం వల్ల వెయ్యిమంది మృతి చెందగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

# సరైన మార్గంలో దూసుకు వెళ్తున్న ‘ఆదిత్య’

### లాంగ్రేజియన్ పాయింట్‌కు చేరడానికి ప్రయాణం

**బెంగళూరు, అక్టోబర్8:** ఆదిత్య ఎల్1 మిషన్ భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఆదివారం కీలక అప్‌డేట్‌ను అందించింది. అంతరిక్ష నౌక సక్రమంగానే పనిచేస్తుందని, సూర్యుడివైపు దూసుకుపోతుందని పేర్కొంది. అయితే సరైన మార్గంలో ఆదిత్య ఎల్1ని ఉంచేందుకు కీలకమైన ఆపరేషన్ నిర్వహించినట్లు పేర్కొంది. అయితే సరైన మార్గంలో ఆదిత్య ఎల్ 1ని ఉంచేందుకు కీలకమైన ఆపరేషన్ నిర్వహించినట్లు పేర్కొంది. స్పేస్‌క్రాఫ్ట్‌లోని ఇంజిన్లను 16 సెకన్లపాటు మండించి ట్రాజెక్టరీ కరెక్షన్ మ్యాన్‌యూవర్‌ను నిర్వహించినట్లు పేర్కొంది. ఈ నెల 6న దిద్దుబాటు కార్యక్రమం జరిగిందని, ఈ ప్రక్రియలో స్వల్ప మార్పులు చేసినట్లు పేర్కొంది. ఇలాంటి కరెక్షన్‌ను ఇస్రో చేపట్టడం ఇదే తొలిసారి సెప్టెంబర్ 19న చివరిసారిగా ట్రాన్స్ లాగ్రాంజియన్ పాయింట్ 1 ఇన్సర్షన్ మాన్యువర్‌ను పూర్తిచేసిన తర్వాత దాని ట్రాక్‌ను సరిచేయడానికి ఇది అవసరమని ఇస్రో పేర్కొంది. ట్రాన్స్ లాగ్రాంజియన్ పాయింట్ చుట్టూ హాలో ఆర్బిట్ చొప్పించాల్సి వచ్చినట్లు ఇస్రో చెప్పింది. ట్రాజెక్టరీ కరెక్షన్ చేయడంతో ఆదిత్య ఎల్ 1 అంతరిక్ష వాహకనౌక ఉద్దేశించిన మార్గంలో సాగుతోందనే విషయం నిర్ధారణకు వస్తుందని పేర్కొన్నారు. ఇంకొన్ని రోజుల్లో మాగ్నెటో మీటర్ మళ్లీ ఆన్ చేయనున్నట్లు వివరించింది.

ఇదిలా ఉండగా ఆదిత్య ఎల్1 మిషన్‌ను సెప్టెంబర్ 2న ఇస్రో చేపట్టిన విషయం తెలిసిందే. పిఎస్ఎల్‌సి 57 లాంచ్ వెహికిల్ నుంచి ఆదిత్య ఎల్ 1ని ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఎపిలోని శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగం నిర్వహించింది. ఆ తర్వాత కక్ష్యను మార్చుకుంటూ సూర్యుడివైపు బయలుదేరింది. దాదాపు 120 రోజులపాటు ప్రయాణించి లాగ్రేంజియన్ పాయింట్‌కు చేరుకోనున్నది. ఇది భూమికి 1.5 మిలియన్ కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అక్కడ నుంచి సూర్యుడిపై అధ్యయనం చేయనున్నది. సౌరగాలులు, సౌరతుఫాన్లతో పాటు నక్షత్రాల అధ్యయనంలోనూ సహాయం అందించనున్నది. నక్షత్రాలు, గెలాక్సీ, ఖగోళ శాస్త్రానికి సంబంధించి అనేక రహస్యాలను అర్థం చేసుకోవడం సహాయపడనున్నది.




# దేశంలో కరోనా తాజా కేసులు-43

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 43 కేసులు నమోద య్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,328కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,925 మంది కోలుకోగా 369మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,034కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,707కి చేరగా,80,23,040 మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 69,07,335కి చేరింది.అందులో 68,35,259 మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు.

# అమెరికా నిధులతోనే ఇజ్రాయెల్‌పై దాడి!: బైడెన్‌పై ట్రంప్ తీవ్ర ఆరోపణలు

**వాషింగ్టన్, అక్టోబర్8:** ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పరోక్షంగా కారణమని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. అమెరికా ప్రజలు చెల్లించిన పన్నులతోనే ఈ దాడులకు నిధులు అందడం అవమానకరమని ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులు బాధాకరం. బలమైన శక్తితో దాడులను తిప్పికొట్టే హక్కు ఇజ్రాయెల్‌కు ఉంది. అమెరికా ప్రజలు చెల్లించిన పన్నులతో ఈ దాడులకు నిధులు అందడం అవమానకరం. బైడెన్ యంత్రాంగం నుంచి బయటికి వచ్చిన పలు నివేదికలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి అని ట్రంప్ ఆరోపించారు. అంతకుముందు రిపబ్లికన్ పార్టీ బైడెన్ యంత్రాంగంపై తీవ్ర ఆరోపణలుచేసింది. ఇరాన్‌కు అమెరికా గత నెలలో ఆరు బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం అందించిందని, ఆ నిధులతోనే హమాస్‌కు ఇరాన్ ఆయుధాలు సరఫరా చేసిందని ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలను వైట్‌హౌస్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ ఆండ్రూ బేట్స్ ఖండించారు. ఇరుపక్షాలు ఐక్యంగా ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వాల్సిన సమయంలో ఇలాంటి ఆరోపణలు చేయడం బాధాకరం. అమెరికా ఇచ్చిన నిధులు ఆహారం, ఔషధాలు వంటి అవసరాల కోసం మాత్రమే ఉపయోగిస్తారు అని ఆండ్రూ బేట్స్ స్పష్టం చేశారు. మరోవైపు హమాస్ ఉగ్రవాదులు వందమంది ఇజ్రాయెల్ పౌరులు, సైనికులను అపహరించినట్లు తెలిపింది. హమాస్‌కు లెబనాన్‌లోని మిలిటెంట్ సంస్థ హెజ్బొల్లా ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. అయితే ఈ దాడిని సమర్థవంతంగా తిప్పికొట్టినట్లు ఇజ్రాయెల్ దళాలు పేర్కొన్నాయి.



9-10Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:39 AM Page 1



# పట్టు సడలని రీలే నిరాహార దీక్షలు

## అరగుండుతో భాస్కర్ల నిరసన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అమలాపురం టౌన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి నాయకుడు అరగుండు గీయించుకోవడం సంచలనం సృష్టించింది. అమలాపురం పట్టణంలో 'మేము సైతం బాబు కోసం' రీలే నిరాహార దీక్షల్లో భాగంగా 26వ రోజు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, పెచెట్టి చంద్రమౌళి పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసగా పట్టణ టిడిపి కార్యదర్శి భాస్కర్ల రామకృష్ణ అరగుండు చేయించుకుని నిరసన తెలిపారు. అనంతరం సైకో ప్రభుత్వం పోవాలి.. సైకిల్ ప్రభుత్వం రావాలని చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు కొట్టి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు, టౌన్ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, జిల్లా తెలుగు రైతు మహిళా అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బడుగు సత్యనారాయణ, రాజులపూడి భీముడు, మాక్కిరెడ్డి పూర్ణిమ, దీక్షలలో కూర్చున్న మాజీ ఎంపిపి యేరుబండి వెంకటేశ్వరరావు, పెద్దిరెడ్డి రాము, దెంతులూరి వాసురాజు, నడింపల్లి ఉదయబాబు, మంద గెద్దయ్య, గెద్ద సత్యవాణి, క్లస్టర్ ఇంచార్జ్‌లు చొల్లంగి సాయిబాబు, అధికారి జయ వెంకటలక్ష్మి, బాబ్జి, మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, కైరం రాము, పోలమూరి ధర్మాపాల్, బత్తుల సాయి, ఈతకోట నాగేశ్వరరావు, గోలకోటి చిన్న, నామడి తారక్, పరమాట రామ్ ప్రసాద్, నడింపల్లి అర్జున్ వర్మ, పిచ్చుక శ్యామ్, సెనగన మల్లేశ్వరరావు, మండలీక సుబ్రహ్మణ్య శర్మ, నంద్యాల దొరబాబు, వాకాపల్లి నాయుడు, బండారు వెంకన్న, బిఎస్ఎన్ మూర్తి, మట్టా సాయి రామారావు, రంకిరెడ్డి బుజ్జి, కుడిపూడి వెంకటేశ్వరరావు, మొటూరి బాలాజీ, ఆకుల సత్తిబాబు, మామిళ్ళపల్లి సుబ్బరాజు, కోడూరి రామ్మూర్తి, పాలగుమ్మి శ్రీను, సిరగం మాధవరావు, కుడిపూడి ఏడుకొండలు, బైరిశెట్టి సాయిబాబు, గోకరకొండ తాతాలు , ఉప్పు వెంకన్న, బండి సర్వేశ్వరరావు, కేతా శ్రీను, ఉందుర్తి జీవరత్నం, తిఉమనదం మురళీ, మండేలా బుజ్జి, దంగేటి వెంకటేశ్వరరావు, నందేపు సత్యానందరావు, చింతా శ్రీనివాసరావు, సరేళ్ళ అంబేద్కర్, మంద దుర్గారావు, నంద్యాల సూరి ప్రకాష్, కటికిదల పండు, కాట్రు శ్రీను, మండల నాయకులు, కార్యకర్తలు , తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నడిపూడి కాలువలో మొసలి

## ఇరిగేషన్, అటవీ శాఖ అధికారుల గాలింపు చర్యలు
## అప్రమత్తంగా ఉండాలంటూ ప్రకటన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, రూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** సముద్రం, గోదావరి నదుల్లో సంచరించే మొసళ్లు ఇప్పుడు ప్రధాన పంట కాలువల్లోకి వచ్చేస్తున్నాయి. ప్రస్తుతం అమలాపురం రూరల్ మండలం నడిపూడి ప్రధాన పంట కాలువలో మొసలి సంచరిస్తుంది. ఈ మొసలి జాడలను స్థానికులు గుర్తించారు. శనివారంరాత్రి నడిపూడి లాకు సమీపంలో మొసలి తిరుగుతున్నట్లు స్థానికులు పసిగట్టారు. కాలువలో భారీగా శబ్దం రావడంతో మొసలి జాడ వారికి కనిపించింది. మరల ఆదివారం మద్యాహ్నం నల్లవంతెన సమీపం అక్కిలేరు వద్ద మొసలి బయటికి రావడంతో అక్కడే ఉన్న యువకులు గుర్తించారు. నోరు చరుస్తూ పైకి లేచినట్లుగా వారు గమనించారు. అది కూడా చాలా పెద్ద మొసలిగా కనిపిస్తున్నట్లు ఆ యువకులు చూశారు. అయితే ఈ విషయం దావనంలా వ్యాపించడంతో కాలువ పరిసర ప్రాంతాల్లో ఉండే ప్రజలు హడలెత్తిపోతున్నారు. పెద్దవారు ఎలా ఉన్నా చిన్న పిల్లలు కాలువ వద్దకు వెళితే ఏ ప్రమాదం ముంచుకోస్తుందోనన్న భయం పిల్లల తల్లిదండ్రులను వెంటాడుతోంది. పశువులకు నీరు పెట్టడం, వాటిని శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు కాలువలోనే చేసే రైతులు ఇప్పుడు కాలువ చెంతకు వెళ్లేందుకు వెనుకడుగు వేస్తున్నారు. అధికారులు మాత్రం అప్రమత్తంగా ఉండాలంటూ ప్రకటన విడుదల చేశారు. మొసలిని పట్టుకునేందుకు ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు గాలింపు చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ నాయుడు తెలిపారు. ఇదిలా ఉంటే పంట కాలువలో తిరిగే మొసలిని పట్టుకోవడంలో ఇరిగేషన్, అటవీశాఖ అధికారులకు ముందుచూపు కొరవడినట్లుగా కనిపిస్తోంది. ఈ మొసలి జాడ తెలిపి రెండు రోజులు అయినప్పటికీ పూర్తి స్థాయిలో గాలింపు చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారంటూ ప్రజలు ఆరోపణాస్త్రాలు గుప్తిస్తున్నారు. సముద్రం, గోదావరిలో అయితే నీటికి అడ్డుకట్ట వేయడం కష్టం. కానీ కాలువలోని నీటికి అడ్డుకట్ట వేయడం ఇరిగేషన్ శాఖ అధికారులు అతి సులువుగా చెప్పవచ్చు. అయితే అధికారులు ఆ దిశగా అడుగులు వేయడం మానేశారు.

మొసలి కనిపించి రెండు రోజులు గుడుస్తున్న పైపైనే గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రధాన పంట కాలువకు నీరు వచ్చే ధవళేశ్వరం వద్ద గేట్లు మూసేస్తే నీటి ప్రవాహం తగ్గుతుంది. అనంతరం మొసలి సంచరించే ప్రాంతంలో ఉన్న నడిపూడి లాకు, సమనస లాకు మూసివేస్తే నీరు ఎటు ప్రవహించదు. దాంతో మొసలికి అక్కడ నుండి ఎటు వెళ్లటానికి అవకాశం దొరకదు. గాలింపు చర్యలు చేపట్టే ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు ఈజీగా మొసలిని గుర్తుపట్టవచ్చు. అంతేకాకుండా నడిపూడి నుండి సమనస లాకులు వరకు గల కాలువలోని నీటిని ఇంజన్ల సహాయంతో బయటకు తోడేస్తే మొసలి జాడ మరింత ఈజీ అవుతుంది. ఆ దిశగా గాలింపు చర్యలు చేపట్టాలంటూ పలువురు కోరుతున్నారు.

# ఇస్రో ఉద్యోగాల్లో ప్రవేశం కోసం కెరీర్ గైడెన్స్ ఉండాలి

## పాఠ్యాంశాల్లో అంతరిక్ష విజ్ఞానం చేర్చాలి: జెసి తేజ్ భరత్

## ఘనంగా ముగిసిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అక్టోబర్ 8, ప్రభాతవార్త:** ఇస్రోలో ఉద్యోగాల్లో చేరడానికి అనువుగా కేరీర్ గైడెన్స్ రూపొందించడంతో పాటు అంతరిక్ష విజ్ఞానం గురించి విస్తృతంగా పాఠ్యాంశాల్లో చేర్చాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ అభిప్రాయ పడ్డారు. ఆ దిశగా ఇస్రో కృషి చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ నెల 6వ తేదీ నుంచి స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో నిర్వహిస్తున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ఆదివారం సాయంత్రంతో ఘనంగా ముగిసాయి. ముగింపు సభకు గౌరవ అతిథిగా విచ్చేసిన జేసి తేజ్ భరత్ మాట్లాడుతూ ఈ ఆధునిక కాలంలో సౌకర్యవంతమైన జీవనం సాగిస్తున్నామంటే అందుకు ఇస్రో పరిశోధనలు, ప్రయోగాలు కారణమని పేర్కొన్నారు. ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్, టీవీ, జాతీయ విపత్తుల గురించి ముందుగా తెలుసుకోవడం వంటివన్నీ ఇస్రో పరిశోధనల ఫలితమేనని ఆయన వివరించారు. అంతరిక్షంలో అగ్రగామిగా ఉంటేనే భవిష్యత్తులో సూపర్ పవర్‌గా ఎదగవచ్చని జేసీ తేజ్ భరత్ అన్నారు. అందుకే చైనా, రష్యా, అమెరికా దేశాలతో ఇస్రో పోటీ పడుతోందన్నారు. రాజమండ్రిలో అంతరిక్ష వారోత్సవాలు విజయవంతం చేయడంలో కృషిచేసిన అందరికీ ఆయన అభినందనలు తెలిపారు. జిల్లా ఎస్పి పి.జగదీస్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలని, చంద్రయాన్, ఆదిత్య ఎల్ 1 వంటి ప్రయోగాలతో ఇస్రో అద్భుత విజయాలను నమోదు చేసిందని తెలిపారు. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను రాజమండ్రిలో నిర్వహించి స్కూల్ విద్యార్థులను ఆహ్వానించి అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. వేలాది మంది ఇక్కడకు వచ్చి తిలకించిన నేపథ్యంలో ఇందులో ఒక శాతమైన ఇస్రో శాస్త్రవేత్తలుగా వెళ్లాలని ఆయన ఆకాంక్షిస్తూ, విక్రమ్ సారాబాయి, సతీష్‌దావన్, యుఆర్‌రావు వంటి మేటి శాస్త్రవేత్తలుగా మన విద్యార్థులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

**అంతరిక్ష విజ్ఞానం భవిష్యత్ తరాలకు చేరువ చేయడమే లక్ష్యం: డిడి సునీల్:** శ్రీహరికోట షార్ డిప్యూటీ డైరెక్టర్ పి.సునీల్ మాట్లాడుతూ గడిచిన 60 ఏళ్లలో ఎన్నో ప్రయోగాలు చేసి విజయాలను నమోదు చేస్తున్న ఇస్రో భవిష్యత్తులో హ్యూమన్ మిషన్, గగన్ యాన్, చంద్రయాన్ 4, 5, 6 వంటివి ప్రయోగించాల్సి ఉందని, అందుకే భవిష్యత్తు తరాలకు అంతరిక్ష విజ్ఞానాన్ని చేరువ చేస్తున్నామన్నారు. అక్టోబర్ 4 నుంచి 10 వరకు ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ప్రతీ ఏటా ఒక అంశంతో నిర్వహిస్తూ వస్తున్నామని, ఈ ఏడాది "స్పేస్ అండ్ ఎంట్రప్రెన్యూర్ షిప్" పేరిట నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ఆత్మ నిర్భర్ భారత్ పేరిట సొంతంగా ప్రయోగాలు చేస్తున్న ఇస్రో 2047 నాటికి సాధించాల్సిన విజయాలను నిర్దేశించుకుని లక్ష్య సాధనకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆర్జేడీ సిహెచ్ కృష్ణ మాట్లాడుతూ ఇస్రో సాధిస్తున్న విజయాలను వివరిస్తూ భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు నమోదు చేసుకోవాలన్నారు. శ్రీహరికోట షార్ ఎల్ఎస్ఎస్ఎఫ్ జనరల్ మేనేజర్,



ఉత్సవాల ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ ఎన్.విజయకుమార్ స్వాగతోపన్యాసం చేస్తూ ఈ మూడు రోజుల్లో దాదాపు 25వేల మందికి పైగా విద్యార్థులు సందర్శించారని చెప్పారు. స్పేస్ వాక్ మెదలుకుని ఉత్సవాల నిర్వహణకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అతిథులను ఇస్రో సత్కరించి , జ్ఞాపికలు అందజేశారు. అలాగే ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులను కూడా సత్కరించారు. రాజమహేంద్రి విద్యా సంస్థల చైర్మన్ టికె విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ మిగిలిన చోట్ల ఇంజనీరింగ్ కాలేజీల్లో అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తే దేశంలోనే మొదటిసారిగా ప్రజల మధ్య రాజమండ్రిలో అంతరిక్ష వారోత్సవాలు నిర్వహించడం అవి పూర్తి స్థాయిలో విజయవంతం కావడం ఆనందదాయకమన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలను ఇతర ఆర్గనైజింగ్ కమిటీ పక్షాన అతిథుల చేతుల మీదుగా సత్కరించారు. డిప్యూటీ డీఈఓ నారాయణ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ దిలీప్‌కుమార్, ట్రిప్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత బాలా త్రిపుర సుందరి, అక్షర శ్రీ స్కూల్ డైరెక్టర్ టి.నాగరత్నం, ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోషియేషన్ నాయకులు పురెడ్ల కళ్యాణ్‌రెడ్డి, రవిచంద్ర, ఏ రమేష్, పి.సురేష్, పి.శివాజీ, ప్రగతి, మురళి, జస్వర్ స్కూల్ రమేష్, పి.గంగాధరరావు, డివి స్వామిరెడ్డి, ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు మండెల శ్రీరామమూర్తి, అధ్యక్షులు కె. పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు తదితర ప్రముఖులు ఉదయం నుంచి వేలాది మంది విద్యార్థులు ప్రదర్శనను తిలకించారు. కళాకేంద్రం లోపల స్క్రీన్‌మీద చంద్రయాన్ తయారీ, ప్రయోగం విజయవంతం దృశ్యాలు అలాగే అంతరిక్ష వారోత్సవాల టీజర్, 5వ తేదీ నుంచి నిర్వహించిన కార్యక్రమాల వీడి యో ప్రదర్శించారు. చివరి రోజున కూడా విద్యా ర్థులకు ప్రశ్నలు వేసి, సమాధానాలు ఇచ్చిన వారికి అక్కడికక్కడేబహుమతులు అందించారు. ముగింపు సందర్భంగా అతిథులు, ఆర్గనైజింగ్ కమి టీ, ఇస్రో శాస్త్రవేత్తలు గ్రూప్‌ఫోటో దిగి, జనగణ మనతో కార్యక్రమానికి ముగింపు పలికారు.

# పొలం కబ్జా నేరంపై ఒకరి అరెస్ట్

## రిమాండ్‌కు ఆదేశించిన కోర్టు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** ఒక దళిత కుటుంబానికి చెందిన పొలాన్ని ఆక్రమించి రైతును బెదిరించిన నేరంపై పోలీసులు కేసు నమోదుచేసి అరెస్ట్‌చేశారు. కోర్టులో ప్రవేశపెట్టిన అనంతరం జడ్జి రిమాండ్‌కు ఆదేశించటంతో జగ్గయ్యపేట సబ్‌జైలుకు నిందితుడిని పోలీసులు తరలించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి గ్రామ పరిధిలో ఈసంఘటన జరిగింది. బాధితుడు కరిసే చైతన్య రాజ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో చిల్లకల్లు పోలీసులు కేసు నమోదుచేశారు. వివరాల్లోకి వెళితే జగ్గయ్యపేటలో సాయంకాలం దిన పత్రిక నిర్వహిస్తున్న ఎం సైదేశ్వరరావు అన్యాయంగా తన పొలాన్ని ఆయన పొలంలో కలుపుకున్నట్లు బాధితుడు చైతన్య రాజ్‌కుమార్ ఫిర్యాదులో పేర్కొన్నారు. హైదరాబాద్ లో ఒక చిన్న కంపెనీలో పనిచేస్తున్న చైతన్య రాజ్‌కుమార్‌కు తన గ్రామమైన తిరుమలగిరిలో 1.82 ఎకరాల పొలం ఉంది. ఈపొలం పక్కన గల పొలాన్ని 2022లో నిందితుడు సైదేశ్వరరావు కొనుగోలుచేశాడు. పక్కనగల చైతన్యరాజ్‌కుమార్ పొలాన్ని తనకు అమ్మాలని ఒత్తిడిచేయటం, బెదిరించటం మొదలుపెట్టాడు. చివరికి పొలాన్ని సైదేశ్వరరావుకు అమ్మేందుకు అంగీకరించిన చైతన్య రాజ్‌కుమార్‌కు రూ.18 లక్షలకు బేరం కుదుర్చుకుని అడ్వాన్స్‌గా రూ.2 లక్షలు చెల్లించేట్లు ఒప్పందం చేసుకున్నారు. దశల వారీగా అడ్వాన్స్ చెల్లించిన సైదేశ్వరరావు అనంతరం రిజిస్టర్ చేయించుకోకుండానే తన ఎకరం పొలంలో మామిడి మొక్కలు నాటించాడని, ఇదేమని ప్రశ్నిస్తే బెదిరించాడని, అడ్వాన్స్‌గా ఇచ్చిన నగదు, ఇస్తే అగ్రిమెంట్ పత్రం ఇస్తానని అనటంతో చైతన్య రాజ్‌కుమార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌టిజిఎస్ ద్వారా నగదు చెల్లించినట్లు పేర్కొన్నారు. పొలాన్ని అక్రమించి తనను బెదిరిస్తున్నాడని, కుటుంబాన్ని మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాడని, నీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకోపో అంటూండటంతో దిక్కుతోచక పోలీసులు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. కేసు నమోదుచేసిన చిల్లకల్లు పోలీ సులు శనివారం నిందితుడిని అరెస్ట్‌చేసి నందిగామ కోర్టులో ప్రవేశపెట్టారు. జడ్జి 14 రోజులపాటు రిమాండ్ విధించటంతో పోలీసులు జగ్గయ్యపేట సబ్‌జైలుకు తరలించారు. చిల్లకల్లు పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

# రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు



ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి కరికాల వల్లవన్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త:** నెల రోజులుగా జనం లేక వెల వెల బోయిన శివయ్య సన్నిధి రెండు రోజులుగా జనంతో కళ కళలాడుతుంది. ఆదివారం రాహుకేతుదోష నివారణ పూజలు ఓ మోస్తరుగా జరిగాయి. గత వారం రోజులుగా ఆలయం వెల వెల బోయింది. వారం రోజులుగా రాహుకేతుదోష నివారణ పూజలు 1500 దాట లేదు. ఆదివారం భక్తులు కదలి వచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజల్లో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కరికాల వల్లవన్ కుటుంబసభ్యులతో కలసి రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. ఈనేపధ్యంలో శనివారం ఆలయంలో రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారిసంఖ్య 2508 ఉంది, కాగా రూ.750ల టిక్కెట్లుకొనుగోలు చేసి పూజలుచేసుకున్న వారి సంఖ్య 837 రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారి సంఖ్య 196, రూ.2500 టిక్కెట్లతోపూజలు చేసుకున్న వారు 226, రూ.5000ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు 63మంది పూజలు చేయించుకున్నారు. కాగా అభిషేకాలు కూడా గణనీయంగా జరిగినట్లు అధికారులుప్రకటించారు. అభిషేకాలు 76 జరుగగా సాయంత్రం నిర్వహించే మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 18 ఇక శనీశ్వరాభిషేకాలు 1 జరిగాయి. ప్రసాదాలు సుమారు 20వేలు అమ్మకాలు జరిగాయి.

# అనుమతులు లభించాయి: యుద్ధ ప్రాతిపదికపై పనులు జరిపించండి

## ఇంజినీరింగ్ అధికారులకు దేవస్థానం చైర్మెన్ సూచన

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా రూ.7 కోట్లతో చేపట్టిన ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు చుట్టుముట్టిన అవరోధాలు తొలగాయి. సాంకేతిక సమస్యలు సమసిపోయాయి. దేవాదాయశాఖ నుంచి కావాల్సిన అనుమతులు లభించాయి. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయ ఇంజనీరింగ్ అధికారులు రేయింబవళ్లు నిర్మాణ పనులు చేయించి వైకుంఠ ఏకాదశి నాటికి ఆలయ నిర్మాణం పూర్తి చేయుటకు కృషి చేయాలని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆదివారం ఇంజనీరింగ్ అధికారులను కోరారు. ఆదివారం ఆయన ఇంజనీరింగ్ అధికారులతో కలసి పునర్నిర్మాణం జరుగుతున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పరిసరాలను పరిశీలిలించారు. ఇప్పటికే స్థపతి మూడుసార్లు పరిశీలించారు. ఇక్కడ అవసరమైన అనుమతులను మంజూరు చేసారు.

**అవరోధాలు తొలగాయి:** శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రసన్న వరదరాజస్వామి



ప్రసన్న వవరదదరాజస్వామి ఆలయ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన దేవాదాయశాఖ వద్ద ఉన్న అవరోధాలు తొలగాయని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆదివారం పత్రికల వారికి వివరించారు. మొదట రూ.4కోట్లతో అంచనాలు తయారు చేసి అనుమతి పొందామన్నారు. కానీ స్థపతి పరిశీలించిన తరువాత ఆలయాన్ని పూర్తి తొలగించి పునర్నిర్మాణం చేపట్టాల్సి ఉందని సూచించటంతో ఈ మేరకు రూ.5.9కోట్లతో రూపొందించి దేవాదాయశాఖ అనుమతి కోసం నిరీక్షించామన్నారు. పలుమార్లు స్థపతి పరిశీలించిన తరువాత కొత్త అంచనాలకు అనుమతించారన్నారు. అలాగే మొదట నాలుగు లేయర్లకే అనుమతించారని కానీ ఆలయాన్ని 15లేయర్లుగా నిర్మించాల్సి ఉందని స్థపతి దృష్టికి తీసుకురాగా ఆయన అనుమతించారని వివరించారు. ఆలయ నిర్మాణంలో చోటు చేసుకున్న ఇబ్బందులు తొలగాయన్నారు. సాంకేతిక కారణాలతో ఇప్పటి వరకు పనులు నత్తనడకన నడిచాయని ఇక అన్ని అనుమతులు లభించాయి కాబట్టి యుద్ధ ప్రాతిపదికపై రేయింబవళ్ళు పనులు చేయించాలని కోరారు. ఇప్పటికి 5లేయర్ల పనులు పూర్తి అయ్యాయని మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికపై చేపట్టాలని ఇంజనీర్లను కాంట్రాక్టర్‌ను కోరారు. పనులు మంజూరు చేయించటంలో శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి ఎంతో చొరవ చూపారని ఆయనే దేవాదాయశాఖ అధికారుల వద్దకు పరుగులు తీసి అనుమతులు సాధించారన్నారు. ఆలయ నిర్మాణానికి రాతిని కుప్పం నుంచి తెప్పిస్తున్నట్లు వివరించారు. దానిని స్కిట్ ఆవరణలో నిల్వ చేసిపనుల్లో జాప్యం లేకుండా చేయాలన్నారు.

**రానున్న వైకుంఠ ఏకాదశికి సిద్ధం కావాలి:** ఈ సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ రానున్న వైకుంఠ ఏకాదశికి ఆలయ నిర్మాణం పూర్తి చేసి వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు భక్తుల మనోభావాలకు అనుగుణంగా పనులు చేయాలన్నారు. కాంట్రాక్టర్, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆలయ నిర్మాణానికి సంబంధించి స్థపతి కుమార్ ఇక్కడే తిష్టవేసి కాంట్రాక్టర్, కార్మికులను సమన్వయం చేయాలని సూచించారు. ఈ పరిశీలనల్లోఇంజనీరింగ్ శాఖకు చెందిన డిఇఇ శ్రీనివాసులురెడ్డి, కిషోర్‌కుమార్, స్థపతి కుమార్ కాంట్రాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, యువశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమస్యలకు పరిష్కారంతో పాటు, నడుస్తున్న చరిత్రకు గొంతుకగా నిలవాలి

## ప్రేరణ' సమీక్షా వ్యాసగ్రంధ ఆవిష్కరణ సభలో పలువురు వక్తలు

**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక సమస్యలకు పరిష్కారంతో పాటు, నడుస్తున్న చరిత్రకు గొంతుకగా నిలిచే దిశలో కవిత్వంతో పాటు అన్ని సాహిత్య ప్రక్రియలు నిలవాలని అభ్యుదయ రచయితల సంఘం(అరసం) జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో ప్రఖ్యాత కవి కొమ్మువరపు విల్సన్‌రావు రచించిన "దేవుడు తప్పిపోయాడు" కవితా సంపుటిపై వచ్చిన సాహిత్య విమర్శలు, విశ్లేషణలు, సమీక్షలు, వ్యాసాల సంపుటిగా రూపొందించిన "ప్రేరణ" పుస్తకాన్ని సాహితీ విమర్శకులు గుంటూరు లక్ష్మీనర్సయ్య ఆవిష్కరించారు. సభకు సుప్రసిద్ధ రచయిత డాక్టర్ ఎం.ప్రభాకర్ అధ్యక్షత వహించారు, సభలో పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రారంభోపన్యాసం చేస్తూ, దేవుడు తప్పిపోయాడు తెలుగుసాహిత్యలో అద్భుతమైన కవితా ప్రయోగమన్నారు. సాహిత్య అకాడమీ అవార్డు రాకున్న అనేక అవార్డులు అందుకున్న ఈ పుస్తకంపై వంద వరకు సమీక్షలు, విశ్లేషణలు రావడం వాటన్నింటి



350కిపైగా పేజీలతో పుస్తకం తేవడం అద్భుతమన్నారు. పుస్తక ప్రచురణలో కీలక పాత్ర వహించిన కలిమిశ్రీ ప్రేరణ" ప్రపంచ రికార్డుల్లో నమోద కాగా తగిన గ్రంధమన్నారు. విరసం రాష్ట్ర అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ మాట్లాడుతూ కవిత్వాన్ని కొమ్మువరపు తన అక్షరాల్లో మండించిన తీరు జాగృత దిశగా ఉందన్నారు. ప్రేరణ తెలుగుసాహిత్యంలో మంచి ప్రయోగమని ప్రపంచ తెలుగు రచయిత(త్రు)ల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంగరాజు వెంకట పూర్ణచంద్రరావు వ్యాఖ్యానించారు. ప్రేరణ పుస్తకాన్ని సభాపూర్వకంగా కొమ్మువరం తన శ్రీమతి కొమ్మువరపు రాజమణికి అంకితమిచ్చారు, తొలి పత్రిని విశ్రాంత విద్యాశాఖాధికారి కంచర్ల చిరంజీవి సుధాకర్‌కు అందజేసారు. సభలో సీనియర్ జర్నలిస్టు అన్నవరపు బ్రహ్మయ్య మాట్లాడారు. పుస్తకంలో కీలక వ్యాసాలు రాసిన మందరపు హైమవతి, అనిల్‌డ్యాని, ఘంటా విజయకుమార , విష్ణుబొట్ల రామకృష్ణ, కెవిరమణమూర్తు, వైష్ణవిలను సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని రాఘువేంద్రశేఖర్ నిర్వహించారు.

# కక్షపూరిత రాజకీయాలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పు

## ప్రతిపక్షాలను లేకుండా చేయాలని ప్రభుత్వం కుట్ర
## చంద్రబాబుపై అక్రమ కేసు ఆ కుట్రలో భాగమే
## ఫోరమ్ ఫర్ డెమోక్రసీ అండ్ డెవలప్‌మెంట్ ఆన్‌లైన్ చర్చాగోష్టిలో వక్తలు వెల్లడి

**అమరావతి, అక్టోబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలను లేకుండా చేసేలా కుట్ర చేస్తోందని, అందుకే ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని యూనివర్సిటీల ప్రొఫెసర్లు పేర్కొన్నారు.. ఫోరమ్ ఫర్ డెమోక్రసీ అండ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్‌లో కుట్రపూరిత దిగజారుడు రాజకీయాలు' అంశంపై ఆదివారం ఆన్‌లైన్‌లో చర్చాగోష్టి నిర్వహించారు. ఈకార్యక్రమంలో పలు యూనివర్సిటీలప్రొఫెసర్లు తమఅభిప్రాయాలనువ్యక్తం చేశారు..

**గతంలో బీహార్ మాఫియా, 'సీమ' ఫ్యాక్షనిజం విన్నాం..కానీ ఇపుడు..: -వై.నరసింహారావు, ఆచార్య నాగార్జున వర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్:** ప్రజాస్వామ్యంలో అధికార పక్షంతోపాటు ప్రతిపక్షం కూడ ముఖ్యమే అన్నారు.. అంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల నాయకులను బలహీన పరిచే రాజకీయ కుట్ర చేస్తోంది. గతంలోబీహార్ మాఫియా గ్యాంగ్, రాయలసీమ ఫ్యాక్షనిజం గురించి విన్నామని, నేడు అదే రీతిలో వైకాపా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.. తమ తప్పుల్ని ప్రశ్నించకూడదు అన్న రీతిలో వ్యవహరిస్తోందన్నారు.. ప్రశ్నించిన విలేకరులపై , ప్రజలపై దాడులు చేయటం, అక్రమ కేసులు పెట్టటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఇలా అయితే ప్రజాస్వామ్య మనుగడ పరిస్థితి ఏంటని, ప్రజలు ఆలోచించాలన్నారు. రాజకీయ కుట్రలో భాగంగానే మాజీ సిఎం చంద్రబాబును మానసికంగా కృంగదీయాలని ఎలాంటి ఆధారాలు లేని కేసులో అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారన్నారు.

**అక్రమ కేసులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు: -నరసింహులు, రాయలసీమ వర్సిటీ మాజీ విసి** యువతలో నైపుణ్యం పెంపొందించటానికే చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తీసుకొచ్చారు. దీని ద్వారా 2.13 లక్షల మందికి శిక్షణ ఇచ్చారు. చంద్రబాబు గొప్ప విజన్ ఉన్న నేత. అక్రమ కేసులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు.

**అపసవ్యపు రాజకీయ సంస్కృతి: -ప్రొఫెసర్ కె.చిన్నయసూరి, గీతం యూనివర్సిటీ:** భారతదేశంలో కొంతకాలంగా పార్టీలకు అతీతంగా అపసవ్యపు రాజకీయ సంస్కృతి పెరుగుతోంది.. ప్రజాస్వామ్యంలో అధికార పక్షం, ప్రతిపక్షం రెండూ మూలస్తంభాలు..అధికారంలో ఉన్న పార్టీ పౌరుల మీడియాల స్వేచ్ఛను హరిస్తోంది.. ప్రతిపక్షాలపై దాడులు, అక్రమ కేసులుతో కోలుకోలేని విధంగా చేయటం దిగజారుడు రాజకీయాలు..ఇద ప్రపంచ వ్యాప్తంగా బలపడుతున్న రుగ్మత.. ఇది ఎపిలో కూడ గతకొంత కాలం నుంచి కన్పిస్తోంది.

**యువత, విద్యార్థుల్లో చైతన్యం కోసం యాక్షన్ రూపొందించాలి: -ప్రొఫెసర్ హరిబాబు, సెంట్రల్ యూనివర్సిటీ, హైదరాబాద్:** ప్రస్తుత రాజకీయాల్లో కులం, మతం పేరుతో ఓటు బ్యాంకు తయారు చేసుకుంటున్నారు. దీనిపై ప్రజల్ని చైతన్యవంతం చేయాలి. విద్యార్థులు, యువత వాళ్ల జీవితాలను ప్రభావితం చేసే అంశాలపై కూడ ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని స్థితిలో ఉన్నారు.. విద్యార్థి, యువతలోచైతన్యం రావాల్సినఅవసరం ఉంది.. అందుకోసం యాక్షన్ ప్లాన్ రూపొందించాలి.

**ప్రభుత్వాలు మారినపుడల్లా పాలసీలు మారితే పరిస్థితి ఏంటి: -డాక్టర్ ఐ.సందీప్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సెంట్రల్ యూనివర్సిటీ, కర్ణాటక:** ఎన్నికల ముందు కావాలనే స్కిల్‌డెవలప్‌మెంట్ కేసును తెరపైకి తెచ్చారు.. స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారాం ఏంచేశారో ఎంతమందికి శిక్షణ ఇచ్చారో అన్నీ కళ్లముందు కన్పిస్తున్నాయి... ఒక ప్రభుత్వం చేసిన పాలసీల్లో మరో ప్రభుత్వం తప్పులు వెతికితే, పాలసీలు చేయగలమా?. ప్రభుత్వాలు మారినపుడల్లా పాలసీలు మారితే పరిస్థితి ఏంటి?. అమరావతి రాజధాని, పెట్టుబడులు వంటి అంశాల్లో ఈ వైఖరి చూశాం.. సిమెన్స్ ప్రాజెక్టు ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరిస్తే.. మరోకంపెనీ ఇలాంటి కార్యక్రమాలు చేయటానికి ముందుకొస్తుందా? ఇందులో కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది.. ఇలా అయితే రాష్ట్రయువత భవిత పరిస్థితి ఏంటి? దీనిపై ఇంకా చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

ఈ ఆన్‌లైన్ చర్చాగోష్టిలోఇంకా పలువురు మాట్లాడుతూ, కొంత మంది అధికారులు తప్పుడు నివేదికలతో కోర్టుల్ని సైతం తప్పుదారి పట్టిస్తున్నారని ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును జైలులో నిర్బంధించటం ఆక్షేపణీయమని పేర్కొన్నారు. ఇది వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కల్గించటమే అన్నారు. దీని వల్ల న్యాయవ్యవస్థపై ప్రజలు నమ్మకం కోల్పోయే పరిస్థితి దాపురించనుందని అన్నారు. రాష్ట్రంలో జరగుతున్న పరిణామాలపై ఫోరమ్‌ఫర్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో గవర్నర్‌కు, రాష్ట్రపతికి ఫిర్యాదులు చేయాలని అన్నారు.



పెద్దకర్మ

పూజ్యులు, గౌరవనీయులైన
శ్రీ అవుగడ్డ గంగాధారరావు గారు
తేది 26-09-23 మంగళవారం రోజున స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము . వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

పెద్దకర్మ: తేది. 09-10-2023 సోమవారం ఉ॥ 11:00 గం॥లకు
శ్రీసాయి లక్ష్మి నిలయం, కో-ఆపరేటివ్ కాలనీ, చోడవరంలో జరుపబడును కావున తామెల్లరు విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మనవిచేస్తున్నాము.

కీ॥శే॥ శ్రీ అవుగడ్డ గంగాధారరావు గారు
స్వర్గప్రాప్తి: 26-09-2023

అవుగడ్డ పాత్రునాయడు & నాగరత్నం
కుటుంబ సభ్యులు


గాజువాకలో వైభవంగా 117 అడుగుల అనంత పంచముఖ మహాగణపతి విగ్రహం నిమజ్జనం 9లో



## సేవ్ డెమాక్రసీ, డెమోక్రసీ ఇన్ డేంజర్ అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం



11లో

# టీడీపీ ఆరిపోయే దీపం



### ప్రజలకంటే ఆ పార్టీకి వ్యక్తే ముఖ్యం - ఎంపీ విజయసాయి రెడ్డి

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి

తేదేపా నిరసనల్లో భాగంగా లైట్లు ఆపేసిన ఇళ్ల లెక్క వేస్తే 2019లో వచ్చిన , ఆ 23 సీట్లు కూడా 2024 ఎన్నికల్లో రావని స్పష్టంగా తెలుస్తోందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా ఆదివారం ఆయన పలు అంశాలపై స్పందించారు. రాష్ట్రాన్ని ఆర్పేసిన బాబు కోసం తామెందుకు ఇళ్లల్లో లైట్లు ఆపాలని తెలుగు తమ్ముళ్లు అంటున్నారని, మరోవైపు మరికొంతమంది నేతలు ఈ సందర్భంగా టపాసులు కూడా కాల్చినట్లు తెలిసిందని చెప్పారు. మొత్తానికిటీడీపీ ఆరిపోయే దీపం అని ఆపార్టీ నేతలే సింబాలిక్‌గా చెప్పారన్నారు.ప్రజాధనం లూటీ చేసినందుకు జైలుపాలైన చంద్రబాబు కోసం ఆయన పార్టీ చేస్తున్న దీక్షలు , అహంకారపూరిత వా ్యఖ్యలను ప్రజలు గమినిస్తూనే ఉన్నారని , త్వరలోనే వారికి ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు.21ఏళ్ల పాటు అధికారంలో ఉన్న పార్టీ ప్రజా పోరాటాలను గాలికొదిలేసి అవినీతి చేసి జైలు పాలైన ఒక్కడిని బయటకు తెచ్చేందుకు నానా యాగీ చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీకి ప్రజలకంటే ఆ వ్యక్తే ముఖ్యమైనపుడు ప్రజలు వారికెం దుకు ఓట్లేయాలని ఆయన ప్రశ్నించారు. నీతి అయోగ్ గ్రోత్ హబ్‌లో విశాఖకు చోటు లభించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా, సీటి ఆఫ్ డెస్టినీగా పేరుపొందిన విశాఖ నీతి అయాఎగ్ ఎంపిక చేసిన గ్రోత్ హబ్‌లో దక్షిణాది రాష్ట్రాల నుంచి ఎంపికైన ఏకైక నగరం కావడం గొప్ప విషయమన్నారు. విశాఖలో అభివృద్ధికి ఉన్న అవకాశాలపై నీతి అయోగ్ ప్రత్యేక అధ్యయనం చేసిందనా ్నరు. ప్రత్యేక రాయితీలు ఇచ్చే అవకాశం కూడా ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఆర్థికాభివృద్ధికి రోడ్ మ్యాప్ రూపొందించినట్లు తెలిపారు. రెవిన్యూ ్య శాఖను సీఎం పూర్తిగా ప్రక్షాళన చేశారన్నారు. వివాదాలకు చెక్‌పెడుతూ ముమ్మరంగా - మిగతా 11లో

# దసరా నుంచి పాలనకు సర్వం సిద్ధం

### చురుగ్గా సీఎం క్యాంప్ ఆఫీసు నిర్మాణ పనులు - సీఎం జగన్ బస రుషికొండలోనే







విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖ నుంచి సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన చేయడానికి పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి.పరిపాలన వ్యవహారాలను విశాఖ కేంద్రంగా నిర్వహించాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు.ద ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన విశాఖ రాజధాని తరలింపు వ్యవహారాన్ని ఎట్టి పరిస్థితుల్లో దసరా నుంచి శ్రీకారం చుట్టాలని కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉంది. సుమారు 200 కోట్ల రూపాయలతో పలు పనులకు శ్రీకారం చుట్టారు.ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార ్యదర్శి జవహర్ రెడ్డి విశాఖలో పర్యటించి జిల్లా యంత్రాంగంతో సమీక్ష చేసి దిశానిర్ధేశాన్ని చేశారు.రుషికొండ పై నిరి ్మస్తున్న భవనాలలో సీఎం క్యాంపు కారా ్యలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు అధికార వర్గాలు అంటున్నాయి. సీఎం జగన్ బసచేయడానికి అనువుగా రుషికొండలో నిర్మాణాలు దాదాపు పూర్తికావచ్చాయి. వారానికి మూడు రోజులు పాటు ఇక్కడ నుంచే సీఎం జగన్ పరిపాలన వ్యవహారాలు చేయనున్నారు.రాజధాని వికేంద్రీకరణ విషయంపై 2019 డిసెంబర్‌నుంచి వివాదం జరుగుతున్న విషయం పాఠకులకు తెలిసిందే. ప్రభుత్వ నిర్ణయంపై కొన్ని వర్గాలు ఆందోళన చేయడంతోపాటు కోర్టు వివాదాలు తలెత్తాయి. సు ప్రీంకోర్టు, హైకోర్టు లో ఉన్న పిటిషన్లు వ్యవహారంఇప్పట్లో తేలే అవకాశం లేదని, డిసెంబర్ వరకు వాయిదా పడటంతో , కేవలం సీఎం క్యాంపు కార్యాలయం మాత్రమే ఉంటుందని అధికార వర్గాలు అంటున్నాయి.సీఎం క్యాంపు కారా ్యలయం అధికార్లు, మిగతా యంత్రాంగం మరి కొద్ది రోజుల్లో విశాఖకు చేరుకోనున్నారు.ఇప్పటికే చాలా మంది ఉన్నతాధికార్లు నగరంలో నివాసం ఉండటానికి ఏర్పాట్లు చేసుకున్నారు.

## సీఎంఆర్ ఆధ్వర్యంలో వరంగల్ ఫ్యాషన్ ఐకాన్-2023

### కోడం కన్వెన్షన్‌లో బ్యూటీ పేజెంట్ (ర్యాంప్ వాక్)






11లో

## క్యాన్సర్‌పై అందరికీ అవగాహన ఉండాలి

### -నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



11లో

## 115వ ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

-బ్రాండిక్స్ రెడ్‌క్రాస్ సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహణ -15 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం

- ఈ ఆరోగ్య కార్యక్రమం కింద 400 మందికి పైగా కంటి పరీక్షలు



11లో



## మర్రివలసలో ఘనంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు



11లో



## ప్రతినిధుల సదస్సుకు బయలుదేరిన తూర్పు నియోజకవర్గ నాయకులు



11లో

# సంస్కారహీనుడు మాజీమంత్రి బండారు!

## మంత్రి రోజాకు క్షమాపణ చెప్పాలి!

## రాష్ట్రఎస్సీకార్పోరేషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజీ డిమాండ్!!



పాయకరావుపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త

మంత్రి ఆర్‌కెరోజాపై మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి చేసిన వాఖ్యలు సంస్కారహీనంగా ఉన్నాయని రాష్ట్రఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజీ అన్నారు. ఆదివారం అంబేథ్కర్‌పార్క్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో అన్నిరాజకీయపార్టీలు మహిళలను ప్రోత్సహిస్తుంటే తెలుగుదేశంపార్టీ రోజాపట్ల అసభ్యపదజాలంతో మాట్లాడటం యావత్ రాష్ట్రం తెలుగుదేశం పార్టీని చీకొడుతుందని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి 50శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించి దేశంలోనే ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలంగా ఉందని ఈసారి 175సీట్లకు 175సీట్లు గెలిచే అవకాశాలు స్పష్టంగా ఉన్నట్లు చెప్పారు. పాయకరావుపేటలో వైసిపి బలంగా ఉందని ఈనియోజకవర్గంలో తానుకూడా పర్యటించానని అన్నారు. ఎమ్మెల్యేగొల్లబాబూరావు కూడా పార్టీకోసం కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీనుంచి మీరు పోటీచేసే అవకాశాలు ఉన్నాయా అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అవకాశం ఇస్తే ఖచ్చితంగా పోటీచేస్తానని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావం నుంచి తాను ఆపార్టీలో పనిచేస్తున్నానని జగన్మోహన్‌రెడ్డి తనను గుర్తించి రాజోలు నియోజకవర్గం ఇంచార్జిగా, ఎస్సీకార్పోరేషన్ చైర్మన్‌గా నియమించారని ఆయన తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్కిల్‌స్కామ్‌లో అడ్డంగా బుక్కై జైలుపాలయ్యారని స్కిల్ డెవలప్మెంటు పేరుతో ప్రజల సొమ్ము దోచుకోవడంతో చంద్రబాబునాయుడును ప్రజలు చీకొడుతున్నారని చెప్పారు. తెలుగుదేశం పార్టీని ప్రజలు నమ్మేపరిస్థితిలో లేరని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్రఎస్సీకార్పోరేషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజీ భర్త పెదపాటిమేఘరంజన్, అనిశెట్టివెంకటసూరి తదితరులు పాల్గొన్నారు

# పార్టీకి ప్రమాదకరమైన వ్యక్తుల్ని వదిలేద్దాం!!

## అనితకు అసెంబ్లీ సీటుఖాయం,,గెలుపు తథ్యం!!

## మంత్రిపదవికూడా వస్తుంది,,

## ఆశాభావం వ్యక్తంచేసిన యనమలకృష్ణుడు!!

పాయకరావుపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నా అలాగే ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలు మెచ్చుకునే విధంగా చంద్రబాబు ప్రజామన్ననలను పొందారని పాయకరావు పేటనియోజకవర్గ టిడిపి పరిశీలకులు యనమలకృష్ణుడు అన్నారు. ఆదివారం స్థానిక పట్టణ లావణ్యగార్మెంట్ ప్రక్కన నియోజకవర్గంలో గల పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్‌రాయవరం మండలాలకు చెందిన 18గ్రామాల మత్సకారులు జిల్లామత్సకారసంఘంనాయకులు గోసలతాతారావు, మైలపల్లిశివాజీ, గోసలశ్రీకాంత్ నేతృత్వంలో చంద్రబాబు అరెస్టుకు నిరసన తెలియచేస్తూ నిరాహారదీక్ష చేపట్టారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముందుగా యనమలకృష్ణుడు మాట్లాడుతూ బిసిలకు తెలుగుదేశంపార్టీ పెద్దపీట వేసిందన్నారు. బిసిలను గుర్తించిన పార్టీ టిడిపిగా తెలిపారు. రాష్ట్రమహిళా అధ్యక్షురాలుగా పనిచేస్తున్న వంగలపూడిఅనిత వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అవ్వడం ఖాయమని తదుపరి మంత్రికూడా అవుతారన్న ఆశాభావం యనమలకృష్ణుడు వ్యక్తంచేసారు. మనలోకూడా న్యాయకత్వలోపం ఉందని వచ్చిన వాళ్ళను కలుపుకుపోవడం రాజకీయలక్షణంగా చెప్పారు. అందరినీ కలుపుకుని వెళదామని మంచివాళ్ళతో మంచిగా ఉందామని చెడ్డవాళ్ళను దూరం పెడదామన్నారు. పార్టీకి ప్రమాదంగా ఉన్న వ్యక్తులను వదిలేద్దామన్నారు. నియోజకవర్గస్థాయిలో సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటుచేసి ఏమండలంలో ఎవరు దూరంగా ఉన్నారన్న అంశాలపై పరిశీలిద్దామన్నారు. కులాలవారీగా అటుకాకినాడజిల్లా తుని ఇటు అనకాపల్లిజిల్లాపరిధి పాయకరావుపేట నియోజకవర్గాల గ్రామాలలో సత్సంభందాలు ఉన్నాయని తెలిపారు. జగన్‌పాలనపట్ల ప్రజలు విసిగెత్తిపోయారని ఎంతబేగా ఇంటికి పంపించాలన్న కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. మాజీఎమ్మెల్యేవంగలపూడి అనిత మాట్లాడుతూ చంద్రబాబునాయుడుకు బెయిల్ రాలేదని చాలామంది అనుకుంటున్నారని అయితే తనపై పెట్టిన తప్పుడుకేసును బట్టబయలు చేసి తనపై మోపిన నిందను తొలగించుకుని కడిగిన ముత్యంలా రావడమే చంద్రబాబు ఉద్దేశ్యంగా చెప్పారు. చంద్రబాబు అరెస్టును నిరశిస్తూ మత్సకార గ్రామాలనుంచి పెద్దఎత్తున తరలివచ్చి నిరాహారదీక్ష చేపట్టడం పట్ల ధన్యవాదాలుగా తెలిపారు. బిసిలపార్టీ తెలుగుదేశంలో మత్సకారులకు ప్రత్యేకస్థానం ఉందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి పేటపట్టణ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, పల్లావిలి యంకేరి, సూరాసుబ్రహ్మణ్యం, కాశీవిశ్వనాద్, వంకావెంకటరమణ, పెదిరెడ్డిపండు, చింతకాయల రాంబాబు, జూరెడ్డిప్రసాద్, రమాకుమారి, గుల్లానాగరాజు. వేములపూడిఅప్పారావు, బత్తినఅచ్చిరాజు, సిహెచ్‌పేర్రాజు, పద్మా, దువ్విశ్రీను, రాజానఆది, కట్టాశ్రీను, సుర్లలోవరాజు, ఇనుగంటిసత్యనా రాయణ, కొప్పిశెట్టివెంకటేష్, కొప్పిశెట్టిబుజ్జి, ఆకేటిశాంతి, అమలకంటిఅబద్దం పాల్గొన్నారు..

# చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెదేపా మహిళలు నిరాహార దీక్ష



గాజువాక అక్టోబర్ 8,ప్రభాతవార్త

స్కిల్ డవలప్మెంట్ స్కామ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గాజువాక తెదేపా మహిళా విభాగం ఆధ్వర్యంలో తెదేపా మహిళలు 12గం. నిరాహార దీక్షా కార్యక్రమం చేపట్టారు. ఆదివారం గాజువాక కూడలిలో నిర్వహించిన ఈ దీక్షకు మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలు చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తున్నాయని, వైకాపాకు మాత్రం బుద్ధి మాదిరం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ రానున్న ఎన్నికలలో ఓటమి పాలవుతానని భయంతో ప్రతిపక్షాలను జైలు పాలు చేస్తున్నారని, ఇటువంటి దుర్మార్గమైన చర్యలు నియంతలు తప్ప సామాన్యులెవరు చేయరని, ఈ కక్ష ముఖ్యమంత్రికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. మచ్చలేని మహానేత,నిర్దోషి చంద్రబాబునాయుడు కేసు నుంచి బయట పడతారని అన్నారు.ఈ నిరసన దీక్షలో గాజువాక తెదేపా మహిళ విభాగం అధ్యక్షురాలు సింగనాపు సుజాత, మహిళా నాయకులు కలపాక ప్రభావతి, సమ్మిడి ఉమా, అడుసుమల్లి రుక్మిణి, స్వర్ణపూడి రాంబాయి, జి.సరోజిని, కాకి స్వరూపారాణి, పొలవరపు జ్యోతి, ఏ.భాగ్యలక్ష్మి, నమ్మి పుష్ప, లక్ష్మాదేవి, మారేడుపూడి రాణి, గొల్లంగి భవాని, కోట్ని శ్రీలక్ష్మి, దాట్ల అశ్విని, కణితి సన్యాసమ్మ, పెద్దాడ సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# బండారును కలిసిన పులి వెంకటరమణారెడ్డి బృందం

గాజువాక అక్టోబర్ 8,ప్రభాతవార్త



తెదేపా రాష్ట్ర నాయకులు, మాజీ రాష్ట్ర మంత్రి బండారు సత్యన్నారాయణ మూర్తిని విశాఖ పార్లమెంటరీ తెదేపా ఉపాధ్యక్షులు పులి వెంకటరమణా రెడ్డి బృందం మర్యాదపూర్వకంగా కలిసారు. ఆదివారం వెన్నెల పాలెం లోని బండారు స్వగృహంలో ఆయన ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నేపధ్యంలో జరుగుతున్న పరిణామాలపై స్పందించిన బండారును అక్రమంగా అరెస్టు చేసేందుకు కుట్ర పన్నిన రాష్ట్ర ప్రభుత్వం చర్యలను చేధించి విజయవంతంగా కోర్టు తీర్పుతో బయటపడినందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రశ్నించినవారిపై సైకో ముఖ్య మంత్రి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడని, ఇటువంటి సైకో ముఖ్యమంత్రిని రాష్ట్రం నుంచి తరిమి కొట్టాలని, దీనికి ప్రజలే నాంది పలకాలని పులి వెంకటరమణారెడ్డి అన్నారు. బండారును కలిసిన వారిలో టిడిపి ప్రధాన కార్యదర్శి సీమునాని శ్రీనివాసరావు, తెదేపా నాయకులు ముతకపల్లి పెంటారావు, విశాఖ పార్లమెంటరీ నిర్వాహక కార్యదర్శి పెద్దాడ సోమినాయుడు తదితరులు ఉన్నారు.

# 10న 'పంచాయితీఅభివృద్ధి సూచి' గణాంకసేకరణ

## కొయ్యూరు ఎంపిడిఒ లాలంసీతయ్య వెల్లడి



కొయ్యూరు, అక్టోబర్8, ప్రభాతవార్త

ఈనెల10 మంగళవారం ఉదయం 11గంటలకు మండలపరిషత్ కార్యాలయంలో 'పంచాయితీ అభివృద్ధి సూచి' (పిడిఐ) గణాంకసేకరణ కొరకు అతిముఖ్యసమావేశం నిర్వహించనున్నట్టు కొయ్యూరు ఎంపిడిఒ లాలంసీతయ్య ఒకప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలస్థాయి కమిటీసభ్యులు, గ్రామపంచాయితీస్థాయి ఫెసిలిటేటర్స్ తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపిడిఒ సీతయ్య కోరారు. ఈ సమావేశానికి గైర్హాజరైన వారి వివరాలను జిల్లాకలెక్టర్‌వారికి నివేదించడం జరుగుతుందని ఎంపిడిఒ హెచ్చరించారు. కాగా ఈ చైర్మన్‌గా మండలస్థాయి కమిటీలో తహశీల్దార్, మండలవ్యవసాయ ధికారి, ఎఇఎస్, ఇఒపిఆర్డీ, హౌసింగుఎఇ, వైద్యాధికారి, సిడిపిఒ, ఎంఇఒ, ఎంఇఒ(పిఆర్), ఎపిఒ, అసిస్టెంట్ ఎగ్రికల్చరల్ఆఫీసర్, ఫారెస్టురేంజ్ఆఫీసర్, ఎఇ(విద్యుత్), ...ఎస్సై.బిసిఎస్ఆఫీసర్, మండల హార్టికల్చర్ఆఫీసర్, స్టేషన్‌హౌస్ ఆఫీసర్, ఎఇ(ఆర్అండ్‌బి), ఎఇ ఇరిగేషన్, ఎఇ ఆర్డబ్ల్యుఎస్, వెలుగు ఎపిఎం అలాగే పిఎసిఎస్ ఏపిఎం సభ్యులుగా ఉన్నట్లు ఎంపిడిఒ వివరించారు.

# జగన్‌కుట్రను ఎండగట్టండి..'బాబుతోనేను'అని చాటిచెప్పండి..!

## మిస్‌డ్‌కాల్‌చేసి మద్దతు తెలపండి-ఎంవివిప్రసాద్ నేతృత్వంలో కరపత్రాలపంపిణీ



కొయ్యూరు, అక్టోబర్8, ప్రభాతవార్త

టిడిపిఅధినేత చంద్రబాబు అక్రమఅరెస్టు వెనకున్న సిఎంజగన్ కుట్రకోణాన్ని ఎండగట్టడంతోపాటు, 'బాబుతో నేను' అని చాటిచెప్పాలని, 9261292612 సెల్‌నెంబర్‌కు మిస్‌డ్‌కాల్‌చేసి మద్ధతు తెలపాలని జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ ప్రజలను కోరారు. ఈమేరకు ఆదివారం మండలకేంద్రంలోని రాజేంద్రపాలెం వారపుసంతలో టిడిపినేత అనిశెట్టిచిరంజీవి, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం, టిడిపినేతలు ఎస్‌కెబిఖాన్, కొట్టేడి భాస్కర్రావు, మొట్టడంవీరయ్యదొర తదితరులతో కలిసి కరపత్రాలను పంపిణీచేసారు. ఈ సంధర్భంగా ఎంవివిప్రసాద్ మాట్లాడుతూ–చంద్రబాబు సిఎంగా ఉన్నసమయంలో అమలుచేసిన సంక్షేమపధకాలవలన, అలాగే స్కిల్‌డెవలప్‌మెంట్ వలన ఎంతోమంది ఉపాధిఅవకాశాలు పొందారన్నారు. ఎటువంటి అవినీతిమచ్చలేని చంద్రబాబుపై అవినీతిమచ్చ వేసి రాజకీయంగా లబ్ధిపొందాలన్న దురుద్దేశ్యంతోనే అధికారపార్టీనేతలు బాబుపై కుట్రకు తెరతీసారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలంతా అధికారపార్టీకి వ్యతిరేకంగానూ, టిడిపికి అనుకూలంగానూ ఉన్నారని తన సొంతసర్వేసంస్థల ద్వారా పసిగట్టిన సిఎంజగన్, రానున్న సార్వత్రికఎన్నికల్లో అడ్డదారిలోనైనా లబ్ధిపొందాలని విఫలయత్నం చేస్తున్నారని ఎంవివిప్రసాద్ ఆరోపించారు. ప్రజలంతా వాస్తవాన్ని గ్రహించి బాబుకు మద్దతుగా నిలిచి, రాష్ట్రభవిష్యత్‌ను కాపాడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పలువురు టిడిపినేతలు పాల్గొన్నారు.

# జగన్ పాలన ఇక నాలుగు నెలలే

## టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు - సివేరి దొన్ను దొర



అరకులోయ, అక్టోబర్ 8, ప్రభాతవార్త:

రాష్ట్రం లో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన మరో నాలుగు నెలలు మాత్రమే ఉంటుందని, అనంతరం టిడిపి అధికారం లోకి వస్తుందని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్ను దొర అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అరకులోయ లో దొను న్న దొర ఆద్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం శిబిరంలో పాల్గొన్న దొన్ను దొర మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జోరు మరో నాలుగు నెలలు మాత్రమే నని, ఆ తర్వాత ఒటమి బారంతో రాష్ట్రం నుంచే నిష్క్రమించనున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజలంతా ఐక్యంగా జగన్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడడానికి సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రం లో పాలన గాడి తప్పిందని, తిరిగి గాడిలోకి రావాలంటే సైకిల్ పాలన రావాలన్నారు. ప్రజలంతా వైసిపి పాలనపై వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, మాదల సర్పంచ్ శ్రీనివాసరావు, ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ భూర్జ లక్ష్మి, యూనిట్ ఇంచార్జి కొర్రా నీరజ, వార్డు సభ్యులు ఎస్ గంగమ్మ, తులావతి, అర్జున్, అర్జున్, కిల్లో కుమార్, త్రినాద్, సుబ్బారావు, దామోదర్, చందు పాడి, దీసరి అర్జున్, రత్నాల సంజీవరావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దసరావేడుకలకు ఘనంగా రాటోత్సవం

నక్కపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త



దసరావేడుకలకు సంభందించి మండలంలోని ఉపమాక దుర్గాభవానీ ఆలయం వద్ద ఆదివారం రాటోత్సవం ఘనంగా జరిగింది. ఆలయధర్మకర్త కొప్పిశెట్టివెంకటరమణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ముందుగా ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు వెలవలపల్లిమహేష్ పూజాకార్యక్రమాలు చేసారు. ఈనెల 15నుంచి 23వరకూ ఉపమాక దుర్గాభవానీ ఆలయంలో దేవీఉత్సవాలు ఘనంగా జరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, భవానీదీక్షాపరులు పాల్గొన్నారు.

# వాడవాడలా శరన్నవరాత్రి వేడుకలు



నక్కపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త

ఈఏడాది శరవన్నవరాత్రి ఉత్సవాలకు సంభందించి నక్కపల్లి మండలంలోని అనేక గ్రామాల్లో దుర్గమ్మభక్తులు భవానీదీక్షలు చేపట్టారు. నక్కపల్లి, ఉపమాక, ఎన్‌నర్సాపురం, సీతంపాలెం,బోయపాడు, అమలాపురం, దొండవాక, పెదతీనార్ల, గొడ్డిచెర్ల, కాగిత, వేంపాడు, బంగారమ్మపేట, గుల్లిపాడు, రేబాక, జిజగన్నాధపురం తదితర గ్రామాలకు చెందిన భక్తులు భవానీదీక్షలు చేపట్టారు. గురుభవానీల సమక్షంలో మాలాధారణ చేసారు. ఉపమాక శివాలయంలో గురుభవానీ దవరసింగిరాంబాబు పలువురికి మాలాధారణ చేసారు.

# ముఖ్యమంత్రి అధేశించినా - మారని తలరాత, దివ్యాంగుడు దీన గాధ



మాకవరపాలెం అక్టోబరు 8 ప్రభాతవార్త : అమాతు ్యలు అధేశాలు ఇచ్చినా అధికారుల వెంట తిరిగినా అభాగ్యులు తలరాతలు అంత తొందరగా మారవంటే అతిసయోక్తి కాదేమో.దీనికి విలువెత్తు సాక్షిగా మాకవరపాలెం మండలం లచ్చన్నపాలెం గ్రామానికి చెందిన కన్నూరి గంగబాబు శారీరక విగలాంగుడైనా చదువులో చురుకుగా ఉండే గంగబాబు బిఎస్సీ డిగ్రీ సాధించాడు. మానసికంగా తెలివైనవాడు కావడమే కాకుండా చదువులో చురుకైన విధ్యార్థిగా రాణించాడు. ఎంత తెలివితేటలు ఉన్నా ఒక చోటనుంచి వేరేచోటకు వెళ్లాలంటే మరోకరి సహాయం తప్పనిసరి. గంగబాబు తెలివితోపాటు చురుకైన వ్యక్తికావడంతో స్నేహితులు సహాయంతోనే అవసరమైన చోటుకు వెళ్లి వస్తుంటాడు. పుట్టికతోనే చిన్నతనంలోనే రెండు కాళ్లు చచ్చుపడిపోయిన గంగబాబుకు అలనా,పాలనా చూసి పరిచర్యలు చేసే కన్నతల్లిని పిన్నవయస్సులోనే కోల్పోయాడు. అప్పటి నుంచి వృద్దురాలయిన అమ్మమ్మ సంరక్షణలోనే గంగబాబు తలదాచుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. 2010వ సంవత్సరంలోనే బిఎస్సీ డిగ్రీసాధించినా ప్రభుత్వం నుంచి ఇంతరకూ ఎటువంటి ఉద్యోగ,ఉపాధి కల్పించకపోవడంతో జీవనం మరింత కష్టతరంగా మారిందని గంగబాబు ప్రభాతవార్తకు తెలిపాడు. అక్కడే ఉన్న జిల్లాకలెక్టర్ రవిపటాన్‌శెట్టికి అధేశాలు జారీచేస్తూ ప్రభుత్వ పరంగా గంగబాబు కి ఉద్యోగం కల్పించాలని చెప్పినట్లు గంగబాబు తెలిపారు.దివ్యాంగుడైన గంగబాబు గోడును సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి స్పంధించి దాదాపు ఏడాది కావస్తున్నా అధికారుల నుంచి ఎటువంటి సమాచారం రాకపోవడంతో గంగబాబు పరిస్థితి అగమ్మగోచరంగా తయారయ్యింది. మాకవరపాలెంలో శుక్రవారం జరిగిన జగనన్నకు చెబుదాం(స్పంధన) కార్యక్రమంలో గతంలో ముఖ్యమంత్రి అదేశాలు ఇదే కలెక్టర్ ఇవ్వడంతో గంగబాబు కలుసుకొని ధరఖాస్తు అందజేసారు. వెంటనే స్పంధించిన కలెక్టర్ అక్కడే ఉన్న స్కిల్‌డవల్‌మెంట్ మేనేజరును అధేశిస్తూ వెంటనే పూర్తివివరాలు సేకరించాలని అదేశించారు.ఏది ఏమైనా అమాత్యులైన రాష్ట్రముఖ్యమంత్రి దృష్టికి గంగబాబు విషయం తీసుకువెళ్లినా అధికార యంత్రాగంలో అలసత్వంతో గంగబాబు పరిస్థితి అగమ్మగోచరంగా తయారయ్యింది. అనకాపల్లి నూతన జిల్లా కలెక్టర్‌గా భాధ్యలు సీ ్వకరించనప్పటి నుంచి జిల్లా సమస్యలు అవుపాసం పట్టిన రవిపటాన్‌శెట్టి చొరవచూపి తనకు జీవనోపాధి కల్పించగలరని గంగబాబు అశాభావం వ్యక్తపరుస్తున్నారు.


# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కాంతితో క్రాంతి కార్యక్రమం



రాజవొమ్మంగి, అక్టోబరు 8, ప్రభాతవార్త

అల్లూజిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో 7తేదీ రాత్రి టిడిపి పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్ధిరాజు ఆద్వర్యంలో కాంతితో క్రాంతి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఇంటిలో లైట్లను ఆపుచేసి కొవ్వొత్తులను వెలిగించి నిరసనను తెలిపారు. ఈకార్యక్రమంలో గొల్లపూడి పెద్ధిరాజు, జెట్టి మధుశేఖర్, ఎర్రంశెట్టి సుబ్రమణ్యం, అద్దేపల్లి చిన్న, అద్దేపల్లి శివ, మరిచర్ల అప్పన్న, కర్రి రాజబాబు, బొగ్గ అయ్యప్ప, కడియం భూలోకం, మరిచర్ల శ్రీను పాల్గొన్నారు. అనంతగిరి గ్రామంలో నియోజకవర్గ తెలుగు యువత అద్యక్షులు మఠం విజయ్‌బాస్కర్ ఆద్వర్యంలో వినూత్న నిరసన చేసారు. లోదొడ్డి గ్రామంలో టిడిపి నాయకుడు కోటంశెట్టి సత్యనారాయణ ఆద్వర్యంలో నిరసన చేయడం జరిగింది.

# గుండెపోటుతో వైద్యసేవలు అందిస్తుండగా గిరిజనుడు మృతి



రాజవొమ్మంగి, అక్టోబరు 8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నయ్యపాలెం గ్రామానికి చెందిన గూడెం గోపాలకృష్ణ (42) అనే గిరిజనుడు గుండె పోటుకు గురికాగా డా. యామిని ప్రియ వైద్యపరీక్షలు చేసి ఇంజక్షన్ చేసి బిపి చూస్తుండగా మరణిం చాడు. వివరాలు ఇలా ఉన్నాయి. గత పదిరోజులుగా జ్వరంతో ఉండి వైద్యసేవలు పొందిన గోపాలకృష్ణకు ఆదివారం రాత్రి కడుపులో మంట ఉండటంతో పిహెచ్‌సికి కుటుంబీకులు తీసుకుని వచ్చారు. స్టాప్‌నర్స్ నరం నాగలక్ష్మి రేంటాక్ ఇంజక్షన్ చేసారు. డా.యామిని ప్రియ పరీక్షించిన పిదప బిపి చూస్తుండగా కార్డియాక్ అరెస్ట్ (గుండెపోటు) తో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని భార్య లక్ష్మితో బాటు అమ్మాయి దివ్య, అబ్బాయి యువనాగసహిత్ ఉన్నారు. గోపాలకృష్ణ మృతి పట్ల మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిటిసి కానెం అచ్చియ్యమ్మ, ఉపసర్పంచ్ లోతా దుర్గ వార్డుమెంబరు లక్ష్మి, చైతన్యనగర్‌కు చెందిన గూడెం లక్ష్మి సంతాపం తెలిపారు.

# ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



గాజువాక అక్టోబర్ 8,ప్రభాతవార్త

ఆటో వాహనదారులకు వాహన మిత్ర 5వ విడత విడుదల సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఆదివారం జీవీయంసీ 64వ వార్డు శ్రీ దుర్గా దేవి ఆటో స్టాండ్ ఓనర్స్, డ్రైవర్స్ అసోషియోషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముందుగా ఆటో వాహనదారులను తరుపున ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డికు కృతజ్ఞతలను తెలిపారు. ప్రతీ వర్గానికి ఆర్ధికంగా ఆదుకోవడం, వారికి ఉపాది కల్పించడం, వారి అభివృద్ధికి తోడ్పాడు అందించడమే ముఖ్యమంత్రి జగన్ ప్రాధాన లక్ష్యం అని అన్నారు. రానున్న ఎన్నికలలో వైకాపాకు మద్దతుగా నిలవాలని, వైకాపా గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ ధర్మాల శ్రీనివాసరెడ్డి, శ్రీ దుర్గాదేవి ఆటో స్టాండ్, ఓనర్స్, డ్రైవర్స్ అసోసియోషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కొత్తవలస శ్రీ కోదండ రామాలయంలో భాద్రపద మాస సత్సంగ సమావేశం

## దేవాలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమం

అరకులోయ, అక్టోబర్ 8, ప్రభాతవార్త:



అరకులోయ మండలంలోని చొంపి పంచాయతీ పరిదిలోకి వచ్చే కొత్తవలస గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామ దేవాలయం లో ఆదివారం భాద్రపద మాస సత్సంగ సమావేశం జరిగింది. విజయనగరం జిల్లా కు చెందిన గురుదేవ భక్త సమాజం ఆద్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సుమారు వెయ్యి మంది భక్తులు పాల్గొన్నారు. భాద్రపద మాస సత్సంగ సమావేశం విష్ణు దేవానంద స్వామి సారధ్యంలో జరిగిందని ఈ సందర్భంగా సిద్దాంతి శ్రీను విలేకరులకు తెలిపారు. కాగా ఉదయం 5 గంటలకు ప్రారంభమైన కార్య క్రమంలో నగర సంకీర్తన, రుద్రాభిషేక సహిత గురుపాదుకాపూజ, శ్రీ లక్ష్మి నారాయణ పంచకుడీ హోమం జరిగాయి. అనంతరం దేవాలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమంను నిర్వాహకులు నిర్వహించారు.

# తూటికాడ కషాయంతో పిచికారీతో సుడిదోమ నివారణ



రాజవొమ్మంగి, అక్టోబరు 7, ప్రభాతవార్త

తూటికాడ కషాయాన్ని వరి పొలంలో పిచికారీ చేయడం వలన సుడిదోమ నివారణ చేయవచ్చునని ప్రకృతి వ్యవసాయ యం.సి.ఆర్పీ కోసూరి అప్పలరాజు అన్నారు. ఆదివారం అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామంలో గల రైతులకు తూటికాడ కషాయం తయారీపై శిక్షణ ఇచ్చారు. తూటికాడ 10 కిలోలు, ఆవు మూత్రం 15 లీటర్లుతో కలిసి ఉడికించాలన్నారు. తయారైన ఆకషాయాన్ని 100 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరం వరిపొలంలో పిచికారీ చేయవచ్చునన్నారు. వరి పొలంలో సుడిదోమ ఉంటే పూర్తిగా మాగిపోయినట్లు ఉంటుందన్నారు. తక్కువ ఖర్చుతో ఏవిధమైన నష్టం లేని తూటికాడ కషాయం చాలా ఉపయోగకరమని అప్పలరాజు వివరించారు. ఈకార్యక్రమంలో ఐసిఆర్పీ లోవరెడ్డి, పాపారావు, సత్యనారాయణ, శ్రీను, నాగరాజు, చిన్నారి, ఎఎన్‌ఎంలు పడాల వీరవెంకటలక్ష్మి, భవాని, ఆశవర్కరు ఏసమ్మ, విఒఎ చిన్నబ్బాయి, రైతులు బూసరి దేవుడు, కోపూరి వీరాస్వామి, జర్తా నూకరాజు, గోము వెంకటరమణ, యం.అప్పలనాయుడు, కొర్రాబు సత్యనారాయణరెడ్డి, రెడ్డి బుచ్చమ్మ, జర్తా చంద్రమ్మ, కుడే అర్జమ్మ, కుడే గంగ, రుంజా మరియ్యమ్మ పాల్గొన్నారు.

# ఎలక్ట్రీషియన్స్,ప్లంబర్స్ వర్కర్స్ సమస్యలు పరిష్కారాని కృషి

## పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,అక్టోబర్8,ప్రభాతవార్త:



ఎలక్ట్రీషియన్స్ , ప్లంబర్స్ వర్కర్స్ ప్రభుత్వ పరంగా ఎటువంటి సహయసహకారాలు అందించడానికైనా తన వంతు కృషి చేస్తానని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హామీ ఇచ్చారు.ఆదివారం పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయ ప్రాంగణంలో రాష్ట్ర ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్,ప్లంబర్స్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ట్రైకార్ చైర్మన్ సతక ముల్లిబాబు,శ్రీ మోదకొండమ్మ ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్స్ వర్కర్ ్సకు ఎటువంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష ్కరిస్తానని ప్రభుత్వం పరంగా ఏ సహయం కావాలన్నా తాను చేస్తానని ఆమె అన్నారు.గిరిజన యువత నిరుద్యోగులుగా ఉండకుండా ఉండేలా వివిద రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇచ్చి వారికి శిక్షణ అనంతరం వివిద రంగాల్లో ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ఏజెన్సీ లో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఎలక్ట్రీషియన్స్,ప్లంబర్స్ పనుల అవసరాలు ఉంటే మీకు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు.సమస్యలు ఎటువంటివైనా తన దృష్టికి తీసుకురావాలని సంఘం ప్రతినిధులను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సూచించారు.ఈ సభలో ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు మాట్లాడుతూ కార్మికులకు అన్ని విధాలా సహయసహకారాలు అందిం చడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ బుల్లిబాబు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ సూరిబాబు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేటు ఎలక్ట్రీ షియన్స్,ప్లంబర్స్ అసోషియేషన్ అధ్యక్షులు దానేకుల వెంకటసత్యనారాయణ,ఎఎంసి చైర్మన్ సూటంగి సూరిబాబు,జిల్లా నూతన వ్యవస్థాపక అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు యూనియన్ ప్రతినిధులు, ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్స్ వర్కర్స్ వివిద జిల్లాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈసమావేశానికి హాజరైన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కి,సతకబుల్లిబాబు,కొట్టగుల్లి సింహాచలంనాయుడులకు శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేసి ఘనంగా యూనియన్ నాయకులు సత్కరించారు.

# విద్యార్థులు విశిష్టమైన లక్ష్యాలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## -ఎయు విసి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి

జగదాంబ,అక్టోబర్ 6,ప్రభాతవార్త



విద్యార్థుఉ విశిష్టమైన లక్ష్యాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. నేటి యువత ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని హితవు పలికారు. భారత్‌వికాష్‌పరిషత్ విశాఖపట్నం శాఖ, ఝాన్సీ లక్ష్మీబాయి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో టి.సత్యశ్రీ నేతృత్వంలో నిర్వహించిన జాతీయ దేశభక్తి బృందగాన పోటీలను నిర్వహించిన వారిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని ఆదికవి నన్నయ యూనివర్శిటీ మాజీ ఉపకులపతి ముర్రు ముత్యాలనాయుడు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మరో అతిధి ఆచార్య పిఎస్ అవధాని భార్‌వికాష్‌పరిషత్ విద్యార్థులకోసం చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించార. వీరితోపాటు పలువురు ఉపాధ్యాయులు, న్యాయనిర్ణేతలు పాల్గొన్నారు.ఎయు మాజీ రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్ విజేతలై విద్యార్థులకు బహుమతులు,ప్రశంసాపత్రాలు అందచేసారు.ఈ కార్యక్రమంలో ప్రాంత అధ్యక్షులు వంకాయలసన్యాసిరాజు, జాతీయస్థాయి ప్రతినిధి రమేష్‌చంద్‌జైన్, ప్రాంతీయస్థాయి ప్రతనిధిఎంవివి సత్యనారాయణ, బివిపి రాష్ట్ర సంస్కార్ ప్రముఖ్ ఎంవి రాజశేఖర్, ప్రోగ్రాం కన్వీనర్ సత్యనారోయణ, విశాఖ శాఖ అధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి పి.భాస్కరరావు,కోశాధికారి మాణిక్యాలరావు,మహిళా అధ్యక్షురాలు టి.సత్య,కార్యదర్శి సిహెచ్ నిర్మలాదేవి కోశాధికారి వి.భువనసుందరి, వ్యాఖ్యాతగా ఎం.శ్రీలక్ష్మి శైలజ వ్యవహరించారు.

# అమెజాన్-నీల్సన్ ప్రీ-ఫెస్టివ్ సర్వే వివరాలు వెల్లడి

జగదాంబ, అక్టోబర్ 8, ప్రభాతవార్త

పండుగ సీజన్ సమీపిస్తున్న నేపత్యంలో, నీల్సన్‌మీడియాసహకారంతో భారతదేశం వ్యాప్తంగాఉన్న 35 నగరాల్లోని 8519 మందితో ఒక లోతైన పండుగ.ముందస్తు సర్వేను ఆమెజాన్ ఇండియాకోసం ప్రత్యేకంగా నిర్వహించబడిన ఈ అద్యయనం అనేది దక్షిణ బారతదేశంలోనిరొపేగోలుదారుల పెరుగుతున్న ప్రాధాన్యతలు , అంచనాలు గురించిన విలువైన అంతర్దృష్టులను అందించింది పండుగకోసం ఖర్చులో పెరుగుదలంగత సీజన్‌తో పోలిస్తే ఈ సంవత్సరం పండుగకోసం మరింతగా ఖర్చుచేసేందుకు దక్షిణ భారతదేశంలోని 47 శాతం మంది వినియోగదారులు ఆలోచిస్తున్నట్టు ఈ సర్వే వెల్లడించింది. వినియోగదారుల్లో పెరిగిన ఈ ఉత్సాహం అనేది పండుగ వేడుకలను ఉత్సాహంగా జరుపుకోవడం పట్ల ఈ ప్రాంతో ప్రవృత్తిని నొక్కి చెబుతోంది. ఇ-కామర్స్ మీద తిరుగులేని విశ్వాసం.ఆ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల మీద దక్షిణ భారతదేశంలో నమ్మకం దృడంగా ఉంది. నిజమైన ఉత్పత్తులు అందించే విషయంలో ఈ ప్లాట్‌ఫామ్‌ల మీద 81 శాతం మంది వినియోగదారులు వారి విశ్వాసం వ్యక్తం చేసారు.

# గాజువాకలో వైభవంగా 117 అడుగుల అనంత పంచముఖ మహాగణపతి విగ్రహం నిమజ్జనం

### -వండర్ బుక్ నమోదుతో అంతర్జాతీయంగా మారుమోగిన గాజువాక పేరు





**అక్టోబర్ 8,ప్రభాతవార్త:**

గాజువాక లంకామైదానంలో 117 అడుగుల భారీ ఎత్తు అనంత పంచముఖ మహాగణపతి విగ్రహం నిమజ్జనం అంగరంగ వైభవంగా జరిగింది. సెప్టెంబర్ 18వ తేదీన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా సుమారు రూ.75లక్షలతో ఇకోఫ్రెండ్లీ అనంత పంచ ముఖ మహాగణపతి విగ్రహం గాజువాక లంకా మైదా నంలో కొలువు దీరిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఈనెల 8వ తేదీ వరకు స్వామివారికి ప్రతేక పూజలు, హోమాలు వేద పండితుల పర్యవేక్షణలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రతీ రోజు నిర్వహించే పూజలో గాజువాక చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు, పిల్లలు,పెద్దలు, రాజకీయ ప్రముఖులు, పోలీసు అధికారులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. చెర్రీ గ్రూఫ్ అధినేత కొసిరెడ్డి గణేష్ ఆద్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని తొలి పూజ కార్యక్రమం గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి, బిజేపీ నేత కర్ణం రెడ్డి నర్శింగరావు దంపతులు సమక్షంలో వేద పండితులు వైభవంగా నిర్వహించారు. 21రోజుల అనంతరం ఆదివారం నిలిపిన చోటే నిమజ్జనం కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. పసుపు, కుంకుమ, పలురకాల సుగంధ ద్రవ్యా లతో నింపిన పవిత్ర గంగా జలంలో, వేద పండితుల మంత్రోచ్ఛ రనలతో అనంత్ మహాగణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేసారు. కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమాన్ని వేలాదిగా భక్తులు తిలకించారు. ఈ సంధర్భంగా గాజువాక బిజేపి కన్వీనర్ కర్ణంరెడ్డి నర్శింగరావు మాట్లాడు తూ ఇంతటి భారీ ఎత్తు గణపతిని నెలకొల్పి, ప్రత్యేక పూజలు చేసి,వాటిలో భక్తులకు అవకాశం కల్పించి, అంతర్జాతీయంగా గాజువాక పేరును మారుమోగేటట్లు చేసిన నిర్వాహ కులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. నిమజ్జనం కార్యక్రమంలో భక్తులు, గాజువాక ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు.

## అమరగాయకుడు పద్మశ్రీ ఘంటసాలకు 'భారతరత్న' ప్రకటించాలి

### -ఘంటసాల కోడలు పార్వతి విజ్ఞప్తి



**జగదాంబ, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

ఘంటసాలకు 'భారతరత్న' ప్రకటించాలని అమర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల కోడలు పార్వతి కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేసారు. ఆదవారం ఉదయం ఆర్కేబీచ్‌రోడ్డులో గల ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాలు లర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాయకుడిగా, సంగీత దర్శకుడిగా, క్విట్ ఇండియా ఉద్యమంలో పాలొగని 18 నెలలు జైలు శిక్ష అనుభవించిన దేశ భక్తుడు ఘంటసాలకు 'భారతరత్న' ఇవ్వాలని ఆమె కోరారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నాతిరుమలరావు, జాన్స్ మ్యూజిక్ అకాడమీ అధినేత ఎఎస్ జాన్ స్వరమాధుర్యం అధ్యక్షులు ఎంవిఆర్ నాగేశ్వరరావు, మాజీ పోలీస్ అధికారి బిఎస్ మూర్తి,కళాప్రదర్శిని నాట్యకళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కోలాటం బృందానికి రూ.20వేల ఆర్థిక సహాయం చేసిన చొక్కాకుల వెంకటరావు

**జగదాంబ, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి, చోడవరం నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకట రావు ఈరోజు విశాఖత్తర నియోజకవర్గం జిఇఎంసి 48వ వార్డు పల్నాటి కాలనీకి చెందిన శ్రీసాయి లక్ష్మి గణపతి కోలాటం బృందం అద్యక్షుడు జె.అప్పారావు, కలాం సభ్యులు లాలం పార్వతి పైల వరలక్ష్మి వారి బృందానికి రూ.20 వేల రూపాయలు బృందం అభివృద్ధికి ఆర్ధిక సాయం చేసారు.

## 15 నుంచి కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### -కార్యక్రమ పోస్టర్ విడుదల చేసిన ఉత్సవ కమిటీ చైర్మన్లు



**జగదాంబ, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

వన్‌టౌన్‌లో గల శ్రీకన్యకాపరమేశ్వరి ఆల యంలో ఈనెల 15 నుంచి 24వ తేదీ వరకు వాసవి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు దేవాలయ అద్యక్ష, కార్యదర్శులు ఆరిశెట్టిదినకర్,గ్రంధి రామకృ ష్ణారావు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మూలవిరాట్‌ను ప్రతిరోజు రోజుకొక అవతారమూర్తి రూపంలో విశేష అలంకరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, మహిళలచే, కన్యలచే,విద్యార్థులచే వివిధ రకాల సామూహిక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు స్వయంగా అమ్మవారిని దర్శించుకుని పూజాదికాలతోపాటు పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలు ముందుగా దేవాలయంలో సంప్రదించి నామమాత్రపు రుసుము చెల్లించి నమోదు చేసుకోవాలని వారి పేరున శరన్నవరాత్రుల్లో ప్రతీరోజు పూజాధికాలు నిర్వహించి ప్రసాదం భక్తులకు అందచేసే విధంగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ఆదివారం ఉదయం దేవాల సమావేశ మందిరంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలు ఉత్సవ కమిటి చైర్మన్స్ పూసర్ల సురేష్‌కుమార్, సుగ్గుఅరుణ్‌కుమార్, దోమా వెంకటసతీష్‌కుమార్‌ల ఆధ్వర్యంలో విడుదల చేసారు. కార్యక్రమంలో దేవస్థాన సంఘం కోశాధికారి సుగ్గుశివకుమార్, దేవాలయ ప్రధాన అర్చకులు ఆర్‌బిబి కుమార్‌శర్మ, ఉత్సవ కమిటి అడ్వయిజర్లు, కమిటి మెంబర్లు పాల్గొన్నారు.

## తండ్రీ,కొడుకులకు, మాజీ మంత్రులకు అరెస్టులు, జైలుశిక్షలు తప్పేలా లేదు

### -రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



**జగదాంబ, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

చేసిన దోపిడీల నేపథ్యంలో తండ్రీ,కొడుకులకు, మాజీ మంత్రులకు అరెస్టులు, జైలు శిక్షలు తప్పేలా లేవు. దేశంలోని టాప్‌లాయర్లతో వ్యక్తిగతంగా పరిచయాలు పెంచుకోవడం, అర్థరాత్రి పిలిచినా స్పెషల్ ఫ్లైట్లలో వచ్చి న్యాయస్థానం తలుపుతట్టేలా ముందుగానే మాట్లాడుతకోవడం...ఇవీ డిల్లీలో లోకేశ్ చక్కబెడుతున్న రాచకార్యాలు.

# శాటిలైట్ టెక్నాలజీ జీవన ప్రయాణాన్ని మార్చేసింది

### -డిఆర్‌డిఓ డైరెక్టర్ జనరల్ డా.వై.శ్రీనివాసరావు
### -ఎంటర్ ప్యూనర్‌గా మారాలని యువతకు దిశ నిర్ధేశం
### -ఘనంగా ముగిసిన అంతరక్షి వారోత్సవాలు
### -25వేలకు పైగా విద్యార్ధులు, యువత



**విశాఖపట్నం అక్టోబర్ 8, ప్రభాతవార్త**

శాటిలైట్ టెక్నాలజీ మానవ జీవన ప్రయాణాన్ని మార్చివేసింది అని డి ఆర్ డి ఓ (నావల్ సిస్టమ్స్ మెటీరియల్స్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ వై. శ్రీనివాసరావు అన్నారు.షార్ ఇస్రో రఘు విద్యాసంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల ప్రత్యేక కార్యక్రమం ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ శాస్త్ర జ్ఞానాన్ని నిత్య జీవితంలో అనువర్తించాలని సూచించారు. స్టార్ ఆప్ రంగంలో యువత రాణించాలని , భారతప్రభుత్వ స్టార్ట ఆప్ ఇండియాతో యువతను ఆవిష్కర్తలుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతోందని అన్నారు భవిష్యత్తు లో ప్రాథమిక శాస్త్రాలకు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని అన్నారు. అంతరిక్ష ప్రయోగాల విజయాలు నావిగేషన్ కమ్యూనికేషన్ రంగాలలో ప్రభావితం చేసిన విధానం దృశ్య మాధ్యమం ప్రసారాలు టెలిఫోన్ లో వచ్చిన అనేక మార్పులకు కారణమైన శాటిలైట్ విజ్ఞాన ఉపయోగాలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో చైతన్యం పెంచే దిశగా స్పేస్ వీక్ నిర్వహణ జరిగిందని షార్ శాస్త్రవేత్త విశాఖ రీజియన్ కార్యక్రమం నిర్వహణ సబ్ కమిటీ చైర్మన్ జి అప్పన్న అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం పాఠశాలల విద్యార్థుల సృజనాత్మకత అబ్బుర పరిచిందిని తెలిపారు. రఘు సంస్థల చైర్మన్ కలిదిండి రఘు మాట్లాడుతూ విద్యార్థులు యువత నుంచి ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చిందని కార్యక్రమం అపూర్వ విజయం సాధించిందని అన్నారు. షార్ ఎస్ ఓ ఎస్ ఈ చీఫ్ జనరల్ మేనేజర్ పి వెంకటరెడ్డి మాట్లాడుతూ అంతరిక్షంలో అపూర్వ విజయాలు భారత్ ఇటీవల కాలంలో సొంతం చేసుకుందన్నారు. చంద్రయాన్ ఆదిత్య ప్రయోగ విజయాలు భారత్ అంతరిక్ష పరిశోధన శక్తిని చాటాయని చెప్పారు. కళాశాల యాజమాన్యాన్ని అభినందిస్తూ రఘు విద్యాసంస్థల చైర్మన్ కలిదిండి రఘు కు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో షార్ ప్రతినిధి హరికృష్ణ ఎస్ ఎస్ టీ ఎల్ శాస్త్రవేత్త ఆర్ వి ఎస్ సుబ్రహ్మణ్యం శ్రీధర్, షార్ శాస్త్రవేత్తలు రఘు ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్దులకు బహుమతులను అందజేశారు. అంతరిక్ష విజ్ఞాన వైజ్ఞానికి ప్రధర్శన ఎంతగానో ఆకట్టుకుంది భారత అంతరిక్ష పితామహులు విక్రమ్ సారాభాయ్ చేసిన కృషి రాకెట్లు తయారీ స్పేస్ మిసన్ లిక్విడ్ స్టేజెస్ ఆఫ్ రాకెట్స్ లూనార్ వెహికల్స్ శాటిలైట్ లు పనిచేసే విదానం భారతీయ కమ్యూనికేషన్ శాటిలైట్ల పనితీరు ప్రజలకు ఉపయుక్తంగా శాటిలైట్ నిలుస్తున్న పద్ధతులను ప్రదర్శనలో వివరించారు. వీటిని డాక్టర్ వై శ్రీనివాసరావు తోపాటు అతిధులు తిలకించారు. వివిధ శాటిలైట్లు రాకెట్ల నమూనాలు విద్యార్థులకు ఎంతో అసక్తిని కలిగించాయి కార్యక్రమంలో రఘు కళాశాల విద్యార్ధిని చేసిన శాస్త్రీయ నృత్య ప్రదర్శన అందరికని అలరించింది. నాలుగు రోజులు పాటు నిర్వహించిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల అవగాహన కార్యక్రమంలో ఉత్తరాంధ్రలోని ఐదు జిల్లాల నుంచి పాఠశాలలు కళాశాలకు చెందిన 25వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొని సాంకేతిక ప్రధర్శనలను తిలకించారు.

## వేడుకగా శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాల పట్టభద్రుల వీడ్కోలు దినోత్సవం

**విశాఖపట్నం అక్టోబర్ 8, ప్రభాతవార్త**




మదినిండా అధ్యయన ఫలాలు కళ్ళల్లో పసిడి కాం తులు ఆచార్య ఆశ్వీరాదాలతో అపురూప ఘట్టానికి వేదుకైనది. శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాల 2020-23 బ్యాచ్ డిగ్రీ విద్యార్థులు స్నాతకోత్సవం , వీడ్కోలు వేడుకలను ఆదివారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఘనంగా న్విహించారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థిని సిహెచ్ కిరణ్మయి తన అకాడమిక్ నైపుణ్యం ఎక్ట్రాకరిక్యులర్ ప్రతిభ ఆధారంగా స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ గా బంగారు పతకం సాధించగా మిగతా విద్యార్థులు డిగ్రీలు అందుకున్నారు. కళాశాల కరస్పాండెంట్ రవిశంకర్ వర్మ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులే దేశానికి గొప్ప ఆస్తి అని యువతరం గ్రాడ్యుయేట్లు పారిశ్రామిక విజయానికి ఆశా కిరణమని అన్నారు. గ్రాడ్యుయేషన్ చేసినందుకుగాను అనేకమంది శ్రీకాశ్యప్ విద్యార్థులను కరస్పాటెంట్ సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈకార్యక్రమంలో డైరెక్టర్ ఎస్ నారాయణమూర్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి సత్యనారాయణ, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ఎల్ జోత్స్న అధిక సంఖ్యలో అధ్యాపకులు విద్యార్ధిని విద్యార్థులుపాల్గొని ఆనందోత్సహాలు నడుమ ఘనంగా పట్టభద్రుల , వీడ్కోలు దినోత్సవం జరిగింది.

## పరిశ్రమల తేలేని అసమర్ధ మంత్రి అమర్నాథ్

### -టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్




**అనకాపల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

రాష్ట్ర పరిశ్రమల మంత్రి ఊసరవెల్లిగా పేరుగాంచిన కోడిగుడ్డు మంత్రి గుడివాడ అమర్నాథ్ రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తరాంధ్రలో ఒక్క పరిశ్రమ కూడా తెచ్చిన దాఖలాలు లేవని అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్‌రావు అమర్నాథ్‌పై విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల వచ్చేటట్లు నా పూర్తి సహకారం అందిస్తానని చెప్పడం ద్వారా ఈ పరిశ్రమల మంత్రి అమర్నాథ్ ఎంత అసమర్ధతో ఉన్నాడో దీన్నిబట్టి ప్రజలకు తేటతెల్లమవుతుందని అన్నారు. కనీసం వాటినిస్వాగతించాలి లేదా సత్తా ఉంటే స్వయంగా పరిశ్రమలు తెచ్చి తన సత్తానను చాటాలని నాగజగదీష్ సవాల్ విసిరారు. ఐటీకి ఆధ్యుడైన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆయనకు ఉన్న విజినరీతో సైబరాబాద్ లాంటి సిటీ నిరి ్మంచి హైటెక్ సిటీ నెలకొల్పి నిర్మించి హైటెక సిటీ నెలకొల్పి ప్రపంచంలోనే ఐటీ రంగానికి పెద్దపీట వేశారని దీని మూలంగా ఉమ్మడి ఏపీ కాకుండా భారతదేశంలో ఉన్నఅన్ని రాష్ట్రాలన్ని హైదరాబాద్ వైపు చూసే విధంగా యువతకు ప్రాధాన్యత కల్పించడంలో అగ్రగన్యుడు చంద్రబాబు, 2014నుంచి 19వరకు నిరుద్యోగ యువతకు 5.75 లక్షల ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. అనకాపల్లి జిల్లాకి ఒక్క పరిశ్రమ కూడా తేకుండా ఉన్న ఫ్యాక్టరీలో నిర్వీర్యం చేయడంలో అమర్నాథ్ ఘనత వహించాడని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ విధ్వంసాలు చేయ్యడం అరాచర పాలన సాగించడం అదే కోవాలో చెందిన వ్యక్తి ఈ అమర్నాథ్ అని ఈయన మాటలకు ఎక్కువ చేతలకు తక్కువ అని అమర్నాథ్ అని ఈయన మాటలకు ఎక్కువ చేతలకు తక్కువ మాటలకు ఎక్కువ అని అమర్నాథ్ అని గారడీలకు మాయ మాటలు చెప్పడం ఒక ్క సిమెంట్ రోడ్డు వేసి అభివృద్ధి చూసి ఓటు వేయమని అడగటం విడ్డూరంగా ఉందని ఉమ్మడి జిల్లాలో నీ మాటలు నమ్మే పరిస్థితిలేదని అనకాపల్లి లో పోటీ చేస్తే ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొద్దేడ మురళి జిల్లా కార్యదర్శి మళ్ళ గణేష్, టిఎన్‌టియు సి ఉపాధ్యక్షులు డివివి అప్పారావు బీసీ నాయకులు సాలపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్‌లో లెజెండ్స్ లీగ్ క్రికెట్

**విశాఖపట్నం అక్టోబర్ 8, ప్రభాతవార్త**

లెజెండ్స్ లీగ్ క్రికెట్ రాబోయే సీజన్‌ను విశాఖపట్నంలో నిర్వహించనున్నట్లు లెజెండ్‌స లీగ్ క్రికెట్ సహ వ్యవస్థాపకుడు రామన్ రహేజా తెలిపారు దేశవ్యాప్తంగా వైజాగ్ జమ్మూ రాంచీ డెహ్రాడూన్ సూరత్ 5నగరాలల్లో లెజెండ్స్ లీగ్ క్రికెట్ నిర్వహించనున్నమన్నారు. ఫ్రాంచైజీ ఎడిషన్ రెండవ సీజన్ 19మా ్యచ్‌లను కలిగి ఉంటుంది నవంబర్ 18 నుంచి డిసెంబర్ 9 వరకు జరగనుందన్నారు. ఎల్ ఎల్‌సి సీజన్ 2కోసం చివరి మూడు లీగ్ దశ మ్యాచ్‌లకు విశాఖలోని డా.వైఎస్‌ఆర్ రెడ్డి ఏసిఏ విడిసిఏ క్రికెట్ స్టేడియం లో జరగనున్నాయన్నారు వైజాగ్‌తో పాటు లెజెండ్స్ లీగ్ క్రికెట్ మొదటి ఐదు మ్యాచ్‌లకు రాంజీ ఆతిధ్యం ఇవ్వడంతో 4అదనపు వేదికలకు ప్రయాణిస్తుందని డెహ్రాడూన్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో మూడు మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తుంది లెజెండ్స్ లీగ్ క్రికెట్ సీజన్ 2 చివరి దశ సూరత్‌లో లాల్‌బాయి కాంట్రాక్టర్ స్టేడియంలో నిర్వహించబడుతుందని చెప్పారు.

## మోకాళ్లపై చంద్రబాబు అరెస్టుకు నిరసన

**జగదాంబ, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిదిలో ఉన్న జివిఎంసి 33వ వార్డు టిడిపి కార్యాలయంలో విశాఖ టిడిపిపార్లమెంట్ పార్టీ ఉపాద్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి,,33వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి , టిడిపిరాష్ట్ర బిసి గవర సామాజిక వర్గం సాధికారిక సమితి సభ్యురాలు తిరుమలదేవిచక్రవర్తి ఆద్వర్యంలో ఈ గడ్డు వైసిపి ప్రభుత్వం కళ్లు తెరిపించాలని ఆందోలన నిర్వహిస్తున్న నిసన నేటికి 30 రోజులు అవ్వగా 33వ వార్డు మహిళలు 'బాబుతో మేము' అని ప్లకార్డులు పట్టుకుని మోకళ్ళమీద కూర్చుని నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేవించి విల్లూరి మాట్లాడుతూచంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని చెప్పారు. తప్పు చేసిన వారు దర్జాగా తిరుగుతూ ఉంటే?ఏమి చేయని వారినిజైల్లో పెడుతున్నారంటూ మండిపడ్డారు. వైసిపిప్రబుత్వ విధానాలు సంతృప్తికరంగా లేవని కక్ష సాధింపుచర్యలు, ఇష్టారాజ్యంపాలన సాగుతుందని ప్రశ్నించేవారిని అడ్డుకుంటారని విమర్శించారు. ఈనేపథ్యంలోత్వరలో వచ్చేసార్వత్రిక ఎలక్షన్లో ప్రజలు గట్టి బుదిదచెపే ందుకు సిద్దంగా ఉన్నారని హచ్చరించారు. ఈ కార్యక్రమంలో 33వవార్డు జనసైనికులు నాయకుడు ఒమ్మి చంటి బృందం టిడిపి 33వ వార్డుక్లస్టర్ కన్వీనర్లు బూత్‌బిఎల్‌ఒలు గందా సత్య, సిగంపల్లి మాధవి, పి.మీనాక్షి, జి.కనకదుర్గ, రజిని, ఎండి సెల్లా, రాణి, గంగాసత్యవతి, గౌరీ, సాయి, కార్తీకు, పద్మ, సూరిశెట్టి శంకర్రావు వాసుపల్లిశంక ర్రావు, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో కార్డన్ సెర్చ్



### 150 మంది పోలీసులతో తనిఖీలు
### - సరైన దృవపత్రాలు లేని పలు వాహనాలుస్వాధీనం

**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)**

నేరల నియంత్రణకై విశఖలో గత కొన్నిరోజులుగా కారెడన్‌సెర్చ్ నిర్వహిస్తున్నాడు. పోలీస్‌కమిషనర్ శివశంకర్ అయ్యాన్నర్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల డిసిపి-1 కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. విశాఖ నగరంలోశాంతిభద్రతలను అదుపులో ఉంచడానికి, ఎటువంటి అసాంఘికకార్యక్రమాలు జరగకుండా ఉండేలా, అనుమానాస్పద ప్రాంతాలను, అనుమానిత వ్యక్తులకోసం, అసాంఘిక కార్యకలాపాలలో పల్పడే వ్యక్తులకై, గంజాయి ఇతర మత్తుపదార్ధాలుకోసం ఈకార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సుమారు 150 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సదరు కార్డన్ సెర్చ్‌ను పిఎంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల బక్కన్నపాలెం, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌పరిధిలో గల భూపేష్‌నగర్, మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల అమన్‌నగర్, సిద్దార్థనగర్, ఎంవిపి పోలీసు స్టేషన్ పరిధిలో సింహాద్రినగర్, కెఆర్‌ఎంకాలనీ ప్రాంతాల్లో ఒకే సమయంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీలు పూర్తిచేసి, సరైన ధృవపత్రాలు లేని 15 ద్విచక్రవాహనాలు, 2 ఆటోలు , ఒక కారు సీజ్ చేసారు.

## బూత్ కమిటి విస్తరణ సమావేశం



**జగదాంబ, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

కొత్తవలసలో జరుగుతున్న బూత్ కమిటి విస్తరణ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు చొక్కకుల అప్పారావు,మన్యం దేముడు, వెంపలిగోవిందరావు, పి.రాము, డి.రాజు పాల్గొన్నారు.

## స్వరాల ఊయల లూగించిన గీత్ సంగీత్

**జగదాంబ, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



'గీత్ సంగీత్' సంగీత సంస్థ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అందరిని అలరించింది.ఈ సందర్భంగా రేపంటే రూపం కంటి..అంటూ కృష్ణరాజు,సుజాత,వేదం అణువణువు నాదం అనే గీతాన్ని దేవరాజ్ అంజలి, ఆదిభిక్షువుగాని నిది కోరేది అనే గీతాన్ని సంస్థ వ్యవస్థాపకులు మహమ్మద్ ఖాన్ పాడి మైమరపించారు. సీతాలు సింగా రం...ఇలా అనేక సినీ గీతాను గాయనీ, గాయకులు ఆలపించి సంగీతప్రియులను మెప్పించారు.ఈ కార్యక్రమానికి నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి ముఖ్యఅతిధిగా హాజరై గీత్ సంగీత్ కార్య వర్గాన్ని అభినందించారు. ముందుగా కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలనచేసి కళాసంఘాల ప్రతినిధులు సన్‌మూర్తి, గోపాలరావు, లోఇ్మ,కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాప కులు, గాయకులు, మాజీ ఎసిపి మహమ్మద్‌ఖాన్‌కు కళాసంస్థల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

## గీతం మూట్‌కోర్టు పోటీల విజేత క్రిస్ట్‌వర్సిటీ

**విశాఖపట్నం అక్టోబర్ 8, ప్రభాతవార్త**





గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న జాతీయ స్థాయి మూట్ కోర్టు పోటీలు ఆదివారం ముగిశాయి. గీతం మూట్ , అడ్వకసీ కమిటీ ఆధ్వర్యంలో గీతం వ్యవస్థపక అధ్యక్షులు స్వర్గీయ డాక్టర్ ఎమ్ వి వి ఎస్ మూర్తి పేరుతో ఈ పోటీలను వర్చ్యువల్ విధానంలో ప్రముఖ న్యాయ నిపుణుల పర్యవేక్షణలో నిర్వహించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 34కి పైగా ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల నుంచి దాదాపు 400మంది న్యాయ విద్యార్థులు ఈపోటీలలో పాల్గొన్నారు. కాగా పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచిన బెంగళూరు కు చెందిన క్రీస్ట్ డీమ్డ్ విశ్వవిద్యాలయం జట్టు ప్రధమ స్థానంలో నిలిచింది బెస్ట్ రీసెర్చర్ గా ఓపి జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ విద్యార్ధిని ఆకృతి సింగ్ బెస్ట్ స్పీకర్ గా అదితి శర్మ ఎంపికయ్యారు. బెస్ట్ మెమెరియల్ గా వివేకానంద స్కూల్ ఆఫ్ లా జట్టు ఎంపికైంది. ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చల్లా కోదండరామ్ పేటెంట్ చట్టాలకు ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో యువత ఒత్తైన అవగాహన కలిగి ఉండాలన్నారు. సైన్సస పరిజ్ఞానం ఉనండటం అదనపు అర్హత అని తెలిపారు. గీతం యూట్‌కోర్టు పోటీలలో పాల్గొన్నయువత అనుభవజ్ఞులైన న్యాయవాదుల మాదిరి చట్టాలను పరిశోధించి వాదనలు వినిపించడం ఆకట్టుకుందన్నారు కేంద్రం మాయమంత్రిత్వశాఖ మాజీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ జి ఆర్ రాఘవేందర్ మాట్లాడుతూ నూ సాంకేతిక పరిజ్ఞానం ఔషధ ఉత్పత్తులలో దేశం స్వయం సంవృద్ధి దిశగా అడుగులు వేస్తున ్న తరుణంలో మేధో హక్కుల పరిరక్షణ కు చట్టాలపై న్యాయ వాదులకు అవగాహన అవసరం అన్నారు విద్యార్థుల మధ ్య జరిగే చర్చల ద్వారా నూతన ఆలోచనలకు మార్గం ఏర్పడతువందని తెలిపారు. గీతం న్యాయ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ అనితారావు మాట్లాడుతూ న్యా వృత్తిలో పాటించాల్సిన మెళకువలపై విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవాన్ని ఆందించడంతో పాటు వాదోపవాదాలపై న్యాయస్థానంలో వృత్తి నైపుణ్యాన్ని పెంచడానికి ఈ మూట్ కోర్టు పోటీలను గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మూట్ కోర్టు పోటీల నిర్వహణ కమిటి కన్వీనర్లు వర్ధమాన్ ప్రకటించారు.

## వైజాగ్ ఫిల్మ్ సొసైటీ సేవలు అభినందనీయం

### -సామాజిక భాధ్యతతో చిత్రాలు తీస్తున్నాను
### -చిత్రదర్శకుడు మహావెంకటేష్

**జగదాంబ, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



వైజాగ్‌ఫిల్మ్ సొసైటీ వార్షిక సమావేశం ఆదివారం ఉదయం రేశవానిపాలెంలో డాక్టర్ ఎల్‌బి బుల్లయ్య కాలేజీ ప్రాంగణంలో గల గాంధీసెంటర్‌లో ఆచార్య ఎన్‌ఎడి పాల్ అధ్యక్షతన జరిగింది. చిత్రదర్శకుడు మహావెంకటేష్ (కేఆఫ్ కంచరపాలెం) ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ సినిమాలను నగర ప్రజలకు చూపిస్తున్న వైజాగ్ ఫిల్మ్‌సొసైటీ సేవలను అభినందించారు.నగరానికి చెందిన తను వైజాగ్ ఫిల్మ్‌సొసైటీ ప్రదర్శించిన సినిమాలను చూసే దర్శకత్వంపట్ల మక్కువ పెరిగిందన్నారు. సామాజిక బాధ్యతతో సినిమాలు తీస్తున్నానని, విశాఖలోనే సినిమా దర్శకత్వమునకు తొలి అడుగులు పడ్డాయన్నారు. తను క్రియేటివ్ ప్రొడ్యూషర్‌గా పూజా కొల్లూరు దర్శకత్వంలో మార్టిన్‌లూథర్‌కింగ్ తెలుగు సినిమా ఈనెల 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుందన్నారు. త్వరలో నరవప్రకాశరావు కోరిక మేరకు ఫిల్మ్‌మేకింగ్ వర్క్ షాప్ విశాఖలో నిర్వహిస్తానన్నారు.ఈ సమావేశంలో ఆచార్య ఎన్‌ఎడి పాల్, నరవప్రకాశరావు, డాక్టర్ బాబ్జి,చాట్ల బాబురావు, ప్రభు, డాక్టర్ అర్చన, రజనీకాంత్, హుస్సేన్.సత్యవతి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ములియాపుట్టు గ్రామస్తులు



హుకుంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త

మండలంలోని ములియా పుట్టు గ్రామంలో 10 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సమరెడ్డి బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, రాహుల్ గాంధీ ఆశాయాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపా రన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన సుమారు 45 మంది గిరిజను లకు పుష్పగుచ్ఛమిచ్చి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలను విస్మరించి పరిపాలన సాగిస్తుందని సామాన్య ప్రజలుసైతం జీవనోపాధికి ఎంతో శ్రమించ వలసిన పరిస్థితి వచ్చిందన్నారు. అధిక ధరలతో అల్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవడంలో విఫలం చెందిన ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందడంలో వెనుకబడిన వర్గాల వారికి అందిన ద్రాక్ష లా మిగిలింది అన్నారు. నేటి అన్ని వర్గాల వారిని ఆదుకోవాలంటే మరల కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని అప్పుడే సామాన్య ప్రజలు మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. గిరిజన మారుమూల ప్రాంతాలలో ప్రయాణం చేయాలంటే ఎంతో శ్రమతో కూడిన విషమని ఎందుకంటే రహదారులు అంత దుర్భరంగా ఉందని తాగడానికి గుక్కెడు మంచినీరు కూడాదొరకక బురద నీరు తాగుతున్నటువంటి ప్రాంతాలు ఎన్నో ఉన్నాయని అలాగే విద్య వైద్యం డ్రైనేజీ వ్యవస్థలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో గిరిజన ప్రాంతం అభివృద్ధి కార్యక్రమంలో ఎంతో ముందుకు దూసుకుపోయిందని మరల రాజీవ్ గాంధీ తనయుడు రాహుల్ గాంధీ ఆశయాలతో పూర్వపు వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు వైకుంఠ రావు, పోతురాజు, సీసా రామారావు శోభ కళావతి, తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు ఆర్థిక సాయం

మాడుగుల, అక్టోబర్ 8, ప్రభాతవార్త



చీడికాడ మండలం చెట్టుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు తుంపాల రామకృష్ణకు చెందిన రెండు ఆవులు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాయన్న విషయం తెలుసుకొని మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు మహిళా ప్రసాదరావు వెళ్లి కుటుంబ సభ్యులని పరామర్శించి వారికి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్లె గణేష్, మాజీ సర్పంచ్ పాతాళం ఎర్నాయుడు, పాతాళం మహేష్, పాతాళం సత్యారావు, అప్పలనాయుడు, గోవింద, విస్సారపు దుర్గారావు సిరిసిపల్లి శ్రీను, చంద్రశేఖర్, తమదాన సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పొంగలిపాకలో రక్తదాన శిబిరం




మాడుగుల, అక్టోబర్ 8, ప్రభాతవార్త

మాడుగుల మండలం పొంగలిపాక యూత్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన మెగా రక్త దాన శిబిరం విజయవంతమైంది. సుమారుగా 30 మంది వరకు రక్త దాతలు రక్తాన్ని దానంగా అందజేశారు. ఇందుకు సహకారం అందించిన ఛత్రపతి శివాజి వాలంటీర్ బ్లడ్ సెంటర్ మేనేజర్ సాయికుమార్ మట్టా కృతజ్ఞతలు, అలాగే ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఉందూరు దేముడు, సర్పంచ్ నాయన సత్యనారాయణ, అలాగే యూత్ పచ్చికూర నాగేశ్వరరావు, ఉందూరు శేఖర్, ఉందూరు గంగాధర్, శెట్టి నరేంద్ర, నిట్టా వెంకటేష్, ఉందూరు భాస్కర్ పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

మాడుగుల, అక్టోబర్ 8, ప్రభాతవార్త



విద్యుత్ సర్వీసులకు స్మార్ట్ పెట్టాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కుతీసుకోవాలని ప్రజలను ఉద్యమాల్లోకి తీసుకురావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం కె కోటపాడు మండలం సిపిఎం విస్తృత స్థాయి సమావేశం యర్రాదేముడు అధ్యక్షతన జరిగింది. అనంతరం అయన మాట్లాడారు. విద్యుత్ సంస్కరణల్లో బాగంగా విద్యుత్‌ను కార్పోరేట్ సంస్థలకు ప్రభుత్వం కట్ట బెడుతుందని తెలిపారు. రాజశేఖరరెడ్డి వామపక్షాలు కలిసి 2000సం.లో విద్యుత్ ఉద్యమం జరిగిందని నాటినుండి నేటి వరకు విద్యుత్ చార్జీలు పెంచడానికి పాలకవర్గాలు దైర్యం చేయలేదని నేడు రాజశేఖరరెడ్డి పేరు చేప్పుకోని అదికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దోడ్డి దారిన విద్యుత్ చార్జీలు పెంచడంతో పాటు విద్యుత్ సర్వీసులకు స్మార్ట్ మీటార్లు బిగించడం కోసం నిర్ణయం చేసిందన్నారు. విద్యుత్ చార్జిలకు వ్యతిరేకంగా స్మార్ట్ మీటర్ల వ్యయాన్ని భవిష్యత్‌లో విద్యుత్ చార్జీలు పెంచి వినియోగ దారుల నుంచి వసూలుచేయనున్నారని తెలిపారు ప్రభుత్వ చర్యలు వల్ల వినియోగదారులపై భారాలు పెరుగుతాయని, ప్రీపెయిడ్, పోస్టు పెయిడ్ మీటర్ల ఏర్పాటుతో ఉద్యోగుల సంఖ్య కూడా తగ్గించే అవకాశంకూడా ఉందన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి రానున్న కాలంలో సబ్సిడీ ఎత్తివేయాలని ఆలోచిస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో రెండు కోట్ల విద్యుత్ వినియోగ దారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టడానికి టెండర్లు పిలిచారు. అదాని తదితర కార్పొరేట్లకు ఈకాంట్రాక్టును కట్టబెట్టారని అన్నారు. మీటర్లు రైతులు, వినియోగదారుల పాలిట ఉరితాళ్ళుగా మారనున్నాయని. ముందుగానే విద్యుత్ బిల్లులు చెల్లించే ప్రీపెయిడ్ విధానం ప్రవేశపెడుతున్నారని. స్మార్ట్ మీటర్ల కయ్యే వేలాది రూపాయలు వినియోగదారులే భరించాలని. రాత్రిపూట వినియోగించుకునే కరెంటుకు అదనపు బిల్లులు వేసే ప్రమాదకర విధానం తెస్తున్నారని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యుత్ సంస్కరణల చట్టంలో భాగంగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. డిస్కామ్‌లు ప్రయివేటీ కరించి ప్రయివేటు వ్యక్తులకు అప్పగించాలని మోడీ ప్రభుత్వం కుట్రలను తిప్పికొట్టకపోతే వినియోగదారులపై భారాలు పెరుగుతాయని తెలిపారు. విద్యుత్ రంగాన్ని అదానీ, కార్పొరేట్లకు కట్టబెడుతున్నారన్నారు. ప్రమాదకరమైన విద్యుత్ సంస్కరణలు రద్దు చేయాలని ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేసి పెద్ద ఎత్తున, ఉద్యమం చేపాట్టాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో వి.సూర్యనారాయణ ఇ.నాయుడు బాబు యు.నాగరాజు యడ్లసూరిదేముడు పి.పెంటయ్య ఎం.చేల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాడుగుల దసరా ఉత్సవాలకు ముహూర్తపురాట



మాడుగుల, అక్టోబర్ 8, ప్రభాతవార్త

ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న విజయదశ ఉత్సవాలకు సంబంధించి ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముహూర్తపు రాట వేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఉపసర్పంచ్ శ్రీనివాసరావు చేతుల మీదుగా రాట వేయగా, ఎంపీపీ వి.రామధర్మజ, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, వైసిపి నాయకులు బి.శ్రీనివాస్, కమిటీ ప్రతినిధులు ఎస్వీ కొండారావు ప్రసాదు వెంకటరాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చకుడు నున్నా శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇది దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# దుర్గమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించండి




మాడుగుల, అక్టోబర్ 8, ప్రభాతవార్త

మాడుగుల జిసిసి వద్ద వేంచేసియున్న పురాతన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాతలు సహకారం అందించాలని ఆలయ నిర్వహణ కమిటీ ప్రతినిధులు నమశ్శివాయ కుక్కర మోదకొండ విజ్ఞప్తి చేశారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఈ ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని అందుకు కావలసిన ఆర్థిక సహకారం దాతలు అందజేయాలని కోరారు. ఆలయానికి మరమ్మతులతో పాటు రంగులు వేయడం కూడా చేయాలని కాబట్టి తగు సహకారం అందించాలని కోరారు.

# ఘనంగా పోర్ట్ ట్రస్ట్ ఆవిర్భావ దినోత్సవం

మాధవధార, అక్టోబర్ 8, ప్రభాతవార్త



విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ 90వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ మాజీ ట్రస్టీ కామ్రేడ్ బిసిహెచ్ మసేను హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సహకారంతోనే పోర్టు ఎంతగానో అభివృద్ధి చెందిందని అన్నారు. అదేవిధంగా భారతదేశంలోనే అన్ని పోర్టులలో విశాఖపట్నం పోర్టుకి ఎంతో చరిత్ర ఉందని అన్నారు. అదేవిధంగా పోర్ట్ ట్రస్ట్ ని ప్రైవేటు పరం చేసేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. బెర్తులను బహుళ జాతి కంపెనీలకు దారా దత్తం చేస్తున్నాయని మండిపడ్డారు. విశాఖపట్నం పోర్టును కాపాడుకోవాలంటే ప్రతి ఒక్క ఉద్యోగి ఉద్యమాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా సినీ, డైరెక్టర్ కె వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. అనంతరం సత్య హరిచంద్ర పద్య నాటకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ అసోసియేషన్ కార్యదర్శి, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి అన్ని విధాలుగా ప్రభుత్వం తరుపున అండగా ఉంటాం : నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు

## కెకె రాజును కలిసి సత్కారించిన మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు



మాధవధార, అక్టోబర్ 8, ప్రభాతవార్త

జర్నలిస్టుల సంక్షేమానికి అన్ని విధాలుగా ప్రభుత్వం తరుపున అండగా ఉంటామని విశాఖ ఉత్తర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు అన్నారు. ఇటివలే నూతనంగా ఏర్పడిన మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజును ఆదివారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కారం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్‌లకు అన్ని విధాలుగా సహాయం చేసేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని కెకె రాజు అన్నారు. ఇందులో భాగంగా నూతనంగా ఏర్పడిన మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను కెకె రాజు సత్కారం చేసి అభినందనలు తెలిపారు.

# వేద, యోగ, సంగీత సాధనలతో పరమ సంతోషం



మాధవధార, అక్టోబరు 8, ప్రభాతవార్త

ఆధునిక సమాజంలో వేద, యోగ, సంగీతపరమైన జీవన విధానం వలన పరమ సంతోషం లభిస్తుందని జగద్గురుపీఠం డైరెక్టర్ డా.చింతలపాటి సత్యదేవ్ ప్రబోధించారు. ఆదివారం తాటిచెట్లపాలెంలో గల మాస్టర్ ఇ.కె సంస్కృతి సదన్‌లో సంగీత జనకులం వైభవోపేతంగా నిర్వహించిన ప్రతిభ కనపరచిన 150 మంది సంగీత విద్యార్థులకు ధృవపత్రాల సమర్పణ సభకు ఆయన అధ్యక్షత వహించారు. కంచికామకోటి పీఠం వారు ఇటీవల నగరంలో నిర్వహించిన సంగీత గాన ఝరి కార్యక్రమం అద్భుతమైనదని ఆయన అన్నారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శంకరమఠం కార్యదర్శి టి.అచ్యుతరామయ్య మాట్లాడుతూ కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి ఆదేశంతో జరిపిన సంగీత ఉత్సవంలో నగరంలో 2000 మంది పాల్గొన్నారన్నారు. సంగీత జనకులం పోషించిన పాత్ర విశిష్టమైనదని ఆయన కొనియాడారు. సంస్థల సమన్వయంతో ఎన్నో సత్కార్యాలను చేయ వచ్చునన్నారు. జగద్గురుపీఠం కార్యదర్శి బి.ఆర్.కె.రాజు మాట్లాడుతూ కులపతి ఐ.వి.ఎల్.శాస్త్రి, మాస్టరు కె.పార్వతీ కుమార్ మార్గదర్శకత్వంలో సంగీత జనకులం కృషి చేస్తుందన్నారు. సంగీత జనకులం అధ్యక్షులు ఇంద్రగంటి కాళీ ప్రసాద్ స్వాగత వచనాలు పలపకగా ఐ.రమణీ ప్రసాద్ వందన సమర్పణ చేశారు. 150 మంది విద్యార్థులకు అతిథులతోపాటు సంస్థ డైరెక్టరు బి.ఉషారాణి, బాలభాను విద్యాలయం ప్రిన్సిపాల్ ఎస్.వి.శుభశ్రీ, డా.బాలగణేశ్, జనకులం ఫౌండేషన్ ధర్మకర్త సి.హెచ్.శ్రీనివాసరాజు ధృవ పత్రాలను అందజేసారు. టి.అచ్యుతరామయ్య సేవలను ప్రశంసిస్తూ జగద్గరుపీఠం తరఫున డా.సత్యదేవ్ సత్కరించారు.

# నిర్వాసితుల సమస్యల పరిష్కారమే ప్రధాన అంశంగా సిపిఎం బహిరంగ సభ



## సిపిఎం జిల్లా నేత పూనెం సత్యనారాయణ

వి.ఆర్.పురం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా నిర్వాసితులవుతున్న, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన అంశంగా ఈ నెల 15.వ తేదీన రంపచోడవరంలో సిపిఎం బహిరంగ సభ జరుగుతుందని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రం రేఖపల్లిలోని బొప్పిన భీమయ్య భవనంలో ఆపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యనారాయణ రంపచోడవరంలో జరిగే పార్టీ బహిరంగ సభకు పార్టీ బాధ్యులు పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అందుకోసం పార్టీ శ్రేణులు ప్రతీ రోజు గ్రామాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, ఆ పార్టీ సీనియర్ నాయకులు సి.హెచ్ సుబ్బారావు, మండల నాయకులు వడ్లాది రమేష్, తోడం రాజు, చీరపు తాతబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాలిక మల్లవరం రంగురాళ్ల క్వారీని సందర్శించిన అటవీ ఉన్నతాధికారులు



గొలుగొండ, అక్టోబర్ 8, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం నర్సీపట్నం డివిజన్లో ఉన్న స్థానిక మల్లవరం రంగు రాళ్ళ క్వారీరిని అటవీ ఉన్నతాధికారులు ఆదివారం సందర్శించారు. నర్సీపట్నం డిఎఫ్ఓ రాజారావు ఆధ్వర్యంలో స్క్వాడ్ డిఎఫ్ వాళ్లు రంగురాళ్ళకు వారిని సందర్శించి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. అటవీ సంపద కొల్లగొట్టే ఎంతటి వారిపైనా అటవీ హక్కుల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని మీరు హెచ్చరించారు. అనకాపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన వీరు ఆకస్మికంగా సాలికమల్లవరం క్వారీని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. అటవీ శాఖ పరిధిలో ఉన్న విలువైన సంపదను దొంగల పాలు కాకుండా చూసేందుకు సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేస్తామని అన్నారు. అయితే అధికారుల పర్యటన యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ఉన్నతాధికారులు తెలియపరచలేదు. కార్యక్రమంలో స్క్వాడ్ డీఎఫ్ఓ శ్యామ్ సుందర్‌తో పాటు మరి కొంత మంది ఉన్నతాధికారులు, అటవీ రేంజర్ లక్ష్మీనరసు, ఎఫ్ఎస్ఓ వి.సత్యనారాయణ సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించిన ములంపాక అప్పారావు దంపతులు

ములగాడ, అక్టోబర్ 8, ప్రభాతవార్త



మల్కాపురం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారికి జీవీయంసీ 61వ వార్డు జనసేనాపార్టీ కార్పోరేటర్ అభ్యర్థిని ములంపాక నాగవేణి అప్పారావు దంపతులు పసుపు కుంకుమ సమర్పించారు. తమ మనవరాలు జన్మదినం సందర్భంగా ఆదివారం శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి పండగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మల్కాపురం నగరాల వీధినుంచి కుటుంబ సభ్యులతో సహా అమ్మవారి గుడివద్దకు ఊరేగింపుగా వెళ్ళి పసుపు కుంకుమ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విందు ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా ములంపాక అప్పారావు దంపతులు మాట్లాడుతూ తమ ఇంట్లో ఏ శుభ కార్యక్రమం తలపెట్టిన ముందుగా శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం, పసుపు కుంకుమను సమర్పించడం అనవాయితీగా వస్తుందని, అమ్మవారిని ఆరాధిస్తే శుభం జరుగుతాదనిఇది మా కుటుంబ సభ్యుల నమ్మకం అని అన్నారు. తమ కుటుంబానికే కాదని ఏవత్తూ మల్కాపురం ప్రజలకుచుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు అమ్మవారి పట్ల అపార నమ్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ సమన్వయ కర్త ఆడారి ఆనంద్ కుమార్, వార్డ్ కార్పోరేటర్లు, వైకాపా నాయకులు, జనసేనా నాయకులు కోనతాతారావు, అంగ ప్రశాంతి, అప్పారావు కుటుంబ సభ్యులు సత్యాల శ్రీనివాసరావు, సత్యాల మహేష్ గ్రామ పెద్దలుతదితరులు పాల్గొన్నారు.

# పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో పాడేరు నుంచి ప్రత్యేక బస్సులో విజయవాడ

## వైఎస్ఆర్సిపి ప్రతినిధుల సదస్సుకు



పాడేరు,అక్టోబర్8,ప్రభాతవార్త

విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సోమవారం జరిగనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల సదస్సుకు పాడేరు నుంచి శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులో వైసిపి ప్రతినిధులు ఆదివారం బయలుదేరి వెళ్లారు. పాడేరు నియోజకవర్గానికి సంబంధించి ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు,మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు, జడ్పిటిసిలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, సోషల్ మీడియా కన్వీనర్లు తదితరులు మొత్తం 25 విభాగాల్లో ఉన్న పార్టీ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. ప్రతినిధులు వెళ్ళే బస్సును ఎమ్మెల్యే జెండా ఊపీ ప్రారంభించి వారితో కలిసి బస్సులో పయనమయ్యారు. సోమవారం ఉదయం 9:30గం.కు ఈ సదస్సు ప్రారంభం కానుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

# మీగడ సత్తిబాబుని పరామర్శించిన బైరా దిలీప్

నక్కపల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త



చిరు ఫ్యాన్స్ ఉత్తరాంధ్ర నాయకులు నక్కపల్లి మండల టిడిపి జిల్లా యూత్ నాయకులు మీగడ సత్యనారాయణమూర్తిని ప్రముఖ రాజకీయ నాయకులు బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి ఆదివారం పరామర్శించారు. సత్తిబాబు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసినదే..! ఈ విషయం తెలుసుకున్న దిలీప్ చక్రవర్తి నక్కపల్లిలో ఉన్న సత్తిబాబు ఇంటికొచ్చి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు పరామర్శించిన వారిలో జనసేన, టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మి శివ కుమారి, కొప్పిశెట్టి వెంకటేష్, కల్లేపల్లి చిన్న అప్పలరాజు, కొప్పిశెట్టి బుజ్జి, గుర్రం రామకృష్ణ, వెలగా శ్రీనివాసరావు, గొర్ల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, మెరుగు నాగేశ్వరరావు, కెవి సత్యనారాయణ, ఆదర్శ విద్యాసంస్థల డైరెక్టర్ నల్లపురాజు రామరాజు, వంగలపూడి గోవిందు, నానేపల్లి రాఘవులు, ఆకేటి శాంతితో పాటు పలువురు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# గిరిజన కాఫీ మహిళలకు బాబుతో నేను కరపత్రాలు పంపిణీ



పాడేరు,అక్టోబర్8,ప్రభాతవార్త

బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలం సంగోడి గ్రామంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు సంగొడి కాఫీ తోటలోకి పనులు నిమిత్తం వెళుతున్న గిరిజన మహిళలకు బాబుతో నేను కరపత్రం అందజేసి అక్రమ కేసులు బనాయించి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబును జైలుకు వైసిపి ప్రభుత్వం పంపించి సిఎం జగన్ కక్ష్య సాధింపు చర్యలు చేస్తున్నారని కరపత్రాలు పంపిణీ చేస్తూ టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాకూరు బాలరాజు, గెమ్మెలి బాలన్న బాకూరు (చిన్న) బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల ప్రయత్నాలు సఫలం కావు

## ఏపికి మరల సీఎం జగన్ -రీజనల్ కో-డైరెక్టర్ వై.వి.సుబ్బారెడ్డి

మాడుగుల, అక్టోబర్ 8, ప్రభాతవార్త




రాష్ట్రంలోని అన్ని పార్టీలు కలిసి ఒక్కటై జగన్మోహన్ రెడ్డిని ఢీకొనేందుకు ప్రయత్నిస్తున్నాయని, కానీ వారి ప్రయత్నాలు సఫలం కావని, ఈ రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని, సుపరిపాలన కొనసాగాలని వైఎస్ఆర్సిపి ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి అన్నారు. ఎందుకు ఆంధ్రకి జగనన్న కావాలి అన్న పార్టీ శ్రేణులకు వివరించే కార్యక్రమంలో భాగంగా ఆదివారం రావికమతం రోలుగుంట మండలాల సచివాలయ కన్వీనర్లు వాలంటీర్లు గృహసారథులు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు తదితరులతో సమావేశం నిర్వహించారు. కొత్తకోట రవి థియేటర్‌లో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కొత్తకోట గ్రామం ప్రధాన జంక్షన్ నుంచి అత్యంత ప్రసిద్ధి చెందిన శివకేశవుల ఆలయానికి భారీ ఊరేగింపుతో వేల్లగా ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మడి దొరబాబు ఆలయం మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అనకాపల్లి జిల్లాలోనే 30 అడుగులతో అతిపెద్ద భారీ మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఆ గణపతి స్వామిని దర్శనం చేసుకున్నారు. సభను ఉద్దేశించి సుబ్బారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 14సం.లు పాటు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రానికి ఎటువంటి ప్రయోజనం చేకూర్చలేదని, పైగా ఆయన ఇచ్చిన హామీలన్నీ అమలకు నోచుకోలేదని అన్నారు. అదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు 98% అమలు అయ్యాయని అన్నారు.బాబు మోసాన్ని చూసి ప్రజలు ఓట్లు వేస్తారా? హామీలు నెరవేర్చిన జగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేస్తారా? అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి వస్తే పథకాలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని హామీ ఇచ్చారు. తమ పార్టీ అమలు చేస్తున్న పథకాలతో పాటు, మరికొన్ని ఇతర పథకాలను చంద్రబాబు కాపీ కొట్టి, వాటిని అమలు చేస్తానని చెప్పి, ప్రజలను మళ్లీ మోసం చేయడానికి సిద్ధపడుతున్నాడని విమర్శించారు. ఎందుకు ఆంధ్రాకి జగనన్నే కావాలి కార్యక్రమంలో మండల స్థాయిలో గల ముఖ్య నాయకులు, జడ్పీటీసీలు ఎంపీపీలు, పార్టీ మండల అధ్యక్షులు ప్రతి గ్రామంలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ఆయా ప్రాంతాలలో వివిధ పథకాల కింద లబ్ధి చేకూరిన వివరాలను పొందుపరుస్తూ డిస్ప్లే బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు ఆ గ్రామ సచివాలయ పరిధిలో పార్టీ పతాకాన్ని ఏర్పాటు చేసి, దానిని ఆవిష్కరించాలని చెప్పారు. అలాగే ప్రతి వైసిపి కార్యకర్త ఇంటి మీద పార్టీ జెండా ఎగరేయాలని చెప్పారు. ఏడు నుంచి తొమ్మిది గంటల వరకు గ్రామంలో ప్రముఖ నాయకులను, గ్రామ పెద్దలను పిలిచి, చంద్రబాబు పాలనకు జగన్మోహన్ రెడ్డి పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని వివరించాలని, అలాగే వారి నుంచి సూచనలు, సలహాలు తీసుకోవాలని సూచించారు. రాత్రికి పార్టీ ముఖ్య నాయకులందరూ అదే గ్రామంలో బస చేసి, మర్నాడు అదే గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన గురించి ప్రజలకు తెలియజేయాలని, జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి వచ్చే ప్రయోజనాల గురించి వివరించాలని సూచించారు. గతంలో చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు ఏ విధంగా విజయవంతం చేశారో, ఈ కార్యక్రమాన్ని కూడా అంతకుమించి దిగ్విజయం చేయాలని సుబ్బారెడ్డి పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ ఎంతమంది కలిసి వచ్చిన జగన్మోహన్ రెడ్డిని ఢీకొనలేరని చెబుతూ.. వైయస్ఆర్సీపీ జెండా కింద బతుకుతున్న మనం, వచ్చే ఎన్నికల్లో ఆ జెండానే విజయ పతాకంగా ఎగరేయాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ బలహీన పడింది కాబట్టే, ఎన్నికల్లో వైసీపీని గెలిపించకపోతే మనమంతా ఉత్సవ విగ్రహాలుగా మారిపోతామని అన్నారు. ఓటు అడిగే హక్కు మనకి మాత్రమే ఉందని, జగన్మోహన్ రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. సభానంతరం ముఖ్య అతిథి సుబ్బారెడ్డిని గజమాలతో శాలువలతో రెండు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు సన్మానించారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు సత్యవతమ్మ ,జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బొడ్డేడి ప్రసాద్, చోడవరం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్య రావు, రావికమతం ఎంపీపీ పైల రాజు రోలుగుంట ఎంపీపీ ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, రావికమతం మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి నాయుడు, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్మడు సత్యదేవ్, రోలుగుంట మండల పార్టీ అధ్యక్షులు అప్పలనాయుడు, మండల కన్వీనర్ బుజ్జి, రావికమతం మండల కన్వీనర్ కంచిపాటి జగ్గారావు, రోలుగుంట జడ్పిటిసి శ్రీనివాస్, రావికమతం జడ్పిటిసి ఆదిమూర్తి, పూర్వ జడ్పిటిసి ఆసరి వాసు గోవిందరావు, కొత్తకోట గ్రామ సర్పంచ్ కోన లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరులో నేడు ఆదివాసీ రాష్ట్ర సదస్సు

పాడేరు,అక్టోబర్8,ప్రభాతవార్త

భారత కమ్యునిస్టు పార్టీ మార్క్సిస్ట్ అధ్యర్వంలో ఈ నెల 9న ఆదివాసీల రాష్ట్ర సదస్సును పాడేరులో నిర్వహిస్తున్నామని సి.పి.ఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ కార్యదర్శి పి.అప్పల నర్స తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కె.లోక నాథం హాజరుకానున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ ఉద్యమ ప్రతినిదులు హాజరౌతారనీ, ఈ సదస్సు సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యాలయంలో జరుగనుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదివాసీ వ్యతిరేక విధానాలపై సమగ్ర చర్చ ఉంటుంది. ఆదివాసీ హక్కులు, చట్టాలు పరిరక్షణే ధ్యేయంగా ఆదివాసీ యువతకు ఉపాధి ఉద్యోగం నియామక ప్రక్రియలో నూరు శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత సాధన, ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా, సమగ్ర అభివృద్ధి ఎజెండాతో సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ సదస్సును జయప్రదం చేయాలని ప్రజలకు, పార్టీ సభ్యులకు అప్పలనర్స కోరారు.

# బాబు అరెస్ట్ నిరసనగా కొవ్వొత్తులతో నిరసన



కొయ్యూరు,అక్టోబర్8,ప్రభాతవార్త

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం పాడేరు ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి నేతృత్వంలో కొయ్యూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఆధ్వర్యంలో కొయ్యూరు మండలం బుదరాళ్ల పంచాయితి బాలరేవుల సుకరాయి తోట, లోయలపాలెం గ్రామాలలో చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతోనేను కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది అలాగే బాలరేవుల గ్రామంలో కొవ్వొత్తులతో ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడిబోయిన సత్తిబాబు, మాజీ మండల తెలుగు రైతు అధ్యక్షుడు వాసం రాంబాబు, జీలకర్ర శ్రీను, బూత్ కన్వీనర్ మాదల బుజ్జిబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాదిగల మరో విశ్వరూప మహా పాదయాత్రను విజయవంతం చేయండి

## యలక మల్లిబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ అనకాపల్లి జిల్లా యువసేన అధ్యక్షుడు

ఎస్.రాయవరం, అక్టోబర్ 8, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా, పాయకరావు పేట నియోజకవర్గం, ఎస్.రాయవరం మండల కేంద్రం, మాదిగ పేటలో ఆదివారం ఎమ్మార్పీఎస్ పాయకరావు పేట నియోజక వర్గ ఇంఛార్జి గంపల చిన రాజు అధ్యక్షతన విశ్వరూప మహా పాదయాత్ర గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లి బాబు మాట్లాడుతూ ఆలంపూర్ నుండి హైదరాబాదు వరకు మాదిగల మరో విశ్వరూప మహాపాదయాత్రను మంద కృష్ణ మాదిగ ఈ నెల 7న ప్రారంభించారు. కావున ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ, వివిధ అనుబంధ సంఘాల నాయకులందరూ పాదయాత్ర కార్యక్రమాల్లో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కృష్ణ మాదిగ పాదయాత్ర వాల్ పోస్టర్స్‌ను విడుదల చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎస్సీ ఎబిసిడిల వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదింప చేయాలని డిమాండు చేశారు. కృష్ణ మాదిగ న్యాయ కత్వం వర్ధిల్లాలని నినాదాలు చేసి, సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు తాతపూడి సత్యనారాయణ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా నాయకుడు కొల్లి చిన్న అప్పారావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా యువసేన కో కన్వీనర్ కుందూరు ప్రవీణ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు దూలపల్లి నానాజీ మాదిగ, చిందాడ చిన అప్పారావు, చిన గుమ్ములూరు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదానికి గురైన టిడిపి యువ నాయకులు మీగడ సత్తిబాబు ని పరామర్శించిన మెగాస్టార్ చిరంజీవి సన్నిహితులు, అల్లు అరవింద్ స్నేహితుడు బైరా దిలీప్ చక్రవర్తి, ఆయనతోపాటు జనసేన నాయకురాలు, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మి శివకుమారి, తెదేపా, జనసేన నాయకులు ఉన్నదృశ్యం... (నక్కపల్లి, ప్రభాతవార్త)

# టీడీపీ ఆరిపోయే దీపం

7వ పేజీ తరువాయి..

భూములు రీసర్వే చేపట్టిందని, గ్రామాల్లో భూములకు డిజిటల్ రికార్డులు నిర్వహించి రైతులకు హక్కు పత్రాలు అందించిం దన్నారు. బ్రిటిష్ హయాం తర్వాత దేశంలో తొలిసారిగా విజయవంతంగా భూములు రీ సర్వే నిర్వహించిందన్నారు. విప్లవాత్మక రీతిలో అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిసో ్తందన్నారు. నిషేధిత జాబితా నుంచి సర్వీసు ఇనాం భూములకు విముక్తి కల్పిస్తోందన్నారు. చుక్కల భూములు, షరతులగల పట్టాలు, అనాధీనం భూముల సమస్యలకు జగనో ్మహన్ రెడ్డి ప్రభుత్వం పరిష్కారం చూపించిందన్నారు.

## 115వ ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా ఆపెరల్ సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 800మంది హాజరు కాగా 400 మందికి కంటి చూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఉచిత కంటి వైద్య శిబిరంతో పాటు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 15మంది కి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 50మంది కి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు మిగిలినవారికి నవంబర్ 26న జరిగే 116వ శిబిరానికి టోకెన్లు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిక పలహారలు భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈసందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్ట్ నర్ దొరస్వామి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం బ్రాండిక్స్ ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం.

## ప్రతినిధుల సదస్సుకు బయలుదేరిన తూర్పు నియోజకవర్గ నాయకులు

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

విజయవాడలో సోమవారం జరగనున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల సదస్సుకు విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త ఎంపి ఎంవివి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఆదివారం మద్దిలపాలెం జంక్షన్ తెలుగుతల్లి విగ్రహం నుంచి రోడ్డు మార్గాన పలు వాహనాలపై తూర్పు నియోజకవర్గాన పలు వాహనాలపై తూర్పు నియోజకవర్గం ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఏపీఐఐసీ డైరెక్టర్ మొల్లి అప్పారావు వైసీపీ జిల్లా యువజన నాయకులు, అధ్యక్షులు ఆళ్ల శివగణేష్, పలువురు వార్డు కార్పొరేటర్లు వైసీపీ అధ్యక్షులు ఇంచార్జిలు చేతుల మీదుగా జెండా ఊపి వాహనాలను బయలుదేరింప చేశారు. సోమవారం విజయవాడలో వైయస్సా ఆర్సీపీ ప్రతినిధులు సభ సమావేశంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృ తంగా తీసుకెళ్లడంతోపాటు భవిష్యత్తు ఎన్నికల వ్యూహానికి సంబంధించి జగన్మోహన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారని ఈ సందర్భంగా ఆపార్టీ శ్రేణులు తెలిపారు.

## మర్రివలసలో ఘనంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

ప్రాధాన్యత భవనాలను ప్రారంబించిన ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి ఎంపీ బి వి సత్యవతి సీఎం జగన్ ను చూసి నేర్చుకోవలసింది చాలా ఉంది ఎక్కడ పక్షపాతం లేకుండా అందరికీ సంక్షేమాన్ని అందిస్తున్నారన్నారు. గ్రామాలలో నిర్మిస్తున్న ప్రాధానయత భవనాలు దేవాలయాలతో సమానం సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు గ్రామస్తులకు సేవలందించే సేవకులు అని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా దోచుకుని సంక్షామాన్ని మరుగున పడేశారు ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రజలను మాయ మాటాలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి అని రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి తెలిపారు. మాడుగుల నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అని రాష్ట్రంలో అందిస్తున్న సంక్షమం గురించి దేశం అంతా మాట్లాడుకోవడం గమనార్హం అని అనకాపల్లి ఎంపీ సత్యవతి పేర్కొన్నారు. నూతనంగా నిరి ్మంచిన 43లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని 20.80లక్షలతో హెల్త్ వెల్ నేస్ కేంద్రం 24లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర 41లోల రూపాయలతో గ్రామంలోని 353కుటుంబాలకు ఇంటింటికి కుళాయిలు వంటి పనులకు ప్రముఖులు ప్రారంభించారు. వీటితోపాటు వైయస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ ఎంపీపీ రెడ్డి, జగన్‌మెహన్, స్థానిక నాయకులు, ద్వారపూడి శ్రీను, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సేవ్ డెమాక్రసీ, డెమోక్రసీ ఇన్ డేంజర్ అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం విశాఖలోనిఅంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన సేవ్ డెమోక్రసీ ఇన్ డేంజర్ అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా గంటా మాట్లాడుతూ ఈ రౌండు టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం చాలా అద్భుతమని దీన్ని ఏర్పాటు చేసిన ఆడారి కిషోర్ కుమార్‌కి మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ అభినందనలు తెలియజేసుకుంటూ ప్రస్తుతం డెమోక్రసీ ఏ పరిస్థితిలో ఉంది అనే దానిపై చర్చలో భాగంగా ధర్మం నాలుగు కాళ్ళపై నడవాల్సిన పరిస్థితి ఉంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఈ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ఒక్కొక్క కాలు విరిగిపోయి కుంటి కాలుతో నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది దేశంలో గల రాష్ట్రాలలో పరిణామాలు చూస్తుంటే చాలా ఆందోళనకరంగా ఉంది. వేరే రాష్ట్రంలో చూసుకుంటే ఓ దళిత యువకుడిని హింసిస్తే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ దళిత యువకుడికి కాళ్ళు కడిగి నెత్తిన జల్లు కునే సంప్రదాయం ఉన్న ఈ పరిస్థితుల్లో మన రాష్ట్రంలో మాత్రం దళిత యువకుడిని చంపి శవాన్ని పోస్ట్ చేసిన మంత్రిని పక్కన కూర్చోబెట్టుకొని మాట్లాడుకునే ముఖ్య మంత్రి మన రాష్ట్రంలో ఉంది రాష్ట్రంలో డెమోక్రసీకి పూర్వం ఎంతో విలువ ఉండేది అప్పటి ముఖ్య మంత్రులు అందరూ డెమోక్రసీని కాపాడటానికి ఎన్నో సంస్కరణలు చేశారు. కానీ ఇప్పుడు ఈ జగన్ మోహన్‌రెడ్డి నిరంకుశ పాలన వల్ల అనేక విభాగాల ప్రజలందరూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటువంటి సమయంలో తెలుగుదేశ పార్టీ నే కాకుండా జనసేన వామపక్షాలు అన్ని ప్రజా సంఘాలు కలిసికట్టుగా రావాలని కోరుతున్నాను ఈ నియంత పాలనకు చరమగీతం పాడాలి అంటే అన్ని రాజకీయ పార్టీలు అన్ని ప్రజా సంఘాలు ఒకే తాటిపై రావాలని దానికి కావలసిన కార్యాచరణ ప్రణాళిక గూర్చి ఈ సమావేశం ఏర్పాటు చేయడం ఇది ఒక మంచి ప్లాట్ఫారం గా చెప్పుకోవచ్చు ఈ సందర్భంగా బై బై జగన్ జగన్ పాలనకు చరమగీతం పాడాలని అన్ని వార్గల్లో చైతన్యం తీసికోచ్చి రాబోయే రోజుల్లో చేయవలసిన కార్యాచరణ ప్రణాలికను తయారు చేసుకోవాల్సిన అవసరం మనకు ఉంది.

## క్యాన్సర్‌పై అందరికీ అవగాహన ఉండాలి

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

మంచి ఆహార అలవాట్లతోనే క్యాన్సర్ దరిచేరకుండా చేయవచ్చని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. ఆదివారం ఆమె హెచ్ సి జి క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులో ఎంజీఎం పార్కు నుంచి క్యాన్సర్ పై అవగాహన కొరకు స్త్రీల బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మంచి ఆహార అలవాట్లతోనే క్యాన్సర్లు ఎదుర్కొనివచ్చని ఆధునిక యగంలో మనిషి ఫాస్ట్ ఫుడ్‌కు అలవాటు పడి లేనిపోని రోగాలు తెచ్చుకుంటున్నారని తెలిపారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంచి పౌష్టికాహారం తీసికోవాలని ఈ సందర్భంగా నగర మేయర్ ప్రజలకు సూచించారు. హెచ్ సి జీ క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యం ఫ్రెండ్ టుడే, ఫైట్ టుడే, విన్ టుమారో అనే వినూత్న కార్యక్రమంల ద్వారా కా ్యన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అందుకు హాస్పటల్ యాజమాన్యాన్ని మేయర్ అభినందించారు. క్యాన్సర్ కణజాలను ముందే గుర్తించి సరైన చికిత్స అందిస్తే ఎటువంటి ప్రమాధం ఉండదని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ సి జి క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ ఆధ్వర్యంలో వరంగల్ ఫ్యాషన్ ఐకాన్-2023

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:

మన వరంగల్‌లో బ్యూటీ పేజెంట్ (ర్యాంప్ వాక్)ను కోడం కనె ్వన్షన్‌లో ఆదివారం సాయంత్రం 5గంటలకు ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మొదటగా భారతనాట్యం అనేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తదనంతరం ర్యాంప్ వాక్ నిర్వహించారు. ఈ ర్యాంప్ వాక్‌లో వరంగల్ పట్టణంలో ఉన్న అనేకమంది చిన్నారులు తమ తమ స్టైల్‌లో ర్యాంప్ వాక్ చేసి తమ ప్రతిభను చూపించారు. తరువాత వరంగల్ యువత తమ తమ స్టైల్‌లో వినూత్నంగా ర్యాంప్ వాక్ చేసి ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకున్నారు. డా. అనూష , డాక్టర్ శృతి ముఖ్యఅతిధులుగా హాజరై జడ్జిమెంటు నిర్వహించారు. సీఎంఆర్ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించిన ఈ ఫ్యాషన్ ర్యాంప్ వాక్ నగరంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది వరంగల్ ఫ్యాషన్ ప్రియులు తమ ప్రతిభను చూపిం చుకోవటానికి ఇది ప్రత్యేక వేదికగా నిలిచిందనడంలో సందేహం లేదు. యువత తమ తమ స్టైల్ లో ర్యాంప్ వాక్ చేసి తమ ప్రతిభను చూపించి 1.మిస్టర్ సి ఎం ఆర్, 2.మిస్ సిఎంఆర్ 3. సిఎం ఆర్ ప్రిన్సి, 4.సిఎంఆర్ ప్రిన్సెస్ టైటిల్స్ గెలుచుకున్నారు. ఈఫ్యాషన్ సోలో గెలుపొందిన విజేతలకు సిఎం ఆర్ వారు మొదటి బహుమతి 20,000/. రెండవ బహుమతి 10,000/-.మూడో బహుమతి 6,000/- ఇవ్వటం జరిగింది. ర్యాంప్ వాక్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది.

## ఎఎస్ఆర్ జిల్లా ప్రైవేటు ఎలక్ట్రికల్స్,ప్లంబర్స్ అసోషియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



పాడేరు, అక్టోబర్8, ప్రభాతవార్త:

అల్లూరిసీతారామరాజు జిల్లా ప్రైవేటు ఎలక్ట్రికల్స్, ప్లంబర్స్ అసోషియేషన్ నూతన జిల్లా కార్యవర్గ ఎన్నికలు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో జరిగాయి.ఎఎస్ఆర్ నూతన జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులుగా కొట్టగుల్లి రామారావు, కిల్లుకృష్ణబాబు,గౌరవ అధ్యక్షులుగా వి.వెంకటేశ్వరరావు,కె.హరిబాబు, జి.వెంకటరమణ. ఎఎస్ఆర్ జిల్లా అధ్యక్షులుగా మహ్మద్ ఆలీ,ఉపాధ్యక్షులుగా వంతాల గోవిందరావు,కార్యదర్శి ఎడ్లపల్లి పోసుబాబు, ప్రధాన కార్యదర్శిగా సందడి దామోదరం,కోశాధికారిగా మఠం స్వామినాయుడు,ఉప కోశాధికారిగా కె.ఉగాది నాయుడు,ఈ ఎన్నికల కార్యక్రమంలో రాష్ట్ర ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ ప్లంబర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దానేకుల వెంకట సత్యనారాయణఉపాధ్యక్షులు కె.పాల్‌రాజు,కార్యదర్శి బి.మాధన్న,ప్రధానకార్యదర్శికె.శ్రీహరిరావు,అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కె.కోటేశ్వరరావు,పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు అంబల్ల శ్రీనివాసరావు,విజయనగరం జిల్లా ఉపాధ్యక్షులు బి.అప్పలనాయుడు, గంగాధర్,విశాఖపట్నం జిల్లా ప్రతినిధులు నారాయణ,కాళ్ల సత్తిబాబు,శ్రీనివాసరావు,అమదాలవలస శ్రీనివాసరావు,సాలూరు వెంకటేశ్వరరావు తదితరులను ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు,పాడేరు శ్రీ మోదకొండమ్మ ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహచలంనాయుడు,ఎఎంసి చైర్మన్ సూరిబాబు తదితరులు హాజరై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీయన్స్,ప్లంబర్స్ వర్క్‌ర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘంటసాల గీతాలకు నృత్యరూపకాలు ఆదర్శప్రాయం

### -బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి



జగదాంబ, అక్టోబర్ 8,ప్రభాతవార్త

ఘంటసాల పాట వింటే మేను పులకిస్తుందని, ఘంటసాల గీతాలకు నృత్యరూపకాలు ఆదర్శప్రాయమని బిజెపి అధ్యక్షురాలు, మాజీ కేంద్ర మంత్రి డి.పురందేశ్వరి అన్నారు.శనివారం సాయంత్రం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఘంటసాల శతాబ్ది ఉత్స వాల పేరిట చెన్నై ్నకు చెందిన కళాప్రదర్శిని సంస్థ వ్యవస్థాపకురాలు, ఘంటసాల కోడలు పార్వతీరవి నృత్య నిర్ధేశకత్వంలో ఘంటసాల గానంచేసిన శివశంకరీ, రారాకృష్ణయ్యా, రసికరాజ, హరహరహర హరశంభో, శ్రీకృష్ణాముకుందా వంటి గీతాలతో నృత్య రూపకాలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆనందన్ పద్మశ్రీకలైమని అవార్డు గ్రహీత శివమణి చేసిన డ్రమ్స్ వాయిద్య విన్యాసం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యఅతిధిగా పాల్గొన్న బిజెపి అధ్యక్షురాలు డి.పురంధేశ్వరి మాట్లాడుతూ ఎన్టీఆర్, ఎఎన్ఆర్ వంటి అగ్రహీరోలకు గాత్రదానం చేసిన ఘంటసాల పాటలతో నృత్యరూపకంగా దేశ వ్యాప్తంగా ప్రదర్శనలు ఇస్తున్న పార్వతీ రవి అభినందనీయురాలని ప్రశంసించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఉద్యమించిన దేశ భక్తుడు ఘంటసాల అని కొనియాడారు. అనంతరం వివిధ కళా అంశాల్లో సేవలందిస్తున్న ఎబి బాలకొండలరావు, వేదాంతం రామలింగశాస్త్రిలను ఘంటసాల స్మారక పురస్కారాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఘంటసాల మరోకోడలు కృష్ణకుమారి రతన్, రసజ్ఞ వేదిక అధ్యక్షులు డా.జి.రఘు రామారావు, డా.సయ్యద్ రెహ్మాతుల్లా, జాన్స్ మ్యూజిక్ అధినేత ఎఎస్‌జాన్, ఘంటసాల స్పోర్ట్స్ అండ్‌కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, స్వరమాధుర్యం అధ్యక్షులు ఎంవిఆర్ నాగేశ్వరరావు తదితరులు హాజరై ప్రసంగించారు. చివరగా ఫ్లూటిస్ట్ జాన్ సారథ్యంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించాయి.

## బీచ్‌రోడ్డులో అడివిబాపిరాజు 128వ జయంతి

జగదాంబ, అక్టోబర్ 8, ప్రభాతవార్త

ప్రముఖ నవలారచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు, బహుముఖప్రజ్ఞాశాలి కులపతి అడివిబాపిఆజు 128వ జయంతిని పురస్కరించుకుని బీచ్‌రోడ్డులో గల ఆయన విగ్రహం వద్ద అడివి బాపిరాజు మెమోరియల్‌రటస్టు వర్కింగ్ ప్రెసిడెంట్ సన్‌మూర్తి, సభ్యులు వైకెరాజు, ప్రతిభ అడవిరాజు తదితులుకలిసి ఆయన అడివిబాపిరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులరి ్పంచారు. ఈ సందర్భంగా సన్‌మూర్తి మాట్లాడుతూ ఈనెల 8వన 1895లోజన్మించిన వ్యక్తి కులపతి అడివిబాపిరాజు తన జీవితాన్ని కావ్యంగా మలుచుకున్నారని కొనియాడారు.న్యాయకోవిదుడిగా, సినీ ఆర్ట్ డైరెక్టర్‌గా , చిత్రకారునిగా, ప్రముఖ నవలారచయితగా ఆయన సేవలు అమోఘం అని పేర్కొన్నారు.నేటి తరం కళాకారులకు, కవులకు ఆయన ఆదర్శప్రాయుడన్నారు.అడివి బాపిరాజు రచనలతో పాటు ఇతర తెలుగు కవుల రచనలను చాటిచెప్పే దిశలో ఒక గ్రంధాలయాన్ని ఏర్పాటు చేయడానికి తాము ప్రతిపాదిస్తున్నట్టు సన్‌మూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## నక్కపల్లిలో బాబుతో మేము.....



నక్కపల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆదివారం టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పి శెట్టి వెంకటేష్ సారధ్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో బాబుతో మేము అనే కార్యక్రమాన్ని నక్కపల్లి ఎన్టీఆర్ విగ్రహం వద్ద కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. నక్కపల్లిపట్నంతో పాటు ఆయా పార్టీ నాయకులు ఆధ్వర్యంలో గ్రామాల్లో ఈ కార్యక్రమాలను ప్రతిరోజు నిర్వహిస్తున్నారు. ఇదిలానక్కపల్లిలో కొప్పిశెట్టి వెంకటేష్‌తోపాటు పార్టీ నాయకులు గింజల లక్ష్మణరావు, గోసల చిన్న తాతారావు, శ్రీకాంత్, మెరుగు నాగేశ్వరరావు, వైబోయిన రమణ, దేవర సత్యనారాయణ, అయినంపూడి అప్పలరాజు, కుంచె మధు, పల్లా రాంబాబు, గింజల శ్రీనివాసరావు, పొడగట్ల రమణ, దివాణం, వెలగా శ్రీనివాసరావు, కొప్పిశెట్టి కొండబాబు, కొప్పిశెట్టి బుజ్జి, కురందాసు నూకరాజు, మీసాల ఉమామహేశ్వరరావు, కొప్పిశెట్టి వీరబాబు అద్దూరి లోవరాజు, కర్రీ వెంకట సత్యనారాయణ, పెద్దిరెడ్డి రమేష్, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, రాము, నగిరెడ్డి వెంకటరమణ, అద్దూరి భూషణం, నున్న కాశీ విశ్వనాథ్, టైలర్ అప్పన్న, గిడుతూరి బాబ్జి, పిక్కి గంగరాజు, కోదండరావ్, మడత రాంబాబు, సిరిపల్లి అప్పలరాజు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో పొడుగైన గణనాథునిగా వండర్ బుక్‌లో గాజువాక గణేషుడు

### ధృవీకరణ పత్రాన్ని, పసిడి మెడల్, ప్రశంసా పత్రాన్ని అందించిన వండర్ బుక్ ప్రతినిధి వీరుమామ



గాజువాక, అక్టోబర్ 8,ప్రభాతవార్త

21 రోజులు పాటు భక్తితో పూజలందుకున్న 117 అడుగుల గాజువాక మట్టి పంచముఖ అనంత పంచముఖ మహా గణపతి ప్రపంచంలోనే అతి ఎత్తైన గణనాథునిగా రికార్డులలోకి ఎక్కాడు. ఇప్పటి వరకు మహారాష్ట్రలో బంగారంతో 102 అడుగుల గణేశునికి ఉన్న ఈ రికార్డును గాజువాక గణేసుడు అతిక్రమించి సరికొత్త రికార్డ్ ను అందుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికార ప్రతినిధి వీరుమామ ధృవీకరించి ఆదివారం నుంచి ఈ సరికొత్త రికార్డ్ గాజువాక గణేశుని పేరు మీద ఉంటుందని, నిర్వాహకుడు కోసిరెడ్డి గణేష్, విగ్రహ శిల్పి మహేష్‌ను అభినందించారు. అనంతరం వారికి ధృవీకరణ పత్రం, ప్రశంస పత్రం అందజేశారు.

## వేలంలో రూ.11లక్షల 116కు పలికిన అనంత పంచముఖ మహాగణపతి లడ్డు ప్రసాదం



గాజువాక,అక్టోబర్ 8, ప్రభాతవార్త

గాజువాక లంకామైదానంలో కొలువుదీరిన అనంత పంచముఖ మహాగణపతి లడ్డు ప్రసాదంకు, అనంత పద్మనాభం స్వామి ముత్యాల హారంనకు చివరిరోజు ఆదివారం వేలంపాట నిర్వహించారు. నిర్వాహకులు నిర్వహించిన ఈ వేలంలో 11లక్షల 116 రూపాయలకు లడ్డు ప్రసాదాన్ని, ముత్యాల హారాన్ని లక్ష 50వేలకు పెనుమత్య నిర్మల(చిన్ని) సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లడ్డు ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేస్తామని, హారాన్ని జ్ఞాపకార్థంగా ఉంచుకుంటామని, ఇటువంటి కార్యక్రమంలో తాను పాల్గొవడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత కేఎన్ ఆర్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉంది : జోగి అన్నపూర్ణ దంపతులు



చింతపల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త

చేయూత వారియర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తమ బిడ్డ మొదటి జన్మదినోత్సవ వేడుకను అనాధ పిల్లలు ఉంటున్న నల్లబిల్లి చారిటబుల్ ట్రస్ట్ వసతి గృహంలోని నిర్వహించుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందని స్థానిక గ్రామ నివాసి జోగి, అన్నపూర్ణ దంపతులు అన్నారు. ఈ సందర్భంగా అనాధ పిల్లలకు, విద్యార్థులకు, పరీక్ష అట్టలు, పుస్తకాలు, పెన్నులు, అలాగే ట్రస్ట్‌లో ఉంటున్న వారందరికీ అన్నదానం చేశారు. మొదటి పుట్టినరోజు వేడుకలను మేళ తాళాలతో, లైటింగులు, డీజేల మధ్య జరుపుకుంటున్న ఈ రోజుల్లో, వసతి గృహాలలో ఉంటున్న నిరుపేద, అనాధ పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడమే గాక, అక్కడున్న పిల్లల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. వారందరికీ భోజనం పెట్టడమే తమకు ఆనందమని జోగి, అన్నపూర్ణ దంపతులు అన్నారు. మా ఇల్లు ఆనందంగా ఉంటే మేము మాత్రమే ఆనందంగా ఉంటాం, అదే వసతి గృహాలలో నిరుపేద అనాధ పిల్లలందరూ ఆనందంగా ఉంటే వారితో మేము కూడా ఆనందంగా ఉంటామని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేయూత వారియర్స్ ట్రస్ట్ సభ్యులు, దూనబోయిన రమణ, ఈరెల్లి రాజేష్, ఇందుగ శేఖర్, కిముడు బిలాస్కర్, గంగల శివ, కూనిశెట్టి నానాజీ, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పాస్టర్స్ దినోత్సవం

### మెట్టవీధి గ్రామంలో ప్రపంచ పాస్టర్స్ దినోత్సవం -సంఘస్తులు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు



చింతపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త

ప్రతి ఏటా అక్టోబర్ నెలలో వచ్చే రెండవ ఆదివారం నిర్వహించుకునే ప్రపంచ పాస్టర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చౌడు పల్లి పంచాయతీ బయలు కించంగి మెట్ట వీధి గ్రామంలో ఆదివారం స్థానిక పాస్టర్ అప్పలరాజును సంఘ సభ్యులు ఆయనతో కెక్ కటింగ్ చేయించి శుబాకాంక్షలు తెలిపారు. పాస్టరు రాజు కొసము, ప్రపంచంలో ఉన్న దైవసెవకుల కొసము ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ దైవ సేవకులు (పాస్టర్స్) అందరూ ఏసుక్రీస్తు పిలుపుకు లోబడి పరిచర్య ప్రారంభించి నిందలు, అవమానములు, భరించి, ఆకలి, దుఃఖమును తన ముఖంలో కనిపించనీయకుండా నిత్యము యేసుక్రీస్తు రాజ్యము కోసము సంఘ సభ్యులు క్షెమము కోసము దేవునికి ప్రార్థనలు చేస్తు వారు ఎటువంటి తప్పులు చేయకుండా మంచి మార్గములో అనేక మందిని నడిపిస్తూ,చెడు అలవాట్లు లోను కాకుండా ప్రపంచ ప్రజల రక్షణ కొరకు, నిత్యం ఏసుక్రీస్తును ప్రార్థిస్తున్న దైవజనులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మెట్టవీధి గ్రామ క్రైస్తవ సంఘస్తులు పాల్గొన్నారు.


## ఘనంగా వాసవి క్లబ్ రీజనల్ సమావేశం



మాడుగుల, అక్టోబర్ 8, ప్రభాతవార్త

అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆరవ రీజియన్ సమావేశం ఆదివారం మాడుగుల మండలం జంపిన వాసవి మాత ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. కింతలి గాదిరాయి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో రీజనల్ చైర్మన్ అనప గడ్డ హరినాథ బాబా సౌజన్యలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు జై శ్రీనివాసరావు హాజరయ్యారు పరిశీలనగా ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పుట్ట నానాజీ పాల్గొనగా జోన్ చైర్మన్లు శ్రీనాథ్ మని ఎస్ కన్నయ్య శెట్టి రీజనల్ కార్యదర్శి పీ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు అంతర్జాతీయ వాసవి క్లబ్ సభ్యులు ఎస్ శ్రీను, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్ శ్రీనివాసరావు తదితరులు కూడా ఈ కార్యక్రమానికి హాజరు. సందర్భంగా జనవరి నుంచి ఇప్పటివరకు రీజియన్ పరిధిలో గల వివిధ క్లబ్బులు నిర్వహించిన కాలండర్ కార్యక్రమాలను సమీక్షించి ఉత్తమ క్లబ్బులకు బహుమతులు అందజేశారు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో క్లబ్బు నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించి క్లబ్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రోగ్రాం చైర్మన్‌గా రావాల సతీష్ వ్యవహరించగా స్థానిక క్లబ్ అధ్యక్షుడు అర్జున్ రావు, కార్యదర్శి అనపగడ్డి అప్పారావు, ఆలయ కమిటీ చైర్మన్ పుట్ట మోహన్రావు, పుట్టకొండలరావు, వివిధ క్లబ్బుల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు వారందరినీ ఘనంగా సత్కరించారు. అంతకుముందు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అతిధులకు ఘన స్వాగతం పలికారు.

## గాయత్రి బ్రాహ్మణ సంఘ సమావేశం




మాడుగుల, అక్టోబర్ 8, ప్రభాతవార్త

చోడవరం గణేష్ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు పుత్రేవు శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం గాయత్రి బ్రాహ్మణ భవనంలో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు కందర్ప వెంకట రామేశం, కందర్ప కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత సమా వేశంలో తీసుకున్న నిర్ణయాలపై చర్చించారు. నియోజకవర్గంలో బ్రాహ్మణుల వివరాలు సేకరణ, సభ్యుల సంక్షేమానికి తీసుకోవలసిన చర్యలపై సమావేశం కొనసాగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గుంటూరు సత్యనారాయణ, సంఘం ప్రధాన కార్యదర్శి వింజమూరి శంకర్, కందర్ప మూర్తి, ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, ఎం.ప్రసాద్, రాంబాబు, ఉపాధ్యాయులు దక్షిణామూర్తి, టి.శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

09-10Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:40 AM Page 1



# చీప్‌లిక్కర్ కుంభకోణంలో రూ.41 వేలకోట్ల దోపిడి

**మద్యం షాపుల్లో నో డిజిటల్**
**కరెన్సీ ఇస్తేనే మద్యం, రశీదు కూడా ఇవ్వరు**
**అక్రమ సంపాదన కోసం నాసిరకం మద్యం విక్రయాలు**
**పేదల ప్రాణాలతో సర్కారు ఆటలు**
**మీడియా సమావేశంలో మాజీ మంత్రి 'సోమిరెడ్డి' ఫైర్**



**అమరావతి, అక్టోబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నాసిరకం మద్యం అమ్మకాలతోజగన్‌రెడ్డి ప్రజల ప్రాణాలను తీస్తున్నారని మాజీ మంత్రి సోమిరెడ్డిచంద్ర మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రతి ఇంటికి వెళ్లి నేనే మీ ఆరోగ్యాన్ని కాపాడతానని డబ్బా కొట్టుకుంటున్నారని అన్నారు. ఇంప్లిమెంట్ చేస్తే మాకు ఏం అభ్యంతరం లేదని, వైద్యం అందక ఆశా వర్కర్ ఒక అమ్మాయి మృతిచెందిందని అన్నారు.. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటలకు జగనే సురక్ష అని ప్రచార ఆర్భాటమే తప్ప ఆచరణ శూర్యం అన్నారు వైఎస్సార్ పెట్టిన ఆరోగ్యశ్రీకే దిక్కులేదని అన్నారు.. నెల్లూరులోని అపోలో ఆసుపత్రిలో, కిమ్స్ రెండు ఆసుపత్రుల్లోనూ ఆరోగ్యశ్రీ కేసులు తీసుకోవటం లేదన్నారు. జగనన్న వచ్చాక వద్దు.. మేం తీసుకోం అని అంటున్నారని అన్నారు. విత్‌డ్రా చేసుకున్నారని తెలిపారు. జగన్ చెప్పేదానికి చేసే దానికి సంబంధం లేదన్నారు.. అనేక ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ పేషంట్లను వెనక్కి పంపిస్తున్నారని ధ్వజమెత్తారు. నేడు ప్రజల ఆరోగ్యం పణంగా పెట్టి దాదాపు వేల కోట్లు దోపిడీ జరుగుతోందని అన్నారు. డిజిటల్ ట్రాన్‌సాక్షన్స్ లేవని, ఆంధ్రప్రదేశ్‌లో కరెన్సీ నోట్లు ఇస్తే తప్ప మద్యం ఇవ్వరని అన్నారు. మద్యం షాపుల్లో రసీదులు ఇవ్వరన్నారు..

**అక్రమార్జన కోసం ప్రజల ప్రాణాలు తీస్తారా?:** అక్రమ సంపాదన కోసం నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తారా అంటూ నిలదీశారు. మద్యనిషేధం అంటూ సొల్లు కబుర్లు చెప్పి నేడు నాసిరకం మద్యంతో మహిళల తాళిబొట్లు తెంచుతున్నారని అన్నారు. జగన్ అధికారంలోక రాగానే నేషనల్ , ఇంటర్నేషనల్ మద్యం బ్రాండ్లు రద్దుచేసి, తన బినామీలు, వైకాపా నేతలకు చెందిన డిస్టిలరీల్లో తయారైన నాసిరకం మద్యం విక్రయించి వేల కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. నాలుగున్నరేళ్లలోమద్యంపైనే రూ.92 వేల కోట్లు పిండారని, ఇది మందుబాబుల రక్తమాంసంతో తడిసిన డబ్బులే అని అన్నారు.. ఈ నాసిరకం మద్యం తాగిన వారి నాడీ వ్యవస్థ దెబ్బతిని తల తిరగటం, శరీరం మొతనతం మెలికలు తిరగటం, వాంతులు, మానసిక గందరగోళానికి గురయ్యే విషరసాయనాలు ఉన్నట్టు చెన్నైలోని ఎస్‌జిఎస్ ల్యాబ్ పరీక్షల్లో వెల్లడైందన్నారు. జగన్ ప్రభుత్వం అమ్మే కల్తీ మద్యం, నాటుసారా తాగి పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలో వారం రోజుల వ్యవధిలోనే 26 మంది మృతిచెందారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వందలాదిమంది ప్రాణాలు విడిచారన్నారు. ఒక్క విశాఖ కేజీహెచ్‌లోనే ఏడాదిలో36 మంది చనిపోయారని అన్నారు.

**బాధితులు ఎక్కువ రోజువారీ కూలీలే:** బాధితుల్లో అత్యధిక శాతం బడుగు, బలహీనవర్గాల పేదలే అన్నారు.. వీరు రోజువారీ కూలీలుగా పనిచేస్తూ తమకొచ్చే ఆదాయంలో సగానికి పైగా మద్యంపైనే వెచ్చిస్తున్నారని, దీంతో వారి ఒల్లు గుల్లవుతోందని అన్నారు. ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ, మంచానికి పరిమితమైపోయి అంతకుముందులా ఏ పనీ చేసుకోలేకపోతున్నారని అన్నారు.

బెల్టుషాపులు లేకుండా చేసినతెదేపా ప్రభుత్వం: టిడిపి ప్రభుత్వం బెల్ట్ షాపులను లేకుండా చేసిందని, అనేక మందిపై ఎక్సైజ్ డిపార్టుమెంట్ కేసులు పెట్టి బెల్ట్‌షాపులను నిరోధించిందని అన్నారు.. ఇప్పటి పరిస్థితులకు, అప్పటి పరిస్థితులకు బేరీజువేసుకోవాలన్నారు. రూ.150 మద్యం సీసా రూ.250కి అమ్ముతున్నారని అన్నారు. మద్యం, సారాయి దొరకని, బెల్ట్‌షాపులు లేని పది గ్రామాలు చూపించగలరా? అంటూ తాను చాలెంజ్ చేస్తున్నానని సోమిరెడ్డి సవాల్ విసిరారు.



ఇంద్రకీలాద్రి సిబ్బందిని ఆహ్వానిస్తున్న కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయం ఈవో

## కాణిపాక శ్రీవరసిద్ధి వినాయకునికి పట్టువస్త్రాలు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** స్వయంభూ శ్రీ వరసిద్ది కాణిపాక వినాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం తరపున ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు మరియు ట్రస్ట్‌బోర్డు సభ్యులు పట్టువస్త్రాలు సమర్పించారు. వీరికి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మరియు శ్రీకాణిపాక వరసిద్ది వినాయక ఆలయ ఈవో ఎ.వెంకటేశు ఆలయ మర్యాదలతో స్వాగతించి, శ్రీ స్వామివారి దర్శనానంతరం ఇంద్రకీలాద్రి స్వాగత సిబ్బందికి వేదపండితులు ఆశీర్వచనం చేయగా ఆలయ ఈవో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులకు మరియు ఆలయాధికారులకు స్వామివారి చిత్రపటము, శేషవస్త్రము, ప్రసాదములు అందచేశారు. కార్యక్రమంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, నంబూరి రవి, దేవిశెట్టి బాలకృష్ణ, అనుమోలు ఉదయలక్ష్మి, టి.వేదకుమారి, కాణిపాకం ఆలయ మాజీ చైర్మన్ మోహన్‌రెడ్డి, వైదిక సిబ్బంది లింగంభొట్ల దుర్గాప్రసాద్, మారుతీ యజ్ఞనారాయణ, వేదపండితులు, ఆలయార్చకులు, ఆలయ సహాయ ఈవో ఎన్.రమేష్, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

**నిత్య అన్నదాన పథక విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్య



ఆశీర్వచన మండపంలో కేంద్రమంత్రి మీనాక్షి లేఖి

నిరతాన్నదాన పథకమునకు ఆదివారం గుంటూరుకు చెందిన ఒంటెద్దు చిన్న బాపిరెడ్డి, శేషరత్నం దంపతులు కుటుంబ సభ్యులతో సహా రూ.1,00,116/-లను, విజయవాడ,ఎలక్ట్రిసిటీకాలనీకిచెందిన శాఖమూరు శ్రీనివాస్ రూ.1,00,000/-లను ఆలయాదికారులకు అందచేశారు. వీరికి శ్రీ స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులుఆశీర్వచనంచేసి ప్రసాదము,శేషవస్త్రము అందచేశారు.

**ఆలయంలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు కేంద్ర సాంస్కృతిక మరియు ఎక్స్‌టర్నల్ ఎఫైర్స్ శాఖ సహాయ మంత్రి మీనాక్షి లేఖి రాగా ఆలయా ధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు ఆశీర్వచనాలు అందచేయగా అధికారులు ప్రసాదము శేషవస్త్రము అందచేశారు.

# ఫైబర్‌గ్రిడ్ ఆరోపణలపై ఇదే మా ఛాలెంజ్

**వైఎస్సార్సీ నేతలు సమాధానం చెప్పగలరా?**
**ఒక్కరూపాయి అవినీతి జరగలేదు-రాజకీయ కక్షతోనే తప్పుడు ఆరోపణలు**
**ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**



ఆదివారం ఎపి ఫైబర్‌నెట్ ప్రాజెక్టు వాస్తవాలు..పుస్తకాన్ని విడుదల చేసిన అచ్చెన్నాయుడు, టిడిపి నేతలు

**అమరావతి, అక్టోబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి ఫైబర్ నెట్ ప్రాజెక్టులో ఒక రూపాయి కూడ అవినీతి జరగలేదుని, కానీ రాజకీయ కక్షతోనే వైకాపా నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు.ఆదివారం ఫైబర్‌నెట్‌పై ఖర్చు రూ.280కోట్లు, ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం రూ.900కోట్లు నిజం అవినీతి అబద్ధం' పేరుతో పుస్తకాన్ని విడుదల చేశారు. ఈసందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడారు. ఫైబర్ నెట్‌పై ఆరోపణలు సిగ్గుమాలిన చర్య అన్నారు. ప్రజలకు మేలు చేసిన ప్రాజెక్టుపై నిందలు వేయటం రాజకీయ కుట్రకాదా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలకు నెలకు రూ.149కే ఇంటికి ఇంటర్నెట్, ఫోన్, టివి ఛానళ్ల సౌకర్యం కల్పించామన్నారు. ఎపి ఫైబర్ నెట్ విధానాన్ని అనుసరించాలని ఇతర రాష్ట్రాలకు సైతం కేంద్ర సూచించిందని, ఫైబర్ గ్రిడ్‌పై చేసిన ఖర్చు ఆధారాలతోసహా కళ్లముందే కనపడుతుంటే వైకాపా నేతలు సిగ్గులేకుండా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇది జగన్‌రెడ్డి ముఠా చేసే రాజకీయ కుట్ర కాక మరేంటని అన్నారు. చంద్రబాబు నాయుడు సభలకు వస్తున్న ప్రజా స్పందన చూసి జగన్‌కు ఓటమి భయం పట్టుకుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలిస్తే తనకు శ్రీలంకలో జరిగిన పరిస్థితి తప్పదని భావించే అరెస్టు చేసి ఇన్నిరోజులైనా పైసా కూడ అవినీతి జరిగినట్టు నిరూపించలేకపోయారని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో ఎలాంటి అవినీతి జరగలేదని, ఆ విషయం జగన్‌తోపాటు అందరికీ తెలుసు అన్నారు.. నాలుగున్నరేళ్ల పాలనలో జగన్ అన్ని రంగాలను భ్రష్టుపట్టించారని, అభివృద్ధి లేదన్నారు.. పరిశ్రమలు పెట్టుబడులు రావటం లేదన్నారు..యువతకు ఉపాధి లేక నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలి, వైకాపా పాలనలో అన్ని వర్గాలు నష్టపోయాయని అచ్చెన్నాయుడు అన్నారు.

పార్టీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, ఫైబర్ నెట్‌లో ఒక్కరూపాయి కూడ అవినీతి జరగలేదన్నారు. అవినీతి జరిగిందంటే వైకాపా ప్రభుత్వం నిరూపించాలని సవాల్ చేస్తున్నామన్నారు. ఇంటర్నెట్ ద్వారా టెక్నాలజీని గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించాలనే ఫైబర్‌నెట్ ప్రాజెక్టును నాడు తీసుకొచ్చామని అన్నారు. ఐఎఎస్ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో కమిటీ వేసి సాధ్యా,అసాధ్యాలను పరిశీలించే ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టుపై ముందడుగు వేశామన్నారు. పల్లెల్లో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు నాడు చంద్రబాబు నాయుడు ఫైబర్‌నెట్‌ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారన్నారు. ఫైబర్ నెట్ అండర్ గ్రౌండ్ కేబుల్స్ కోసం రూ.5వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారని, అండర్ గ్రౌండ్ కేబుల్స్‌కు అంత ఖర్చువద్దని కరెంట్ పోల్స్‌ను వినియోగించుకుని ఫైబర్‌గ్రిడ్‌ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రూ.5వేల కోట్ల ఖర్చును రూ.330 కోట్లకు చంద్రబాబు తగ్గించారన్నారు.చివరకు రూ.328 కోట్లకే టెండర్ ఖరారుచేశారన్నారు. ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదని, కేవలం రాజకీయ కక్ష, దురాలోచనతోనే అక్రమ కేసులు మోపుతున్నారని ధ్వజమెత్తారు. టెండర్ అప్రూవ్ చేసిన అధికారి ఏమయ్యారు.. మోనిటరింగ్ చేసిన అధికారి ఏమయ్యారు, సంతకం పెట్టనటువంటి చంద్రబాబు తప్పు కనపడుతుందా? అని అన్నారు. బ్లాక్ లిస్టు చేసిన టెరాసాఫ్ట్ సంస్థకు కాంట్రాక్టు ఇచ్చామని వైకాపా అంటోందని, టెండర్ పిలిచే సమయానికి టెరాసాఫ్ట్ బ్లాక్‌లిస్టులోఉందా? అని ప్రశ్నించారు. ఫైబర్‌నెట్ ఖర్చు రూ.280 కోట్లు ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం రూ.900 కోట్లు. ఆదాయం నిజం-అవినీతి అబద్ధం అని అన్నారు.. ఫైబ ర్‌గ్రిడ్ ప్రాజెక్టులో ఒక్కరూపాయి అవినీతి జరగలేదని, ఛాలెంజ్ చేసి చెబుతున్నామ న్నారు. దీనికి వైకాపా నేతలు సమాధానం చెప్పాలని పయ్యావుల డిమాండ్ చేశారు.

# లాడ్జిలో వ్యభిచారం.. వెబ్‌సైట్ ద్వారా సెక్స్‌వర్కర్ల సరఫరా

**● గుట్టురట్టు చేసిన టాస్క్‌ఫోర్స్**

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో వ్యభిచార గృహాల నిర్వాహకులు తెలివిమీరారు. ఇప్పటి వరకు చాటుమాటుగా కొనసాగిన ఈ గోల్‌మా ల్ వ్యాపారాన్ని ప్రస్తుతం ఓపెన్ మార్కెట్‌గా మార్చడంతో పాటు విటులను ఆకర్షించేందుకు ఏకంగా వెబ్‌సైట్‌ను ప్రారంభించి అంతా ఆన్‌లైన్ సర్వీస్ చేయసాగారు. ఇం దుకు గానూ నాంపల్లిలో ఓ లాడ్జిలో రెండు గదులు అద్దెకు తీసుకుని ఈ దందాను సాగిస్తున్నారు. దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచే సి వ్యభిచార కూపం నిర్వాహకుడితో పాటు ఒక విటుడు మరో ఇద్దరు మహిళా సహాయకులను అరెస్టు చేశారు. ఇదే సమయంలో ఇద్దరు సెక్స్ వర్కర్లను కాపాడి హోం కు తరలించారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు ఆదివారం మీడియాకు వెల్లడించారు. నాంపల్లిలోని నీలోఫర్ ఆసుపత్రి వద్ద గల హోటల్ మెరీడియన్ ఆర్చిడ్‌లో కొంతకాలంగా వ్యభిచారం కొనసాగుతోంది. ఈ హోటల్‌లో రెండు గదుల్లో ఈ బాగోతం జరుగుతోంది. కుత్బుల్లాపూర్‌లోని సలావుద్దీన్ ఖాన్ (29) అనే వ్యక్తి ఇక్కడ వ్యభిచార గృహాన్ని నిర్వహించసాగాడు.

తన దందా బాగా సాగేందుకు ఇతగాడు ఏకంగా ఎనీ టైం కార్ల్ గర్ల్స్ కం పేరిట ఓ వెబ్‌సైట్‌ను నిర్వహించసాగాడు. ఇందులో తనతో పరిచయం అయ్యే వారికి ఒక రాత్రికి మూడు వేల రూపాయల నుంచి నాలుగు వేల రూపాయల వరకు డబ్బులు తీసుకుని సెక్స్ వర్కర్లను పంపించే వాడు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ నేతృత్వంలోని పోలీసు బృందం శనివారం రాత్రి దాడి చేసింది.

ఈ సందర్భంగా సలావుద్దీన్‌తో పాటు ఇర్ఫాన్ (25) అనే విటుడు (ఇతను మలక్‌పేట్ వాసి)లు వారికి సహాయంగా వున్న ఇద్దరు మహిళలు దొరికిపోయారు. ఇదే సమయంలో ఇద్దరు సెక్స్ వర్కర్లు పట్టుబడగా వారిని హోంకు తరలించారు. ఈ సందర్భంగా కండోంలతో పాటు 2200 రూపాయల నగదు, మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం లభించగా వాటిని జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం నాంపల్లి పోలీసులకు అప్పగించారు.



ఆదివారం ఎంసిహెచ్‌ఆర్‌డిలో నిర్వహించిన సిటిజన్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## కండువా మార్చినంత సులభంగా పార్టీలు మారుస్తున్నారు!

**యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉంది**
**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**హైదరాబాద్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** ప్రస్తుతం రాజకీయ నాయకులు భుజాన కండువ మార్చినంత సులభంగా పార్టీలు మారుస్తున్నారని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. రాజకీయాల్లో రూ.కోట్లు లేనిదే ఓట్లు రావనే పరిస్థితి ఉందనీ, ఈ పరిస్థితిలో మార్పు రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఆదివారం ఇక్కడి ఎంసిహెచ్‌ఆర్‌డీలో నిర్వహించిన సిటిజన్ యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి మహమూద్ అలీ, ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ఓ వ్యక్తి పార్టీ మారితే ఆ పార్టీలో ఉండగా వచ్చిన పదవికి సైతం రాజీనామా చేయాలన్నారు. ప్రస్తుత తరుణంలో యువత ఎక్కువ సంఖ్యలో రాజీకాయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాల్లోకి వచ్చేందుకు ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ అవసరం లేదనీ, అయితే, అందులో రాణించాలంటే అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. దీని ద్వారా భవిష్యత్ తరాలకు మరింతగా ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు. నమ్మిన సిద్ధాంతాల కోసం పనిచేసినప్పుడే యువత ఏ రంగంలోనైనా రాణించగలుగుతారన్నారు. సిద్ధాంతాలకు కట్టుబడి చేసే రాజకీయాల వల్ల మాత్రమే ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. చట్టసభల్లో ఫలవంతమైన చర్చలు జరిగి ప్రజలకు ఉపయోగపడే చట్టాలు రూపకల్పన జరగాలన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుత రాజకీయాలలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయనీ, అయితే, ఏ మార్పు జరిగినా అది సమాజ హితం కోసం మాత్రమే పనిచేయాలని ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు.



అగ్ని కీలల్లో చిక్కుకున్న ఆర్టీసి బస్సు

## కోరుట్ల ఆర్టీసి డిపోలో అగ్నిప్రమాదం

**ఆహుతైన బస్సు**
**మూడు లక్షల విలువైన ఫర్నీచర్ దగ్ధం**

**కోరుట్ల, ప్రభాతవార్త:** కోరుట్ల ఆర్టీసీ డిపోలో రాజధాని బస్సులో షాట్ సర్క్యూట్ కారణంతో మంటలు రాజుకొని ఆర్టీసీ బస్సు పూర్తిగా దగ్ధమైన సంఘటన ఆదివారం మధ్యాహ్నం జరిగింది. డిపో మేనేజర్ విజయమాధురి వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి కోరుట్లకు వచ్చిన రాజధాని (ఏసీ) టీఎస్ 21జెడ్ 0074నెంబర్ గల ఆర్టీసీ బస్సు డిపోకు చేరుకుంది. ఆ బస్సును డిజిల్ ట్యాంక్ వద్ద నిలిపి హైండ్‌బ్రేక్ వేశారు. దీంతో డ్రైవర్ సమీపంలో ఒక్క సారిగా షాట్ సర్క్యూట్ జరిగి బస్సులో వేగంగా పెద్ద ఎత్తున మంటలు వ్యాప్తి చెందాయి. దీంతో అలర్ట్ అయిన లీడింగ్ హెడ్ బాలనర్సయ్య బస్సు హైండ్ బ్రేక్ తీసి మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా తన చేతులకు గాయాలయ్యాయి. మరో ఆర్టీసీ బస్సుతో ఆ బస్సును బంక్ ప్రాంతం నుండి ముందుకు కదిలించే ప్రయత్నం చేసినప్పటికీ బస్సు కదలలేకపోయింది. దీంతో డిపో సిబ్బంది మంటలు ఆరే ్ప ప్రయత్నం చేసినప్పటికీ మంటలు పెద్ద ఎత్తున చెలరేగడంతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చామన్నారు. ఫైరింజన్ వచ్చేలోపు బస్సుతో పాటూ డిజిల్ బంక్ వద్ద ఉన్న మిషన్‌తో పాటూ ఫర్నీచర్ అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో సుమారు 55లక్షల విలువ గల బస్సుతో పాటూ 3లక్షల ఫర్నీచర్ ధ్వంసం అయినట్లు మేనేజర్ వివరించారు.

**నిర్లక్ష్యం వహించిన ఫైర్ సిబ్బంది?**

ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ బస్సు అగ్ని ప్రమాదానికి గురైందని ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందించిన సుమారు 30నిమిషాల నుండి 45నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలానికి ఫైరింజన్ రావడంతో పూర్తి స్థాయి బస్సు అగ్నికి ఆహుతికాగా ఫర్నీచర్ సైతం దగ్ధం అయ్యింది. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది కేవలం 10నిమిషాల లోపే మంటలను ఆర్పినప్పటికీ, 10కిలోమీటర్ల దూరంలో ఫైర్ స్టేషన్ ఉన్నా 10 కిలోమీటర్ల దూరంనుండి రావడానికి నిర్లక్ష్యంగా అరగంటకు పైగా పట్టడంతో ప్రమాద తీవ్రత పెరిగిందని పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

# త్వరలో రెవెన్యూ శాఖలో పదోన్నతులు

**ఇటీవలే సీనియర్ అసిస్టెంట్లకు డిప్యూటీ తహసీల్దార్లుగా డిపిసి ఆమోదం**

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖలో త్వరలో జూనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు లభించనున్నాయి. ఇటీవలే ఆ శాఖలో సీనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న 838 మందికి డిప్యూటీ తమసీల్దార్లుగా పదోన్నతి దక్కింది. దీనికి సంబంధించి శాఖాపరమైన పదోన్నతుల కమిటీ రూపొందించిన జాబితాకు ఇటీవల భూ పరిపాలన శాఖ ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్ ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా సౌత్ జోన్ పరిధిలో 464 మంది, ఆరోజోన్ పరిధిలో 374 మంది సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు లభించనున్నాయి. 2017'18, నుంచి 2022'23 వరకు సంబంధించిన ప్యానెళ్లలోని వారికి పదోన్నతులు దక్కనున్నాయి. దీంతో ఖాళీ కానున్న సీనియర్ అసిస్టెంట్ల స్థానాలను త్వరలో జూనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు ఇవ్వడం ద్వారా భర్తీ చేయనున్నారు. ఇటీవలే నవీన్ మిత్తల్‌తో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతం కుమార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో కంప్యూటర్ ఆపరేటర్లు, హ్యాండ్ హోల్డింగ్స్ పర్సన్స్ వేతన బిల్లులు, ఉద్యోగ క్రమబద్ధీకరణ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ నేపథ్యంలో సీనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న వారికి డిప్యూటీ తహసీల్దార్లుగా పదోన్నతలులు లభించగా, త్వరలోనే జూనియర్ అసిస్టెంట్లకు సైతం పదోన్నతులు లభించనున్నాయి.

ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులు

# ఎన్నికల షెడ్యూల్ లోపే పూర్తి చేయాలి

**సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ, మండల, జిల్లా పరిషత్ పాఠశాలలతోపాటు మోడల్ స్కూల్స్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయుల బదలీలు, పదోన్న తులను ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే పూర్తి చేయాలని వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావుకు ఆయన ఆదివారం లేఖ రాశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్న తులు మధ్యలోనే ఆగిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులను ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎంకి రాసిన లేఖలో నర్సిరెడ్డి కోరారు. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్న తులపై హైకోర్టులో కేసులు ఎక్కువగా పడుతున్నాయని వాటిని నివారించడంలో పాఠశాల విద్య శాఖ విఫలం అవుతుందని సీఎంకి రాసిన లేఖలో నర్సిరెడ్డి గుర్తు చేశారు. బదలీలు పదోన్నతుల గురించి సీఎంగా 2022 మార్చిలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించారని.. తరువాత 2022 ఏప్రిల్‌లో విద్యా శాఖ మంత్రి కూడా ప్రకటించారని గుర్తు చేశారు.

2023 జనవరిలో షెడ్యూల్ విడుదల చేసిన ఇప్పటి వరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉంది తప్ప ప్రక్రియ ముందుకు సాగలేదన్నారు. ఈ నేప థ్యంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్న తుల ను ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు పూర్తి చేయా లని ఆ లేఖలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి కోరారు.

## టికాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఠాక్రేతో కోదండరాం చర్చలు

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఠాక్రేతో టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో పొత్తులు, సీట్ల కేటాయింపుపై చర్చలు జరిపినట్లు సమాచారం. ఇటీవల ఢిల్లీకి వెళ్లిన కోదండరాం ముందుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికలలో టీజేఎస్ కాంగ్రెస్‌తో కలసి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. అనంతరం తాజాగా హైదరాబాద్‌లో కోదండరాం ఠాక్రేతో సమావేశమై రాష్ట్రంలోని ఆరు నియోజకవర్గాలలో టీజెఎస్ బలంగా ఉన్నందున ఆ నియోజకవర్గాలను తమ పార్టీకి కేటాయించాలని కోరినట్లు సమాచారం. తెలంగాణలో కేసీఆర్‌ను ఓడించాలంటే కోదండ రాం సహకారం కూడా అవసరమని భావిస్తున్న కాంగ్రెస్ అధిష్టానం టీజేఎస్ కేటాయించాలని కోరిన సీట్లపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ మేరకు వచ్చే ఎన్నికలలో టీజేఎస్ పోటీ చేయాలని భావిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన లిస్టును ఠాక్రేకు అందజేశారు.

## వీర జవాన్‌కు కన్నీటి వీడ్కోలు

**సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు**

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త :** సిక్కింలో మరణించిన నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని కుమ్మన్‌పల్లి ప్రాంతానికి చెందిన ఆర్మీ జవాన్ ప్రసాద్ అంత్యక్రియలు ఆదివారం సైనిక లాంఛనాలతో పూర్తయ్యాయి. వీర జవాన్‌కు ఆ ప్రాంత ప్రజలు కులమతాలకు అతీతంగా తరలివచ్చి కన్నీటి నివాళి అర్పించారు. అంత్యక్రియల నిమిత్తం వీర జవాన్ భౌతికకాయాన్ని తీసుకుని వస్తున్నారన్న సమాచారం అందడంతో గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. యువకులు త్రివర్ణ పతాకాన్ని చేత పట్టుకుని ఆచన్‌పల్లిలో భారీ బైక్‌ర్యాలీ చేపట్టారు.

వీర జవాన్ ప్రసాద్ అంత్యక్రియలు సైనిక లాంఛనాలతో ఆర్మీ అధికారులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, పోలీస్ కమిషనర్ సత్యనారాయణ జవాన్ కుటుంబ సభ్యులను సందర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆర్మీ అధికారులు సైనిక లాంఛనాలతో నివాళులు అర్పించి గాలిలోకి కాల్పులు జరిపి శ్రద్ధాంజలి ఘటించారు.

## ఎనిమిది కేజీల గంజాయి పట్టివేత

శృంగవరపుకోట, అక్టోబర్ 8 ప్రభాతవార్త



స్థానిక రైల్వేస్టేషన్‌కు వెళ్లే జంక్షన్ వద్ద ఇద్దరు వ్యక్తుల దగ్గర గంజాయిని స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తారకేశ్వర రావు తెలిపారు. ఆదివారం రాత్రి పదిగంటల సమయంలో రైల్వేస్టేషన్ జంక్షన్ వద్ద దాడులు నిర్వహిస్తుండగా మధ్యప్రదేశ్‌కు చెందిన విక్కీ, రాధేశ్యామ్ అనే ఇద్దరు గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. వీరిద్దరి దగ్గర ఎనిమిది కేజీల గంజాయి ప్యాకెటను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ దాడులలో పోలీసు సిబ్బందితో పాటు ఎస్‌కోట ఎస్ఇబి సిబ్బంది, తహసీల్దార్ శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల సాధనకై ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర

కురుపాం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



నియోజకవర్గ కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో వందలమంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ ఉన్నత చదువుల నిమిత్తం మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేకపోవడం చాలా అన్యాయమని ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర బృందం ఖండించింది. పార్వతీపురం మన్యం జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర ఆదివారం ఏడో రోజుకు కురుపాం మండలానికి చేరుకుంది. మొదటగా యాత్రను గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శ్రీను, అంగన్వాడీ యూనియన్ నాయకులు జె.సరోజా, ఎం.మీనాక్షి, టి.శోభారాణి, ఎం.అన్నాజీ అధ్యక్షతన మండలంలో గల స్థానిక వసతి గృహాలను, విద్యాసంస్థలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు డి.పండు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేసే విధంగా తమ విధానాలను అనుసరిస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యార్థుల భవిష్యత్తుకు మేలు చేసే విధంగా అనేక రకాల సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్న జగనన్న ప్రభుత్వం మెరుగైన విద్యను అందించడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. కళాశాలలో నాన్‌టీచింగ్, లెక్చరర్లను నియమించాలని, సంక్షేమ హాస్టళ్ళకు ప్రహరీ గోడలు నిర్మించాలని, మరుగుదొడ్లు, మంచినీరు, మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకై ఎస్ఎఫ్ఐ చేపడుతున్న పోరాటంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. విద్యారంగ సమస్యలు తీర్చని ఎడల భవిష్యత్తులో పెద్ద ఎతున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కె.రాజు, హెచ్.సింహాచలం, బి.గంగారావు, కె.భాస్కరరావు, అఖిల్, ఉమాశంకర్, అన్నాజీ, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో బాబుతో నేను...

### కరపత్రాలతో ప్రచారం

సీతంపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త



వైకాపా కక్షసాధింపు విధానాలు, తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును అక్రమంగా ఏవిధంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టారనే అంశాల పై పాలకొండ తెదేపా నియోజకవర్గ బాధ్యులు నిమ్మక జయక్రిష్ణ గిరిజన గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. గడచిన 29రోజులుగా నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారు. దీనిలో భాగంగా ఆదివారం మండలంలోని సోమగండి పంచాయతీ పరిధిలోని జోగైనాయుడుగూడ గ్రామంలో బాబుతోనేను కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్లి చంద్రబాబును ఏవిధంగా అక్రమ అరెస్ట్ చేసారో కరపత్రాల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జయక్రిష్ణ మాట్లాడుతు తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ప్రతీ ఒక్కరు ఖండిస్తున్నారన్నారు. వైకాపా చేస్తున్న ఆగడాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో వైకాపాకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. చంద్రన్నకు మద్దతుగా బాబుతో నేను కార్యక్రమం ద్వారా గిరిజన గ్రామాల్లో కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తు నిరసన చేపడుతున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాకు ప్రజలు తగిన బుద్ధిచెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సవరతోట మొఖలింగం, తెదేపా నాయకులు సొదంగ, యూనిట్ ఇన్‌చార్జ్ స్వామినాయుడు, మండంగి కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## టెండర్ల ప్రక్రియ వాయిదా...

సీతంపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త

ఐటిడిఎ పరిధిలోని గిరిజన గురుకులాలు, మినీ గురుకులాలు, కళాశాలలు, వసతిగృహాలకు అవసరమైన కూరగాయలు, పండ్లు, చికెన్ సరఫరాకు సంబంధించి నిర్వహించాల్సిన టెండర్ల ప్రక్రియ ఈ నెల 12వ తేదీకి వాయిదాపడినట్లు ఐటిడిఎ పీవో కల్పనకుమారి తెలిపారు. ఆదివారం దీనికి సంబంధించి వివరాలను వెల్లడించారు. సోమవారం నిర్వహించాల్సిన టెండర్‌లను 12వ తేది మధ్యాహ్నం 3గంటలకు టెండర్‌ల ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. ఈ విషయాన్ని టెండర్‌దారులు గమనించాలన్నారు.

## ఐటిడిఎలో స్పందన

సీతంపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త

స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో ప్రతీవారం మాదిరిగానే సోమవారం స్పందన కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని ఐటిడిఎ అధికారులు తెలిపారు. వివిధ సమస్యలు పరిష్కారం కోసం గిరిజనులు స్పందనను ఆశ్రయించవొచ్చునన్నారు. ఈ అవకాశాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సీఎం జగన్ రాజకీయ జీవితం బోల్తా పడినట్లే

### నియోజక వర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు

నెల్లిమర్ల, అక్టోబర్ 8 ప్రభాతవార్త



సిఎం జగన్మోహనరెడ్డి రాజకీయ జీవితం బోల్తా పడినట్లే నని టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. చంద్రబాబుపై రాజకీయ కక్షతో తప్పుడు కేసులు బనాయించిన పరిస్థితుల్లో జగన్ రాజకీయ పతనాన్ని కొనితెచ్చుకున్నారని అన్నారు. చంద్రబాబు అరెస్టు, రిమాండ్‌లకు నిరసనగా నెల్లిమర్లలో టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్‌ల ఆధ్వర్యంలో నెల్లిమర్లలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం శనివారం నాటికి 26వ రోజుకు చేరింది. ఆదివారం నాడు శిబిరంలో నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఆ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు దీక్ష వహించారు. ఈ శిబిరాన్ని ఉద్దేశించి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ జగన్ కుట్ర రాజకీయాలు, కుహనా రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఈ తరహా రాజకీయాలు ఎంత కాలం నిలవబోవని అన్నారు. జగన్ కక్షసాధింపు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు నెల్లిమర్ల, భోగాపురం మండల కమిటిల అధ్యక్షులు కడగల ఆనంద్‌కుమార్, కర్రోతు సత్యనారాయణ, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదరిస్శ లెంక అప్పలనాయుడు, పసుపులేటి గోపి, అట్టాడ శ్రీధర్ (బుజ్జి), ఎస్‌సి ఎల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, తూర్పుకాపు సాధికార సమితి జిల్లా చైర్మన్ చింతపల్లి రమణ, రైతు విభాగం నాయకులు బొంతు వెంకటరమణ, తాడ్డి సత్యనారాయణ, మండల తెలుగుయువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాస రావు, మండల అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి, రెడ్డి వేణు, కాళ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల ఐక్యతతోనే హక్కుల సాధన

### ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు -జిల్లా అధ్యక్షుడుగా ఉమామహేశ్వరరావు ఎన్నిక

విజయనగరం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



విశ్వబ్రాహ్మణ కులస్థులు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకునేందుకు ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాలాబత్తుల శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని రోటరీ క్లబ్‌లో సంఘం జిల్లా నాయకుడు కోసూరి రాంబాబు అధ్యక్షతన ఆదివారం జరిగిన జిల్లా మహాసభలకు శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలోని జిల్లాల్లోనూ, మండలాల్లోనూ, గ్రామాల్లోనూ ఉన్న విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల వివరాలను తక్షణమే సేకరించి సభ్యత్వాలను నమోదు చేసేందుకు జిల్లా నాయకత్వం చొరవ చూపాలని అన్నారు. సంఘం పటిష్టం చేసేంతవరకు ప్రతి ఒక్కరు కషి చేయాలని అన్నారు, సంఘం నిర్ణయాలను, తీర్మానాలను ప్రతి ఒక్క సభ్యుడికి తెలిసే విధంగా నాయకత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. మైనార్టిలకన్నా అధిక సంఖ్యలో ఉన్న విశ్వబ్రాహ్మణులకు రాజ్యాధికారం కోసం కూడా ప్రయత్నించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూపిందించిన సంక్షేమ పథకాన్ని మిగిలిక 16కులాలతో కలిసి విశ్వకర్మలను, విశ్వబ్రాహ్మణులను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం బాధాకరమని అన్నారు. విశ్వకర్మలకు, విశన్వ బ్రాహ్మణులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి సంక్షేమ పథకాలను చేస్తేనే తమకు సరైన గుర్తింపు నిచ్చినట్లవుతుందని శ్రీనివాసరావు వివరించారు. ఈ మహాసభల్లో జిల్లా కమిటి కార్యవర్గాన్ని రాష్ట్ర కమిటి ఆమోదంతో ప్రకటించారు. విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడుగా కాకినాడ ఉమామహేశ్వరరావును, గౌరవ అధ్యక్షుడుగా అప్పలభక్తుల నరసింహరాజును, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోసూరు రాంబాబును, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సోమశేఖర్, జాయింట్ సెక్రటరీగా వెదురుపర్తి వెంకటఉమాపతి, కోశాధికారిగా మంతిని అప్పలరాజు నియమితులయినట్లు ప్రకటించారు. వారితో శ్రీనివాసరావు పదవీ ప్రమాణస్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, మాజీ అధ్యక్షుడు ఆవుపాటి సాంబశివరావు, రాష్ట్రస్థ నాయకులు కర్రి ధర్మారావు, కాశి సన్యాసిరాజు, మునపర్తి చంటిబాబు, కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు, డిప్యూటీ డిఇఓ పాటోజు బ్రహ్మాజీ, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు కిల్లంపల్లి ఆచారి, ముగడ వెంకటరమణ, శ్రీకాకుళం నాగభూషణరావు, గానుగుల వెంకటరమణ, నందివాడ చిన్నమ్ములు, పెదగాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## 15న సిరిమాను చెట్టు తరలింపు

### పైడితల్లమ్మ దేవస్థానం పూజారి వెంకటరావు వెల్లడి -సిరిమాను చెట్టుకు ఘనంగా పూజలు

నెల్లిమర్ల, అక్టోబర్ 8 ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయితీలోని జరజాప పేటలో గురిన్తంచిన విజయనగరం పైడితల్లి అమ్మవారి జాతరలో ఉత్సవాలను వినియోగించే సిరిమాను చెట్టును ఈ నెల 15వ తేదీ ఉదయం జరజాపుపేట నుంచి విజయనగరానికి ఊరేగింపుగా గట్టి భద్రత మధ్య తరలించనున్నట్లు పైడితల్లి అమన్మ వారి ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు వెల్లడించారు. సిరిమాను చెట్టును జరజాపు పేటలోని తుమ్మ వెంకటరమణ, సన్యాసిరావు (చంటి)ల కళ్లంలో ఉన్నట్లు పూజారి గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు పూజారి వెంకటరావు శనివారం జరజాపుపేట చేరుకుని చెట్టు యజమానులతో మాట్లాడి అంగీకారం తీసుకున్నారు. అనంతరం ఆదివారం ఉదయం 11 గంటలకు అధికారులు, పూజారి, ట్రస్టు బోర్డు సభ్యులుచెట్టు వద్దకు చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాన పూజారి వెంకటరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలోన రావడంతో అట్టహాసంగా జరిగింది ఆ ప్రాంతం అంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పూజారి వెంకటరావు మీడియాతో మాటాన్లదారు. జరజాపు పేటలోని తుమ్మ వారి కళ్లంలో ఉన్న చింతచెట్టును సిరిమానుగా వినియోగించాలని అమ్మవారి చెప్పిన మీదట ఈ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 31న సిరిమాను ఉత్సవం జరుగుతుందని అన్నారు. ఇందుకోసం ఈ నెల 15న ఉదయం 8గంటలకు మళ్ళీ జరజాపుపేట చేరుకుని చెట్టును శాస్త్రోన్తక్తంగా తొలగించి ఊరేగింపుగా నెల్లిమర్ల, పూల్‌బాగ్, నీళ్లట్యాంకు, రింగ్‌రోడ్డు, బాలాజీ, ఆర్‌టిసి కాంప్లెక్స్ మయూరి జంక్షన్, రైల్వేస్టేషన్ వనంగుడి ప్రాంతాల మీదుగా సుద్దవీధికి తరలించనున్నట్లు వెల్లడించారు. 15 నుంచి 31వ తేదీ వరకు వడ్రంగులు, స్థానికులు, భక్తులు సహకారంతో చెట్టును సిరిమానుగా మారుస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చెట్టు యజమానులు తుమ్మ వెంకటరమణ, తుమ్మ సన్యాసిరావు (చంటి), తుమ్మ అశోక్ తదితరులు మాట్లాడుతూ తమ కళన్లంలోని చెటును అమ్మవారి సిరిమాను కోసం కోరడం తమ అదష్టంగా భావిస్తునాన్నమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు తమ కుటుంబానికి, జరజాపుపేట గ్రామస్తులు ఉండాలని వారు ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. అన్ని రకాలుగా సహకరించదానికి సిద్ధంగా ఉన్నామని వెంకటరమణ, సన్యాసిరావు, అశోక్‌కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ సుధారాణి, మాజీ ఇఓ భానోజీరావు, మాజీ ఎంఎల్‌సి గాదె శ్రీనివాసులునాయుడు, ట్రస్టు బోర్డు సభ్యులు, నెల్లిమర్ల నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, రమణమ్మ దంపతులు, కౌన్సిలర్‌లు అవనాపు సత్యనారాయణ, నల్లి కష్ణవేణి, తుమ్మ భారతి, పాంద్రంకి సత్యవతి, గ్రామ పెద్దలు నల్లి శ్రీను, తుమ్మ నారాయణమూర్తి, పాంద్రంకి సత్యనారాయణ, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, కనకల హైమావతి, మాత సంధ్య, మద్దిల శ్రీనువాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన

పాచిపెంట, అక్టోబర్ 8 ప్రభాతవార్త



దేశీయ సాంకేతిక పరిజ్ఞానంపై ఆదర్శ రైతులకు మండల కేంద్రం అయిన పాచిపెంట పరిసర ప్రాంతాల వంట పొలాల్లో సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో విద్య నభ్యసిస్తున్న ఎంఎస్ స్వామినాధన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు చెందిన విద్యార్థులు అవగాహన కల్పించారు పాచిపెంట మండలంలో పాచిపెంట గ్రామానికి చెందిన ఎ.వెంకటేష్, నేతాజీ వినీత్‌లు బిఎస్‌సి ఫైనల్ ఇయర్ సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో చదువుతున్నారు. విద్యార్థులకు ప్రాక్టికల్ క్లాసులో భాగంగా మండలానికి వచ్చి వ్యవసాయ రంగంలో దేశీయ సాంకేతిక పరిజ్ఞానం పై ఆవశ్యకతను వాటి వల్ల కలిగే ప్రయోజనాలు గురించి రైతులకు వివరించారు. మండల కేంద్రంలోని పాచిపెంట సమీపంలో గల వంట పొలాలలనువరిశీలించి రైతులతో గత మూడు రోజుల నుంచి క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఆచరణాత్మకంగా చేసి చూపించారు. రైతులు అవసరాలకు మించి రసాయనాలు వినియోగిస్తున్నారని, రసాయనాల వాడకం తగ్గించి దేశీయ పద్ధతులను కూడా అచరించాలని రైతులకు వివరించారు. మీలాంటి ఆదర్శ రైతులు ఆచరిస్తే మిగిలిన రైతులు కూడా అనుసరిస్తారని అన్నారు. ప్రకతి వ్యవసాయం నప్రాముఖ్యత వివరించి దానిని కూడా రైతులకు ఆచరించమన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

### ప్రకృతి వ్యవసాయం రీజనల్ అధికారి హేమసుందర్

నెల్లిమర్ల, అక్టోబర్ 8 ప్రభాతవార్త



ప్రకతి వ్యవసాయంతో ఖర్చులు ఆదాతో పాటు అదికదిగుబడి సాధించవచ్చని ప్రకతి వ్యవసాయ విభాగం ఉతన్తరకోస్తా రీజనల్ అధికారి హేమసుందర్ అన్నారు. మండలంలోని ఒమ్మి గ్రామంలో ఇందుకు సంబంధించి ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి హేమసుందర్ మాట్లాడుతూ పలు పత్ర ద్రావణం వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు వరిలో వచ్చే తెగుళ్లనుపురుగులను పొడతెగుళ్ల చీడ పీడలను నివారించవచ్చని అన్నారు. రైతు ఎటిఎం మోడల్ వేసుకోవడం వల్ల 365 రోజులు నిరంతరం కూరగాయలు దిగుబడి పొందవచ్చని ఆయన వివరించారు ఇలా చేయడం వల్ల ఆమారంతో పౌష్టిక ఆహారంతో పాటు మంచి నేలలు తయారై చీడ పీడల యాజమాన్యం సులువుగా చేసుకోవచ్చని అన్నారు. ఈ విధంగా చేయడం వల్ల తక్కువ ప్రదేశంలో ఎక్కువ ఆదాయం ఎక్కువ రకాలు పంటలు పండించుకోవచ్చని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయ విభాగం సిబ్బంది సత్యనారాయణ, గాయత్రి, అంబళ్ల రామలక్ష్మి, లక్ష్మి, కష్ణ, దుర్గారావు, సంతోషి, దుర్గ, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబుదే అంతిమ విజయం

### మాజీ ఎంఎల్ఏ డా.అప్పలనాయుడు

గజపతినగరం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



సిఎం జగన్ ఎన్ని కుయుకున్తలు పన్నినా అంతిమ విజయం చంద్రబాబుదేనని టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ ఎంఎల్ఏ డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా గత 26 రోజులుగా గజపతినగరంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరంలో ఆదివారం ఆయన కూర్చున్నారు. ఈసందర్భంగా శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జగన్ కుట్రలను, కుహనా రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికల తర్వాత జగన్ ఇంటిముఖం పట్టకతప్పదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## చంద్రబాబుపై కేసులు రద్దయ్యే వరకు పోరాటం

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ

గజపతినగరం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకష్ణ ఆధ్వర్యంలో 26వ రోజు ఆదివారం గజపతి నగరంలో రిలే నిరాహార దీక్ష శిబిరం కొనసాగింది. ఈ సందర్భంగా శిబిరాన్ని ఉద్దేశించి శివరామకష్ణ మాట్లాడారు. రోజు రోజుకు చంద్రబాబుపై రాష్ట్ర ప్రజలకు సానుభూతి పెరుగుతున్నదని అన్నారు. సిఎం జగన్ కక్ష సాధింపు రాజకీయాల పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, త్వరలో ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. చంద్రబాబుపై కేసు రద్దు అయ్యేవరకు పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అరుణ, మిత్తిరెడ్డి ఈశ్వరరావు, చిన్నంనాయుడు, సత్యనారాయణ, పైడిరాజు, అప్పారావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సాలూరులో చదరంగం పోటీలు

సాలూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్యవైశ్య ధర్మశాలలో రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు కందాల శ్రీనివాసరావు, మార్టిన్ లూథర్‌కింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ పోటీలు స్పాన్సర్ తీగల న ూ ర్య నా రా య ణ, రా మా ను జ న్ మ్యాథ్‌మెటిక్స్ వ్యవస్థాపకుడు రంభ రజనీకాంత్ చేతుల మీదుగా జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. చదరంగం పోటీల్లో పాల్గొన్న క్రీడాకారిలు శ్రీకాకుళం, విజయనగరం పార్వతీపురం విశాఖపట్నం, రాజమండ్రి, చిత్తూరు, విజయవాడ, అనంతపురం తదితర ప్రాంతాలనుండి వచ్చిన 116మంది చదరంగం పోటీల్లో తలపడ్డారు. స్పాన్సర్ సూర్యనారాయణ మాట్లాడుతూ తీగల శ్యామసుందరరావు మెమోరియల్ ద్వారా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో పాల్గొని గెలిచిన క్రీడాకారులకు నగదు పురస్కారంతో పాటు ట్రోఫీను అందిస్తామని తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

## క్విజ్ పోటీల్లో గుర్ల గ్లోబల్ విద్యార్థి ప్రతిభ

గుర్ల, అక్టోబర్ 8 ప్రభాతవార్త



వరల్డ్‌సేన్సస్‌వీక్ సెలబ్రేషన్స్ సంస్థ నిర్వహించిన ప్రతిభ పోటీలలో గుజన్గంగివలసలో ఉన్న గ్లోబల్ పాఠశాల విద్యార్థి తృతీయ బహుమతి సాధించాడు. ఈ మేరకు పాఠశాల కరస్పాండెంట్ రెడ్డి మురళీధర్‌రావు తెలిపారు. ఈ నెలలో ఈ సంస్థ మూడు జిల్లాలకు సంబంధించి ప్రవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జిల్లాలో ఉన్న రఘు ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ రకాల ప్రతిభ పోటీలు నిర్వహించారు. మూడు జిల్లాల నుండి సుమారు 8వందల మంది విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొన్నారు. స్థానిక గ్లోబల్‌లో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి లక్షిత్ మిశ్రా క్విజ్ పోటీలో తృతీయ బహుమతిని సాధించాడు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మురళీధరరావు విద్యార్థిని అబినందించారు. అనంతరం మాట్లాడుతూ కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చున్నారు.

## అవినీతి ప్రభుత్వాన్ని తరమేద్దాం

విజయనగరం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



అవినీతి ప్రభుత్వాన్ని తరిమేద్దాం-ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిద్దాం అనే నినాదంతో ఆదివారం పట్టణంలోని వైఎస్సార్ నగర్‌లో ఇంటింటికీ జనసేన కార్యక్రమం నిర్వహిస్తున్నామని జనసేన నేత గురాన అయ్యలు తెలిపారు. ఈ సందర్భం ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని జనసేన పార్టీ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా జనసేన పని చేసోనందన్నారు. వైసీపీ అధికారంలోకి రాకపోతే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని వైకాపా నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని వారి మాటల్లో నిజం లేదన్నారు. జనసేన టిడిపి కూటమి అధికారంలోకి వస్తే ఏ ఒక్క సంక్షేమ పథకం నిలిపేది లేదని పేదలు, బడుగు, బలహీన వర్గాలను ఆదుకుంటున్న ఏ పథకం ఆగిపోదనీ, ఇప్పుడున్న పథకాలకు మరిన్ని జోడించి వారిని ఆదుకునేలా తమ ప్రణాళికలు ఉంటాయన్నారు. వైసీపీ నాయకులు కుటిల రాజకీయాలను మానుకోవాలన్నారు. సంక్షేమ పథకాలను రద్దు చేస్తామని బెదిరించడం సరికాదన్నారు. విజయనగరంలో సుందరీకరణ పేరుతో అడ్డగోలు సంపాదనకు స్థానిక ప్రజాప్రతినిధి వినూత్న ఆలోచనలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల సొమ్మును విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ నగర్‌కు వచ్చే రోడ్డు, కాలనీరోడ్లు అధ్వాన్నంగా వున్నాయని, వర్షాలు పడితే వాహనాలు తిరగలేని పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి నాయకులు తోట రమేష్, సియ్యాదుల ఝూన్సీ, భరత్, సియ్యాదుల శేఖర్, వార్డు జనసేన నాయకులు పిడుగు సతీష్, పి.రాజ్యలక్ష్మి, డి.రామచంద్రరాజు, కాటం అశ్వని, మాతా గాయత్రి తదితరులు పాల్గొన్నారు

## లోకం ఆధ్వర్యంలో వైకాపా నుంచి జనసేనలోకి..

భోగాపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



నియోజకవర్గం పరిధి డెంకాడ మండలం సింగవరంలో జనసేన పార్టీ నాయకురాలు లోకం మాధవి ఇంటింటికీ జనసేన కార్యక్రమానిన్న చేపట్టారు. ఈ కార్యక్రమంలో సింగవరం గ్రామానికి చెందిన మహిళలు మాధవికి ఘనంగా స్వాగతం పలికారు. నగ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ వచ్చే ఎన్నికల్లో జనసేన ప్రభుత్వానికి ఒక్క అవకాశం ఇవ్వాలని, వైసీపీ ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. సింగవరంలో పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. నీటిసమస్య, పారిశుధ్యం, కాలువలు లేకపోవడం వంటి సమస్యల వలన ప్రజల అవస్థలకు అద్దం పడుతున్నాయన్నారు. అలాగే సింగవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు దాడిశెట్టి శ్రీనివాసు, అనుచరులు, గ్రామానికి చెందిన మహిళలు లోకం మాధవి ఆధ్వర్యంలో సుమారు 50కుటుంబాలు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో జాయిన్ అయిన మహిళలు మాట్లాడుతూ తాము ఎన్నో ఏళ్లనుండి మాధవి సహాయ సహకారాలు, మంచిమనసు చూసి పేదవాడు పెద్దవాడు కావాలనే మనస్తత్వం ఉన్న ఆమెను చూసి జనసేనలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ తామంతా ఒక కుటుంబం అని సింగవరం గ్రామం తనకు సొంత గ్రామమని ఎన్నో ఏళ్లనుండి ఈ గ్రామ ప్రజల సహకారం తమకు వస్తూఉందని, వచేన్న ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి జనసేనను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహంతి మురళి, పిట్టా చిరంజీవి, దాడిశెట్టి శ్రీనివాస్, నడుపూరు రాము, పిట్లా పార్వతి, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ఆనందం: జెడ్పీటీసీ వాకాడ

గరివిడి, అక్టోబర్ 8 ప్రభాతవార్త



స్థానిక శ్రీ వాసవి నిత్య నిర్మల యోగా పీఠం 18వ వార్షికోత్సవ వేడుకలు గరివిడి యోగా కేంద్రంలో ఆదివారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో యోగ గురువులు అల్లం కనకేశ్వర రావు, ఎ,సత్యశ్రీనివాస్ లకు సభ్యులు ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. 18 ఏళ్లుగా యోగా లోతర్ఫీదునిచ్చి అనేక మంది జీవితాల్లో ఆరోగన్య ఆనందాలు విరబూయించిన గురువుల సేవలను సత్కారంతో వారు కొనియాడారు. యోగా కేంద్రంలో ఆదివారం ఉదయం వందలాది మంది శిక్షకులతో నిండిపోయింది. 18ఏళ్ల నాటి ఆరోగ్యం, ప్రస్తుత ఆరోగ్య స్థితిని చూసిశిక్షకులు మురిసిపోయారు. యోగా పీఠం ఆవిర్భానికి మూలపురుషులైన వివిఎస్ఎస్ ఎన్ గుప్తా, ఎ.సత్యశ్రీనవాస్, ఎ.కనకేశ్వరరావు వాకాడ శ్రీనులకు యోగా సభ్యులు కతజ్ఞతలు తెలుపుకున్నారు. యోగాసనాలు, తో యోగా కేంద్రం కళకళలాడింది ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్‌పిటిసి సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ఆనందం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాలెం సర్పంచ్ పి.ప్రమీల, బిజెపి ఉత్తరాంధ్ర ప్రతినిధి దండు శంకర్‌లాల్ శర్మ, కొండపాలెం ఉపసర్పంచ్ బమ్మిడి కార్తీక్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, యోగా పీఠం వ్యవస్థాపకులు వివిఎస్ఎస్ ఎన్ గుప్తా, బ్రహ్మకుమారి లత, సయ్యద్ గఫార్, పి.కుమార్, సీమకుర్తిమురళీ తదితరులు పాల్గొని యోగా ప్రాముఖ్యత , ప్రాధాన్యత వివరించారు

## విఆర్‌ఫర్‌యు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త

విజయనగరం జిల్లాలో గత నాలుగు సంవత్సరాలుగా విఆర్ ఫర్ యు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు , అత్యవసర రక్తదాన శిబిరాలు జరుగుతున్నాయి దీనిలో భాగంగా నగరంలోని విజయ బ్లడ్ బ్యాంకు లో అత్యవసర రక్తదాన శిబిరాన్ని ప్రతి 15 నుంచి 21 రోజులకు ఒక సారి రక్తమార్పిడి చేసుకునే తలసేమియా పిల్లలకు రక్త కొరత ఉందని తెలుసుకుని ఆదివారం ఈ అత్యవసర రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందరన్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కుమార్ నవీన్ మాట్లాడుతూ ప్రతి 15 నుంచి 21 రోజులకు ఒక సారి రక్తమార్పిడి చేసుకోకపోతే ప్రాణాపాయం ఉన్న తలసేమియా పిల్లలకు తమ వంతు సహాయంగా 50 మంది యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మేము సైతం తలసేమియా పిల్లలకు అండగా ఉన్నామంటూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యువజన విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు విజయనగరం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వర్ కౌశిక్, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ శ్రీయరెడ్డి, విజయ బ్లడ్ బ్యాంకు స్టాఫ్ అండ్ మేనేజర్ శివ, పుణ్యమంతుల, అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుమార్‌నవీన్, వలంటీర్‌లు మహేష్, స్వరూప్, శరత్ ,మణీంద్ర, శ్యామ్‌సాయి తేజ తదితరులు పాల్గొన్నారు



# చర్మానికి డీటాక్సింగ్ అవసరం



**ఇప్పుడు స్కిన్ కేర్ రొటీన్ సాధారణమైపోయింది. ఒకదాని తర్వాత ఒకటి బోలెడు ఉత్పత్తులు రాస్తున్నా ఒక్కోసారి ఏదో ఒక సమస్య! అని దూరమవ్వాలంటే చర్మానికీ డీటాక్సింగ్ కావాలంటున్నారు నిపుణులు.**

దీన్నే స్కిన్ ఫాస్టింగ్‌గా కూడా చెప్పొచ్చు. పూజ, డైటింగ్ పేరుతో అప్పుడప్పుడూ ఉపవాసం ఉంటాం కదా! చర్మం విషయంలోనూ అదే చెయ్యాలి. అంటే ముఖం కడిగాక కొద్ది గంటలపాటు దానికి ఏ ఉత్పత్తీ రాయకుండా అలా వదిలేయడమన్న మాట. దీంతో స్కిన్‌కి తనను తాను రిపేర్ చేసుకునే అవకాశం కలుగుతుంది.

- చర్మ సమస్య అనుకోండి.. ఏం చేస్తాం? స్నేహితుల సలహా అడుగుతాం, అవునా! సలహా తీసుకున్నారు సరే. కానీ.. ఇద్దరిదీ ఒకే చర్మతీరు కాకపోతే? సమస్య తగ్గకపోగా పెద్దదవొచ్చు. ఈ విధానంలో చర్మం ఊపిరి పీల్చుకున్నట్లుగా అవడమే కాదు సహజ నూనెలు ఉత్పత్తి చేస్తుంది. దీంతో మీ చర్మతీరేదో తెలుస్తుంది. దానికి అనుగుణంగా తీసుకునే చర్యలు లాభిస్తాయి.
- మీరు వాడే ఉత్పత్తులు సరిగా పనిచేస్తున్నాయో లేదోతెలుసుకోవడానికీ ఇది ఉత్తమ మార్గం. స్కిన్ ఫాస్టింగ్ తర్వాతా చర్మం ఆరోగ్యంగా కనిపిస్తోందంటే ఆ ఉత్పత్తులను కొనసాగించొచ్చు. లేదంటే మార్చుకోవచ్చు.
- బాగా పొడి, సున్నిత చర్మం, యాక్నే వంటి సమస్యలు ఉన్నవారు మాత్రం దీన్ని ప్రయత్నించకపోవడమే మంచిది. వాళ్ల క్రీములను తప్పనిసరిగా కొనసాగించాలి. ఈ పద్ధతిని రాత్రిపూట లేదా ఇంట్లో ఉన్న సమయంలోనే పాటించాలి. సన్‌స్క్రీన్



# ప్రజలకు సేవ చేయాలనే ఆసక్తితో..

**ప్రారంభించి ఏడేళ్ల దాటినా సిబ్బంది నియామకం లేదు. పనిచేసేవారంతా తాత్కాలికంగా వచ్చిన వారే! ఏ సమయంలో ఎక్కడ ఉంటారో వాళ్లకే తెలియదు. అలాంటి ఆరోగ్య కేంద్రం వైపు వచ్చేవారే అరుదు, ఇక సాధారణ ప్రసవాలు చేస్తామంటే నమ్మే దెవరు? అలాంటి నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థితిగతులను మార్చారు ముక్కాల కవిత.**

కవితది ఖమ్మం జిల్లా చిన్నప్పటి నుంచీ చదువంటే ఇష్టం ప్రజలకు సేవ చేయాలనే ఆసక్తితో నర్సింగ్ ఎంచుకున్నారు. అది పూర్తి అయిన వెంటనే ఒక ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా చేరారు. మంచి జీతం, ఇష్టమైన కొలువు. ఇవేవీ ఆకుకు సంతృప్తినివ్వలేదు. గ్రామాల్లోకి వెళ్ళాలి. అక్కడి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనేది ఆమె కోరిక. అందుకే ఉద్యోగం వదిలేశారు. తాత్కాలిక సిబ్బందిగా కుమురంభీం జిల్లాలోని గిన్నెదరి గ్రామంలో స్టాఫ్ నర్సుగా చేరారు. ఆరేళ్లకు పైగా అక్కడ సేవలందించి రోగులకు డాక్టరమ్మ అయ్యారు కవిత. కుటుంబం కోసం మధ్యలో కొన్నాళ్లు విరామం తీసుకున్నారు. భర్త విశ్వేశ్వరరెడ్డి డీఎమ్‌హెచ్‌ఓ ఉద్యోగి. విరామం తర్వాత నరునసగా తన ప్రయాణాన్ని మళ్లీ మొదలు పెట్టాలకున్నారు. పరీక్షలు రాసి పాసై, మంచిర్యాల కుందారం పిహెచ్‌సిలో ఉద్యోగం సంపాదించారు. తర్వాత నస్పూర్ పిహెచ్‌సికి బదిలీ అయ్యారు. ఇక్కడికి వచ్చిన కొత్తల్లో రక్తపరీక్షలు చేయించుకోవడానికి జ్వరానికి , దగ్గుకి మందులు అడగడానికి మాత్రమే రోగులు వచ్చేవారు. ప్రసవాలు చేస్తామంటే అమ్మో ఇక్కడా? అంటు భయపడ్డారు అంటారీమె. ఆలోచిస్తూ కూర్చొని ఉంటే లాభం లేదని ఆశావర్కర్ల సాయంతో గ్రామాల్లోకి వెళ్లడం మొదలుపెట్టారు. గర్భిణులు, వాళ్ల కుటుంబాలతో మాట్లాడి చికిత్స కోసం పిహెచ్‌సికి రావాలని కోరేవారు. వచ్చిన వారితో స్నేహంగా మెలిగి, వారి ఫోన్ నంబర్లు తీసుకునేవారు. వాళ్లతో రోజూ మాట్లాడుతూ సాధారణ ప్రసవం చేయించుకోవాలని చెపేవారు. ఇలా ఆరు నెలల్లో వంద ప్రసవాలు చేసి ప్రభుత్వ విప్ నుంచి ఉత్తమ నర్సు పురస్కారాన్ని అందుకున్నారు.

**అర్ధరాత్రైనా అందుబాటులోకి...** పిహెచ్‌డి పనివేళలు ఉదయం 9 నుంచి 4గం.ల వరకే అయినా అవ సరమైతే రాత్రి వేళల్లోనూ వచ్చి ప్రసవాలు చేసిన సందర్భాలు అనేకం ఈమె చికిత్స అందించే విధానాన్ని మెచ్చి పలువురు బాలింతల కుటుంబసభ్యులు ఆమెకు బహుమతులు ఇచ్చినా సున్నితంగా తిరస్కరించేవారు. తీసుకోవాల్సిందే తప్పదంటూ ఒత్తిడి తెస్తే ఆరోగ్యకేంద్రానికి కావాల్సిన వస్తువులను ఇవ్వవలసినదిగా కోరుతున్న అనే ఈమె సేవలు ప్రశంసనీయమే కదూ. ❑



## చెలి చిట్కా

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి.❑

# వికారంగా అనిపిస్తోందా ?



**గర్భం దాల్చిన మొదటి నెల నుంచే 'అమ్మ'కు కష్టాలు మొదలు. హార్మోనుల్లో మార్పులు చికాకు కలిగిస్తోంటే.. వాంతులు, వికారం నీరసం పరుస్తాయి. ప్రతి చిన్న వాసనా కడుపులో తిప్పేస్తు న్నట్లు చేస్తుంది. ఈ సమస్య తొలి నెలల్లో మరీ ఎక్కువ. దీన్నుంచి తప్పించుకోవాలా..**

**చిట్కాలివిగో!**

ఉదయాన్నే చిన్నగ్లాసు నీటిలో కాస్త నిమ్మరసం, తేనె కలిపి తీసుకోండి.. ఉపశమనంగా ఉంటుంది. ఎక్కడికి వెళుతున్నా నిమ్మకాయనో, దాంతో చేసిన ఎసెన్షియల్ ఆయిల్‌ను కర్చీఫ్‌పై వేసుకొనో తీసుకెళ్లండి. వికారంగా అనిపించినప్పుడల్లా వాసన చూస్తే సరి. సమస్య దూరమవుతుంది.

- ఇలాంటి సమయాల్లో బిస్కెట్లు దగ్గర ఉంచుకోవాలట. కడుపులో తిప్పినట్లుగా అనిపించినప్పుడు చిన్న ముక్క తినేస్తే సరి. నీళ్లు చేదుగా అనిపిస్తున్నాయి కదూ! బలవంగా అనిపించిన ప్పుడు చిన్న ముక్క తినేస్తే సరి.
- నీళ్లు చేదుగా అనిపిస్తున్నాయి కదూ ! బలవంతంగా తాగితేనేమో వెంటనే బయటికి వచ్చేస్తుంటాయి. అలాంట ప్పుడు. ఒకేసారి తాగొద్దు. గుర్తుంచు కొని మరీ కొద్దికొద్దిగా తాగాలి. అప్పుడే శరీరం డీ హైడ్రేట్ కాకుండా ఉంటుంది. నీటిలో పండ్ల ముక్కలు వేసుకుని తాగొచ్చు. మజ్జిగ, జ్యూసులు తీసుకున్నా మంచిదే.
- విటమిన్ బి6 ఈ సమస్యను దూరం చేయగలదు. అరటి పండ్లు, చేప, అవకాడో, బ్రౌన్ రైస్, మొక్కజొన్న, నట్స్‌లో ఇది సమృద్ధిగా దొరుకుతుంది. వీటిని రోజువారీ ఆహారంలో చేర్చు కుంటే సరి. చిన్న అల్లం ముక్కను బుగ్గన ఉంచు కోండి. లేదా ఉదయాన్నే స్పూను అల్లం రసంలో తేనె కలిపి తీసుకున్నా, అల్లం టీ తాగినా ప్రయోజనం ఉంటుంది.
- ఎక్కువ నూనె, కారం ఉన్న ఆహారానికి దూరంగా ఉండాలి. మూడు పూటల లెక్కన కాకుండా తక్కువ మొత్తంలో ఎక్కువ సార్లు తింటే ఆహారం సులువుగా జీర్ణమవుతుంది. ❑







# అందమైన గోటాపట్టీలు


చీరకి, డ్రస్సులకి అదనపు అందాన్ని తెచ్చే గోటాపట్టీ గురించి తెలుసుగా! ఇప్పుడీ గోటాతో చీర అంచులనే కాదు.. మెరిసిపోయే ఉంగరాలని, నుదుటికి అలంకరించుకునే మాంగ్‌టిక్కాలనీ, చేతి పర్సులనీ చేస్తున్నారు. తేలిగ్గా ఉండే ఈ నగలని ఓ చూపుర చూడండి.













# తులసీపత్ర వ్రతం



**వస్తు సేకరణ**

ప్రమాదకరమని చెబుతుండే వారు రమణ మహర్షి. అనేక సందర్భాల్లో ఆచరించి చూపారు. కూడా ఒకసారి ఓ భక్తుడు వెండి కప్పులు, కంచాలు ఇస్తే, ఆయన వెనక్కి పంపించేసి నొచ్చుకో వద్దని చెప్పారు. పక్కనున్న శిష్యుడితో 'మన కప్పులున్నాయి కదా'! అంటూ నవ్వి, కొద్ది దూరంలో ఉన్న కొబ్బరి చిప్పల్ని చూసి తల పంకించారు. అవే వారి కప్పులు. ఖరీదైన సామాన్లను ఆశ్రమంలో పోగుచేస్తే వాటిని కాపలా కాయడానికి శిష్యుల సమయం వ్యర్థమవుతుంది అన్నారోసారి. మరో భక్తుడు రమణులకు వెండి పాదుకల పైన బంగారు పువ్వులు తాపడం చేయించి బహుఆనందంగా ఇవ్వబోతే 'దేవడిచ్చిన కాళ్ల కన్నా ఇవేం ఎక్కువ కాలం పనిచేవ్వు కదా' అన్నారు.

రమణ మహర్షి సహజ సామగ్రితోనే అనేక వస్తువులు రూపొందించేవారు. ఉన్నవ ఇవిరిగిపోతే మరమ్మతులు చేసేవారు. ఒకసారి ఆయన ధరించే గోచీకి చిరుగులు పడ్డాయి. దాన్ని చూస్తూ ఇంద్రికి వెయ్యి కళ్లన్నట్టుగా నా కౌపీనానికి ఎన్ని కళ్లో' అంటు నవ్వి, తుమ్మ ముల్లును సూదిగా చేసి రంధ్రాలను కట్టేశరు. ఒక బక్తుడు పంఖా ఇవ్వబోతే తన చేతులనూ పక్కనే ఉన్న విసనకర్రనూ చూపి.. ఇవి చావా? అన్నారు.



మరోసరి ఒక భక్తురాలు తాను లక్ష తులసీ పత్ర వ్రతం చేయబోతున్నట్టు చెప్పింది. ఆయన ఆందోలనగా వద్దు .. వద్దు తులసీపత్ర వ్రతం చేసే బదులు లక్షసార్లు నీ చేతిని నువ్వుగిల్లుకో న్నారు. లక్ష తులసి ఆకులకు సేకరించేం దుకు లక్ష సార్లు తులసి మొక్కలను గాయపరచొద్దనేది భావం. ఏ రూపంలోనూ ఎవరినీ హింసించకూడదన్నది రమణుల హితబోధ. ❑

ఆధ్యాత్మికం

# షుగర్‌తో డిప్రెషన్ ..

దేశంలోని మెజారిటీ ప్రజలకు తియ్యటి పదార్థాలంటే విపరీతమైన ఇష్టం. కానీ అదే పనిగా తీపి పదార్థాలను తినడం ద్వారా కొవ్వు పెరుగుతందని మనందరికి ఇది వరకే తెలుసు. కానీ ఆశ్చర్యకరంగా తీపి పదార్థా లకు డిప్రెషన్‌కు సంబంధం ఉన్నట్లు బ్రిటిష్ జర్నల్ ఆఫ్ సైకియాట్రీ నివేదిక తలిపింది. అయితే ఆహార పదార్థాల ద్వారా వ్యక్తి స్పందనలు ఉంటాయని తెలిపింది. కాగా రెండు రకాల షుగర్‌లు కీలక పాత్ర పోషిస్తాయి.

1.సింపల్ షుగర్ 2. ప్రాసెస్డ్ షుగర్

**సింపల్ షుగర్ :** కూరగాయలు, పండ్లలో సింపుల్ షుగర్ ఉంటుంది. విటమిన్లు, ఖనిజాలు (మినరల్స్) సమృద్ధిగా లభిస్తాయి.

**ప్రాసెస్ట్ షుగర్:** ఇందులో ఏ విధమైన పోషక విలువలు, కేలరీలు ఉండవు. **ఉదా:** చాక్‌లెట్స్, సాఫ్టడ్రింక్స్ (కూల్‌డ్రింక్స్) అయతే మన శరీరంలో తియ్యటి పదార్థాల చేరాక కార్బోహైడ్రేట్స్‌గా ఉన్న పదార్థాలను గ్లూకోజ్‌లోకి మార్చుతాయి.

అయితే తియ్యగి పదార్థాలు తింటే ఎక్కువ స్థాయిలో దోపమైన్ విడుదల వుతుంది (సంతోషం కలిగించే హార్మోన్) మరోవైపు ఎక్కువ తియ్యటి పదా ర్థాలు తిన్నట్లయితే షుగర్‌ను స్థిరీకరించేందుకు రసాయన చర్యలు జరుగు తాయి. ఈ క్రమంలో ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ సమస్యలతో బాదపడతారని నివేధిక తెలిపింది. కాగా షుగర్ ఎక్కువగా తీసుకుంటే పురుషులతో పోలిస్తే మహిళలు ఎక్కువగా మానసిక సమస్యలు, డిప్రెషన్‌తో బాధపడతారని సైన్స్ రిపోర్ట్ జర్నల్ అధ్యయనం తెలిపింది. అయితే షుగర్ (తీపి పదార్థాలు)ను అప్పుడప్పుడు మితంగా తీసుకుంటే సమస్యలు ఉండకపోవచ్చని నివేదిక తెలిపింది. మరోవైపు షుగర్ సమస్యతో బాదపడేవాళ్లు బాగా జగ్రత్తతో ఉండాలని అధ్యయనకర్తలు సూచిస్తున్నారు. టైప్ 1 డయాబెటిస్ (మధుమేహం) సమస్యతో బాధపడేవారు ఇన్సూలిన్ మార్పులను గమనించాలి. లేకుంటే శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచే జీవక్రియల సమతూల్యత కోల్పోయి డిప్రెషన్ సమస్యకు దారితీయొచ్చని ప్లస్ వన్‌జర్నల్ అధ్యయనం పేర్కొంది. ❑



# వేపతో అందం,ఆరోగ్యం

**మొటిమలు, మచ్చలు.. ఎప్పుడో అప్పుడు ఈ సమస్యలు తప్పవు. అయితే వీటిని తగ్గించడంలో వేప ఎంతగానో ఉపయోగపడతుందన్న విషయం తెలిసిందే. అందులోని యాంటీబయాటిక్ గుణాలు చర్మాన్ని అందంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. కేశ సంరక్షణలోనూ ఉపయోగపడతాయి.**



**స్కిన్ టోనర్..** గుప్పెడు వేపాకులను తీసుకొని రెండు లీటర్ల నీటిలో మరిగించండి. ఆ నీళ్లు ఆకుపచ్చగా మారే వరకు వేడి చేయాలి. ఆమిశ్రమాన్ని ఒక బాటిల్‌లో నిల్వ చేసుకోవాలి. ప్రతి రోజూ స్నానం చేసే నీటిలో కొంచెం ఈ మిశ్రమాన్ని కలపడం వల్ల చర్మ సమస్యలు, మొటిమలు, వైట్‌హెడ్స్‌తో పాటు వయసు ప్రభావంతో వచే ముడతలు కూడా తగ్గుతాయి. దీన్ని స్కిన్ టోనర్‌గానూ వాడచ్చు. వేప నీటిలో ఓ కాటన్ బాల్‌ని ముంచి ప్రతి రోజూ రాత్రి ముఖాన్ని తుడుచుకోండి. దీని వల్ల పిగ్మెంటేషన్, మొటిమలు, మచ్చలు వంటివన్నీ తగ్గిపోతాయి.

**వేప ప్యాక్...** ఓ పది వేపాకులు, దానికి కొన్ని నారింజ తొక్కలను కలిపి కొద్దిపాటి నీటిలో గుజ్జులా మారే వరకు మరిగించండి. దాన్లో కొద్దిగా తేనె, పెరగు, సోయాపాలు వంటివి కలపండి. దీన్ని వారానికి మూడుసార్లు ముఖానికి పట్టించి 15 నిమిషాల తర్వాత కడిగేయండి. ఫలితంగా మొటిమలు, వైట్ హెడ్స్, బ్లాక్ హెడ్స్ వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. ఇది చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తుంది.



**హెయిర్ కండిషనర్....** కొన్ని వేపాకులను తగినన్ని నీళ్లలో వేసి మరిగించండి.. దీన్లో తేనెను కలపండి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి అరగంట తర్వా కడిగేయండి. ఇది జుట్టుకు కండిషనర్‌గా పనిచేస్తుంది. బిరుసుగా ఉన్న జుట్టును పట్టులా మెత్తగా మారుస్తుంది. చుండ్రును కూడా తొలగిస్తుంది.

**బెరడుతోనూ...** వేప బెరడు, వేర్లను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని తలకు పట్టించడం వల్ల పేల బాధ తొలగి పోతుంది. దీని వల్ల చుండ్రు కూడా తగ్గుతుంది.

**వేప నూనె...** వేప నూనెను కొన్ని రకాల సబ్బులు, షాంపూలు, లోషన్స్, క్రీమ్స్ వంటి వాటిలో ఉపయోగిస్తారు. దీనికి చర్మాన్ని లోపలి నుంచి శుభ్రం చేసే గుణం ఉంటుది. దీనివల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. జుట్టు మెరుస్తూ ఉంటుంది.



**పొడి చర్మానికి...** చర్మం పొడిబారిపోతోందా? వేప ప్యాక్‌ని ప్రయత్నించండి. వెంటనే ఫలితం కనిపిస్తుంది. వేప పొడిలో కొన్ని చుక్కల గ్రేప్ సీడ్ ఆయిల్‌ని కలపండి. దీన్ని మిశ్రమంలా చేసి ముఖానికి పట్టించండి. రెండు, మూడు నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేయండి.

**పొడవాటి జుట్టుకు...** వేపాకుల పొడిని తరచూ ఉపయోగిస్తూ ఉంటే కుదుల్లలోని ఇన్ఫెక్షన్లలన్నీ దూరమవుతాయి. వేప నూనెను తలకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గి పొడవుగా పెరుగుతుంది. దీంతోపాటు జుట్టు చిట్లిపోవడం కూడా తగ్గుతుంది. ❑

## 26వ రోజు రిలే నిరాహార దీక్ష.. శిబిరంలో రెడ్డిక సాధికార సమితి సభ్యులు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా బస్టాండ్‌లో చేపడుతున్న 26 రిలేనిరాహారదీక్ష శిబిరంలో రెడ్డిక సాధికార సమితి సభ్యులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆదేశాల మేరకు చేతులకు సంకెళ్లు దీక్ష చేస్తున్న సభ్యులకు ర్యాలీగా వచ్చి రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్ కొంద శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. బుద్దెపు మణిచంద్రప్రకాష్‌రెడ్డి, సాడి సహదేవరెడ్డి, ఆశి లీలారాణి, పైల వాసుదేవరెడ్డి, సాడి ఢిల్లీరావు, కూన అన్నపూర్ణ, చినపాన సారధి, కొయ్య సిమ్మయ్య, ఆశి శంకర్‌రెడ్డి, జీరు ధర్మారెడ్డి, పెదిని దుర్యోధనరెడ్డి, దుంగు వెంకయ్యరెడ్డి, జీరు దేవదాసురెడ్డి, తిప్పన ఆనంద్‌రెడ్డి, తిప్పన దేవదాసురెడ్డిలు దీక్షలో కూర్చున్నారు.

## చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సభకు పయనం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రస్థాయి ఎన్నికల సన్నాహక సమావేశానికి ఇచ్ఛాపురంనుంచి పలువురు ప్రతినిధులు బయలుదేరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో రాష్ట్ర రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, జిల్లా పబ్లిసిటీ సెల్ చైర్మన్ తాడి ఆదిరెడ్డి, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్, పట్టణ అధ్యక్షులు ప్రకాశరావు పట్నాయక్, మండల అధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, జెఐసి కన్వీనర్ సాలిన ఢిల్లీ, తదితరులు తరలి వెళ్లారు.

## పాఠశాల మరమ్మత్తులకు గ్రామస్తుల వితరణ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త

బొడ్డభాళి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు గత నాలుగేళ్లుగా నాడు నేడు కింద గుర్తించి అభివద్ధి చేసుకోవడంలో గ్రామస్తులు ముందుకు వచ్చారు. లండ శ్రీనివాస్‌రెడ్డి, మరియు యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు విరాళాలు పోగు చేసి మరమ్మతులు చేయిస్తున్నారు. పులి శేషు, బుద్దాల చక్రవర్తి సౌజన్యంతో పెయింటింగ్ పనులు కూడా చేపడుతున్నారు.

## రైతు అవసరాలే వ్యాపారికి ఆదాయం...

### ఎరువులు కృత్రిమ కొరతతో బ్లాక్‌లో విక్రయాలు -తూతూ మంత్రంగా వజబిజిలెన్స్ దాడులు

ఆముదాలవలస, అక్టోబర్ 8 ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి అన్నం పెట్టే రైతన్న నేడు ఎరువులు, పురుగుమందులు కొనలేక పెట్టుబడి భారం పెరిగి అప్పులు ఊబిలో కూరుకుపోతున్నారు. రైతు దేశానికి వెన్నెముకని నేతలు బహిరంగ సమావేశాల్లో ఊదరగొడుతున్నప్పటికి వాటి అమలు తీరు అధ్వాన్నంగా ఉంది. రైతుల అవసరాలను ఆసరాగా తీసుకుని ఎరువుల విక్రయ ట్రేడర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అమాయకులైన రైతులను మోసం చేస్తున్నట్లు తెలిసింది. కత్రిమ కొరత సష్టించి అదనపు ధరలకు వాటిని విక్రయిస్తున్నప్పటికి చర్యలు తీసుకోవల్సిన అధికారులు ధతరాష్ట్ర పాలన సాగిస్తున్నట్లు తెలిసింది. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, పురుగు మందు కొనుగోలు చసి బిల్లులు అడిగినప్పటికీ వారిని హేళన చేస్తూ బిల్లులు లేవంటూ తెగేసి చెబుతున్నట్లు రైతులు వాపోతున్నారు.

**రిటైలర్ల సిండికేట్.....**

మార్కెట్‌లో ఎరువులు, పురుగు మందులు కత్రిమ కొరత సష్టించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. యూరియా, పొటాష్ వంటి వాటిపై 100 నుంచి 159 రూపాయల వరకు అధిక మొత్తంలో రైతుల నుంచి వసూలు చేసి వారిని నిలువునా దోచేస్తున్నట్లు ఆవేదన చెందుతున్నారు. వారి అవసరాలు దష్ట్యా వ్యాపారులు రైతును నిలువు దోపిడీకి గురి చేస్తున్నారు. ఎప్పటికప్పుడు వ్యాపార సంస్థలపై విజిలెన్స్ దాడులు నిర్వహించి సరి చేయాల్సిన అధికారులు వారి ఇళ్లకే రికార్డులు పట్టుకెళ్లి మేము సంతకాలు చేయిస్తామనే స్థాయికి వ్యాపారులు ఎదిగారంటే వారి మధ్య ఉన్న లాలూచీ ఏ మేరకు ఉంటుందో ఊహించగలరు.

**బ్లాక్‌లో విక్రయాలు...**

కంపెనీల నుంచి, డీలర్ల నుంచి సబ్ డీలర్లకు వచ్చే ఎరువులు వాటికి కొంత మొత్తంలో మరికొన్ని ఇతర ప్రొడక్టుల సంబంధిత ఎరువులను వారికి అంటగడుతున్నారు. రైతు తంబు పడిన తర్వాత కంపెనీకి ఈ బిల్లులు వెళితే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీ 2వేల రూపాయల వరకు వారికి అందుతుంది. దీన్ని దష్టిలో ఉంచుకుని వ్యాపారులు ఇష్టారాజ్యంగా బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిసింది. నత్రజని ఎరువులను డిమాండను బట్టి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. రైతుల అవసరాలు ఆసరాగా చేసుకుని వ్యాపారులు దోచుకుంటున్నప్పటికీ ఉన్నతాధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కంపెనీలు వ్యాపారులకు అదనపు ప్రోడక్ట్‌లను అంటగట్టడంతో వారిని నిలదీసే అధికారం వ్యవసాయ అధికారులు కోల్పోతున్నట్లు తెలిసింది. బిల్లులు అడిగినప్పటికీ ఇవ్వకుండా ఎరువులు విక్రయించడంపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టవల్సి ఉంది. ఎరువులు బ్లాక్ మార్కెట్‌లో విక్రయించడంలో ఏళ్ల తరబడి పాతుకుపోయిన వ్యాపార టెక్నిక్‌తో రైతులను ఇట్టే మోసం చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. విజిలెన్స్ అధికారులకు సమస్యలు వివరిస్తామని వ్యాపారుల వద్ద చెప్పినప్పటికి ఒక 6ఎ కేసు అవుతుంది, మాకేం అవుతుందని ధీమా వ్యక్తం చేయడం వారు అక్రమ వ్యాపారంలో ఆరితేరిన విధానం తెలుస్తుంది. విజిలెన్స్ అధికారులు జిల్లా వ్యవసాయ అధికారులు వీరిపై దర్యాప్తు నిర్వహించి చర్యలు తీసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## తొగరాంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

ఆముదాలవలస, అక్టోబర్ 8 ప్రభాతవార్త



ఆమదాలవలస మండలం తొగరాంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం జరిగింది. సైబర్ మోసాల కోసం టోల్‌ఫ్రీ నెంబరు 1930, పిఎంజెజెవై, పిఎంఎస్‌బివై ఇన్సురెన్స్‌ల కోసం బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ టోల్‌ఫ్రీ నెంబర్ 14448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎటిఎం కార్డ్సు వలన కలిగే ఉపయోగాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ టి.శ్యామల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సిఎఫ్ఎల్ సిబ్బంది సిహెచ్.వెంకటేష్ (చిన్నూ), రామారావు నిర్వహించారు

## కొత్తూరులో కొమనాపల్లి కుటుంబాన్ని పరామర్శించిన సిరిపురం

కొత్తూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త



మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన కొమనాపల్లి గోపాల దాసునాయుడు (బిఎల్ అడ్వకేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు) ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన సంగతి పాఠకులకు విధితమే. అయితే ఇదే విషయాన్ని తెలుసుకున్న నియోజకవర్గం నేత ప్రముఖ విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు తన అనుచరులతో కలిసి కొమనాపల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి విషయాన్ని తెలుసుకున్నారు. అలాగే పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు కీ.శే.కొమనాపల్లి గోపాల దాసునాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో సిరిపురం తేజేశ్వరరావుతో సహా కొమనాపల్లి సుధాకర్ (హైకోర్టు న్యాయవాది), కె.కాశీబాబునాయుడు, కొమనాపల్లి శ్రీదేవి, తూలుగు హేమలత, సిరిపురం మిత్రబంధ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో జూనియర్ అండర్ 18 ఖో ఖో ఎంపికలు

టెక్కలి, అక్టోబర్ 8 ప్రభాతవార్త




శ్రీకాకుళం జిల్లా జూనియర్ అండర్ 18 ఖోఖో ఎంపికలు ఆదివారం జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు చిట్టి నాగభూషణం, ప్రధాన కార్యదర్శి చిట్టి ఫాల్గుణరావు ఆధ్వర్యంలో సుమారు జిల్లా నలుమూలల నుంచి 180 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఈ ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలు చిత్తూరులో ఈ నెల 22 నుంచి 24 తేదీ వరకు జరుగుతాయి. శ్రీకాకుళం జిల్లా ఖోఖో సంఘం ట్రెజరర్ బాడాన నారాయణరావు, సాదు శ్రీనివాసరావు, షావుకారి నారాయణమూర్తి, టి.ఈశ్వరరావు, నీలాద్రి, తిరుమలరావు, కె.కె.రామిరెడ్డి, రాజా, జి.శ్రీనివాసరావు, రమేష్, కె.ప్రకాష్, జగ్గమ్మ, రఘునాధరావు, జగదీష్, శైలజ, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక జిల్లేడు కషాయం తయారీపై రైతులకు అవగాహన

కొత్తూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త



కొత్తూరు మండలం లబ్బ గిరిజన గ్రామంలో సామూహిక జిల్లేడు కషాయం తయారీ విధానంపై మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం పలువురు గిరిజన రైతులకు అవగాహన కార్యక్రమం జరిగినట్లు ఎంటి సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం వరిలో వచ్చే పోషక లోపాలు, రసం పీల్చే పురుగులు, పొటాష్ లోపం ఉన్నట్లు రైతులు గుర్తింపు చేయడం జరిగిందన్నారు. తక్కు ఖర్చుతో రూపాయి పెట్టుబడి లేకుండా ఈ జిల్లేడు కషాయం వాడడం ఎన్నో ఫలితాలు సాధించవచ్చని ఎంటి సూర్యనారాయణ రైతులకు సూచించారు. వరిలో ముఖ్యంగా పోషక లోపం నివారణకు జిల్లేడు ద్రావణం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే ప్రస్తుతం పొటాష్ బస్తా విలువ రూ.1700లు మార్కెట్‌లో ఉందని కావున రైతులందరూ ఖర్చు లేని ఈ జిల్లేడు ద్రావణాన్ని వాడుకుని ఈ అవకాశాన్ని ప్రతి ప్రకతి వ్యవసాయ సాగు రైతు వినియోగించుకోవాలని ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ లెవల్ 2 గోవిందరావు, ఊసిఆర్‌పి మోహినిలతో సహా పలువురు గిరిజన రైతులు పాల్గొన్నారు.



## బోరుభద్ర మాజీ సర్పంచ్ రాములు మృతి

సంతబొమ్మాళి, అక్టోబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని బోరుభద్ర గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, తెదేపా సీనియర్ నాయకులు వజ్జ రాములు (86) ఆదివారం మతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న రాములు తన స్వగహంలో తుది శ్వాస విడిచారు. బోరుభద్ర పంచాయతీలో మూడు పర్యాయాలు సర్పంచ్‌గా పని చేసిన ఆయన లక్షలాది రూపాయలు విలువ చేసే సొంత స్థలాన్ని ప్రభుత్వం ఆసుపత్రికి దానంగా ఇచ్చారు. దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడుకు ముఖ్య అనుచరుడుగా ఉంటూ పంచాయతీ అభివద్ధికి పాటుపడి ప్రజలందరి మన్ననలు పొందారు. ఈయనకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. రాములు మతి చెందిన విషయం తెలిసిన వెంటనే తెదేపా రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే మండల తెదేపా నాయకులు, గ్రామపెద్దలు సానుభూతి తెలిపారు.

## పలు పరామర్శల్లో పాల్గొన్న ఎంజీఆర్

పాతపట్నం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



పాతపట్నం మండలం కొమనాపల్లి గ్రామానికి చెందిన నెయ్యల రామారావు మాతమూర్తి నెయ్యల వరహాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు. ఆ కుటుంబాన్ని ఎంజీఆర్ ఆదివారం పరామర్శించారు. అలాగే రౌతు లక్ష్మీపురం గ్రామానికి చెందిన శోబ ఎంపీటీసీ ప్రతినిధి రెడ్డి రాజేంద్రప్రసాద్ ఇటీవల మరణించారు. ఆయన కుటుంబ సభ్యులను ఎంజీఆర్ పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన బొచ్చు నారాయణమూర్తి మాతమూర్తి ఇటీవల మరణించారు. ఆమె కుటుంబ సభ్యులను ఎంజీఆర్ పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన నల్లి రాజారావు మాస్టర్ మాతమూర్తి నల్లి దాలమ్మ ఇటీవల మరణించారు. పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సింగుపురంలో బాబుతో నేను కార్యక్రమం

మందస, అక్టోబర్ 8 ప్రభాతవార్త



మందస మండలం సాబకోట గ్రామపంచాయతీ సింగుపురం గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భావన దుర్యోధన ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్ట్ చేసిన విధానాన్ని ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే 9261292612 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇప్పించి చంద్రబాబునాయుడుకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ తమిరి భాస్కరరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, సాబకోట గ్రామ కమిటీ అధ్యక్షుడు సవర జగన్, దొలాయి కష్ణ, కంసు పూర్ణ, బురద పురుషోత్తం, దేబాసిస్ పండా, మంగళపాత్రో, గోపి, బిమ్మో, సవర నాగేంద్ర, సవర పాపారావు, శ్యామ్ బేహరా, మజ్జి తులసీదాస్ పాల్గొన్నారు.

## రాయితీ ధరలతో శాంసంగ్ టీవీ అమ్మకాలు

సరుబుజ్జిలి, అక్టోబర్ 8 ప్రభాతవార్త

గత 17 సంవత్సరాలుగా అంతర్జాతీయంగా నంబవర్ వన్ టీవీ బ్రాండ్‌గా ఉన్న శాంసంగ్ ఎంతగానో ఎదురు చూస్తున్న ఈ రోజు టెలివిజన్స్ విసన్తత్రేణిపై మెగా డీల్స్‌ను ఆరంభించిందని శాంసంగ్ ఇండియా విజువల్ డిస్‌ప్లే బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మోహన్‌దీప్ సింగ్ చెప్పారు. నియో క్యూ ఎల్ఈడీ టీవీ, క్యూ ఎల్ఈడి టీవీ, క్రిస్టల్ 4కె ఐస్మార్ట్ టీవీ, ఓఎల్ఈడి టీవీ క్రిస్టల్ విజన్ 4కె టీవీ క్యూఎల్ఈడి 4కె టీవీ, ది ఫ్రేమ్ టీవీ మరిన్ని శామ్‌సంగ్ టెలివిజన్ శ్రేణి పండుగ సందర్భంగా రాయితీ ధరలలో అందిస్తున్నామన్నారు.

## టెక్కలిలో విధులు బహిష్కరణ

టెక్కలి, అక్టోబర్ 8 ప్రభాతవార్త



టెక్కలి మేజర్ పంచాయతీ పారిశుధ్య, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రికల్ సిబ్బంది మొత్తం మూకుమ్మడి సమ్మెలోకి వెళ్లి నిరసన వ్యక్తం చేస్తూ విదులను బహిష్కరించారు. బకాయి వేతనాలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ సిబ్బంది ఆదివారం విధులను బహిష్కరించారు. ఈ నేపథ్యంలో టెక్కలిలో పంచాయతీ కుళాయిలు ద్వారా తాగునీటి సరఫరా నిలిచిపోగా పారిశుధ్య పనులు నిలిచిపోయాయి. సిబ్బంది మొత్తం సమ్మెలోకి వెళ్లడం చర్చనీయాంశమైంది.

## చంద్రబాబు అక్రమ అరెస్టులతో టీడీపీ విజయాన్ని ఆపలేరు: టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన

ఆముదాలవలస, అక్టోబర్ 8 ప్రభాతవార్త



చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టలతో టీడీపీ విజయాన్ని వైకాపా ప్రభుత్వం ఆపలేదని దీనికి జగన్ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఆదివారం టీడీపీ కార్యాలయం ఎదుట ఆమదాలవలస టీడీపీ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కూన రవికుమార్ మాట్లాడుతూ ప్రతిపక్షనేత చంద్రబాబును అరెస్ట్ చేయించి ఆయనపై తనకున్న పగ, ప్రతీకారం, ఈర్ష్య, ద్వేషం, అసూయను అక్రమ అరెస్ట్ చేసి చూపించుకున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు తప్పు చేశారని అనడానికి ప్రభుత్వం వద్ద గాని, సిఐడి వద్ద గాని ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు లేవని అన్నారు. ఎక్కడా అవినీతి అక్రమాలు చేయని చంద్రబాబుపై జగన్ తాను అవినీతికి పాల్పడి 16 నెలలు జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి అయ్యి కేవలం రాజకీయ కక్షతో చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా జైలుపాలు చేశారని మండిపడ్డారు. మళ్లీ ఉదయించే సూర్యుడిలా చంద్రబాబు తిరిగి వచ్చి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నూకరాజు, తమ్మినేని సుజాత, చంద్రశేఖర్, ఎండు అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అంతరిక్ష వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన రేగిడి పాఠశాల

రేగిడి, అక్టోబర్ 8 ప్రభాతవార్త



రఘు కాలేజీలో జరుగుతున్న వరల్డ్ స్పేస్ వీక్ కార్యక్రమంలో భాగంగా మన నిత్య జీవితంలో ఇస్రో పాత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో రేగిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 8వ తరగతి విద్యార్థిని డి.విష్ణుప్రియ ద్వితీయ స్థానాన్ని సాధించింది. మూడు జిల్లాల నుంచి సుమారు వెయ్యి మంది పైగా విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం వావిలపల్లి లక్ష్మణరావు, మండల విద్యాశాఖ అధికారులు ఎం.వి.ప్రసాదరావు, యరకయ్య, గ్రామసర్పంచ్ కిమిడి రవిశంకర్, విద్యాకమిటీ చైర్మన్ ఎం.రామకష్ణ, సిబ్బంది, సైన్స్ ఉపాధ్యాయులు బి.ఉమామహేశ్వరి, బి.పాపారావులను, అలాగే విద్యార్థిని విష్ణుప్రియలను అభినందించారు.

## పాఠశాల పరిసరాలు అంతా దుర్వాసనే అయినా పట్టించుకునేదెవరు?

వంగర, అక్టోబర్ 8 ప్రభాతవార్త

పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పాఠశాల చుట్టూ పెంటకుప్పలు, రోతలు, మురుగు కాలువలు ఉండడంతో ఇటు విద్యార్థులు, అటు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పక తప్పదు. ఇలాంటి పరిస్థితిలో మండలంలో ఓనెమగ్గూరు గ్రామంలో గల పాఠశాల దుస్థితి ఈ విధంగా ఉన్నప్పటికీ గ్రామంలో ఉన్నా సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. అక్కడ ఎంపీపీ పాఠశాలకు ఆనించి, అంతే కాకుండా రోడ్డుకు ఆనించి పెంట కుప్పలు ఉండడంతో రహదారి మీదుగా వెళ్తున్న ప్రజలు, వాహనాలతో ఇబ్బందులు పడుతున్నామన్న ఆరోపణలున్నాయి. గ్రామంలో చాలా వరకూ ఖాళీ స్థలాలు ఉన్నప్పటికీ, ఆ స్థలాలు వద్దకు పెంట కుప్పలు వేసుకోవల్సిన గ్రామస్తులు రోడ్డుకు పాఠశాలకు మధ్య పెంటలు వేయడంతో విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గత కొన్నేళ్లుగా ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

## అంబేద్కర్ కమ్యూనిటీ భవనానికి స్థలం మంజూరు చేయండి

రాజం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



బుడుమూరు గ్రామ పంచాయతీలో సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి సమక్షంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో గ్రామానికి చెందిన దళిత కులానికి చెందిన పెద్దలు అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ భవనానికి సరిపడే స్థలం కేటాయించాలంటూ దళిత పెద్దలు, గ్రామసర్పంచ్ కింతలి రమావతికి వినతిపత్రం అందజేశారు. ఆమె సానుకూలంగా స్పందించారంటూ స్థానికులు చెబుతున్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ బొడ్డ రవిబాబు, మాజీ ఎంపీటీసీ రేగాన రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు కింతలి కోటేశ్వరరావు, మానవ హక్కుల సభ్యులు కుప్పిలి అప్పన్న, కుప్పిలి కోటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, దళిత యువకులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25

## సత్యం మాస్టారు అమర్ రహే

వంగర, అక్టోబర్ 8 ప్రభాతవార్త

సత్యం మాస్టారుగా అందరికీ పరిచయమైన కొల్లి సత్యన్నారాయణ మాస్టారు మతికి యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బొడ్డేపల్లి మోహనరావు, ఐద్వా జిల్లా పూర్వ కార్యదర్శి బొడ్డేపల్లి కనకలక్ష్మి తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ మేరకు ఆమదాలవలసలో సత్యం మాస్టారు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## శ్రీహరిపురం ఆరోగ్య సురక్షలో 256 మందికి వైద్య పరీక్షలు

వంగర, అక్టోబర్ 8 ప్రభాతవార్త



ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలం శ్రీహరిపురంగ్రామంలో వైద్యాధికారులు 256 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేసినట్లు వైద్యాధికారి దయానా తెలిపారు. ఇందులో బీపీ, షుగర్, హెచ్‌బి, క్యాట్‌రాక్ట్ పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్‌కు కొంత మందిని ఎంపిక చేసినట్లు ఆమె వివరించారు. మహిళలు 157 మంది, పురుషులు 97 మందికి పరీక్షలు నిర్వహించారు. కొంతమందిని ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. అవసరమైన వారికి మందులు సరఫరా చేసినట్లు డాక్టర్ దయానా, సిహెచ్‌ఓ చొక్కాపు రామారావు తెలిపారు. మండలంలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి విధితమే. వైద్య బందాలు కలిసి ఏడు రకాల వైద్య పరీక్షలను నిర్వహించనున్నట్లు వారు చెప్పారు. పరీక్షల అనంతరం గ్రామాల్లోనే సురక్ష శిబిరాలను నిర్వహించి వారికి కావల్సిన వైద్య సహాయాన్ని అందించనున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దయానా, ఈశ్వరరావు, సిహెచ్‌ఓ చొక్కాపు రామారావు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎండిఎం సమస్య పరిష్కారం చేయాలని తహశీల్దార్ వినతి

వంగర, అక్టోబర్ 8 ప్రభాతవార్త



జగనన్న గోరుముద్ద ఎండిఎం సరుకులు పాఠశాల వద్దకు రాకపోవడంతో హెచ్‌ఎంకు సమస్యగా మారిందని ప్రభుత్వం స్కూల్ వద్దకే ఎండియు వాహనం ద్వారా సరుకులు అందించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రం ప్రభుత్వ ఆదేశాలు అమలు కావడం లేదని ఎపిటిఎఫ్ సంఘ సభ్యులు తహశీల్దార్ డి.ఐజాక్‌కు వినతిపత్రం అందించారు. ఎండిఎంకు సంబంధించిన బియ్యం, జాగిరి, రాగి తదితర జగనన్న గోరుముద్ద సరుకులు స్కూల్ పాయింట్ వద్దకు చేరేలా మా సమస్యను పరిష్కారం చేయాలని వారు తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకర్, రామకష్ణ, యశోద, గోవింద, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం

సంతకవిటి, అక్టోబర్ 8 ప్రభాతవార్త



సంతకవిటి మండలం సోమన్నపేట గ్రామానికి చెందిన పాండ్రంగి కేసరినాయుడు, గంధ్రేటి చంద్రశేఖర్, దూబ రేయ్యమ్మలు ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మరణించిన వారి కుటుంబానికి అండగా నిలుస్తానని ఒక్కొక్కరికి 30వేల రూపాయలు చొప్పున ముగ్గురికి 90వేల రూపాయలు ఆర్థికసహాయాన్ని ఆదివారం రాజాంలో మాజీ టీడీపీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కంబాల జోగులు, శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహన్‌రావు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## జెఎన్‌ను వినియోగించుకోవాలి : మంగల ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్

వీరఘట్టం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మండల ప్రత్యేక అధికారి పి.కిరణ్‌కుమార్ గ్రామస్తులకు సూచించారు. మండలంలోని కిమ్మి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య తనిఖీలు చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా గర్భిణీ, ఆర్థోఫిట్, జనరల్, నేత్ర 320 మంది రోగులకు సంబంధించి వైద్యాధికారులు పి.ఉమామహేశ్వరి, ఎస్.నితీష, డి.సాయిప్రియా, వెంకటరమణ తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిమ్మి, గడగమ్మ సర్పంచ్‌లు గురాన రామ్మోహన్‌రావు, ఉదయాన సూర్యనారాయణ, ఎంపిడిఓ జి.జయంత్ ప్రసాద్, సచివాలయ కార్యదర్శులు, వీఆర్వోలు, వైద్య సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయి విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

కోటబొమ్మాళి, అక్టోబర్ 8 ప్రభాతవార్త



ప్రపంచస్థాయి విజన్ ఉన్న నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అన్నారు. మండలపార్టీ అధ్యక్షులు బోయిన రమేష్ ఆధ్వర్యంలోఎన్‌టిఆర్ భవన్ స్థానిక టీడీపీ కార్యాలయ ఆవరణలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ టీడీపీ శ్రేణులు రిలే నిరాహారదీక్షలు చేపడుతున్నారు. ఆదివారం టీడీపీ రజక సామాజికవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొని రిలే నిరాహారదీక్షను చేపట్టారు. ఈ శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రానికి చెందిన ఐఎఎస్ అధికారుల బందం స్కిల్‌పై గుజరాత్ వెళ్లి వాటిని అధ్యయనం చేసి వచ్చిన తర్వాతే మనరాష్ట్రంలో ఏర్పాటు చేసి తద్వారా ఎంతో మందికి శిక్షణ ఇచ్చి తద్వారా వేలాదిమందికి ఉపాధి కలిగిందన్నారు. దీనిపై మూడు పర్యాయాలు కేబినేట్‌లో కూడా చర్చించడం జరిగిందన్నారు. రజక సామాజిక వర్గానికి టీడీపీ పార్టీ పదవులు 500 ఇచ్చారన్నారు. టీడీపీ హయాంలో గణనీయమైన అభివద్ధి సాధించడం జరిగిందన్నారు. సిఐడి చీఫ్ సంజయ్ దేశంలో విలేకర్ల సమావేశం జరపడం ఆశ్చర్యకరమన్నారు. అక్రమంగా ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. స్వర్గీయ ఎర్రన్నాయుడు కుటుంబం ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ప్రాంతం ఎంతో అభివద్ధి సాధించిందన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడుల పనితనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర రజక సాధికార సమితి, రాష్ట్ర కమిటీ సభ్యుడు నౌపడ రామారావు, టెక్కలి నియోజకవర్గం ప్రతినిధి బొమ్మాళి ప్రసాద్, బొమ్మాళి శ్రీను, నౌపడ సింహాచలం, బొమ్మాళి సింహాచలం, మాజీ ఎంపీపీ తర్ర రామకష్ణ, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, రెడ్డి అప్పన్న, నాళ్ల ఆదినారాయణ (చిన్ని), టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, అచ్చెయ్యరెడ్డి, మెట్ట మోహన్, దుబ్బ శివాజీనాయుడు, తంగుడు సునీల్ తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

**భక్తిగీతాలతో అలరించిన చిన్ని....**

రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద మండలం కురుడు పంచాయతీ చౌదరి కొత్తూరు గ్రామానికి చెందిన నాళ్ల ఆదినారాయణ తన పద్యాలు, భక్తిగీతాలతో అందరినీ అలరించారు. అలాగే శిబిరం వద్ద అయ్యప్ప భక్తులు భక్తిగీతాలు ఆలపించారు.



# ఆరంభం అదుర్స్

## వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ బోణీ

### ఆరు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై భారత్ ఘనవిజయం

### ఇండియాను గెలిపించిన కోహ్లీ, కెఎల్ రాహుల్

**చెన్నై:** వన్డే ప్రపంచకప్ 2023లో టీమిండియా శుభారంభం చేసింది. వన్డే క్రికెట్‌లో మరోసారి విశ్వవిజేతగా నిలిచే లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా తొలి అడుగును బలంగా వేసింది. ఆస్ట్రేలియాతో చెన్నై వేదికగా ఆదివారం జరిగిన లోస్కోరింగ్ థ్రిల్లర్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. బౌలింగ్‌లో స్పిన్నర్లు సత్తా చాటగా బ్యాటింగ్‌లో చేజింగ్ కింగ్ విరాట్ కోహ్లీ, క్లాస్ బ్యాటర్ కెఎల్ రాహుల్ సూపర్ బ్యాటింగ్‌తో జట్టుకు విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్ 49.3 ఓవర్లలో 199 పరుగులకు కుప్పకూలింది. స్టీవ్‌స్మిత్, డేవిడ్ వార్నర్ టాప్ స్కోరర్లుగా నిలిచారు. చివర్లో మిచెల్ స్టార్క్ విలువైన పరుగులు జోడించాడు. భారత బౌలర్లలో రవీంద్రజడేజా మూడు వికెట్లు తీయగా కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా రెండేసి వికెట్లు తీసారు. మహమ్మద్ సిరాజ్, హార్దిక్‌పాండ్యా, రవిచంద్రన్ అశ్విన్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 41.2 ఓవర్లలో 4 వికెట్లకు 201 పరుగులు చేసి సునాయాసంగా విజయాన్నందుకుంది. విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ చెలరేగారు. ఆసీస్ బౌలర్లలోజోష్ హాజెల్ వుడ్ మూడు వికెట్లు తీయగా మిచెల్ స్టార్క్ ఓ వికెట్ తీసాడు. 2 పరుగులు, మూడు వికెట్లు: 200 స్వల్ప లక్ష్యఛేదనకు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. 2 పరుగుల వ్యవధిలోనే టాప్ 3 వికెట్లు కోల్పోయింది. ఆసీస్ పేసర్ల ధాటికి ముగ్గురు బ్యాటర్లు డకౌట్‌గా వెనుదిరిగారు. మిచెల్ స్టార్క్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో ఓపెనర్ ఇషాన్‌కిషన్ గోల్డెన్ డక్‌గా వెనుదిరగ్గా హాజెల్ వుడ్ వేసిన రెండో ఓవర్‌లో రోహిత్ శర్మ కూడా డకౌటయ్యాడు. రోహిత్ శర్మ వికెట్ల ముందు దొరికిపోయాడు. రివ్యూ తీసుకున్నా ఫలితం లేకుండా పోయింది. ఇదే ఓవర్ చివరి బంతికి శ్రేయస్ అయ్యర్ కూడా చెత్త షాట్‌తో డకౌటయ్యాడు. ఈ పరిస్థితుల్లో కెఎల్ రాహుల్‌తో కలిసి కోహ్లీ ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. ఇక హాజెల్ వుడ్ చేసిన 8వ ఓవర్‌లో విరాట్ కోహ్లీ ఇచ్చిన సునాయాస క్యాచ్‌ను మిచెల్ మార్ష్ నేలపాలు చేశాడు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న విరాట్ కోహ్లీ జాగ్రత్తగా బ్యాటింగ్ చేశాడు. పూర్తిగా డిఫెన్స్‌కే పరిమితమైన ఈ జోడీ క్విక్ సింగిల్స్ డబుల్స్‌పైన పూర్తిగా ఫోకస్ పెట్టింది. దాంతో పవర్ ప్లేలో టీమిండియా 3 వికెట్లకు 27 పరుగులే చేసింది. అనంతరం ఆడమ్ జంపాను కమిన్స్ బరిలోకి దించగా రాహుల్ అటాకింగ్ గేమ్ ఆడాడు. వరుస బౌండరీలతో కాస్త దూకుడు కనబర్చాడు. స్వల్ప లక్ష్యం కావడంతో క్రీజులో సెట్ అయ్యేందుకు ఈ జోడీ టైమ్ తీసుకుంది. ఎలాంటి రిస్క్ లేకుండా నిదానంగా పరుగులు రాబట్టింది. ఈ క్రమంలోనే విరాట్ కోహ్లీ 75 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ వెంటనే కెఎల్ రాహుల్ 72 బంతుల్లో అర్ధశతకం నమోదు చేశాడు. హాఫ్ సెంచరీల అనంతరం కూడా ఈ జోడీ ఎలాంటి రిస్క్ షాట్స్ ఆడకుండా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది. సెంచరీదిశగా సాగుతున్న విరాట్ కోహ్లీనీ హాజెల్ వుడ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 165 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అనవసర షాట్‌తో కోహ్లీ మూల్యం చెల్లించుకున్నాడు. 15 పరుగుల దూరంలో సెంచరీ చేజార్చుకున్నాడు. క్రీజులోకి హార్దిక్‌పాండ్యా రాగా రాహుల్ ధాటికి ఆడి విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

### డివిలియర్స్ రికార్డు బద్దలు..

## 29 బంతుల్లోనే సెంచరీ

### దేశవాళీ క్రికెట్‌లో రికార్డ్ సృష్టించిన 21 యేండ్ల కుర్రాడు ఫ్రెజర్ మెక్‌గుర్క్

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్‌లో అత్యధిక పరగుల రికార్డు బద్దలై ఒక్కరోజు కాకముందే ..లిస్ట్ -ఏ క్రికెట్‌లో పెను విధ్వంసం నమోదైంది. దక్షిణాఫ్రికా దేశవాళీ టోర్నీ ఎది మార్ష్‌కప్"లో భాగంగా 21 ఏండ్ల కుర్రాడు ఫ్రెజర్ మెక్‌గుర్క్ అరుదైన రికార్డు నమోదు చేసుకున్నాడు. కేవలం 29బంతుల్లోనే సెంచరీ చేసి లిస్ట్ ఏ క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డుల్లోకి ఎక్కాడు. దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు ఏబీ డివిలియర్స్ పేరిట ఉన్న రికార్డులను ఫ్రెజర్ తిరగరాశాడు. అయితే డివిలియర్స్ అంతర్జాతీయ స్థాయిలో వెస్టిండీస్‌పై (2015)లో 31బంతులోన్ల సెంచరీ చేసిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ పోటీల్లో ఇదే ఫాస్టెస్ట్ కాగా ..లిస్ట్‌ఏలో ఫ్రెజర్ నయారికార్డు నెలకొల్పాడు. టాస్మానియాతో జరిగిన పోరులో సౌత్ ఆస్ట్రేలియా తరున బరిలోకి దిగిన ఫ్రెజర్..తొలుత 18బంతుల్లో ఆఫ్‌సెంచరీ పూర్తిచేసుకున్నాడు.ఆతర్వాత చెలరేగిన ఈకుర్రాడు..మరో 11 బంతుల్లోనే మూడంకెల స్కోరు తనపేరిట లిఖించుకున్నాడు.38బంతుల్లో 125పరుగులు చేసి ఔటయ్యాడు.

### భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్‌లో సందడి చేసిన రవితేజ

**హైదరాబాద్, అక్టోబరు 8,ప్రభాతవార్త:** టాలీవుడ్ మాస్‌మహారాజ్ రవితేజ కొత్త అవతారమెత్తాడు. ఇన్నాళ్లు డాన్సులు, ఫైట్లు యాక్టింగ్‌తో అభిమానులను అలరించిన రవితేజ.. భారత్ ఆస్ట్రేలియా మ్యాచ్‌లో సందడి చేశాడు. మ్యాచ్ జరగుతున్న సమయంలో రవితేజ ప్రత్యక్షమై ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. భారత జట్టు ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో రవితేజ కామెంట్రీ చేశాడ. ఇందుకు సంబంధించిన ఫోటోలు,వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.







## ముగిసిన ఆసియా గేమ్స్

### 107 పతకాలతో భారత్ 4వ స్థానం

### తొలిమూడు స్థానాల్లో చైనా, జపాన్, కొరియా

### వచ్చే ఏడాది అతిథ్యం ఇవ్వనున్న జపాన్

**బీజింగ్:** చైనా వేదికగాజరిగిన ఆసియాగేమ్స్‌ను భారత్ ఘనంగా ముగించింది. ఎన్నడూ లేనివిధంగా పతకాలను కైవసం చేసుకుని సత్తా చాటింది. ఈసారి జరిగిన ఆసియా గేమ్స్‌లో ఏకంగా 107పతకాలను సాధించి మెరుగైన ప్రదర్శన ఇచ్చింది. రానున్న కాలంలో భారతతీయ క్రీడలోన్ల భారతీయులకు మంచి భవిష్యత్ ఉందని చెప్పడానికి ఈవి జయాలనే నిదర్శనమని చెప్పకనే చెప్పింది. అందుకే ప్రధాని మోడీ సైతం విజేతలను అభినందించారు. ప్రపంచ దేశాలోన్ల భారత్ సగర్వంగా నిలిచేలా మోదీ మెచ్చుకున్నారు. మొత్తం 107 పతకాలతో భారత్ పథకాల పట్టికలో4వ స్థానంలో నిలిచింది.28 స్వర్ణాలు, 38రజతాలు, 41 కాంస్యలతో కొత్త చరిత్ర సృష్టించింది. చైనా 198స్వర్ణాలు, 108 రజతాలు, 71 కాంస్య పతకాలతో తొలిస్థానంలో నిలవగా..జపాన్ రెండోస్థానంలో ,కొరియా మూడోస్థానంలో నిలిచాయి.ఆసియాక్రీడల్లో మొదటి ఎడిషన్ నుంచి ఇప్పటివరకు భారత్ మొత్తంగా 753 పతకాలను సాధించింది. ఇందులో 173స్వర్ణాలు, 238రజతాలు,348 కాంస్యలు ఉన్నాయి. అథ్లెటిక్స్ విభాగంలో అత్యధికంగా 254 పతకాలు రాగా, అందులో 79 గోల్డ్ మెడల్స్ ఉన్నాయి. రెజ్లింగ్ ,షూటింగ్‌లలో వరుసగా 59,58 పథకాలు భారత్ ఖాతాలోకి చేరాయి. కాగా వచ్చే ఏడాది ఆసియా క్రీడలకు జపాన్ ఆతిథ్యం ఇవ్వనుంది.

# ఆర్థికమాంద్యం దిశగా అమెరికా!

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** త్వరలోనే అమెరికా తీవ్ర ఆర్థికమాంద్యంలోకి జారుకోబోతోందని ఇండియన్ టాప్ ఎకనామిస్టుల్లో ఒకరైన యాక్సిస్ బ్యాంకు చీఫ్ ఎకనామిస్ట్ నీలకంఠ్ మిశ్రా హెచ్చరించారు. ఇది ఇండియన్ జిడిపిలో ప్రధాన భాగమైన సర్వీస్ సెక్టార్‌పై తీవ్ర ప్రభావాన్ని



చూపుతుందని ఆయన తెలిపింది. ఇండియన్ బాండ్, ఈక్విటీ మార్కెట్లపై యుఎస్ రెసిషన్ పెనుప్రభావం చూపుతుందని చెప్పారు. యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఆధార్)కు నీలకంఠ్ మిశ్రా టైమ్ చైర్ పర్సన్‌గా కూడా గతంలో వ్యవహరించారు. ఒక ఇంటర్వ్యూలో ఆయన యుఎస్ ఆర్థికమాంద్యంపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈయేడాదే అమెరికా ఆర్థికమాంద్యంలోకి జారుకో బోతోందని నీలకంఠ్ మిశ్రా తెలిపారు. యుఎస్ ఆర్థిక లోటు ఆ దేశ జిడిపిలో ఈ యేడాది మరో 4శాతం పెరిగిందని చెప్పారు. ఒకవేళ వచ్చే యేడాది అమెరికా తన ఆర్థిక లోటును ఫ్లాట్‌గా ఉంచినా, ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి వెళుతుందని, ఇదే అతి పెద్ద సమస్య అని తెలిపారు. అమెరికా ఆర్థిక లోటు ఎక్కువగా ఉండడంతో యుఎస్ బాండ్లు కొనేందుకు ఎవరూ వేచిచూడడంలేదని చెప్పారు. కీలక వడ్డీరేట్లు పెరుగుతున్నాయని, దీంతో ప్రపంచవ్యాప్త డిమాండ్‌పై ఇది తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కారణాల వల్ల రాబోయే ఆర్థిక మాంద్యం తీవ్ర స్థాయిలో ఉంటుందనిచెప్పారు. యుఎస్‌రెసిషన్ ఇండియాపై నాలుగు విధాలుగా తీవ్ర ప్రభావం చూపుతుందని నీలకంఠ్ మిశ్రా తెలి పారు. సర్వీస్ సెక్టార్ తీవ్రంగా ప్రభావితమవుతుందని ఆయన చెప్పారు. ఇప్పటికే సర్వీసెస్ వృద్ధి రేటు నెమ్మదించిందని, ఇది మరింత నెమ్మదిస్తుందని తెలిపారు. ఐటి సర్వీసెస్ ఇండస్ట్రీ, బిజినెస్ సర్వీసెస్ ఎగుమతులు దారుణంగా దెబ్బతింటాయని హెచ్చరించారు. ఇండియన్ ఎక్స్ పోర్ట్స్‌లో 10 శాతం సర్వీసెస్ ఎక్స్‌పోర్ట్స్ ఉన్నాయని చెప్పారు. ఈ సెక్టార్ పతనమైతే మన జిడిపి ఒకశాతం వృద్ధి రేటును కోల్పోతుందని తెలిపారు. అమెరికా ఆర్థికమాంద్యం ప్రభావం చూపే రెండో విభాగం వస్తు ఎగుమతులని మిశ్రా చెప్పారు. మన దేశ వస్తు ఎగుమతులకు డిమాండ్ పడిపోతుందని తెలిపారు. ఇప్పటికే చైనా, జపాన్, యూరోపియన్ దేశాల ఎగుమతులపై ప్రభావం ప్రారంభమయిందని చెప్పారు. ఇండియా ఎదుర్కోబోయే అతిపెద్ద సమస్య, ఈ దేశాలన్నీ వాటి ఉత్పత్తులను ఇండియాలో డంప్ చేస్తాయని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ జనాభా కలిగిన ఇండియాలో డిమాండ్ ఎప్పటి మాదిరిగానే సాధారణంగా ఉంటే, ప్రపంచంలోని ప్రతి ఉత్పత్తిదారుడు తన ఉత్పత్తులను మన దేశంలో అమ్ముకోవడానికి ప్రయత్నిస్తాడని చెప్పారు. ఇది మన స్వదేశీ కంపెనీలపై పెను ప్రభావం చూపుతుందని అన్నారు. ఇది మూడో అతిపెద్ద సమస్య అని చెప్పారు. అమెరికా ఆర్థికమాంద్యం ఆ దేశ గవర్నమెంట్ బాండ్ల రాబడిపై ప్రభావం చూపుతుందని మిశ్రా తెలిపారు. దీని కారణంగా ఇతర దేశాల కేపిటల్ కాస్ట్ పెరుగుతుందని చెప్పారు. ఇండియాలోని అతిపెద్ద రుణగ్రహీతలైన ప్రఖ్యాత స్టీల్ కంపెనీల వంటి వాటికి ఇంతకుముందు డాలర్ లోన్స్ ఈజీగా దొరికేవని, గత 6 నుంచి 8నెలలుగా అలాంటి లోన్లు దొరకడంలేదని తెలిపారు. ఇది బాండ్ మార్కెట్స్, ఈక్విటీ మార్కెట్స్‌పై పెను ప్రభావంచూపుతుందని, ఈమార్కెట్లు తీవ్ర ఒడుదుడుకులకు లోనవుతాయన్నారు. గత రెండు, మూడు రోజులుగా క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నాయని, ప్రజల ఆర్థికమాంద్య భయాలే దీనికి కారణమని మిశ్రా తెలిపారు. వచ్చే యేడాది మే-జూన్ సమయానికి ఆయిల్ ధరలు మరింత తగ్గే అవకాశం చెప్పారు.

## సుజ్లాన్ ఎనర్జీ ఇన్వెస్టర్లకు లాభాలే లాభాలు!

**ముంబై, అక్టోబరు 8:** కొత్త ఆర్థిక సంవత్సరం 2023-24 ప్రారంభమైన తర్వాత సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ షేర్లు అప్‌ట్రెండ్‌లో ఉన్నాయి. మార్చి 2023 చివరి నాటికి సుజ్లాన్ షేర్లు ఒక్కొక్కటి రూ.7.05 స్థాయికి పడిపోయాయి. అప్పటి నుంచి సుజ్లాన్ షేర్ దర ఆకాశాన్ని తాకింది. గత ఆరు నెలల్లో ఈ పెన్నీ స్టాక్ భారతీయ స్టాక్ మార్కెట్ 2024లో డెలివరీ చేసిన దలాల్ స్ట్రీట్ మల్టీబ్యాగర్ స్టాక్‌లలో ఒకటిగా నిలిచింది. కంపెనీ తన రుణ తగ్గింపు ప్రణాళికలను ప్రకటించిన తర్వాత సుజ్లాన్ షేర్ల కొనుగోలు పెరిగింది. కంపెనీ ఇటీవల ఆర్డర్లు వచ్చాయని, ఇది కంపెనీ ఆర్డర్ బుక్, ఫండ మెంటల్స్‌ను బలోపేతం చేసిందని నిపుణులు చెబుతున్నారు. 'సుజ్లాన్ ఎనర్జీ షేరు ధర గత 5 నెలల్లో ఆకాశానికి చేరింది. ప్రస్తుతం 5 మే 2023న 8.65 రూపాయల నుంచి రూ.29.25కి చేరుకుంది. 238శాతం రాబడి ఇస్తోంది. ఈ చర్య ప్రధానంగా దాని రుణ తగ్గింపు ప్రణాళిక ద్వారా జరుగుతుంది. ఇటీవల పవన శక్తి ప్రాజెక్ట్ కోసం గణనీయమైన ఆర్డర్‌ను పొందింది. కొన్ని బ్రోకరేజ్ సంస్థలచే కొనుగోలుగా సిఫార్సు చేశాయి' అని



మార్కెట్ నిపుణులు వెల్లడించారు. సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ భారతదేశ దేశీయ మార్కెట్‌లో 33 శాతం మార్కెట్ వాటాను పొందిందని తెలిపారు. ఇది ప్రపంచవ్యాప్తంగా 20 జిడబ్ల్యూ కార్యాచరణ పవన విద్యుత్ సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు. దాని పోటీదారుల కంటే చాలా ముందుందని పేర్కొన్నారు. దాని ప్రస్తుత ఆర్డర్‌బుక్ 1.5జిడబ్ల్యూ తదుపరి 2 సంవత్సరాలలో అమలు చేయడానికి మంచి సూచనగా ఉందన్నారు. రూ.2 వేల కోట్ల అర్హత కలిగిన సంస్థాగత ప్లేస్‌మెంట్ ద్వారా వచ్చిన మొత్తం టర్మ్ రుణాన్ని తిరిగి చెల్లించడం ద్వారా సుజ్లాన్ విజయవంతంగా రుణాన్ని తగ్గించుకుంది. ఈ క్రిసిల్ ఫలితంగా సానుకూల దృక్పథంతో దాని రేటింగ్‌లను బిబిబిప్లస్/ఎ2కి రెండు నాచ్‌లు అప్‌గ్రేడ్ చేసింది అని కూడా వివరించారు.

## వాణిజ్యం

## యేడాది చివరికల్లా 3 కోట్లకు 5జి యూజర్లు !

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** దేశంలో 5జి నెట్‌వర్క్ సేవలు అత్యంత వేగంగా పెరుగుతున్నాయి. ప్రధాన నగరాలతో పాటు చిన్న పట్టణాల్లోనూ అల్ట్రా హై-స్పీడ్ సేవలు విస్తరిస్తున్నాయి. ఇప్పటివరకూ దేశీయంగా దాదాపు కోటి మంది 5జి స్మార్ట్‌ఫోన్‌లను వినియోగిస్తున్నారు. యేడాది చివరి నాటికి ఇది మూడు కోట్లకు చేరుకోవచ్చని ఎరిక్సన్ అంచనా వేసింది. ఇటీవల 5జి సేవల వినియోగం గురించి ఎరిక్సన్ అంతర్జాతీయంగా సర్వే చేపట్టింది. ఆ నివేదిక ప్రకారం, భారత్‌లో 5జి ఇంటర్నెట్‌ను విడియో కాల్, మొబైల్ గేమ్‌లు, హై-క్వాలి టీ విడియో స్ట్రీమింగ్‌ల కోసం ఎక్కువగా వాడుతున్నారు. అమెరికా, చైనా, బ్రిటన్, దక్షిణ కొరియా లాంటి దేశాల కంటే భారత్‌లోవారానికి 2 గంటలు ఎక్కువ 5జి సేవలను ఉపయోగిస్తున్నారు. 15శాతం మంది గేమింగ్, విడియో స్ట్రీమింగ్, మ్యూజిక్ కోసం ఇప్పు డున్న ధరల కంటే 14 శాతం ఎక్కు వ చెల్లించి 5 డేటా ప్లాన్‌లను వాడు తున్నారు. దేశంలో యూజర్లు 4జి తో పోలిస్తే 5జి నెట్‌వర్క్ విషయంలో 30శాతం ఎక్కువ సంతృప్తికరంగా ఉన్నారని ఎరిక్సన్ సర్వేలో తేలింది. గతేడాది అక్టోబరు 1 నుంచి దేశీయంగా 5జి సేవలు మొదలయ్యాయి. ఈ యేడాది కాలంలో రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్‌కు మాత్రమే 5జి విభాగంలో ఆధిపత్యం కలిగి ఉన్నాయి. 5జి సేవలను వేగవంతం చేసేందుకు ఈ కంపెనీలు వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నాయని నివేదిక పేర్కొంది.



## లిమిట్స్ దాటి ట్రాన్సాక్షన్స్ చేసే వారికి అలర్ట్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ప్రస్తుతం దేశవ్యాప్తంగా చెల్లింపులు పూర్తిగా డిజిటలైజేషన్ అవుతున్నాయి. దీంతో ఖర్చుచేసే ప్రతిరూపాయి ప్రభుత్వానికి లెక్కలు చేరుతున్నాయి. కాబట్టి పరిమితులకు మంచి చేసే ట్రాన్సాక్షన్లకు లెక్కలు చెప్పాల్సిందే, టాక్స్ కట్టాల్సిందే. ఆస్తుల క్రయ విక్రయాలు: ఎవరైనా వ్యక్తి రూ.30 లక్షలు లేదా అంత కంటే ఎక్కువ విలువైన ఆస్తులను కొన్నా లేకపోతే అమ్మినా సదరు లావాదేవీల వివరాలను రిజిస్ట్రేషన్ శాఖ పన్ను శాఖకు తెలియచేస్తుంది. అందువల్ల పెద్ద మొత్తాలతో ఇళ్లు, పొలాలు, స్థలాలు, అపార్ట్‌మెంట్స్ వంటి రియల్ ఎస్టేట్ ట్రాన్సాక్షన్లు చేసేవారు తప్పకుండా ఐటి అధికారుల రాడార్‌లో ఉంటారని గుర్తుంచుకోవాలి. వీటిని సదరు వ్యక్తుల ఐటి రిటర్న్స్‌లో క్రాస్ వెరిఫై చేస్తుంది. కాబట్టి వీటి వివరాలు మిస్ కాకుండా రిటర్న్ దాఖలులో వెల్లడించడం మంచిది. క్రెడిట్ కార్డు బిల్లులు: ప్రస్తుతం దేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం రికార్డు స్థాయిలకు చేరుకుంటోంది. చాలా మంది ఇతరుల కోసం కూడా తమ కార్డులను ఇస్తున్నారు. ఎవరైనా కార్డుదారు ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలకు మించి క్రెడిట్ కార్డు



బిల్లులు చెల్లించినట్లయితే ఆ వివరాలను ఫైనాన్స్ సంస్థలు పన్ను శాఖకు అందిస్తాయని గుర్తుంచుకోండి. మీ పాన్ వివరాలతో ట్రాన్సాక్షన్లను ట్రాక్ చేస్తూనే ఉంటాయి. సేవింగ్స్ అకౌంట్ ట్రాన్సాక్షన్స్: ఆర్థిక సంవత్సరంలో సేవింగ్ అకౌంట్‌లో మొత్తం ట్రాన్సాక్షన్లవిలువ రూ.10 లక్షలకు మించితే వాటి వివరాలను తప్పకుండా ఐటి అధికారులు పరిశీలిస్తారు. ఇదే క్రమంలో వ్యాపారులు వినియోగించే కరెంట్ అకౌంట్‌లో యేడాదిలో రూ.50 లక్షలకు మించి జరిగే లావాదేవీలను పరిశీలిస్తారు. ఇదే క్రమంలో రూ.10 లక్షలకు మించి చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కూడా పన్ను అధికారుల పరిశీలన తప్పకుండా ఉంటుంది. పెట్టుబడులు: ఆధునిక టెక్నాలజీ వినియోగిస్తున్న ఐటి అధికారులు మనం చేసే షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, బాండ్స్ వంటి పెట్టుబడుల విషయంలో రూ.10 లక్షలకు మించి చేసే ట్రాన్సాక్షన్లను పరిశీలిస్తారు. దీనికి తోడు విదేశీ కరెన్సీల్లో రూ.10 లక్షలకు మించి చేసే అన్ని ట్రాన్సాక్షన్ల విషయంలో వివరాలు అందించాల్సి ఉంటుంది. పన్ను చెల్లింపులకు రిటర్న్స్ ఫైల్ చేసే సమయంలో పైన పేర్కొన్న ట్రాన్సాక్షన్ వివరాలు అందించకపోతే తప్పకుండా నోటీసులు వస్తాయి. వీటికి సంబంధించి ఆదాయ వనరులను సంబంధిత రుజువులను టాక్స్ పేయర్స్ చూపించాల్సి ఉంటుంది.

## కృత్రిమ మేధస్సుతో ఉద్యోగాలకు ధోకా లేదు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** గత కొంతకాలంగా కృత్రిమ మేధస్సు (ఏఐ) వల్ల ఉద్యోగాలు పోతాయనే ఆందోళనలు ఎక్కువగా వినిపించాయి. ఉద్యోగులు కూడా ఏఐతో ప్రమాదమేనని భావించారు. అయితే క్రమంగా ఏఐపై ఉన్న ప్రతికూల అభిప్రాయం మారుతోంది. ఏఐ అందుబాటులోకి వస్తున్న కొద్దీ ఏఐ ఉద్యోగాలను భర్తీ చేయదని, వివిధ రంగాలు, ఉద్యోగాల్లో కొత్త పనితీరును, మార్గాలను ఆవిష్కరిస్తుందని ఆటోమేషన్ ఎనీవేర్ ఆధ్వర్యంలో జరిగిన ఇమేజిన్-2023 కార్యక్రమంలో నిపుణులు అభిప్రాయపడ్డారు. కొత్త టెక్నాలజీ ద్వారా ఉత్పాదకత మెరుగుపడుతుంది. ముఖ్యంగా ఉద్యోగులు, కార్మికుల పనితీరును ఏఐ మెరుగుపరుస్తుంది. ఇటీవల పరిణామాల్లో ఏఐ అందుబాటులోకి వచ్చిన తర్వాత కొన్ని సందర్భాల్లో ఉద్యోగుల ఉత్పాదకత పెరగ్గా, కొందరి ఉపాధి పోయింది. అయితే రానున్న రోజుల్లో కొత్త టెక్నాలజీ పూర్తిస్థాయి అందుబాటులోకి వస్తే కంపెనీలు ఉద్యోగులను తొలగించడం కంటే వారి నైపుణ్యాన్ని పెంచేదిగా మారుతుందని నిపుణులు భావిస్తున్నారు.



ఈ నేపథ్యంలో ఉద్యోగులు కూడా ఏఐ స్కిల్స్ మెరుగుపరుచుకుంటే ఉద్యోగాల విషయంలో ఆందోళనలు ఉండవని పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.